సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 255
శనివారం 6-12-2025
SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

జోస్ ఆలుక్కాస్
A TRADITION OF FINE JEWELLERY

● స్మరణ

నేడు మహానటి సావిత్రి 90వ జయంతి

'వింత కాదు నా చెంతనున్నది
వెండి వెన్నెల జాబిలి... నిండు పున్నమి జాబిలి'...

నింగిలోని జాబిలి ఒక్కటి అందరికీ.
తెలుగు వారికి మాత్రం నింగిలోనా,
వెండి తెరన రెండు జాబిలుల నిండు సోయగాలు.

సావిత్రి జన్మించి నేటికి 90 ఏళ్లు.
ఆమె నటించింది సరిగా 15 ఏళ్లు.
చనిపోయింది 46 సంవత్సరాలకు!

కాని తెలుగు వారు ఆమెను తమ ఆడపడుచుగా
భావిస్తూనే ఉన్నారు.
మహానటిగా కొలుచుకుంటూనే ఉన్నారు.
పదే పదే తలుచుకుంటూనే ఉన్నారు.

మన 'పార్వతి', మన 'మధురవాణి',
మన 'మిస్సమ్మ', మన 'శశిరేఖ'...

దేవుడు ఏమరపాటులో తెలుగువారికి
ఇచ్చిన అపురూపవరం సావిత్రి.

ఆమెకు నివాళి.

మహానటి సావిత్రి (6 డిసెంబర్, 1934 - 28 డిసెంబర్, 1981)

వెండి వెన్నెల జాబిలి

డిసెంబర్ ఎంత వరదాయిని.
సావిత్రిని ఇచ్చింది.
డిసెంబర్ ఎంత దుఃఖదాయిని.
సావిత్రిని తీసుకెళ్లింది.

● ● ●

మంచివాళ్లు వేసే శిక్షలు ఉడుంపట్టులా ఉంటాయి. వదలవు. గింజుకోవాలి. పెనుగులాడాలి. అయినా సరే... వదలవు.

సావిత్రిని నమ్ముకున్న వాళ్లందరూ బాగుపడ్డారు. తిరిగి వారిని నమ్మిన సావిత్రి తప్పు. బదులుగా వారిని కొట్టలేదు ఆమె. తిట్టలేదు. కొరడా పట్టుకు శిక్షించలేదు. మరేం చేసింది? కోమాలోకి వెళ్లిపోయింది. బతికే ఉంది. కాని బతికి లేదు. ఊపిరితోనే ఉంది. కాని జీవంతో లేదు. మన వల్ల మోసపోయినవారు మన ఇంటి ముందు ధర్నాకు కూచుంటే ఎంత ఇబ్బందో కోమాలోకి వెళ్లిన సావిత్రి– ఒకరోజు కాదు రెండ్రోజులు కాదు... నెల కాదు... రెండు నెలలు కాదు... 19 నెలల పాటు అలా నిలదీస్తున్నట్టుగా, పాపాలను లెక్కిస్తున్నట్టుగా మృత్యుశయ్యపై ఉండి తనను వంచించిన వారిని దండించింది.

చలన చిత్ర తెర మీద క్షణం విరామం లేకుండా జగజ్జేయమానంగా వెలిగిన తారను నిశ్చలన స్థితికి నెట్టడం తెలుగు వారి చరిత్రలో ఒక 'ఘనత'.

సావిత్రి వీడ్కోలు తీసుకునే నాటికి ఆమె వయసు 46.

సాధారణంగా– పుట్టిన పిల్లాపాపలు ఎదిగి వారితో స్త్రీలు ఆనందాలు పంచుకోవడం మొదలయ్యే వయసు అది.

● ● ●

'బాలరాజు' శతదినోత్సవం బెజవాడలో జరుగుతుంటే చూడటానికి వెళ్లి పొరపాటున మురుక్కాలవలో జారింది సావిత్రి. విధి ఆమెను సరిగ్గానే హెచ్చరించింది– నువ్వు ఎంచుకోబోయే రంగంలో మురుక్కాలవలూ వుంటాయి... మహా జలపాతాలూ ఉంటాయి... భద్రం అని. చిన్నపిల్ల. గ్రహించలేదు. సినీ పరిశ్రమలో అడుగు పెట్టాక మహా జలపాతం వలే కదిలి, ఉరకలెత్తి, హోరు సృష్టించి, అడ్డులన్నింటినీ కకావికలం చేస్తూ ప్రవహించి... చివరకు కొంత మురుగును ఆమె చూడాల్సే వచ్చింది.

● ● ●

చదవడం ఆపండి. రెండు పాటలు చూడండి.

ఒకటి 'మంచి మనసులు'లో 'నన్ను వదిలి నీవు పోలేవులే'.

ఆ పాట ప్రిలూడ్ మొదలయ్యాక నాగేశ్వరరావు సరాసరి పరిగెత్తుకుంటూ వచ్చి చెట్టు వద్ద నిలుచుంటాడు. వెనుక ఒక సెకన్ తేడాలో సావిత్రి పరిగెత్తుకుంటూ రావాలి. మామూలుగా కాదు. ప్రిలూడ్‌కు తగినట్టుగా గంతులేస్తూ వచ్చి, సరిగ్గా పల్లవి

మొదలయ్యే సమయానికి గంతులు ముగించి, పల్లవి అందుకోవాలి. అంతేనా? అల్లరిగా నవ్వుతూ కొద్దిగా పెదవి కొరకాలి. ఇవన్నీ మూడు నాలుగు సెకన్లలో చేయాలి. ఇప్పుడు ప్రతి ఒక్కరూ రీల్స్ చేస్తున్నారు కదా... ఫోనుందని. ట్రై చేయండి. స్టార్ నటీమణులైనా సరే. జస్ట్ ట్రై చేసి చూడాలి.

రెండు– 'ఈ పగలు రేయిగా పండు వెన్నెలగ మారినదేమి చెలీ'... ఈ పాటలో నాగేశ్వరరావుకే మాటలుంటాయి. సావిత్రికి ఉత్త హమ్మింగ్. నాగేశ్వరరావు పలికే ప్రతి మాటకు సావిత్రి తన హమ్‌తో జవాబిస్తూ ఉంటే ఆ ఒక్క ముఖంలో ఇన్నేసి భావాలా? ఆ రెండు కళ్లల్లో ఇన్నిన్ని అర్థాలా? ఆమెలా చేయగలరేమో ప్రయత్నించి చూడండి. చేయగలిగిన వారు ఉన్నారేమో గాలించండి.

నో.

సావిత్రిలా చేయగలిగే దమ్ము సావిత్రికి మాత్రమే ఉంది.

ఆమె అతి సులువుగా చేసింది అందరికీ అత్యంత కష్టమైనది.

● ● ●

సావిత్రి చిన్నప్పటి నుంచి డాన్సింగ్ స్టార్. ఆ డాన్స్ చూసే ఆమెను నాటకాల్లోకి తీసుకున్నారు. అన్నీ డాన్స్ డ్రామాలే. మగ వేషంలో ఉన్న ఆడపిల్లలతో. రాధా–కృష్ణ, మేనక–విశ్వామిత్ర, నారాయణమ్మ–నాయుడుబావ. స్టేజ్ మీదకు లేడిపిల్ల వచ్చిందా? ఎవరా పిల్ల? సావిత్రి అట గదా. అల్లరిగా చేసినా భలే అందంగా చేస్తుందే!

అవును. అల్లరిగానే చేస్తోంది. తండ్రి లేని పిల్లలు అల్లరి ఎక్కువ చేస్తారు. ఏమంటే తండ్రి లేడన్న విషయం మర్చిపోవడానికి. సావిత్రి బాగా అల్లరి చేసేది. పైకి నాన్–సీరియస్. లోన అగాథం. పెదనాన్న ఉన్నాడు. ఎంత ఉన్నా పెదనాన్న నాన్న కాడు. రక్షకుడు. సావిత్రికి కావాల్సింది అదిలించేవారు కాదు. లాలించేవారు. మగవాళ్లంటే పెదనాన్నలా ఉంటారని అనుకోవడం తప్ప లాలించే మగవాణ్ణి, అనునయంగా మాట్లాడే పురుషుణ్ణి చూడలేదామె.

పద్నాలుగేళ్ల వయసులో, ఈడేరిన ప్రాయంలో అలాంటి పురుషుణ్ణి మొదటిసారి చూసిందామె.

జెమినీ గణేశన్.

● ● ●

ఎదుటివారి తప్పులు మనకు తోవ ఇస్తే మన తప్పులు మరొకరికి దారి ఇస్తాయి. ఈ వృత్తం సావిత్రి జీవితంలో పర్‌ఫెక్ట్‌గా పూర్తయ్యింది. ఎలాగంటే భానుమతి చేసిన రెండు తప్పులు సావిత్రికి లాభించాయి.

డి.ఎల్.నారాయణ 'దేవదాసు' తీయడానికి నిశ్చయించుకుని పార్వతి వేషం వేయమని అడగడానికి వెళితే 'నా దగ్గర ప్రొడక్షన్ మేనేజర్‌గా పని చేసి నన్నే హీరోయిన్‌గా బుక్ చేయడానికి వచ్చావా' అన్నట్టుగా ఆమె అంగీకరించ లేదు.

ఆ వేషం సావిత్రికి వెళ్లింది. సావిత్రి వెలిగింది.

'మిస్సమ్మ' షూటింగ్ మొదలయ్యి రెండున్నర రీళ్లు తీశాక, షూటింగ్ రోజు వ్రతం పెట్టుకుని ఆ సంగతి సరిగ్గా సమాచారం ఇవ్వక షూటింగ్‌కు రాకపోవడంతో చక్రపాణికీ, భానుమతికీ పేచీ వచ్చింది. చక్రపాణి ఆమె ఎదుటనే అందాకా తీసిన రీళ్లను కుప్పబోసి నిప్పంటించాడు. భానుమతి చేయాల్సిన మిస్సమ్మ భానుమతికి కాకుండా పోయింది.

ఆ వేషం సావిత్రికి దక్కింది. సావిత్రికి తిరుగు లేకుండా పోయింది.

మరి కొన్నేళ్లకు సావిత్రి చేసిన రెండు తప్పులు– అధిక తిండి, మద్యపానం ఆమెనూ ఆమె రూపాన్ని మార్చేశాయి. 'దేవత' (1965) తీసే నాటికి లాంగ్‌షాట్‌లో చూపించాలంటే కెమెరామెన్‌లు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. అప్పటికి ఆమె వయసు కేవలం 30.

కొత్త హీరోయిన్లు ఆమె అవకాశాలు తన్నుకుపోయారు.

విశేషం ఏమంటే ఆమె కంటే ఒక్క సంవత్సరం తర్వాత పుట్టిన జమున 1975 వరకూ హీరోయిన్‌గా చెలాయించింది.

● ● ●

సావిత్రికి ఒక సమస్య ఉంది. ఏదైనా పాత్ర ఇస్తే ఆ పాత్రను అద్భుతంగా అర్థం చేసుకుంటుంది. ఎదురుగా ఉండబోయే పాత్రలు ఇవే అనంటే వాటినీ అంతే బాగా అనలైజ్ చేసుకుంటుంది. కాని ఇంత తెలిసిన నటి ఎందుచేతనో ఎదుట ఉన్న మనిషిని మాత్రం గుర్తించలేదు. వాళ్లు ఎటువంటి వాళ్లో, వాళ్లు ఏ వేషం కట్టి తన వద్దకు వచ్చారో ఎప్పుడూ గ్రహించలేకపోయింది. ఆమెకు తెలిసింది ఒక్కటే. నమ్మడం. నమ్మి చెడ్డ వాళ్లలో సావిత్రిది ముందు వరుస. ఆమెకు కల్లబొల్లి మాటలు చెప్పి నగలు దోచుకెళ్లిన వాళ్లు... కొంగు ముడిలో ఉన్న డబ్బు కాజేసినవారు.... తీసుకున్న డబ్బు ఎగ్గొట్టిన వారు... చిల్లరకు ఆస్తులు కొని కొట్టేసిన వాళ్లు.... అందరూ అయినవాళ్లే. నమ్మించిన వాళ్లు.

మనిషికి చదువు తోడుండాలి. లేదా చదువుకున్న వారి తోడు ఉండాలి. సావిత్రికి రెండూ లేవు. ఇన్‌కంటాక్స్‌ను కట్టాలని, సరిగా కట్టాలని తెలియాల్సిన అవసరం ఉంది. తెలియచేయాల్సిన వారి బాధ్యతా ఉంది. 8లక్షల టాక్స్ బకాయిలు 30 లక్షల వరకూ వెళ్లాయి. ఆమెను దర్శకురాలిని చేద్దామని ఉవ్విళ్లూరిన బృందం హామీ సంతకాలు పెట్టించి పక్కకు తప్పుకుంది. 'హీరోయిన్'గా చేయడానికి వచ్చిన 'పరిమితి' దర్శకురాలిగా అస్తిత్వం చూపమని పోరు పెట్టింది. సొంత నిర్మాణ దర్శకత్వంలో 'మూగమనసులు' సినిమాను తమిళంలో శివాజీ గణేశన్ హీరోగా 'ప్రాప్తం' గా తీయడం ఒక తొందరపాటైతే, అదే సొంత నిర్మాణ దర్శకత్వంలో చలం హీరోగా 'వింత సంసారం' తీయడం గ్రహపాటు. రెండూ ఒకే రోజు 1971 ఏప్రిల్ 14న విడుదలయ్యాయి. ఒక తెలుగు హీరోయిన్ తీసిన రెండు సినిమాలు ఒకేరోజు రెండు భాషల్లో రెండు రాష్ట్రాల్లో విడుదల కావడం రికార్డ్.

కాని ఆ రికార్డును ఎవరూ గుర్తించలేదు. ఆ సినిమాలు ఫ్లాప్ అవడం వల్ల సావిత్రికి ఎంత పోయిందో, ఆ ఫ్లాప్‌లు చూపించి ఎంత లాగవచ్చో మాత్రం గుర్తుంచుకున్నారు.

డబ్బు పోతే బాధ నిజమే కానీ మనుషులు కొట్టే దెబ్బకు కలిగే బాధ ఇంకా అధికం.

● ● ●

నౌకర్లు, చాకర్లు, మంది మార్బలంతో వెలిగిన తార... కారణాలు ఏవైనా ఆమె ఒక్కతి ఒంటరిగా జీవించే స్థితి రారాదు. డయాబెటిస్ పేషంట్ అయినప్పుడు ఆమెకు ఇన్సులిన్, ఆ వెంటనే సరైన ఆహారం ఇచ్చే సిబ్బంది లేని స్థితిలో

ఉండటం సరి కాదు. బాధ్యులెవరో తేలాల్సిన దుర్మార్గం అది.

ఫలితంగా ఏమైంది?

1980 మే 11న ఔట్‌డోర్ కోసం బెంగళూరు వెళ్లి ఇన్సులిన్ తీసుకుని, ఆహారం స్వీకరించకుండా నిద్ర పోవడంతో సావిత్రి కోమాలోకి వెళ్లిపోయింది.

ఎలాంటి దేహం ఆమెది? పొలంలో పని చేసి, స్టేజ్ మీద గెంతి, బలమైన ఆహారం తీసుకుని దృఢంగా పెరిగిన దేహం. కాని మనసు తిన్న ఘాతాలతో స్వయంగా తలపెట్టుకున్న అపకారాలతో ఆ దేహం ధ్వంసమైంది.

ఆ మహానటి ఒక తల్లి కూడా.

'బొమ్మలు కొనిపెడతాలే నాన్నా'... అని పక్కనే ఉన్న కుమారుడితో అన్న మాటను నెరవేర్చకుండానే మరో 19 నెలల తర్వాత కన్నుమూసిందా కన్నతల్లి.

● ● ●

గొప్ప ప్రతిభ. దానికి అవకాశం దొరకాలి. దొరకబుచ్చుకునేంత వరకు పోరాడాలి. దొరికాక విజృంభించాలి. ఇది... సావిత్రిని చూసి నేర్చుకోవాలి నేటి జెన్ జి తరం.

గొప్ప పురోభివృద్ధి... కాని అప్రమత్తంగా ఉండాలి... ఆర్థిక క్రమశిక్షణ ఉండాలి... ఆరోగ్య క్రమశిక్షణ ఉండాలి... కుటుంబంలో వచ్చే సమస్యలను శ్రద్ధగా పరిష్కరించుకోవాలి... అప్పుడే అది మరింత గొప్ప విజయం... ఇది కూడా సావిత్రిని చూసి నేర్చుకోవాలి.

సావిత్రి ఒక స్కూల్.

ఆమె నటన, జీవితం రెండూ తెలుగు వారికి శాశ్వత పాఠాలు.

మహానటి టాప్ టెన్

1953	దేవదాసు -వేదాంతం రాఘవయ్య
1955	కన్యాశుల్కం - పి పుల్లయ్య
1955	మిస్సమ్మ- ఎల్వీ ప్రసాద్
1957	మాయాబజార్- కెవిరెడ్డి
1957	తోడికోడళ్లు - ఆదుర్తి సుబ్బారావు
1959	అప్పుచేసి పప్పుకూడు - ఎల్వీ ప్రసాద్
1962	గుండమ్మ కథ - కమలాకర కామేశ్వరరావు
1963	నర్తనశాల - కమలాకర కామేశ్వరరావు
1964	మూగమనసులు - ఆదుర్తి సుబ్బారావు
1965	పాండవ వనవాసం - కమలాకర కామేశ్వరరావు

ఆమె నోట సన్నాయి పాట

'నీ లీల పాడెద దేవా'.... సన్నాయితో పోటీ పడి ఎస్.జానకి పాడిన ఈ పాట తమిళ డబ్బింగ్ 'మురిపించే మువ్వలు'లోనిదని అందరికీ తెలుసు. ఈ పాట పాడే సమయానికి ఎస్.జానకికి అంత పేరు లేదు. దాంతో సావిత్రి ఈ పాటను సుశీల వంటి పెద్ద గాయనితో పాడించాలని కోరింది. అయితే సన్నాయితో పోటీ పడే గళం

జానకికి తప్ప మరొకరితో లేదని అందరూ తేల్చి చెప్పాక అభినయించడానికి ఒప్పుకుంది. 'నీ లీల పాడెద దేవా' పాటను జెమినీ గణేశన్‌తో అభినయించడం వల్ల ఒక సూపర్‌హిట్ పాటను ఆ భార్యాభర్తలు అభినయించినవారు అయ్యారు. సావిత్రికి చక్కని గొంతు ఉంది. ఆమె పాటలు కూడా పాడుతుంది. అంతే కాదు షూటింగ్‌లు లేనప్పుడు తన సినిమాల పాటల రికార్డింగ్ ఏదైనా జరుగుతూ ఉంటే వెళ్లి కూచునేది. ఆమె తొలిసారి దర్శకత్వం వహించిన 'చిన్నారి పాపలు' కు సంగీత బాధ్యతలు పి.లీలకు అప్పగించిందామె. ఆమె దర్శకత్వంలోని 'మాతృదేవత'లో 'మనసే కోవెలగా మమతలు మల్లెలుగా' పాట పెద్ద హిట్.

మీకు మీరే మాకు మేమే...

స్వాభావికంగా మంచితనం ఉన్న ఆర్టిస్టులో గొప్ప ఆర్ట్ ఉంటే ఆ ఆర్టిస్టుకు తిరుగు ఉండదు. సావిత్రిని చూస్తే మంచి అమ్మాయి అని టక్కున తెలిసిపోతుంది. ఆ ముఖంలో అసామాన్యమైన ప్రతిభ కూడా కనిపిస్తుంటే జనం ఊ.. అన్నా బ్రహ్మరథం పడతారు. ఆ.. అన్నా బ్రహ్మరథం పడతారు.

1955లో సావిత్రి సినిమాలు ముఖ్యమైనవి మూడు వచ్చాయి. 'మిస్సమ్మ', 'దొంగరాముడు', 'కన్యాశుల్కం'. ఒకదానిలో టీచరమ్మ, మరో దానిలో కూరలమ్మి, ఇంకోదానిలో వేశ్య. 'మిస్సమ్మ'లో కస్సుబుస్సులాడే సావిత్రిని చూసి ఎమ్టీరావు అనే ఎన్.టి.రామారావు 'నేను కూడా అంతో ఇంతో మంచివాణ్ణే కదండీ' అంటాడు బెరుగ్గా. అప్పటికి సావిత్రికి స్టార్ స్టేటస్ రాలేదు. కాని తన నటనతో ఎదురుగా ఉన్నది రామారావు అయినా పాత్రకు తగ్గ పై చేయి సాధించగలిగింది. 'మీకు మీరే మాకు మేమే' పాటలో సావిత్రి ఈసునసూయలు ఎంత అందమో అంత చందం.

'దొంగ రాముడు'లో నిజమైన కూరగాయల బుట్టను నెత్తిన పెట్టుకుంటే 'ఎందుకమ్మా... ఉత్త బుట్ట చాలు' అని ఎవరో అంటే 'లేదు సార్.. ఉత్త బుట్ట నడకకీ బరువు బుట్ట నడకకీ తేడా ఉంటుంది' అని మోసిందామె. ఆమె ఆ బుట్టతో నడుస్తుంటే శరీరం చూసి పురుషులకు చిత్త వికారం కలగదు. సావిత్రి అదే సినిమాలో ఖాళీ బుట్టతో నడక కూడా ఎలా ఉంటుందో చూపుతుంది. రెంటికీ తేడా! ఇక ఆర్.నాగేశ్వర రావుతో సావిత్రి పాడిన 'రావోయి మా ఇంటికి' కంటితో వింటూ చెవితో చూడాలి.

'కన్యాశుల్కం'లో మధురవాణిని అర్థం చేసుకుని సాహితీ ప్రమాణాలకు తగినట్టుగా ఆ వయసులో నటించడం సావిత్రి మరో రికార్డు! అందులో 'లొటిపిట్ట' జోక్‌కు మధురవాణి సుదీర్ఘంగా నవ్వే సీన్ ఉంది. అంతసేపు వేరెవరైనా నవ్వితే ప్రేక్షకులు తెర చింపేస్తారు. సావిత్రి కాబట్టి చెల్లింది.

సావిత్రి తెలుగులో నటించే వేళకు హిందీలో హీరోయిన్లు స్విమ్‌సూట్‌లు వేస్తున్నారు. మోడ్రన్ డ్రస్సులు... హెయిర్ స్టయిల్స్ ఫాలో అవుతున్నారు. వాన పాటల్లో తడుస్తున్నారు. కాని సావిత్రి కేవలం కట్టు, బొట్టులతో తను తనలాగే ఉంటూ ప్రేక్షకులను జయించింది. డాన్స్ బాగా వచ్చినా చాలా కొద్దిగా తప్ప చేయలేదు. క్లోజప్‌ను కాచుకోగల ఏకైక నటి ఆమె. ఆమె క్లోజప్స్‌ను 'మాయాబజార్'లో చూడాలి. తల్లిచాటు శశిరేఖ, ప్రేమిక శశిరేఖ, మాయా శశిరేఖ... ఆ సినిమాలో ఆమె 'మగాడు'లా నటించింది.

'మూగ మనసులు' స్క్రిప్ట్ విని 'నేను గౌరి పాత్ర వేస్తాను' అన్నదట సావిత్రి. 'నువ్వు ఆ పాత్ర వేస్తే రాధలా వేసే వారిని ఎక్కణ్ణుంచి తేవాలి' అన్నారట ఆదుర్తి. అవును... నాగేశ్వరరావును 'ఒరే' అనగలిగేది, అంటే ప్రేక్షకులు వినగలిగేది సావిత్రి నుంచే. 'మంచి మనసులు'లోని సావిత్రి వేసిన పాత్రకు ఎందరో అభిమానులు. ఆమె నాగేశ్వరరావును అల్లరి పెడుతుంటే మురిసిన స్త్రీలు నాగేశ్వరరావు దక్కకపోతే ఆమె కంటే ఎక్కువ దు:ఖపడ్డారు.

'డాక్టర్ చక్రవర్తి'లో 'నీవు లేక వీణ' పాట సున్నితమైనది. భర్తను తలుచుకుంటూ విరహంతో శృంగార భావనను చాలా సటిల్‌గా చూపుతుంది సావిత్రి. 'పరువము వృధగా బరువుగా సాగే' లైన్ దగ్గర తన చెంపను తనే నిమురుకుని, రెండు చేతులు దగ్గరకు చేర్చి ఒళ్లు విరుచుకుంటుందామె. అసభ్యత లేని ఆ చేష్ట శృంగారాభినయానికి ఆనవాలు.

ఇటువంటి గొప్ప నటి 'గోరింటా పూసింది కొమ్మా లేకుండా' అని తెల్ల వెంట్రుకలతో, బక్క చిక్కి పాడితే, ఎలా ఉన్నా 'సావిత్రి ఉందట' అంటూ మహిళా ప్రేక్షకులు పోటెత్తారు.

సావిత్రి ఘనతలు చెప్పడం చక్కెరలో పలుకులు లెక్కబెట్టడం.

నిరూపణ అక్కర్లేని గొప్పతనం, మహా నటనం సావిత్రిది.

అందుకే ఆమె మహానటి సావిత్రి.

బులియన్

(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
డిసెంబర్ 5న ముగింపు రూ.లలో

హైదరాబాద్		విజయవాడ		విశాఖపట్నం	
బంగారం (24 క్యారెట్లు)	1,28,110	బంగారం (24 క్యారెట్లు)	1,,32,190	బంగారం (24 క్యారెట్లు)	1,29,930
బంగారం (22 క్యారెట్లు)	1,18,090	బంగారం (22 క్యారెట్లు)	1,19,100	బంగారం (22 క్యారెట్లు)	1,19,100
వెండి	1,78,300	వెండి	1,81,100	వెండి	1,96,000

రాజమండ్రి		ప్రొద్దుటూరు		చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	1,32,190	బంగారం (24 క్యారెట్లు)	1,27,850	బంగారం (24 క్యారెట్లు)	1,30,910
బంగారం (22 క్యారెట్లు)	1,22,670	బంగారం (22 క్యారెట్లు)	1,17,620	బంగారం (22 క్యారెట్లు)	1,20,000
వెండి	1,81,100	వెండి	1,78,000	వెండి	1,96,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

'రాష్ట్రాన్ని దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దాలనేది నా స్వప్నం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 255

శనివారం 6-12-2025

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సిరీస్ ఎవరి సొంతం!

నేడు విశాఖలో భారత్, దక్షిణాఫ్రికా చివరి వన్డే.. గెలిచిన జట్టుదే సిరీస్ -13లో

వెండి వెన్నెల జాబిలి

దేవుడు తెలుగువారికి ఇచ్చిన వరం సావిత్రి -ఫ్యామిలీలో



పాక్ తొలి సీడీఎఫ్‌గా మునీర్

దేశ ప్రథమ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్‌గా ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ నియమితులయ్యారని పాకిస్తాన్ రక్షణ శాఖ ప్రకటించింది.

వివరాలు 6లో ▸

పసిడి రూ.1,300 అప్

న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,300 పెరిగి రూ.1,32,900కి చేరింది.

వివరాలు 13లో ▸

వడ్డీ రేట్ల తగ్గింపు జోష్

ఈ ఏడాది ఇప్పటివరకూ ఆర్‌బీఐ నాలుగు సార్లు కోత విధించడం ద్వారా రెపో రేటును 5.25 శాతానికి చేర్చింది.

వివరాలు 13లో ▸

మార్కెట్లకు 'రేట్ల' ఖుషీ

ఆర్‌బీఐ కీలక పాలసీ రేట్ల తగ్గింపుతో సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ 85,712, నిఫ్టీ 26,186 పాయింట్ల వద్ద ముగిశాయి.

వివరాలు 13లో ▸

ఉన్నత శిఖరాలకు

మన బంధం

ఎనిమిది దశాబ్దాల స్నేహానికి నూతన శక్తి, వేగాన్ని జోడిద్దాం

2030 నాటికి 100 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యం

- ప్రధాని మోదీ, రష్యా అధినేత పుతిన్ నిర్ణయం
- ఢిల్లీలో 23వ ఇండియా–రష్యా సదస్సు
- కీలక రంగాల్లో పరస్పర సహకారానికి 11 ఒప్పందాలు
- ఉక్రెయిన్‌పై యుద్ధానికి తెరపడాలని ప్రధాని మోదీ ఆకాంక్ష.. ఉక్రెయిన్–రష్యా మధ్య శాశ్వత శాంతికి సహకరిస్తామని వెల్లడి
- భారత్ తటస్థం కాదు.. శాంతి పక్షమేనని స్పష్టీకరణ.. రష్యా పౌరుల కోసం ఉచిత వీసా పథకాలు ప్రకటించిన మోదీ
- భారత్‌కు నిరంతరాయంగా ఇంధనం సరఫరా చేస్తామన్న పుతిన్.. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా వెనక్కి తగ్గబోమని ఉద్ఘాటన
- బిజినెస్ ఫోరమ్ భేటీకి హాజరైన మోదీ, పుతిన్.. భారీగా పెట్టుబడులు పెట్టాలని వ్యాపారవేత్తలకు మోదీ పిలుపు
- ఇరుదేశాల మధ్య అవరోధాల్లేకుండా వాణిజ్యం జరగాలన్న పుతిన్

2 లో

సదస్సులో ఉమ్మడి ప్రకటన చేస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్, భారత ప్రధాని మోదీ

బలీయ బంధమే ధ్యేయం

- 23వ భారత్–రష్యా సదస్సులో కీలక అంశాలపై చర్చ
- ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం
- ఉమ్మడి ప్రకటన విడుదల చేసిన మోదీ, పుతిన్

6 లో

అసోం తేయాకు, కశ్మీరీ కుంకుమ పువ్వు

- పుతిన్‌కు మోదీ కానుకలు
- రష్యన్ భగవద్గీత కూడా..

మరింతగా 'అణు' సహకారం

ఇండిగో తెచ్చిన

సంక్షోభం

గుత్తాధిపత్యాన్ని అడ్డం పెట్టుకుని వ్యవహారం

విమానాలు రద్దు అవ్వడంతో రాయ్‌పూర్ ఎయిర్‌పోర్టులో అవస్థలు పడుతున్న ప్రయాణికులు

- నిబంధనలు పాటించడం ఇష్టంలేక.. రద్దుల పర్వం
- శుక్రవారం ఒక్కరోజే వెయ్యికిపైగా విమానాలు రద్దు
- గడిచిన 2 రోజుల్లో మరో వెయ్యి విమానాలు కేన్సిల్
- దిగివచ్చిన డీజీసీఏ... తాత్కాలిక మినహాయింపులు
- 'ఇండిగో'లో పైలట్ల డ్యూటీ నిబంధనలు ప్రస్తుతానికి పక్కకు.. దీంతో శనివారం నుంచి పరిస్థితి మారవచ్చన్న ఇండిగో సీఈఓ
- పరిస్థితి పూర్తిగా మామూలుగా అవటానికి రెండుమూడు వారాలు పట్టే అవకాశం

6లో

చుక్కల్లో ఫ్లైట్ చార్జీలు

ఇండిగో సంక్షోభంతో రెక్కలు విప్పుకున్న విమాన చార్జీలు

విదేశాలకు మించిన చార్జీలతో ప్రయాణికుల జేబులు గుల్ల చేస్తున్న వైనం

5లో

న్యూస్‌రీల్

అరటి రైతు మృతదేహానికి హడావుడిగా పోస్టుమార్టం

బలవన్మరణానికి పాల్పడిన అనంతపురం జిల్లా అరటి రైతు నాగలింగమయ్య కుటుంబానికి మద్దతుగా భారీగా రైతులు తరలివస్తారన్న నిఘా వర్గాల సమాచారంతో బాబు ప్రభుత్వం ఉలిక్కిపడింది. ఆయన మృతదేహానికి హడావుడిగా పోస్టుమార్టం చేయించి.. పంపేసింది.

వివరాలు 10లో ▸

తిరుమలలో డ్రోన్ కెమెరా కలకలం

తిరుమలలో శుక్రవారం డ్రోన్ కెమెరా కలకలం రేపింది. టీటీడీ భద్రతను దాటుకుని ఓ భక్తుడు డ్రోన్ కెమెరా ఎగురవేసి.. వీడియోలు తీశాడు. దీనిని గుర్తించిన భక్తులు.. టీటీడీకి సమాచారం ఇవ్వగా.. సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

వివరాలు 10లో ▸

వడ్డీ డబ్బుల కోసం దళిత మహిళను కట్టేసి కొట్టారు

చంద్రబాబు పాలనలో వడ్డీ వ్యాపారులు చెలరేగిపోతున్నారు. ఒంగోలులో అప్పు తీసుకున్న దళిత మహిళను వడ్డీ డబ్బుల కోసం స్తంభానికి కట్టేసి కొట్టారు. గొంతు పిసికి.. చెవి కమ్మలు లాక్కున్నారు.

వివరాలు 10లో ▸

సంక్రాంతికి డీకేకు శుభవార్త!

సంక్రాంతి నాటికి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు శుభవార్త అందనున్నట్లు తెలుస్తోంది. సీఎం సిద్దరామయ్య వర్గంలో ముఖ్యనాయకుడిగా గుర్తింపు పొందిన సతీశ్ జార్కిహోళితో పాటు మంత్రి ప్రియాంక్ ఖర్గే.. డీకే శివకుమార్‌తో చర్చలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వివరాలు 3లో ▸

నేటి గ్రుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹90	ఫారం దగ్గర లైవ్ బర్డ్	135 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	235 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	162 కిలో	స్కిన్ లెస్	267 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇంకంటాక్

ఇళ్లు కూల్చివేత బాధితుల గోడు వింటున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

మా గూడును కూల్చారు

వైఎస్ జగన్‌కు విజయవాడ భవానీపురం బాధితుల మొర

- ప్లాట్లు కొని అన్ని అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్నాం
- 23 ఏళ్ల తర్వాత సొసైటీ పేరిట వచ్చి ఖాళీ చేయమన్నారు
- కోర్టు ఉత్తర్వులు ఉన్నా... మా ఇళ్లను నేలమట్టం చేశారు
- మూడు రోజులుగా భార్యాబిడ్డలతో టెంట్ల కింద ఉంటున్నాం
- న్యాయం చేయాలంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బాధితుల వినతిపత్రం

2 లో

రాష్ట్రంలో

నిరుద్యోగుల పరిస్థితేంటి?

ఎప్పుడూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కిందే పోస్టుల భర్తీనా?

- విద్యా సంస్థలను అడ్డా కూలీల కేంద్రాలుగా మార్చేస్తున్నారు
- విద్యా వ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం.. యూనివర్సిటీలను నాశనం చేస్తుంటే మౌనంగా ఉండలేం

- రాష్ట్ర ప్రభుత్వం, ఎస్వీయూ తీరుపై హైకోర్టు ఆగ్రహం
- అకడమిక్ కన్సల్టెంట్ల నియామక ప్రక్రియపై స్టే

2 లో

వక్రమార్గంలో పరకామణి

కేసు విచారణ

- టీటీడీ మాజీ చైర్మన్ భూమన ధ్వజం
- నిజాయితీ అధికారులకు వేధింపులు
- ప్రభుత్వ తీరుతో బలైన సతీష్ కుమార్
- నాటి బోర్డులోని కొందరు నేడు కూడా సభ్యులే.. నేను తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- లేదంటే మీరు రాజకీయాలు వదిలేస్తారా?
- మీపై కేసులను కొట్టివేయించుకుంటున్న చంద్రబాబూ ప్రాయశ్చిత్తం చేసుకో
- రవిలా మీ ఆస్తులను ప్రభుత్వానికివ్వాలి

5 లో

మహిళ శరీరంలో

సర్జికల్ బ్లేడ్

ఎక్స్‌రే తీయగా మహిళ శరీరంలో కనిపిస్తున్న సర్జికల్ బ్లేడ్

ఆపరేషన్ సమయంలో బ్లేడ్ లోపల పెట్టి కుట్లేసిన వైద్యులు

నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో దారుణం

చంద్రబాబు పాలనలో రోజురోజుకు దిగజారుతున్న ప్రభుత్వాస్పత్రులు

10లో

స్టార్ట్.. యాక్షన్.. కట్!

సినిమా షూటింగ్‌ను తలపించిన మెగా పీటీఎం

క్లాస్‌రూమ్ సెట్టింగ్‌లో పక్కా స్కిట్‌తో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ షో

ముందుగా ఎంపిక చేసిన వారికే మాట్లాడే అవకాశం

స్కూల్ కమిటీ చైర్మన్‌కు వేదికపై చోటు దక్కని వైనం

గత ప్రభుత్వ నాడు-నేడు ఆనవాళ్లు కనిపించకుండా అలంకరణ

విద్యా రంగాన్ని దిగజార్చి.. మళ్లీ పీటీఎంలా?

- మెగా పీటీఎం పేరుతో రూ.కోట్లు ఖర్చు చేస్తున్న వైనం
- ప్రచార యావ తప్ప ప్రగతిని విస్మరించిన సీఎం చంద్రబాబు
- నాసిరకంగా మధ్యాహ్న భోజనం.. నాణ్యత లేని స్టూడెంట్ కిట్లు
- అటకెక్కిన డిజిటల్ విద్యా బోధన.. సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్‌కు మంగళం
- టోఫెల్, సీబీఎస్ఈ రద్దు.. ఐబీ బోధన నిలిపివేత
- తొలి ఏడాది పూర్తిగా తల్లికి వందనం ఎగవేత.. రెండో ఏడాది అరకొర
- వైఎస్ జగన్ సర్కార్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యం

11 లో

పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో ఏర్పాటు చేసిన క్లాస్‌రూం సెట్టింగ్‌లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

• క్రెడిట్ చోరీ..

బాబు బాటలో పవన్

ఐదేళ్ల కిందటే వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన డీడీవోలకు ఇప్పుడు డిప్యూటీ సీఎం హడావుడి

- వైఎస్ జగన్ హయాంలోనే పంచాయతీరాజ్ శాఖలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి పోస్టుల సృష్టి
- గ్రామ, వార్డు సచివాలయాలతో సమన్వయం కోసం ప్రవేశపెట్టిన గత ప్రభుత్వం
- అదనపు సిబ్బంది, కారు, కార్యాలయాల నిర్వహణకు నిధుల కేటాయింపు
- 33 ఏళ్లుగా పదోన్నతులకు నోచుకోని ఎంపీడీవోలకు డీడీవోలుగా ప్రమోషన్
- ఐదేళ్ల నుంచి ప్రతి రెవెన్యూ డివిజన్‌లో పనిచేస్తున్న అధికారులు
- నాడు డీఎల్‌డీవోగా వ్యవహరించగా.. నేడు డీడీవోగా మార్చిన బాబు సర్కారు
- కొత్త వ్యవస్థ, కార్యాలయాలు ప్రవేశపెట్టింది జగన్.. తన ఆలోచనలుగా చెప్పుకొన్న పవన్

3లో



GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Panchayat Raj and Rural Development Department–Strengthening the District Administration - Creation of a new post named as Divisional Development Officer in Panchayat Raj Department as a part of the transformative governance initiative by forming Gram/Ward Volunteers, Secretariat system, Joint Collector (V&WS and Development) – Orders – Issued.

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (E.V) DEPARTMENT

G.O.Ms.No.674, Date: 30/09/2020

పంచాయతీరాజ్ శాఖలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి పోస్టులను సృష్టిస్తూ 2020 సెప్టెంబర్ 30న అప్పటి వైఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో

క్లుప్తంగా...

'పల్నాడు'లో రోడ్డు ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

సాక్షి, అమరావతి: పల్నాడు జిల్లా గణపవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృత్యువాతపడడంపై మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత విషాదకరమన్నారు. ఎంతో ఉన్నత భవిష్యత్ ఉన్న విద్యార్థులు ఇలా ప్రమాదంలో మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్‌గా జస్టిస్ రవినాథ్ తిల్హరీ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్‌గా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీ నామినేట్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. హైకోర్టులో సీనియారిటీలో 3వ స్థానంలో ఉన్న న్యాయమూర్తి హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించడం సంప్రదాయంగా వస్తోంది. లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ పోస్టుకు జస్టిస్ తిల్హరీని ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ నామినేట్ చేశారు. ఇప్పటి వరకు ఆ స్థానంలో జస్టిస్ రావు రఘునందన్‌రావు ఉన్నారు.

సీఐడీ, ఏసీబీ నివేదికలను సీజే ధర్మాసనం ముందుంచండి

పరకామణి కేసులో రిజిస్ట్రార్‌కు హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశం

సాక్షి, అమరావతి: పరకామణిలో జరిగిన రూ.72వేల విలువైన 900 డాలర్ల చోరీ కేసు వ్యవహారంపై సీఐడీ, ఏసీబీ నివేదికలను ప్రధాన న్యాయమూర్తి (సీజే) ధర్మాసనం ముందుంచాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను హైకోర్టు సింగిల్ జడ్జి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. చోరీ వ్యవహారంపై సీఐడీ అలాగే నిందితుడు రవికుమార్ ఆస్తులపై ఏసీబీ దర్యాప్తు చేసి సంబంధిత నివేదికలను రిజిస్ట్రార్ ద్వారా శుక్రవారం న్యాయమూర్తి ముందు ఉంచాయి. అయితే ఈ కేసును రాజీ చేస్తూ లోక్ అదాలత్ జారీ చేసిన ఉత్తర్వుల చట్టబద్ధతను తేల్చే వ్యవహారంపై సీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరుపుతున్న నేపథ్యంలో... సీఐడీ, ఏసీబీ నివేదికలను ఆ బెంచ్ ముందుంచడమే సముచితమని న్యాయమూర్తి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. తదుపరి విచారణను ఈ నెల 9కి వాయిదా వేశారు. శ్రీవారి పరకామణి చోరీ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై దాఖలైన ఒక పిటిషన్‌ను గతంలో విచారించిన న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఈ వ్యవహారంపై సీఐడీ, ఏసీబీ దర్యాప్తులకు ఆదేశించారు. అలాగే లోక్ అదాలత్ జారీ చేసిన ఉత్తర్వుల చట్టబద్ధతను తేల్చే వ్యవహారాన్ని ధర్మాసనానికి నివేదించారు. కాగా, ఈ వ్యవహారంలో తనను ఇంప్లీడ్ చేయాలని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి తాజాగా దాఖలు చేసిన ఒక పిటిషన్‌ను సరైన సమయంలో పరిశీలిస్తానని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

జడ్జి గారూ.. ప్రిన్సిపాల్ వేధిస్తున్నారు

సత్యవేడు కోర్టు జడ్జికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫిర్యాదు

సత్యవేడు కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత తమను మానసికంగా, భౌతికంగా వేధిస్తున్నారని విద్యార్థులందరూ కలిసి సత్యవేడు కోర్టు జడ్జి వెంకటనాగరాజుకు వినతి పత్రాలు అందజేశారు. శుక్రవారం సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక కోర్టు ఆవరణలో ప్రిన్సిపాల్ తీరును నిరసిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రోజువారీ హాజరు విషయంలో నియమాలు ఉల్లంఘిస్తూ తరగతిలో ఉపాధ్యాయులున్నా, ప్రతి క్లాస్‌లోనూ ప్రిన్సిపాల్ స్వయంగా విద్యార్థుల హాజరు పట్టీని నమోదు చేస్తున్నారన్నారు. స్కాలర్ షిప్, పరీక్షల ఫీజు సమయాల్లో తనకు నచ్చినవారికే బయోమెట్రిక్ చేస్తూ ఇతర విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల ఎదుటే లెక్చరర్లను దూషిస్తున్నారని కొందరు అధ్యాపకులు చెప్పారు. తమ సమస్యలు విన్న న్యాయమూర్తి ప్రిన్సిపాల్‌పై పీఎల్‌సీ నమోదు చేశారని పేర్కొన్నారు.

మా గూడును కూల్చారు

వైఎస్ జగన్‌కు విజయవాడ భవానీపురం బాధితుల మొర

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడుతున్న బాధితులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ''ఎన్నో ఏళ్లపాటు పైసాపైసా కూడబెట్టి కట్టుకున్న గూడును నేలమట్టం చేసి రోడ్డు పాల్జేశారు. బాబు సర్కారు వచ్చాక మాపై దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయి. ఈ ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరించింది. ఇళ్లలోని సామగ్రి మొత్తం నష్టపోయి మూడు రోజులుగా భార్యాబిడ్డలతో టెంట్ల కింద ఉంటున్నాం. ఎమ్మెల్యే గాని, ఎంపీ గాని మాట సాయం చేసిన పాపాన పోలేదు. మాకు మీరే న్యాయం చేయాలి. మా జీవితాలను నిలబెట్టాలి'' అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను విజయవాడ భవానీపురం జోజినగర్‌లో ఇళ్ల కూల్చివేతకు గురైన బాధితులు వేడుకున్నారు. శుక్రవారం ఉదయం 42 ప్లాట్ల యజమానులు ఆయనను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకొని వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నుంచి తాము ఎదుర్కొన్న వేధింపులను వివరించి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటానని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు... ''మేం 23 ఏళ్ల క్రితం భవానీపురం జోజినగర్ వద్ద అబ్దుల్ మజీద్ నుంచి స్థలాలు కొనుగోలు చేశాం. ప్రభుత్వానికి ఫీజులు చెల్లించి ఇళ్లు నిర్మించుకున్నాం. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నాం. కానీ, మా స్థలాలు శ్రీ లక్ష్మీరామ కోఆపరేటివ్ సొసైటీకి చెందినవని, కోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని, ఖాళీ చేయాలని, లేదంటే కూల్చివేస్తామని నోటీసులిచ్చారు. మమ్మల్ని కిరాయి గూండాలతో వచ్చి అనేకసార్లు బెదిరించారు. పోలీసులను కలిశాం. చాలామంది నాయకులకు చెప్పినా న్యాయం జరగలేదు.

కోర్టు ఉత్తర్వులున్నా వినలేదు...

మా విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలకు ఉపక్రమించవద్దని గత నెల 3న సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కానీ, ఈ నెల 3వ తేదీన బుధవారం 300 మందిపైగా పోలీసులు, శ్రీ లక్ష్మీరామ కోఆపరేటివ్ సొసైటీ వారు ఆరు జేసీబీలతో వచ్చి మా ఇళ్లను కూల్చివేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు వస్తాయని, కాళ్లావేళ్ల ప్రాథేయపడి నాలుగు గంటల సమయం కోరినా కనీసం మానవత్వం చూపలేదు. వందలాది పోలీసులతో వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇంట్లో సామాన్లను కూడా బయటికి తెచ్చుకోనివ్వలేదు. పిల్లలకు పాలు, మంచినీళ్లు అందించే అవకాశం ఇవ్వకుండా మా ఇళ్లను మా కళ్లముందే కూల్చివేశారు. చర్చిని అయినా కూల్చొద్దని ప్రాథేయపడ్డాం. కానీ, మాకెవరు అడ్డు వస్తారో చూస్తామంటూపడగొట్టారు. డిసెంబరు 31 వరకు 42 ప్లాట్లపై చర్యలు తీసుకోవద్దని, తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు పూర్తి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులను చూపాక పోలీసులు వెళ్లిపోయారు. అప్పటికే అంతా అయిపోయింది'' అని వాపోయారు. ప్లాట్ల యజమానులు వైఎస్ జగన్‌ను కలిసిన సమయంలో వైఎస్సార్‌సీపీ నేతలు తలశిల రఘురాం, దేవినేని అవినాష్, వెలంపల్లి, భాగ్యలక్ష్మి, పోతిన మహేష్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి ఏంటి?

సాక్షి, అమరావతి: బోధనా సిబ్బంది పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయకుండా ఎప్పటికప్పుడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక పద్ధతుల్లో భర్తీ చేస్తుంటే రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. తాత్కాలిక పోస్టులతో యువతను దోచుకుంటున్నారని ఘాటుగా వ్యాఖ్యానించింది. అసంబద్ధ నిర్ణయాలతో విద్యా సంస్థలను అడ్డా కూలీల కేంద్రాలుగా మార్చేస్తున్నారంటూ మండిపడింది. నాణ్యమైన విద్యను పొందడం విద్యార్థుల హక్కు అని తేల్చి చెప్పింది. విధాన నిర్ణయం పేరు చెప్పి ఆ హక్కులను కాలరాయలేరని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ముఖ్యంగా విశ్వవిద్యాలయాలను నాశనం చేస్తుంటే మౌనంగా ఉండలేమని హైకోర్టు స్పష్టం చేసింది. పోస్టుల భర్తీ ప్రభుత్వ విధాన నిర్ణయమని, అందులో కోర్టు జోక్యం తగదని ఈ సందర్భంగా యూనివర్సిటీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ చేసిన వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసే నిమిత్తం.. లేని పోస్టులను ఎలా సృష్టిస్తారని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. పోస్టే లేకుంటే దానిని తాత్కాలికంగా భర్తీ చేయడమన్న ప్రశ్నే ఉత్పన్నం కాదంది. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లోని పలు విభాగాల్లో 2025–26 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం కోసం యూనివర్సిటీ రిజిస్ట్రార్ అక్టోబర్ 31న జారీ చేసిన నోటిఫికేషన్ అమలును ఈ సందర్భంగా నిలిపివేసింది. దీనికి అనుమతినిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఎస్వీయూ రిజిస్ట్రార్‌లను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

అప్పీల్ నేపథ్యం ఇదీ..

- ఎస్వీయూ అక్టోబర్ 31 నోటిఫికేషన్ రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్లుగా పనిచేస్తున్న డాక్టర్ కె.కిషోర్ కుమార్‌రెడ్డి, డాక్టర్ ఎస్.శివశంకర్, మరో ప్రైవేటు ఉద్యోగి రెడ్డివారి అర్జున్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
- ఈ పిటిషన్‌పై జోక్యానికి గత నెల 26న సింగిల్ జడ్జి బెంచ్ నిరాకరించింది.
- దీనిపై హైకోర్టు ధర్మాసనం వద్ద అప్పీల్ దాఖలైంది
- అప్పీల్‌దారుల తరఫు న్యాయవాది మునకల వెంకటరమణ వాదనలు వినిపిస్తూ.. అన్నీ అర్హతలున్నా ప్రస్తుత నియామకాలకు సంబంధించి పిటిషనర్లను అసలు పరిగణనలోకే తీసుకోవడం లేదని ధర్మాసనానికి విన్నవించారు.

ఉన్నత శిఖరాలకు మన బంధం

ఎనిమిది దశాబ్దాల స్నేహానికి నూతన శక్తి, వేగాన్ని జోడిద్దాం

2030 నాటికి 100 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యం

భారత ప్రధాని మోదీ, రష్యా అధినేత పుతిన్ నిర్ణయం

న్యూఢిల్లీ: భారత్, రష్యా ద్వైపాక్షిక సంబంధాలను ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఇరుదేశాల అధినేతలు నిర్ణయించారు. ఎనిమిది దశాబ్దాల స్నేహ సంబంధాలకు నూతన శక్తి, వేగాన్ని జోడించాలని తీర్మానించారు. అమెరికా టారిఫ్‌లు, ఆంక్షల నేపథ్యంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయానికొచ్చారు. ఇందులో భాగంగా ఆర్థిక–వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రకటించారు. ఉక్రెయిన్‌లో ఘర్షణకు సాధ్యమైనంత త్వరగా తెరపడాలని తాము కోరుకుంటున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా అధినేత పుతిన్‌కు స్పష్టంచేశారు. శాంతియుత మార్గాల్లో సమస్య పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. ఉక్రెయిన్–రష్యా విషయంలో భారత్ తటస్థంగా లేదని.. శాంతిపక్షం వైపే ఉందని స్పష్టంచేశారు. ఆ రెండు దేశాల మధ్య శాశ్వత శాంతికి తమ వంతు సహకారం కచ్చితంగా అందిస్తామన్నారు. మోదీ, పుతిన్ శుక్రవారం ఢిల్లీలో 23వ భారత్–రష్యా సదస్సులో పాల్గొన్నారు. ఇరుదేశాల సంబంధాల్లో పురోగతితోపాటు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, రవాణా, వలసలు, ఆహార భద్రత, షిప్పింగ్, ప్రజల మధ్య అనుసంధానం తదితర అంశాల్లో పరస్పర సహకారానికి సంబంధించి ఇరుపక్షాలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. రక్షణ రంగంలో ఆయుధాలు, మిలటరీ హార్డ్‌వేర్ తయారీలో సహకారానికి ఒప్పందం కుదిరింది. రెండు దేశాల మధ్య వార్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా 'ఆర్థిక సహకార కార్యక్రమం'పై భారత్, రష్యా అంగీకారానికి వచ్చాయి. సదస్సు అనంతరం మోదీ, పుతిన్ ఉమ్మడిగా మీడియాతో మాట్లాడారు.

ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సందర్శకుల పుస్తకంలో సంతకం చేస్తున్న పుతిన్. చిత్రంలో ప్రధాని మోదీ

ధ్రువ నక్షత్రంలా మన స్నేహం

ప్రపంచం గత ఎనిమిది దశాబ్దాలుగా ఎన్నో ఒడిదొడుకులకు, సమస్యలకు సాక్షిగా నిలుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. మానవాళికి సవాళ్లు, సంక్షోభాలు ఎదురవుతూనే ఉన్నాయని తెలిపారు. ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో ఎలాంటి ప్రతికూల పరిణామాలు సంభవించినా భారత్–రష్యా స్నేహం మాత్రం ధ్రువ నక్షత్రంలా స్థిరంగా నిలిచే ఉంటోందని స్పష్టంచేశారు. పరస్పర గౌరవం, లోతైన విశ్వాసం ఆధారంగా ఈ బంధం నిర్మితమైందని, కాల పరీక్షకు నిలిచిందని అన్నారు. ఈ పునాదిని ఇంకా పటిష్టంగా మార్చుకొనే దిశగా పరస్పర సహకారమే లక్ష్యంగా అన్ని అంశాలపై చర్చించామని చెప్పారు. ఆర్థిక సహకారాన్ని కొత్త శిఖరాలకు చేర్చడం ఉమ్మడి ప్రాధాన్యత కలిగిన అంశమని వివరించారు. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను వైవిధ్యంగా, సమతుల్యంగా, సుస్థిరంగా మార్చబోతున్నట్లు వివరించారు. రష్యా పౌరుల కోసం 30 రోజుల ఉచిత ఈ–టూరిస్టు వీసా, 30 రోజుల ఉచిత గ్రూప్ టూరిస్ట్ వీసాను మోదీ ప్రకటించారు. త్వరలోనే ఇవి అమల్లోకి వస్తాయన్నారు.

ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలి

భారత్–రష్యా భాగస్వామ్యానికి ఇంధన భద్రత, పౌర అణు ఇంధన రంగాల్లో సహకారం చాలా కీలకమని ప్రధానమంత్రి గుర్తుచేశారు. ఇరుదేశాల నడుమ 'గెలుపు–గెలుపు సహకారాన్ని' ఇలాగే కొనసాగిస్తామన్నారు. ప్రపంచమంతటా సప్లై చైన్స్ భద్రంగా, వైవిధ్యంగా ఉండాలంటే భారత్, రష్యా మధ్య అరుదైన ఖనిజాల విషయంలో సహకారం చాలా ముఖ్యమని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంపై రెండు దేశాలు భుజం భుజం కలిపి పనిచేస్తున్నాయని గుర్తుచేశారు. భారత్‌లోని పహల్గాం ఉగ్రదాడి, రష్యాలోని క్రోకస్ సిటీ హాల్‌పై ఉగ్రదాడి మూలాలు ఒక్కటేనని చెప్పారు. ఉగ్రవాదం అనేది మానవీయ విలువలపై ప్రత్యక్ష దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాద రక్కసిని ఖతం చేయడానికి ప్రపంచ దేశాలన్నీ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. రహస్య అజెండాలు, ద్వంద్వ ప్రమాణాలు పక్కనపెట్టి ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని ప్రపంచ దేశాలకు స్పష్టంచేశారు.

'మేక్ ఇన్ ఇండియా'కు చోదక శక్తి

భారత్, రష్యా ప్రజల మధ్య అనుసంధానం మరింత పెరగాలని నరేంద్ర మోదీ చెప్పారు. ఇందు కోసం ఇంటర్నేషనల్ నార్త్ సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్, నార్తన్ సీ రూట్, చెన్నై–వ్లాడివోస్టోక్ కారిడార్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు. రష్యా సహకారంతో ధ్రువపు ప్రాంతాల్లో భారత నావికులకు శిక్షణ ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల భారతీయ యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. నౌకల నిర్మాణంలో సహకారాన్ని మెరుగుపర్చుకుంటున్నామని, 'మేక్ ఇన్ ఇండియా'కు ఇదొక చోదక శక్తి అవుతుందన్నారు. భారత్–రష్యా సంబంధాలను బలోపేతం చేయడానికి తిరుగులేని అంకితభావం ప్రదర్శిస్తున్నారంటూ పుతిన్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. మానవ వనరులను ఇచ్చిపుచ్చుకోవడానికి రష్యాతో రెండు ఒప్పందాలు చేసుకున్నామని వెల్లడించారు.

భారత ఇంధన అవసరాలు తీరుస్తాం

భారత్, రష్యా మధ్య ప్రస్తుతం ఏటా 64 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతోందని, దీన్ని 100 బిలియన్ డాలర్లకు పెంచబోతున్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ తేల్చిచెప్పారు. తమపై ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా, ఆంక్షలు విధించినా భారత ఇంధన అవసరాలను తీరుస్తామని హామీ ఇచ్చారు. చమురు, గ్యాస్, బొగ్గు సరఫరా విషయంలో తాము విశ్వసనీయమైన సరఫరాదారులమని తేల్చి చెప్పారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌కు నిరంతరాయంగా ఇంధనం సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. భారత ఉత్పత్తుల కోసం రష్యా మార్కెట్లను మరింతగా అందుబాటులోకి తీసుకొస్తామని పుతిన్ సంకేతాలిచ్చారు. అలాగే చిన్న, మధ్య తరహా అణు రియాక్టర్లు, ఫ్లోటింగ్ అణు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణానికి సహకరించుకోవడానికి భారత్, రష్యా ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. వ్యవసాయం, ఔషధాల వంటి రంగాల్లో అణు టెక్నాలజీని వాడుకోవడానికి భారత్‌కు సహకరిస్తామన్నారు. భారత్, రష్యాలు ఒకే ఆలోచనా ధోరణితో బహుళ ధ్రువపు ప్రపంచం దిశగా పని చేస్తున్నాయని పుతిన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ విషయంలో శాంతియుత పరిష్కారం కోసం యత్నిస్తున్నామని వివరించారు. పహల్గాం ఉగ్రవాద దాడిని పుతిన్ తీవ్రంగా ఖండించారు.

గడువు కంటే ముందే సాధిస్తాం: మోదీ

2030 100 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్య లక్ష్యాన్ని గడువు కంటే ముందే సాధిస్తామని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు. భారత్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని రష్యా వ్యాపారవేత్తలను ఆహ్వానించారు. శుక్రవారం ఇండియా–రష్యా బిజినెస్ ఫోరమ్ సమావేశంలో పుతిన్‌తో కలిసి మోదీ పాల్గొన్నారు. భారత్, యూరేషియన్ ఎకనామిక్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)పై చర్చలు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. వ్యాపారమైన, దౌత్యమైనా రెండు వర్గాల మధ్య భాగస్వామ్యానికి పునాది పరస్పర విశ్వాసమేనని వివరించారు. భారత్–రష్యా సంబంధాలకు ఈ విశ్వాసమే గొప్ప బలమని అన్నారు. తయారీ రంగంలో భారత్‌తో చేతులు కలపాలని పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. 'మేక్ ఫర్ ద వరల్డ్' మన లక్ష్యం కావాలన్నారు. భారత్‌లో పౌర అణు ఇంధన రంగాన్ని ప్రారంభించబోతున్నామని ప్రకటించారు. దీంతో ప్రజలకు కొత్త అవకాశాలు లభిస్తాయన్నారు. ఇది పాలనా సంస్కరణ కాదని.. మానసిక వైఖరిలో సంస్కరణ అని ఉద్ఘాటించారు. కొత్త రకం టీకాలు, క్యాన్సర్ చికిత్సలను అభివృద్ధికి భారత్, రష్యా సహకరించుకోవాలన్నారు. ఎరువులు, సిమెంట్, సిరామిక్స్, ఎలక్ట్రానిక్ రంగాల్లోనూ కలిసి పనిచేయాలన్నారు.

వాణిజ్య ఒప్పందంతో అడ్డంకులు తొలగిపోతాయి: పుతిన్

భారత్, ఐదు దేశాలతో కూడిన యూరేషియన్ ఎకనామిక్ యూనియన్(ఈఏఈయూ) మధ్య వాణిజ్య ఒప్పందం త్వరగా అమల్లోకి రావాలని, దీనివల్ల భారత్, రష్యా మధ్య సరుకులు, సేవలు, పెట్టుబడుల ప్రవాహానికి అడ్డంకులు తొలగిపోతాయని పుతిన్ స్పష్టంచేశారు. ఈఏఈయూలో రష్యా, అర్మేనియా, బెలారస్, కజకిస్తాన్, కిర్గిజిస్తాన్ సభ్యదేశాలు. ఇండో–రష్యా బిజినెస్ ఫోరమ్ భేటీలో పుతిన్ మాట్లాడారు. 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్య లక్ష్యాన్ని సాధించాలంటే ఇరుదేశాలు, వ్యాపార వర్గాలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. భారత్, రష్యా మధ్య ఎలాంటి అవరోధాలు లేకుండా వాణిజ్యం జరిగితేనే మనం అనుకున్నది సాధించవచ్చని చెప్పారు. వేర్వేరు రంగాల్లో భారత్‌లో బహుముఖ సంబంధాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. భారత్ నుంచి వస్తువులు, సేవలను భారీగా దిగుమతి చేసుకోవడానికి రష్యా సంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. దృఢమైన ద్వైపాక్షిక భాగస్వామ్యం, విశ్వసనీయమైన చెల్లింపులు, బీమా వ్యవస్థలు లేకుండా స్వేచ్ఛా వాణిజ్యం గురించి ఆలోచించలేమని పేర్కొన్నారు. రెండు దేశాల బంధం కేవలం వాణిజ్యానికే పరిమితం కాకూడదని చెప్పారు. పారిశ్రామిక బంధాన్ని పెంపొందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో సహకారానికి సిద్ధంగా ఉన్నామని పుతిన్ ప్రకటించారు. భారత్, రష్యా వాణిజ్య లోటును తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

11 ఒప్పందాలపై సంతకాలు

23వ ఇండియా–రష్యా సదస్సు సందర్భంగా మొత్తం 11 ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. నైపుణ్యం కలిగిన కార్మికుల వలసలు, ఆహార భద్రత, షిప్పింగ్, ఎరువులు, ఆరోగ్య సంరక్షణ, శాస్త్రీయ పరిశోధనలు, విద్య తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఈ ఒప్పందాలు కుదిరాయి. ప్రతిభావంతులైన భారతీయ కార్మికులను తమ దేశంలో నియమించుకోవడానికి వీలుగా రష్యా ప్రభుత్వం భారత్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

ఇళ్ల కూల్చివేత వెనుక లోకేశ్

- కబ్జాకోరులకు చంద్రబాబు సర్కారు వెన్నుదన్ను
- ధ్వజమెత్తిన వైఎస్సార్‌సీపీ నేతలు
- భవానీపురంలో ఇళ్ల కూల్చివేత బాధితులకు పరామర్శ

జోజి నగర్ బాధితులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

భవానీపురం (విజయవాడపశ్చిమ): విజయవాడ భవానీపురం జోజినగర్‌లో 42 ప్లాట్లలో ఇళ్ల కూల్చివేత వెనుక మంత్రి లోకేశ్ ఉన్నారని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు. చంద్రబాబు సర్కారుకు ఇళ్లు కూల్చివేయడమే తప్ప కట్టిన చరిత్ర లేదని విమర్శించారు. జోజినగర్‌లో ఇళ్ల కూల్చివేసిన ప్రాంతాన్ని శుక్రవారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాశ్, మాజీమంత్రి, పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర మేయర్, పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు రాయన భాగ్యలక్ష్మి పరిశీలించారు. బాధితుల్ని పరామర్శించారు. బాధితులు నేతల వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమను కోలుకోలేని విధంగా దెబ్బతీశారని కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సుమారు 2.17 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారంటే దానివెనుక కచ్చితంగా ప్రభుత్వ పెద్దల అండ, వెన్నుదన్ను ఉండే ఉంటాయని పేర్కొన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో 200 మంది పోలీసులు రౌడీల్లా వచ్చి ఇళ్లల్లోవారిని బయటకు లాక్కొచ్చి కూల్చేశారని చెప్పారు.

అచ్చెన్నా.. టెక్కలిలో ధాన్యంపై కుక్కలేలా?

ఆరుగాలం కష్టించి కంటికి రెప్పలా సాకి పంటలు పండించిన రైతులను చంద్రబాబు కూటమి ప్రభుత్వం రాసిరంపానబెడుతోంది. విత్తు నుంచి విక్రయం వరకు చిత్రహింసలు పెడుతోంది. చివరికి మద్దతు ధర కల్పించకుండా తీరని వేదన మిగులుస్తోంది. ఫలితంగా రైతులు పంట ఉత్పత్తులను పశువులు, జంతువులకు మేతగా వదిలేస్తున్నారు. దీనికి సాక్షాత్తూ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సొంత నియోజకవర్గం టెక్కలి మండలం కె.కొత్తూరు సమీపంలో కనిపించిన ఈ చిత్రమే పరాకాష్ట. ఏకంగా ధాన్యం రాశిపై శునకాలు తిష్టవేయడం కర్షకుల దైన్యాన్ని కళ్లకు కడుతోంది. సర్కారు దుష్టపాలనకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది.

– టెక్కలి

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899

క్రెడిట్ చోరీ..
బాబు బాటలో పవన్

ఐదేళ్ల కిందటే వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీడీవోలకు ఇప్పుడు డిప్యూటీ సీఎం హడావుడి

మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన మచిలీపట్నం డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసు

కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలోని 3వసచివాలయంపై ఏర్పాటు చేసిన డీడీడీవో కార్యాలయం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామంలో గ్రామ సచివాలయ భవనంలో ప్రారంభించిన డీడీవో కార్యాలయం

సాక్షి, అమరావతి: ఎగవేతలు... అడ్డగోలు కోతలు తప్ప ఏడాదిన్నర నుంచి చేసిన మంచి పని ఒక్కటీ లేదు..! చెప్పుకోవడానికి ఏమీ లేదు..! దీంతో చంద్రబాబు సర్కారు గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల క్రెడిట్ చోరీకి పాల్పడుతోంది...! వైఎస్సార్‌సీపీ హయాంలో విప్లవాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను యథేచ్ఛగా తన ఖాతాలో వేసుకుంటోంది..! వైఎస్ జగన్ వినూత్న ఆలోచనలను చంద్రబాబు ప్రభుత్వం అటుఇటు మార్చి తమ గొప్పలుగా చెప్పుకుంటోంది. వేగంగా జరుగుతున్న ఈ క్రెడిట్ చోరీలో సీఎం చంద్రబాబు దారిలోనే ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెళ్తున్నారు. పవన్ గురువారం 77 డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను (డీడీవో) ప్రారంభిస్తూ, అవి తన ఆలోచన నుంచి పుట్టాయంటూ ప్రకటించుకున్నారు. కానీ, వాస్తవం మాత్రం వేరు.

దశాబ్దాల ఎదురుచూపులకు తెరదించి

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో 1987లో మండల వ్యవస్థను తీసుకురాగా... కీలకమైన ఎంపీడీవోలకు 33 ఏళ్ల పాటు పదోన్నతులు లేవు. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ ప్రభుత్వం ఎంపీడీవోలకు పదోన్నతులు కల్పించేందుకు నిర్ణయించింది. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి వ్యవస్థను తెచ్చారు. అప్పటివరకు ఎంపీడీవోలు వేర్వేరు సంఘాలుగా వేరుపడి సీనియారిటీ జాబితాపై వాళ్లలో వాళ్లే కోర్టుల్లో కేసులు వేసుకుంటూ గొడవలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చొరవ చూపి... గ్రామ, వార్డు సచివాలయాలతో సమన్వయం చేసుకునేలా డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి పోస్టులను ప్రవేశపెట్టింది. ఈ మేరకు ఒకేసారి పెద్ద సంఖ్యలో ఎంపీడీవోలకు పదోన్నతులు కల్పించింది. అలా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఐదేళ్ల క్రితం 2020 సెప్టెంబరులో 'డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాల'ను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ కార్యాలయాల్లో సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితర సిబ్బందితో ఏడుగురు చొప్పున నియామకానికి వైఎస్ జగన్ ప్రభుత్వం 2020 సెప్టెంబరు 30న జీవో నంబరు 674ను జారీ చేసింది. దీంతోపాటు కార్యాలయాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు, ఫర్నీచర్ కొనుగోలుతో పాటు అద్దెకు కారు వాడుకునేలా, ఇతర నిర్వహణ ఖర్చులకు సైతం నిధులు కేటాయించింది. తద్వారా పెద్దఎత్తున ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఊరూవాడా అందరికీ అందేలా కృషి చేసింది. సుదీర్ఘ కాలం ఎదురుచూపులకు తెరపడుతూ డీడీవోలుగా పదోన్నతి పొందిన ఉత్సాహంతో అధికారులు సైతం సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Panchayat Raj and Rural Development Department–Strengthening the District Administration - Creation of a new post named as Divisional Development Officer in Panchayat Raj Department as a part of the transformative governance initiative by forming Gram/Ward Volunteers, Secretariat system, Joint Collector (V&WS and Development) – Orders – Issued.

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (E.V) DEPARTMENT

G.O.Ms.No.674, Date: 30/09/2020
Read the following: -

B. PROVISION OF MINISTERIAL STAFF TO THE POST OF DIVISIOSIONAL DEVELOPMENT OFFICER:

The following Ministerial staff will be provided by diverting the staff along with the post from ZPPs of the concerned District.:-

Sl.No.	Designation	No.of staff required.
1	Administrative Officer (Superintendent)	1
2	Senior Assistant	1
3	Junior Assistant	1
4	DEO/Typist	2
5	Office Subordinate	2

పంచాయతీరాజ్ శాఖలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి, ఇతర పోస్టులను సృష్టిస్తూ 2020 సెప్టెంబర్ 30న అప్పటి వైఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Public Services – The Andhra Pradesh Panchayat Raj and Rural Development Service Rules, 2001 – Amendments – Notification – Orders – Issued.

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT [E.V] DEPARTMENT

G.O.Ms.No.35 Dated:07-04-2025
Read the following:

Divisional Development Officer(DDO)/District Panchayat Officer(DPO) including Gazetted Instructor (Panchayats) /Deputy Chief Executive Officer of ZP (Dy.CEO)	(i) By Direct Recruitment (ii)By promotion from category of MPDO/DIPO (iii) By appointment by transfer from Section Officers/PS from A.P. Secretariat under Single Unit of General Administration Department.	Government

2020 లోనే ఏర్పాటైన డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులను డీడీవోలుగా పేర్కొంటూ 2025 ఏప్రిల్‌లో చంద్రబాబు ప్రభుత్వం జారీ చేసిన జీవో

అక్షరం మార్చేసి అదే కొత్తగా ప్రచారం

ఉప ముఖ్యమంత్రి పవన్ సొంత ఆలోచనగా ప్రకటించుకున్న డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు (డీడీవో) ఐదేళ్లుగా రాష్ట్రమంతా పనిచేస్తూనే ఉన్నాయి. కానీ, కొత్తవి అన్నట్లుగా చెప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారు. డీడీవోలను వైఎస్ జగన్ ప్రభుత్వంలో సంక్షిప్తంగా డీఎల్‌డీవోలుగా పిలిచేవారు. ఎంపీడీవోల నుంచి పదోన్నతి పొందిన నేపథ్యంలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి హోదాను డీఎల్‌డీవోగా కొనసాగించారు. కాగా, బాబు సర్కారు ప్రస్తుతం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి హోదాలో డివిజనల్ అన్న పదానికి సంక్షిప్తంగా 'డీఎల్'కు బదులు కేవలం 'డీ'ని మాత్రమే పేర్కొంటూ... డీఎల్‌డీవోను డీడీవోగా మార్చింది. గతంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో రెవెన్యూ డివిజన్ స్థాయిలో డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి (డీఎల్‌పీవో), డ్వామా (ఉపాధి హామీ పథకం) ఏపీడీ కార్యాలయం, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీఎల్‌డీవో) కార్యాలయాలు వేర్వేరుచోట్ల పనిచేశాయి. బాబు ప్రభుత్వం డీఎల్‌పీవోతో పాటు ఉపాధి హామీ ఏపీడీ కార్యాలయాలను కూడా డీడీవో కార్యాలయంలోనే కొనసాగించేందుకు నిర్ణయించింది. ఒకేచోట ఉన్నప్పటికీ, డీడీవో కార్యాలయాల్లో డీడీవో పర్యవేక్షణలో డీఎల్‌పీవోలు, ఉపాధి హామీ ఏపీడీలు వేర్వేరుగా పనిచేస్తారని పంచాయతీరాజ్ అధికారులు పేర్కొంటున్నారు.

గ్రామ సచివాలయాల్లోనే ఈ కార్యాలయాలు

డిప్యూటీ సీఎం పవన్ ప్రారంభించిన డీడీవో కార్యాలయాలు కూడా కూటమి ప్రభుత్వం నిర్మించినవి కాకపోవడం గమనార్హం. వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రతి ఊరిలో రెండంతస్తులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలను డీడీవో కార్యాలయాలకు వాడుకుంటున్నట్లు పంచాయతీరాజ్ అధికారులు చెబుతున్నారు. చాలాచోట్ల కింది అంతస్తులో గ్రామ సచివాలయం ఉండగా, పైఅంతస్తును డీడీవో కార్యాలయాలకు కేటాయించారు.

మంత్రులదీ అదేదారి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.42లక్షలతో నిర్మించిన పీఆర్ వసతి గృహం

అప్పటి ఆర్థిక మంత్రి భవనాన్ని ప్రారంభించిన శిలాఫలకం (ఫైల్)

డోన్: టీడీపీ కూటమి ప్రభుత్వంలో క్రెడిట్ చోరీ సంస్కృతిని చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలూ కొనసాగిస్తున్నారు. సొమ్మొకరిది సోకొకరిది అన్న చందంగా గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులన్నీ తామే చేశామని గప్పాలు కొట్టుకుంటున్నారు. తాజాగా రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సైతం ఇదే బాటను అనుకరించారు. వివరాల్లోకెళ్తే.. నంద్యాల జిల్లాలోని డోన్ పట్టణంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.42లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని 2024 జనవరి 28న అప్పటి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఇప్పుడు ఆ భవనాన్ని తామే నిర్మించామంటూ చంద్రబాబు సర్కార్‌లోని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గురువారం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయంగా ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ ప్రారంభకులుగా, సభ అధ్యక్షులుగా డోన్ టీడీపీ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, ఫరూక్‌లు పాల్గొన్నట్లు కొత్త శిలాఫలకాన్ని వేయించారు. ఇది చూసిన స్థానికులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభిస్తూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఆర్భాట ప్రచారాలు చేసుకుంటోందని విమర్శలు గుప్పిస్తున్నారు. భవనం వద్ద రెండేళ్ల క్రితం అప్పటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించినట్లు స్పష్టంగా శిలాఫలకం కనిపిస్తోంది. అయినప్పటికీ నిస్సిగ్గుగా ఇలా క్రెడిట్ చోరీ చేయడంపై ముక్కున వేలేసుకుంటున్నారు.

కోటి సంతకాలకు అనూహ్య స్పందన

ఈనెల 10న జిల్లా కేంద్రాలకు వాటిని తీసుకురావాలి

- 13న జిల్లా కేంద్రాల నుంచి కేంద్ర కార్యాలయానికి పంపాలి
- ఆ రోజున భారీ ర్యాలీలు నిర్వహించాలి
- 16న అధినేత వైఎస్ జగన్, ఇతర ముఖ్య నేతలు గవర్నర్‌కు వాటిని అందజేస్తారు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి, అమరావతి: ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల్లో అనూహ్య స్పందన వచ్చిందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులతో గురువారం ఆయన జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల ఏమన్నారంటే..

కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలా జరిగింది. మనం అనుకున్న లక్ష్యానికి మించి ఇంకా సంతకాలు వస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం చేసిన నష్టాన్ని మనం కోటి సంతకాల ద్వారా ప్రజల అభిప్రాయాన్ని భవిష్యత్ తరాలకు చెప్పగలిగాం. అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వచ్చిన కోటి సంతకాలను ఈనెల 10న జిల్లా కేంద్రాల్లో ఉంచి అక్కడ నుంచి 13న ఆ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల సంతకాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపాలి. ఆ రోజున జిల్లా కేంద్రంలో వేలాది మందితో ర్యాలీ నిర్వహించాలి. ఆ రోజున రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల కార్యక్రమ హడావిడే ఉండాలి. 16వ తేదీ సాయంత్రం పార్టీ అధినేత వైఎస్ జగన్, ఇతర ముఖ్య నేతలు గవర్నర్‌ను కలిసి ఈ కోటి సంతకాలను ఆయనకు అందజేస్తారు. ఈ కార్యక్రమాల్లో అనుబంధ విభాగాలు క్రియాశీలకంగా ఉండాలి. మండల స్థాయి వరకూ అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలి. పార్లమెంట్ పరిశీలకులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. పార్టీ అనుబంధ విభాగాలు కూడా దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలి. పార్టీ నాయకులందరి మధ్య సమన్వయం ఉండాలి. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసుకోవాలి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం ఉండేలా ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలి. పార్టీ అధినేత వైఎస్ జగన్ కూడా ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షాన చేస్తున్న యజ్ఞంలో మనమంతా భాగస్వామ్యం కావాలనే విధంగా ప్రజలను ఉత్సాహపరచాలి.

కడప మేయర్ ఎన్నిక నోటిఫికేషన్‌ను రద్దు చేయండి

హైకోర్టులో సురేష్‌బాబు పిటిషన్

సాక్షి, అమరావతి: కడప మేయర్ పదవి నుంచి తనను తొలగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై తాను దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే, మేయర్ ఎన్నిక నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సవాలు చేస్తూ కె.సురేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై శుక్రవారం విచారణ జరిపిన హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ తదితరులకు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 9కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సంక్రాంతికి డీకేకు శుభవార్త!

- డీసీఎంతో సిద్ధు వర్గంలోని కీలక నేత సతీశ్ ప్రత్యేక చర్చలు
- ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే మంతనాలు

సాక్షి, బెంగళూరు: వచ్చే ఏడాది జనవరిలో సంక్రాంతి నాటికి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు శుభవార్త అందనున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో ఇంకా ఆయా నేతలతో వరుస సమావేశాలు జరుగుతూనే ఉన్నాయి. గురువారం రాత్రి మంత్రి సతీశ్ జార్కిహోళితో డీకే శివకుమార్ ప్రత్యేకంగా చర్చించారు. సిద్ధరామయ్య వర్గంలో ప్రధాన నాయకుడిగా గుర్తింపు పొందిన సతీశ్ జార్కిహోళి ఒక ప్రైవేటు కార్యక్రమంలో డీకే శివకుమార్‌తో ప్రత్యేకంగా చర్చలు జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే కూడా డీకే ఇంటికి వెళ్లి మాట్లాడారు. తద్వారా సిద్ధరామయ్య వర్గాన్ని తన వైపునకు తిప్పుకునే ప్రయత్నాలను డీకే వేగవంతం చేశారని తెలుస్తోంది. ఈ పరిణామాలు త్వరలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి దాదాపు ఖాయమని చెబుతున్నాయి. ప్రస్తుతం లోక్‌సభ సమావేశాలు, వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలు, ఇంకా అనేక అంశాల వల్ల ముఖ్యమంత్రి మార్పు వాయిదా పడిందని, జనవరిలో అన్నింటికీ శుభం కార్డు పడనుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. కాగా సీఎం, డీసీఎం రెండు బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌ల ద్వారా ఇరు వర్గాలకు చెందిన నేతల బహిరంగ వ్యాఖ్యలు దాదాపు తగ్గిపోయాయి. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతుండడంతో అందరూ కలసికట్టుగా సాగాలని హైకమాండ్ స్పష్టమైన సందేశం ఇచ్చింది.

కేపీసీసీ అధ్యక్ష పదవి కోసమా?

కర్ణాటక కాంగ్రెస్ పార్టీ రాజకీయ వైకుంఠపాళిలో మరో పెద్ద టర్నింగ్ పాయింట్ చోటు చేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి మార్పు తప్పనిసరి అయితే కేపీసీసీ అధ్యక్షుడిని కూడా మారుస్తారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో కేపీసీసీ సారథి రేసులో ఉన్న మంత్రి సతీశ్ జార్కిహోళి డీకేతో చర్చిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.

మహిళా న్యాయవాదులకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

హైకోర్టులో పిటిషన్.. విచారణ 10కి వాయిదా

సాక్షి, అమరావతి: న్యాయవాదుల సంఘాల ఎన్నికల్లో మహిళా న్యాయవాదులకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. న్యాయవాది తోట సునీత దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం విచారణ జరిపారు. 106వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల నుంచి పార్లమెంట్ వరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని సునీత హైకోర్టుకు నివేదించారు. మహిళా న్యాయవాదులకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గతేడాది మేలో సుప్రీంకోర్టు అన్ని న్యాయవాద సంఘాలకు ఆదేశాలిచ్చిందని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి హైకోర్టు న్యాయవాదుల సంఘానికి నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేశారు.

ఏళ్ల తరబడి ఒకేచోట పనిచేయడం సరికాదు

కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపులపై హైకోర్టు దృష్టి

- ఈ వ్యవహారాన్ని తేల్చేస్తామని స్పష్టీకరణ
- నిబంధనల వివరాలు తెలపాలని ప్రభుత్వానికి ఆదేశం

సాక్షి, అమరావతి: జీవిత భాగస్వామి పనిచేస్తున్న చోటే పోస్టింగ్ తీసుకుంటున్న కొందరు ప్రభుత్వ ఉద్యోగులు జీవితాంతం ఒక్క చోటే విధులు నిర్వర్తిస్తుండటంపై హైకోర్టు ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. అలాగే ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఆయా సంఘాల్లో తమ తమ హోదాలను సాకుగా చూపుతూ ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్నారని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. ఇలా కొందరు ఉద్యోగులు ఒకే చోట ఏళ్ల తరబడి పనిచేస్తూ ఆ స్థానాలకు రావాలనుకుంటున్న ఇతర ఉద్యోగులకు అడ్డంపడి పోతున్నారని తెలిపింది. ఈ వ్యవహారంపై లోతుగా విచారణ జరుపుతామని తేల్చి చెప్పింది. ఈ రెండు కేటగిరిలకు మినహాయింపుల వెనుక ఉన్న హేతుబద్ధత ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇందుకు సంబంధించి నిబంధనలు, మార్గదర్శకాల వివరాలు తెలియచేయాలని శుక్రవారం ప్రభుత్వాన్ని ఆదేశించిన న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ ధర్మాసనం.. తదుపరి విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.

హైకోర్టుకు చేరిన ఇద్దరు అధికారుల మధ్య వివాదం...

విజయనగరం జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ (జెడ్ ఎస్‌డబ్ల్యూఓ)గా పనిచేస్తున్న మజ్జి కృష్ణారావును తూర్పు గోదావరి జిల్లా, కాకినాడకు బదిలీ చేశారు. కృష్ణారావు స్థానంలో కేవీఎస్ ప్రసాదరావును విజయనగరం జెడ్ఎస్‌డబ్ల్యూఓగా నియమించారు. కృష్ణారావు కాకినాడలో బాధ్యతలు చేపట్టకుండా విజయనగరంలోనే ఉండటంతో వివాదం మొదలైంది. పైగా ఈ బదిలీపై హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సింగిల్ జడ్జి... పిటిషనర్ కృష్ణారావును విజయనగరంలో కొనసాగించే విషయంలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సంబంధిత ప్రొసీడింగ్స్ అమలుకు చర్యలు తీసుకోవాలని సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రసాదరావు ధర్మాసనం ముందు అప్పీల్ దాఖలు చేశారు.

సాక్షి

శనివారం, 6 డిసెంబర్ 2025

శిఖరాగ్ర బంధం!

సంక్లిష్ట సమయాల్లో సైతం నమ్మకమైన నేస్తంగా నిరూపించుకున్న రష్యాతో అనుబంధం మరింత దృఢతరమైంది. గురువారం భారత పర్యటన కోసం వచ్చిన రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశమైనా, ఆపై ఇరు దేశాల మధ్యా కుదిరిన ఒప్పందాలైనా ఈ సంగతిని నిరూపిస్తున్నాయి. వర్తమాన ప్రపంచ స్థితిగతులు సజావుగా ఏమీ లేవు. ఉక్రెయిన్‌తో రష్యా నాలుగేళ్లుగా యుద్ధంలో తలమునకలైంది. గడియకో మాట మాట్లాడే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంగతెలా ఉన్నా యూరప్ దేశాలు ఈ విషయంలో రష్యాపై కత్తులు నూరుతున్నాయి. ఉక్రెయిన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికి మధ్యమధ్యలో ట్రంప్ ప్రయత్నిస్తున్నా యూరప్ దేశాలు... ప్రధానంగా జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ ఎట్లాగైనా రష్యా మెడలు వంచాలని చూస్తున్నాయి. పుతిన్ భారత పర్యటనకు ముందు 'మా భద్రతను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించండి' అంటూ భారత్‌లో యూరోపియన్ యూనియన్ (ఈయూ) రాయబారి హెర్వ్ డెల్ఫిన్ మనకు చెప్పటం గమనించదగ్గది. రష్యా చమురు కొంటున్నందుకు ఇప్పటికే అమెరికా ఆగ్రహించి, మనపై 25 శాతం అదనపు సుంకాలు విధించింది. ఇతరత్రా వాణిజ్య ఒప్పందాలకు బ్రేక్ వేయాలంటూ ఒత్తిళ్లు తెస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం పర్యవసానంగా నాలుగేళ్ల నుంచి రష్యాకు పాశ్చాత్య బ్యాంకింగ్ వ్యవస్థతో లింక్ తెగిపోయింది. వాణిజ్య సంబంధాలూ అంతే. ఇదే సమయంలో మనతో రష్యా ఆర్థిక సంబంధాలు మెరుగయ్యాయి. మన దేశం నిరుడు 5,600 కోట్ల డాలర్ల విలువైన ముడిచమురు కొనుగోలు చేసింది. అమెరికా ఒత్తిడి పర్యవసానంగా ఇటీవల ఆ కొనుగోళ్లు తగ్గినా ఇరు దేశాల వార్షిక వాణిజ్యం 6,870 కోట్ల డాలర్లకు చేరుకుంది. దీన్ని 10,000 కోట్ల డాలర్లకు చేర్చాలని ఇరుదేశాల లక్ష్యం. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక పుతిన్ ఒక దేశంలో అధికారిక పర్యటనకు రావటం ఇదే తొలిసారి.

ఈసారి సైనిక సామగ్రి, ఆయుధాలకు సంబంధించికాక ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలపైనే ఇరు దేశాలూ కేంద్రీకరించాయి. ఇరు దేశాధినేతల సమక్షంలో సంతకాలైన ఆర్థిక సహకార ఒప్పందం 2030 వరకూ షిప్పింగ్, కెమికల్స్, ఆరోగ్యం వగైరా రంగాల్లో పరస్పర సహకారానికి మార్గం సుగమం చేస్తుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దిశగా కలిసి పనిచేయాలని కూడా ఇరు దేశాలూ నిర్ణయించాయి. అయిదో తరం సుఖోయ్ ఎస్‌యూ–57 యుద్ధ విమానాల అమ్మకానికి రష్యా సుముఖత చూపడమేకాక, వాటిని భారత్‌లోనే ఉత్పత్తి చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే రష్యా రియాక్టర్లతో రెండో అణువిద్యుత్ ప్రాజెక్టు నెలకొల్పే అవకాశాన్ని పరిశీలించాలని రెండు దేశాలూ నిర్ణయించాయి. ఈ సమావేశం కోసం మోదీ, పుతిన్‌లిద్దరూ ఈ ఏడాది అయిదుసార్లు ఫోన్లలో సంభాషించుకోవటంతోపాటు చైనాలోని తియాన్జిన్‌లో మొన్న సెప్టెంబర్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్రం సందర్భంగా కలుసుకున్నారు. ఈ పర్యటనలో కుదరబోయే ఒప్పందాలపైనా, ప్రస్తావనకు రాబోయే భిన్న అంశాలపైనా గత ఆర్నెల్లుగా రెండు దేశాలమధ్యా ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. మొన్న ఆగస్టులో విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యాను సందర్శించి పుతిన్‌ను కలిశారు. అంత క్రితం మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా వెళ్లారు. ఇవన్నీ శిఖరాగ్ర సమావేశం విజయవంతం కావటానికి దోహదపడ్డాయి.

ఎవరితోనైనా తాము కుదుర్చుకునే ద్వైపాక్షిక ఒప్పందాలు మూడో దేశానికి వ్యతిరేకం కాదని మన దేశం మొదటినుంచీ చెబుతోంది. రష్యాతో సంబంధాల విషయంలో అమెరికా, యూరప్ దేశాల ఒత్తిళ్లు పనిచేయబోవని ఈ శిఖరాగ్ర సమావేశం నిరూపించింది. చైనా–రష్యా సంబంధాలు ప్రస్తుతానికి బాగున్నా, ఆసియాలో తన ప్రయోజనాలను విడనాడుకోవటానికి రష్యా సిద్ధంగా లేదు. అలాగే అమెరికా–చైనా సన్నిహితమవుతున్న తీరును కూడా రష్యా గమనించకపోలేదు. ఎవరెవరితో కలుస్తారో, ఏ కూటములు ఎన్నాళ్లు మనుగడలో ఉంటాయో తెలియని అయోమయ స్థితిలో స్వతంత్ర విదేశాంగ విధానమే సర్వవిధాలా మేలైనదని మన దేశం చాటిచెప్పింది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, **తిథి:** బ.విదియ రా.12.51 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** మృగశిర ప.11.59 వరకు, తదుపరి ఆరుద్ర, **వర్జ్యం:** రా.7.53 నుండి 9.23 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.6.14 నుండి 7.55 వరకు, **అమృత ఘడియలు:** రా.1.10 నుండి 2.40 వరకు.

సూర్యోదయం : 6.20
సూర్యాస్తమయం : 5.21
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

సోషల్ టాక్

ఇప్పుడివే!

భౌగోళిక రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. సరఫరా గొలుసులు సరికొత్త సరిహద్దులు. సాంకేతికత కొత్త భూభాగం. డేటా కొత్త దౌత్యం. వాతావరణం కొత్త సంఘర్షణ రేఖ. వార్తా కథనాలు కొత్త కదన రంగాలు. ఇప్పుడు ప్రపంచ నాయకత్వాన్ని నిర్ణయించేవి ఇవే.

– నిరుపమా రావు, రిటైర్డ్ ఐఎఫ్‌ఎస్ అధికారి

విలువ

జట్టుకు నిజమైన విలువ సోషల్ మీడియా లైక్‌ల వల్ల రాదు. కలిసికట్టుగా ఆడటం వల్లనే వస్తుంది. జట్టు విజయానికి తోడ్పడటమే జట్టు సభ్యుడికి అతి పెద్ద అవార్డు. విజయం వెనుక పరుగులు తీయకండి. విలువైన ఆటగాడిగా ఎదగటానికి కృషి చేయండి.

– రవీంద్ర జడేజా, ఆల్–రౌండర్

పాత్రలు

రచయితగా ఉండటంలోని అత్యుత్తమమైన విషయం, మనం కలవాలనుకునే పాత్రలను సృష్టించే అవకాశం ఉండటం! నిజ జీవితంలోని మనుషులతో సమానంగా, రచనల్లోని పాత్రలు సామాజిక స్థితిగతులను మెరుగుపరిచే ప్రయత్నం చేయగలిగినంతటి శక్తిని కలిగి ఉంటాయి.

– విద్యుత్ గోరే, బ్లాగర్

రెండో అర్థం

'గెలవటం' అనే మాట ఒక్కటే కాకుండా, విజయానికి రెండో అర్థం కూడా ఉంది! 'అత్యుత్తమ సామర్థ్యాన్ని కనబరచటం'! ఆటగాడికి ఆత్మ విశ్వాసం అతిపెద్ద బలంగా ఉండాలి. వైఫల్యాలు, విమర్శల నుంచి ఆత్మ విశ్వాసమే నిలబెడుతుంది. అలా నిలబడటం కూడా విజయమే.

– జస్‌ప్రీత్ బుమ్రా, బౌలర్

కథనం

సాంకేతిక నైపుణ్యంలో మీరు స్ట్రాంగ్ కావచ్చు. మంచి తారాగణాన్ని ఎంపిక చేసుకోవటంలో మీ ప్రతిభనంతా ఉపయోగించి ఉండొచ్చు. మ్యూజిక్, సినిమాటోగ్రఫీ, సెట్స్ అంతటా నంబర్ 1 అయుండొచ్చు. కానీ చెప్పే విధంగా కథను చెప్పలేకపోతే అవన్నీ వృథా!

– విక్రమాదిత్య మోత్వానీ, సినీ దర్శకుడు

ఆలోచన

విజయం లేదా వైఫల్యం గురించి ఆలోచిస్తుంటే మీరు త్వరగా అలసిపోతారు. ఏ ఆలోచనా లేని, నిబద్ధతతో కూడిన మీ ప్రయాణం మిమ్మల్ని వెళ్లినంత దూరమూ శక్తిమంతం చేస్తూనే ఉంటుంది. పని మీద ధ్యాస ఉంచండి. గెలుపోటములు తర్వాతి సంగతి.

– అనురాధ భట్టాచార్య, కవయిత్రి

పెనుముప్పు పట్టని పెద్ద దేశాలు

విశ్లేషణ



శ్యామ్ శరణ్

వాతావరణ మార్పుపై భారత్ తరఫున (2007–10) ప్రధాన సంప్రదింపులకర్తగా వ్యవహరించిన నాకు దానికి సంబంధించిన పరిణామాలను గమనిస్తూంటే, నిస్పృహ పెరుగుతోందే గానీ తగ్గడం లేదు. మానవాళి అస్తిత్వానికే ముప్పుగా పరిణమించిన వాతావరణ మార్పును నిరోధించే లక్ష్యాలు నీరుగారుతున్నాయే తప్ప బలపడటం లేదు. బ్రెజిల్‌లోని బెలెమ్‌లో ఇటీవల ముగిసిన 'కాప్–30'ని సరిగ్గా మదింపు చేయాలంటే, వాతావరణ మార్పు చరిత్ర పాతాలను ఒక క్రమానుగతిలో ఆకళింపు చేసుకోవాలి.

గట్టి వాగ్దానాలు వట్టి మాటలై...

వాతావరణ మార్పుపై ఐక్యరాజ్య సమితి (ఐరాస) ఆధ్వర్యంలో మొదటి చారిత్రక సమావేశం బ్రెజిల్‌లోనే రియో డి జనేరోలో 1992లో జరిగింది. వాతావరణ మార్పును నిరోధించడంలో అందరూ కలసికట్టుగా వ్యవహరించాలనే సంకల్పాన్ని అది వ్యక్తపరచింది. రియో సదస్సులో పాల్గొన్నవారిలో నేనూ ఒకడిని. తర్వాత, కొద్ది ఏళ్ళలోనే అభివృద్ధి చెందిన దేశాల అసలు రంగు బయటపడింది. అమెరికా నేతృత్వంలో అవి ఐరాస దీక్షను భగ్నం చేస్తూ వచ్చాయి. చట్టబద్ధంగా కట్టుబడి ఉండవలసిన ఒప్పందం కాస్తా, స్వచ్ఛంద 'ప్రతిజ్ఞ–సమీక్ష' తంతుగా మారిపోయింది. ఐరాస స్థూల నియమావళికి అనుగుణంగా 1997లో తీర్మానించుకున్న క్యోటో ప్రోటోకాల్‌ను ఏకపక్షంగా మూలన పడేశాయి. ఆ ప్రోటోకాల్ ప్రకారం 37 పారిశ్రామిక దేశాలు తమ గ్రీన్‌హౌస్ వాయువులను నిక్కచ్చిగా తగ్గించుకోవాలి. అవి మాట నిలబెట్టుకుని ఉంటే, మొత్తం ఉద్గారాలలో సగటున 5.2 శాతం తగ్గుదల సాధ్యమయ్యేది. అవి తాము పెట్టుకున్న లక్ష్యాలను మొదటి నిబద్ధతా పరిధి (2008–13)లో సాధించి ఉండవలసింది. ఉద్గారాలను మరింతగా తగ్గించుకోవడంపై చర్చించుకుని, కొత్త లక్ష్యాల సాధనకు రెండవ నిబద్ధతా పరిధి (2014–19)లో ప్రయత్నించి ఉండవలసింది.

ఈ పదేళ్ళ వ్యవధిలో ఉద్గారాలను తగ్గించుకునేందుకు అంగీకరించవలసిన అవసరం లేకుండా అభివృద్ధి చెందుతున్న దేశాలకు గ్రేస్ పీరియడ్ ఇచ్చారు. ఆ గ్రేస్ పీరియడ్ ముగిసేనాటికి, భారాన్ని సమంగా పంచుకోవాలనే సూత్రాన్ని అనుసరించి, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలు రెండూ తమ ఉద్గారాలను తగ్గించుకుంటామని మాట ఇచ్చి ఉండేవి. ఇచ్చిన మాటకు తప్పని

◆ వాతావరణ మార్పును నిరోధించడంలో అందరూ కలసికట్టుగా వ్యవహరించాలన్న ఐరాస ఒడంబడికను గడ్డి పరకగా మార్చడంలో, చైనాను తోడుదొంగ చేసుకోవడంలో అభివృద్ధి చెందిన దేశాలు సఫలమయ్యాయి.

సరిగా కట్టుబడి ఉండేలా క్యోటో ప్రోటోకాల్‌ను రూపొందించారు. మొదటి నిబద్ధతా కాల పరిధి పూర్తయ్యే సమయానికి ఏ దేశమైనా ఉద్గారాల తగ్గింపు లక్ష్య సాధనలో వెలితిని కనబరిస్తే, ఆ వెలితిని రెండవ నిబద్ధతా కాల పరిధిలో భర్తీ చేయాలి. అంతేకాక, జరిమానా కింద, రెండవ పరిధికి నిర్ణయించిన లక్ష్యానికి, మరో 30 శాతం అదనపు తగ్గింపును జోడించవలసి ఉంటుంది. కానీ ప్రోటోకాల్‌పై సంతకం చేసిన అమెరికా దానికి అధికారికంగా ఆమోదం తెలుపలేదు. కెనడా, ఆస్ట్రేలియా, జపాన్ వంటి పలు పారిశ్రామిక దేశాలు ఆ ఒడంబడికను ఏకపక్షంగా ఉల్లంఘించాయి. ఈ ఉల్లంఘనకు వాటిని జవాబుదారీ ఎందుకు చేయకూడదు?

అటు అమెరికా... ఇటు చైనా

కోపెన్ హ్యాగన్‌లో 2009లో ఒక శిఖరాగ్ర సభ జరిగింది. ఐరాస సదస్సు సూత్రాలను గాలికొదిలేయకుండా అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రయత్నించిన బహుశా చివరి సందర్భంగా దాన్ని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా భారత్, చైనా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా ('బేసిక్' గ్రూప్) సడలుతున్న నియమాలను కట్టుదిట్టం చేసేందుకు తమ వంతు కృషి చేశాయి. కానీ, అవేవీ ఫలించలేదు. నియమాలను విపరీతంగా పలుచన చేసిన ప్యారిస్ ఒప్పందాన్ని 2015లో ఆమోదించారు. అంతకుముందు 'బేసిక్ గ్రూప్'లో ఉన్న చైనా, దాన్నుంచి బయటకొచ్చి అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవడంతో ఆ మాత్రం ప్యారిస్ ఒప్పందమైనా రూపుదాల్చింది. కానీ, అమెరికా, చైనా అంతర్జాతీయ క్షేమాన్ని పక్కన పెట్టి తమ సంకుచిత ప్రయోజనాలను కాపాడుకున్నాయని వేరే చెప్పనవసరం లేదు.

అమెరికాతో పోల్చదగిన స్థాయిలో ఉద్గారాలను పెంచుకుంటూ పోయేందుకు చైనాను వదిలేశారు. 'నియమాలు అందరూ ఉమ్మడిగా పాటించవలసినవే అయినా బాధ్యతలు, సంబంధిత సామర్థ్యాలను బట్టి వాటిలో తేడాలుంటాయి (సీబీడీఆర్)' అని ఐరాస ఒప్పందంలో ఒక కీలక సూత్రం ఉంది. 'దేశ స్థితిగతులకు అనుగుణంగా' అనే పదాలను జోడించడం ద్వారా చైనా ఆ సూత్రానికి కొత్త భాష్యం చెప్పింది. ఐరాస ఒడంబడికను గడ్డి పరకగా మార్చడంలో, చైనాను తోడుదొంగ చేసుకోవడంలో అభివృద్ధి చెందిన దేశాలు సఫలమయ్యాయి. మరోవైపు అమెరికా రెండుసార్లు ప్యారిస్ ఒప్పందం నుంచి బయట కొచ్చింది. వాతావరణ మార్పును ఒక బూటకంగా అది కొట్టిపారేస్తోంది.

ఎవరి ప్రయోజనాలు వారివే!

ఈమధ్యనే బెలెమ్‌లో ముగిసిన కాప్–30ని 'సత్యం, అమలు'కు పెద్దపీట వేసినదిగా అభివర్ణిస్తున్నారు. వాస్తవం ఏమిటంటే, ప్యారిస్ ఒప్పందంలో పేర్కొన్న నామమాత్రపు లక్ష్యాలను సాధించలేదు. వాటి అమలుకు కనీసం ఇప్పుడైనా రంగాన్ని సిద్ధం చేసుకోలేదు. గత ఏడాది (2024) అత్యంత వేడిమితో కూడినదిగా రికార్డు అయింది. పారిశ్రామిక విప్లవం ముందటి స్థాయిలకన్నా 1.55 సెంటిగ్రేడ్ ఎక్కువగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. వచ్చే విడత ప్రపంచ వ్యాప్త సమీక్షకు తాజాగా నిర్దేశించుకున్న లక్ష్యాలు ఏమైనప్పటికీ, ఈ శతాబ్దాంతానికి ఉష్ణోగ్రతలలో 2.5–3 డిగ్రీల సెంటిగ్రేడ్ పెరుగుదల కనిపించే దిశగా సాగుతున్నాం.

ఉష్ణోగ్రతల్లో 1.5 సెంటిగ్రేడ్ పెరుగుదల కనిపించినా అది ప్రపంచ జీవావరణానికి వినాశకర పర్యవసానాలు సృష్టిస్తుందనీ, ఇక మార్చడానికి వీలులేని గతి ఏర్పడుతుందనీ ఐరాస ప్రత్యేక నివేదిక ఇప్పటికే హెచ్చరించింది. (మనం ఇప్పటికే ఆ ప్రమాద హెచ్చరికను మించి ఉన్నాం. 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ ప్రాధాన్యాన్ని వివరిస్తూ, ప్రపంచవ్యాప్త అమలును వేగవంతం చేస్తామని కాప్–30 వాగ్దానం చేసింది. కానీ, ఎలా? ఎవరికి వారే యమునా తీరే రీతిలో ఉన్న ప్రపంచంలో వాతావరణ మార్పు సమస్యకు ప్రాధాన్యం లభిస్తుందనుకోవడం ఒక భ్రమ.

వ్యాసకర్త విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

మేధే మనిషి భవిష్యత్తు!

వ్యూ పాయింట్:

పాడ్‌కాస్ట్: పీపుల్ బై డబ్ల్యు.టి.ఎఫ్.

అతిథి: ఎలాన్ మస్క్, పారిశ్రామికవేత్త

హోస్ట్: నిఖిల్ కామత్, 'జెరోధా' కో–ఫౌండర్

ఏఐ, రోబోటిక్స్ కారణంగా ఎవరికీ పని చేసే అవసరం ఉండని సౌలభ్యం 20 ఏళ్లలో మానవాళికి కలగవచ్చని అంటున్నారు ఎలాన్ మస్క్. ఆయన నిఖిల్ కామత్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భవిష్యత్ పరిణామాలను అంచనా వేశారు. మస్క్ మాటల్లోని ముఖ్యాంశాలు:

భారతీయులు 'ద బెస్ట్'

''ప్రతిభావంతులైన భారతీయుల నుండి అమెరికా అపారమైన ప్రయోజనం పొందిందని నేను భావిస్తున్నాను. నా సొంత టెస్లా, ఎక్స్, ఎక్స్–ఏఐ, స్పేస్‌ఎక్స్‌లో ఉన్న అత్యంత తెలివైన నిపుణులంతా భారతీయులే. వలసదారులు అమెరికన్ల ఉద్యోగాలను లాగేసుకుంటున్నారన్నది ఎంతవరకు వాస్తవమో నాకు తెలియదు. నా ప్రత్యక్ష పరిశీలన ఏమిటంటే, మెరికల కొరత ఎల్లప్పుడూ ఉంటుంది. కొన్ని అవుట్‌సోర్సింగ్ కంపెనీలు హెచ్–1బి వీసాలతో అమెరికన్ వ్యవస్థతో ఆడుకుంటున్నాయన్నది నిజం. అలాగని, హెచ్–1బి వీసాలను నిలిపివేయాలనే ఆలోచనతో ఏకీభవించను.

పని అభిరుచి అవుతుంది!

''నా అంచనా ప్రకారం వచ్చే 20 ఏళ్లలో మనుషులకు పని చేసే అవసరమే ఉండదు. అంటే సంపాదన అవసరం తగ్గుతుంది. ఎందుకు, ఏ పని చేయాలన్నది కూడా వారి ఇష్టాన్ని బట్టే ఉంటుంది. పని చేయటం అన్నది దాదాపు ఒక అభిరుచిలా మారిపోతుంది. ఈ మాట మీకు నవ్వు తెప్పించవచ్చు. కానీ అది నిజమవు

నిఖిల్ కామత్, ఎలాన్ మస్క్

తుందని నేను నమ్ముతున్నాను. ఏఐ, రోబోటిక్స్‌లోని నిరంతర పురోగతి మనకు విధిగా పని చేయవలసిన అవసరం లేకుండా చేస్తుంది. ఏఐ, హ్యూమనాయిడ్ రోబోలు పేదరికాన్ని తొలగిస్తాయి. ప్రజలు కోరుకునే ఏ వస్తువులు, సేవలనైనా పరమ చౌకగా లభించేలా చేస్తాయి. బహుశా 10 లేదా 15 ఏళ్ల లోపే ఏఐ, రోబోటిక్స్ రంగాల అభివృద్ధి... మనిషికి పని చేసి తీరవలసిన అవసరాన్ని తగ్గిస్తాయి. లేదా తప్పిస్తాయి.

డిజిటల్ ఫ్రీ... 'లైవ్' కాస్ట్‌లీ

''ఏఐ మనం అనుకున్న దాని కంటే చాలా వేగంగా పరుగులు పెడుతోంది. ఈ ప్రభావం ఏఐ జనరేటెడ్ రియల్–టైమ్ సినిమాలు, పాడ్‌కాస్ట్‌లు, వీడియో గేమ్‌లపై విపరీతంగా ఉండబోతోంది. తత్ఫలితంగా సంప్రదాయ మీడియా భూస్థాపితం కాబోతోంది. కృత్రిమ మేధ... మానవ అనుభవాలను, ఉద్వేగాలను సైతం దాదాపు దీటుగా అనుకరించగలదు. డిజిటల్ మీడియా సర్వవ్యాప్తమై, విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పుడు అవి పూర్తిగా ఉచితం అవుతాయి. వాటి కోసం మనం పెట్టే ఖర్చు తగ్గిపోతుంది. అందుకు భిన్నంగా 'లైవ్–ఈవెంట్'లకు విలువ పెరిగి, అవి ఖర్చుతో కూడుకున్న వినోదాలు అవుతాయి. మానవ అనుభూతులకు ఏఐ అన్నది పూర్తిస్థాయి ప్రత్యామ్నాయం కాలేదు కాబట్టి!

వితరణలకు పెను సవాళ్లు

''దాతృత్వం తేలికైనదేమీ కాదు. ఉదారంగా కనిపించటం కంటే ఉదారంగా ఇవ్వటానికి తగిన కారణాలను నిర్ధారించుకోవటం కష్టమైన పని. మీ విరాళం నిజంగా ఒక సమస్యను పరిష్కరిస్తుందని మీరు గుర్తించగలగాలి. ఆ ప్రయత్నంలోనే మీరు అనేకమైన సవాళ్లను అవాస్తవాల (అపాత్ర దానాల) రూపంలో ఎదుర్కొనవలసి వస్తుంది. 'మస్క్ ఫౌండేషన్' నిధుల పరంగా బలిష్ఠమైనది. కానీ ఏదీ నా పేరు మీద ఉండదు. ఏ ఫౌండేషన్‌కైనా అతిపెద్ద సవాలు–డబ్బును ఇచ్చేందుకు యోగ్య మైన అవసరాలను కనిపెట్టడం!

అంతిమ కరెన్సీగా 'ఎనర్జీ'

''ఇది కొంత వింతగా అనిపిస్తుంది. కానీ భవిష్యత్తులో అందరికీ అన్నీ ఉన్నప్పుడు విలువల కొలమానాలకు భౌతికమైన డబ్బు అవసరం ఉండదు. అదొక భావనగా అదృశ్యమైపోయి, 'ఎనర్జీ' అనేది నిజమైన కరెన్సీగా స్థిరపడుతుంది. మీరు కావాలనుకుంటే కొన్ని ప్రాథమిక కరెన్సీలు (డాలర్లు, యూరోలు, పౌండ్లు) ఉంటాయి కానీ, ఎనర్జీ అనేది దేశాల స్థాయిలో కరెన్సీగా చలామణీలోకి వస్తుంది. బిట్ కాయిన్ నిర్వహణ ఎనర్జీపైనే కదా ఆధారపడి ఉన్నది! భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో డబ్బు ఒక ప్రమాణంగా ప్రాధాన్యాన్ని కోల్పోతుంది. ఇంధన శక్తి ఆ స్థానాన్ని ఆక్రమిస్తుంది.

❑ ఎడిటోరియల్ టీమ్

అనన్య సామాన్య సంస్కర్త

బాబాసాహెబ్ ఆంబేడ్కర్ అనబడే భీంరావ్ రాంజీ 'ఆంబేడ్కర్' అప్పటి మధ్య ప్రావిన్స్ (మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర)లో బ్రిటిష్ సైనిక స్థావరంలో 1891 ఏప్రిల్ 14న జన్మించారు. తండ్రి రాంజీ మలోజీ సక్పాల్ సైన్యంలో సుబేదారు. ఆంబేడ్కర్ పాఠశాల గది బయట తన గోనెసంచిపై కూర్చొనేవారు. 'ఉన్నత' కులస్థులు దోసిట్లో మంచినీళ్లు పోస్తే ఆంబేడ్కర్‌తో సహా దళిత విద్యార్థులు తాగేవారు. అంబేడ్కర్ తండ్రి... కొడుకు పేరులో కులాన్ని సూచించే ఇంటిపేరు 'సక్పాల్'ను తొలగించి, 'ఆంబడవే' గ్రామవాసి అన్న అర్థంలో 'ఆంబడవేకర్' అని బడిలో ఇంటిపేరు మార్చారు. దేవరుఖే బ్రాహ్మణ ఉపాధ్యాయుడు కృష్ణాజీ కేశవ్... ఆంబేడ్కర్ ఈ ఇంటిపేరును 'ఆంబేడ్కర్'గా మార్చారు (అంబేడ్కర్/అంబేద్కర్ అనే రూపాలు మనకు అలవాటయ్యాయి.) బ్రాహ్మణుల్లోనూ బ్రాహ్మణత్వ వ్యతిరేకులున్నారు. వారి పేదరికం, కష్టాలు, సామాజిక దృష్టి వారికి పీడితజన పక్షపాత తాత్వికతను అందించాయి.

నేడు బాబాసాహెబ్ వర్ధంతి

ఆంబేడ్కర్ న్యాయశాస్త్రజ్ఞుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు. అస్పృశ్యత, సామాజిక వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడారు. ఆంబేడ్కర్ బ్రిటిష్ భారతంలో వైస్రాయ్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక మంత్రి. స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు. కొలంబియా, లండన్ విశ్వవిద్యాలయాల నుండి ఆర్థిక శాస్త్రంలో పరిశోధన పట్టాలు పొందిన రాజకీయ శాస్త్రజ్ఞుడు. స్త్రీల, దళితుల రాజకీయ స్వేచ్ఛ, రాజకీయ హక్కులను సమర్థిస్తూ విశేష కృషి చేశారు. బాంబే హైకోర్టులో వకీలుగా పనిచేస్తూనే దళితుల విద్యావ్యాప్తికి, సామాజిక ఆర్థిక ప్రగతికి, ఉన్నతీకరణకు పనిచేశారు. ఆ ఆశయ సాధనకు 'బహిష్కృత హితకారిణి సభ' అన్న సంస్థను స్థాపించారు. దళిత హక్కుల రక్షణకు 'మూకనాయక్', 'బహిష్కృత భారత్', 'సమానత్వ జనం' వంటి పత్రికలు నడిపారు. 1927లో అస్పృశ్యుల హక్కులు, తాగునీరు, దేవాలయ ప్రవేశం కోసం విస్తృతస్థాయి ఉద్యమాలు చేపట్టారు.

ఆంబేడ్కర్ తాత్వికతతో అనేక రాజకీయ పక్షాలు పుట్టాయి. సాహిత్యం వెలువడింది. కార్మిక సంఘాలు నిర్మించబడ్డాయి. భార్యతో సహా 1956 అక్టోబర్ 14న బౌద్ధ మతాన్ని స్వీకరించారు. అదే ఏడాది డిసెంబర్ 6న తుది శ్వాస వదిలారు. భారత ప్రభుత్వం ఆంబేడ్కర్‌ను మరణానంతర 'భారతరత్న' పురస్కారంతో సన్మానించింది. నేడు 'లాల్ నీల్' ఐక్యత ఆంబేడ్కర్‌కు సరైన నివాళి కాగలదు.

– సంగిరెడ్డి హనుమంత రెడ్డి
ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి

డేటా పాయింట్

అక్రమ బంగారం

అక్రమంగా రవాణా చేస్తున్న బంగారాన్ని... కస్టమ్స్ తదితర విభాగాలు గత నాలుగేళ్లలో ఎయిర్‌పోర్టుల్లో భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నాయి.

సంవత్సరాల వారీగా కేసులు

	కేసులు	బంగారం (కేజీల్లో)	విలువ (రూ.కోట్లలో)
2022-23	4,018	2,775.88	1,391.55
2023-24	5,962	3,714.38	2,081.39
2024-25	2,772	1,848.29	1,286.27
2025-26	461 (అక్టోబరు 2025 వరకు)	259.63	254.39

ఆధారం: లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం

ప్రభువుకై ఎదురుచూపు

ఏకేశ్వర తత్త్వాన్ని క్రైస్తవం ఆరాధించినా... ఏకత్వంలో భిన్నత్వంగా, భిన్నత్వంలో ఏకత్వంగా తండ్రి – కుమార – పరిశుద్ధాత్మలు– అనే త్రయైక దైవ తత్త్వచింతనను పాటిస్తుంది. వారి ఉపాసనలో తండ్రి దేవుడు. ఈ కనిపించే అందాల విశ్వానికి సృష్టికర్త. ఆయనే ఇది ఎలా నడవాలో, దీనికి విధి విధానాలు నేర్పించాడు. ఇది దారి తప్పి భిన్నంగా ప్రవర్తించే దశలో దీన్ని సక్రమమైన మార్గంలో పెట్టడానికి తనలో ఓ భాగమైన తన ప్రియ కుమారుడైన క్రీస్తును పంపిస్తాడు. ఆ క్రీస్తు కోసం తరతరాల నుంచి భక్తులు, ప్రవక్తలు ఎదురు చూశారు. సృష్టి దగ్గర్నుంచీ క్రీస్తు పుట్టే వరకూ నిరీక్షించారు. ఆ నిరీక్షణనే ఆగమన కాలంగా క్రైస్తవులు పాటిస్తూ, ప్రతిరోజూ... తెల్లవారు ఝాము నుంచీ క్రిస్మస్ వరకూ క్రిస్మస్‌కు నాలుగు ఆది వారాల ముందునుంచీ – ఆశ, శాంతి, సంతోషం, ప్రేమ కోసం ఎదురు చూస్తారు. ప్రత్యేకంగా పాటలు పాడుతూ, ప్రార్థనలు చేస్తారు. తమలో ఆ క్రీస్తు పుట్టాలని ఆశిస్తారు. కొన్ని పుట్టుకలు చరిత్ర సృష్టికి దోహదపడతాయి. దానికోసం ఎదురు చూడటమే ఈ ఆగమన కాలం.

క్రైస్తవులు ప్రభువు పుట్టుకకు నెల రోజుల ముందు నుంచి సిద్ధపడతారు. ఆయనకు స్వాగతం చెబుతారు. తమ మారిన మనస్సులతో, సత్ప్రవర్తనలతో దేవునికి స్వాగతం చెబుతారు. ఈ నెల రోజుల పాటు విలాసవంతంగా ఉంటే ఎంత ఖర్చు అవుతుందో అంత ధనాన్ని దాచి పెట్టి, క్రిస్మస్ రోజున పేదలకు అన్నదానం, వస్త్ర దానాలు చేయడానికై సిద్ధపడతారు. అలా దాన కృత్యాలతో మానసిక శుద్ధీకరణ పొంది, ప్రభువుకు స్వాగతం చెబుతారు.

యేసుక్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాపణ అనే లక్షణాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలి. క్రీస్తు... దేవుడు అయినప్పటికీ మానవుణ్ణి దేవుని సారూప్యంలోకి మార్చడానికే మానవుల్లో మానవునిగా పుట్టాడనే సత్యం తెలుసుకోవాలి.

– డా॥ దేవదాసు బెర్నార్డ్ రాజు

చుక్కల్లో ఫ్లైట్ చార్జీలు

ఇండిగో సంక్షోభంతో రెక్కలు విప్పుకున్న విమాన చార్జీలు

- హైదరాబాద్ నుంచి కోల్‌కతకు రూ. 69 వేలు.. ఢిల్లీ నుంచి విజయవాడకు రూ. 67 వేలు.. హైదరాబాద్-శ్రీనగర్‌కు సుమారు రూ. 60 వేలు.. విశాఖ నుంచి ముంబైకి సుమారు రూ. 56 వేలు.. ఢిల్లీ టు హైదరాబాద్ రూ. 50 వేలు... తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాంతాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు శుక్రవారం వివిధ విమానయాన సంస్థలు విక్రయించిన ఒక్కో ఎకానమీ క్లాస్ విమాన టికెట్ ధర ఇది.
- అవే విమానయాన సంస్థల వెబ్‌సైట్లలో శుక్రవారం హైదరాబాద్ నుంచి కనెక్టింగ్ ఫ్లైట్ ద్వారా అమెరికాలోని న్యూయార్క్‌కు టికెట్ ధర కనిష్టంగా రూ. 50 వేలలోపే అందుబాటులో ఉంది. అలాగే విశాఖ నుంచి సింగపూర్‌కు ఆదివారం రోజున టికెట్ రూ. 17,309కే లభిస్తోంది.

శంషాబాద్/సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, విశాఖపట్నం/విమానాశ్రయం (గన్నవరం)/రేణిగుంట : పైలట్ల కొరత, నిర్వహణ సమస్యలతో ఇండిగో ఎయిర్‌లైన్స్ శుక్రవారం దేశవ్యాప్తంగా ఏకంగా వెయ్యికిపైగా సర్వీసులను రద్దు చేయడంతో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నుంచి దేశంలోని ప్రధాన నగరాల మధ్య రాకపోకలు సాగించే మిగతా ఎయిర్‌లైన్స్ సంస్థలు టికెట్ ధరలను అసాధారణ రీతిలో పెంచేశాయి. సాధారణ రోజుల్లో వసూలు చేసే చార్జీలతో పోలిస్తే కొన్ని రెట్లు అధికంగా వసూలు చేశాయి. దీంతో కొన్ని దేశీయ సర్వీసుల చార్జీలు విదేశీ టికెట్ చార్జీలను సైతం మించిపోయి ప్రయాణికుల జేబులను గుల్లచేశాయి. దేశీయ విమాన చార్జీలు సైతం అమెరికా వెళ్లాల్సిన చార్జీలకన్నా భారీగా ఉండటంతో విమాన ప్రయాణికులు తప్పనిసరైన ప్రయాణాలను మాత్రమే ఎంచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇండిగో విమాన సర్వీసుల రద్దుతో 24 గంటల నుంచి 48 గంటల ముందు టికెట్లు బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు మాత్రం ఈ అధిక ధరలు చెల్లించాల్సిన దుస్థితి తలెత్తింది. మరో రెండు నుంచి మూడు రోజులు మాత్రమే టికెట్ ధరలు అధికంగా చూపిస్తున్న ఎయిర్‌లైన్స్ సంస్థలు.. ఆ తర్వాత సాధారణ చార్జీలనే చూపిస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రేట్లు మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రాజకీయ నాయకులకు తప్పని చిక్కులు..

పార్లమెంట్ సమావేశాల కారణంగా తెలుగు రాష్ట్రాల ఎంపీలు ఢిల్లీలో ఉండగా వివిధ పనుల నిమిత్తం ఢిల్లీకి చేరుకున్న వివిధ పార్టీల నేతలు, వారి అనుచరగణం ఇండిగో విమాన సర్వీసుల రద్దు, ఆలస్యంతో ఇక్కట్లు పడుతున్నారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నై, బెంగళూరు, కొచ్చి, అహ్మదాబాద్, పట్నా, కోల్‌కతా, ముంబై వంటి నగరాలకు వెళ్లే విమాన సర్వీసులేవీ నేరుగా అందుబాటులో లేవు. మధ్యలో ఒకటి, రెండు స్టాప్‌లతో నడిచే వాటినే ఇతర విమానయాన సంస్థలు అందుబాటులో ఉంచుతున్నాయి. ఒక స్టాప్ లేదా రెండు స్టాప్‌లతో హైదరాబాద్ వెళ్లే విమానాల టికెట్ రేట్లకు పరిమితి లేకుండా పోయింది. కొన్ని విమానాలు రూ. లక్షకుపైగా టికెట్ ధర పెట్టడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇక హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై నుంచి ఢిల్లీకి వెళ్లే ప్రయాణికులు దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. రూ. 40 వేలకు పైగా టికెట్ ధర ఉండటంతో ప్రయాణికులు అక్కడే నిరీక్షిస్తున్న ఉదంతాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

శనివారం హైదరాబాద్ నుంచి పలు నగరాలకు ఉన్న విమాన చార్జీలు ఇలా

హైదరాబాద్ నుంచి కోల్‌కత	రూ. 69,006 (గరిష్ట ధర) కనిష్టం 56,196
హైదరాబాద్ నుంచి ఢిల్లీ	రూ. 33,850
హైదరాబాద్ నుంచి శ్రీనగర్	రూ. 59,639
హైదరాబాద్ నుంచి త్రివేంద్రం	రూ. 57, 490
హైదరాబాద్ నుంచి విశాఖపట్నం	రూ. 33,769
హైదరాబాద్ నుంచి చెన్నై	రూ. 38,028
హైదరాబాద్ నుంచి ముంబై	రూ. 18,504
హైదరాబాద్ నుంచి విజయవాడ	రూ. 18.377
హైదరాబాద్ నుంచి తిరుపతి	రూ. 23 958
విజయవాడ నుంచి ఢిల్లీ	రూ. 36,555
విజయవాడ నుంచి హైదరాబాద్	రూ.18 వేలు
విజయవాడ - బెంగళూరు	రూ. 13 వేల నుంచి రూ.18,589
విజయవాడ నుంచి విశాఖపట్నం	రూ. 14,092
విశాఖ నుంచి అహ్మదాబాద్	రూ. 50,000
విశాఖ నుంచి హైదరాబాద్	రూ. 25,000
విశాఖ నుంచి ముంబై	రూ.56,798

శంషాబాద్‌కు 84 డిపార్చర్, 71 అరైవల్ విమానాల రద్దు

వివిధ గమ్యస్థానాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 71 ఇండిగో ఎయిర్‌లైన్స్ సర్వీసులను సంస్థ శుక్రవారం రద్దు చేసింది. అలాగే హైదరాబాద్ నుంచి బయలుదేరాల్సిన 84 ఇండిగో విమానాలు కూడా రద్దయ్యాయి. మరికొన్ని ఇండిగో విమాన సర్వీసులు గంటల కొద్దీ ఆలస్యంగా నడుస్తున్నాయి. శుక్రవారం శంషాబాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఇండిగో ఎయిర్‌లైన్స్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు విశాఖ నుంచి శుక్రవారం 15 ఇండిగో విమాన సర్వీసులు, విజయవాడ నుంచి రెండు సర్వీసులు రద్దయ్యాయి. మరోవైపు.. శుక్రవారం దుబాయ్ ఈకే–526 విమానాన్ని బాంబులతో పేల్చివేయనున్నట్లు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెయిల్ రావడంతో తనిఖీలు చేశారు.

వక్రమార్గంలో పరకామణి కేసు విచారణ

టీటీడీ మాజీ చైర్మన్ భూమన ధ్వజం

- నిజాయితీపరులైన అధికారులకు వేధింపులు
- ప్రభుత్వ తీరుతో బలైన సతీష్‌కుమార్
- నాటి బోర్డులోని కొందరు నేడు కూడా సభ్యులే
- నేను తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- లేదంటే మీరు రాజకీయాలు వదిలేస్తారా?
- మీపై కేసులను కొట్టివేయించుకుంటున్న చంద్రబాబూ ప్రాయశ్చిత్తం చేసుకో
- రవికుమార్ మాదిరిగా మీ ఆస్తులను ప్రభుత్వానికి రాసివ్వాలి..

సాక్షి ప్రతినిధి, తిరుపతి: పరకామణి కేసులో తనపై అవాకులు చవాకులతో టీడీపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ కక్షతో విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గతంలో టీటీడీ బోర్డులో పనిచేసిన కొందరు సభ్యులు ప్రస్తుతం కూడా కొనసాగుతున్నారని, వారిని విచారణకు ఎందుకు పిలవడంలేదని ప్రశ్నించారు. కరుణాకర్‌రెడ్డి దోషి అనడానికి తమ దగ్గర ఆధారాలున్నాయంటున్న టీడీపీ నేతలను సీఐడీ ఎందుకు విచారించడంలేదో చెప్పాలన్నారు. విచారణ పేరుతో సాగిస్తున్న వేధింపులవల్లే నిజాయితీపరుడైన సతీష్‌కుమార్ బలయ్యాడని ఆవేదన వ్యక్తంచేశారు. పరకామణి కేసులో తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని లేని పక్షంలో టీడీపీ నేతలు అందుకు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. అధికారం దుర్వినియోగంతో తప్పులు చేసి, తన మీద ఉన్న కేసులను కొట్టివేయించుకుంటున్న చంద్రబాబు దీనికి ప్రాయశ్చిత్తంగా రవికుమార్ మాదిరిగానే ఆయన ఆస్తులను ప్రభుత్వపరం చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతిలో భూమన మీడియాతో మాట్లాడారు.

వారినెందుకు పిలవలేదు?

పరకామణి కేసులో కరుణాకరరెడ్డే సూత్రధారి అని, అందుకు తమ దగ్గర ఆధారాలున్నాయని ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, టీడీపీ నేతలు దాకా అవాకులు చవాకులు మాట్లాడుతున్నారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు మాజీ సభ్యుడు ఓవీ రమణ, పట్టాభి, వర్ల రామయ్య.. వీరంతా నామీద, సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి గురించి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. చంద్రబాబును మోసే భజన చానెళ్లు దీన్ని ప్రసారం చేశాయి. ఇన్ని ఆధారాలున్న వీళ్లను సీఐడీ అధికారులు ఎందుకు పిలవలేదు? ఈ ప్రభుత్వాన్ని సంతృప్తిపరచడానికే నన్ను విచారణకు పిలిచారు. వాళ్లను ఎప్పుడైతే విచారణకు పిలవలేదో.. అప్పు విచారణ వక్ర మార్గం పట్టిందని అర్థమైంది. చంద్రబాబు ప్రభుత్వానికి తలొగ్గిన సీఐడీ, ఏసీబీ అధికారులు న్యాయస్థానానికి మస్కా కొట్టారు. విచారణ సాగినన్ని రోజులు ఎవరిని, ఏం విచారించామన్న విషయం అధికారులు చెప్పరు. చంద్రబాబు అనుకూల పత్రికలు మాత్రం విచారణ ముగిసిన మరుసటి రోజే లీకులతో కథనాలు ప్రచురిస్తాయి. విచారణను వీడియో రికార్డు చేసి మా దగ్గర సంతకాలు తీసుకోవాల్సిన అవసరం విచారణాధికారులకు ఉందా? లేదా? న్యాయస్థానాల పట్ల ఏమాత్రం గౌరవం లేని చంద్రబాబు రాజకీయ కక్షతో నన్ను దొంగగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

ఆస్తులను రాసిస్తే తీసుకోవడమే టీటీడీ పని

నాటి పాలకమండలి ఎలాంటి తప్పూ చేయలేదు. రవికుమార్ అనే వ్యక్తి తన ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసి టీటీడీ ఈవోకి ఆ పత్రాలను సమర్పించాడు. ఎవరైనా తన ఆస్తులను రాసిస్తే తీసుకోవడమే టీటీడీ పని. రవికుమార్ భార్య, కుమార్తెలతో కలసి ఆస్తులు రాసిచ్చాడు. భగవంతుడి మీద భక్తితో గిఫ్ట్ డీడ్ రాశానని ఆయనే చెప్పాడు. రవికుమార్ ఆస్తులను టీటీడీ తీసుకోవడం నేరమని మాట్లాడుతున్న మీరు ఆయన ఆస్తులను ఎందుకు వాపసు ఇవ్వలేదు? టీటీడీలో దాతల పూర్వాపరాలు విచారణ చేసే పద్ధతి లేదు. ఎవరు డొనేట్ చేసినా స్వీకరించడం ఆనవాయితీ.

నా సవాల్‌కు సిద్ధమా..?

నాపై ఆరోపణలు చేస్తున్న వారందరికీ చాలెంజ్ చేస్తున్నా. నేను రవికుమార్ ఆస్తులను ఒక్క సెంటు రాయించుకున్నా, ఒక్క రూపాయి అతడి దగ్గర నుంచి తీసుకున్నా, కనీసం అతడి దగ్గర టీ తాగినట్లు ఆ నివేదికలో ఉన్నా రాజకీయ అస్త్ర సన్యాసం చేస్తా. దీనికి భిన్నంగా సీఐడీ రిపోర్టు ఉంటే నాపై ఆరోపణలు చేస్తున్నవారు పదవులకు రాజీనామా చేస్తారా? మీరు ఎన్ని విచారణలు చేసుకున్నా, దేనికైనా సిద్ధమే. పోలీసు అధికారులతోనే కిందిస్థాయి పోలీసుల కళ్లు పొడిచే కార్యక్రమం పరకామణి కేసులో జరుగుతోంది. జ్యుడీషియల్ ఆర్డర్‌ని ప్రశ్నించే అధికారం టీటీడీకి ఎక్కడుంది? మెగా లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యే వాటిపై ప్రశ్నించే అధికారం ఉన్నత న్యాయస్థానానికి మాత్రమే ఉంటుంది.

ఏపీ ఇన్ పార్లమెంట్

లోక్‌సభ

రక్షణ పరిశ్రమల్ని ఆకర్షించలేని ఏపీ

లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ పక్ష నేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు

సాక్షి, న్యూఢిల్లీ: రక్షణరంగ పరిశ్రమల్ని ఆంధ్రప్రదేశ్ ఆకర్షించలేకపోతున్నట్లు రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ చెప్పారు. లోక్‌సభలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవా బిస్తూ.. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా రక్షణ తయారీ రంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సెంట్రలీ స్పాన్సర్డ్ స్కీమ్‌లు (కేంద్ర పథకాలు) ప్రారంభించలేదని తెలిపారు.

వైద్య పరికరాల ఎగుమతుల్లో వృద్ధి

మన దేశం నుంచి వైద్య పరికరాల ఎగుమతులు 2021–22లో 2.9 బిలియన్ డాలర్లుండగా 2024–25లో 4.1 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు కేంద్ర రసాయనాలు, ఎరువులశాఖ సహాయమంత్రి అనుప్రియా పటేల్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. వైద్యపరికరాల దేశీయ ఉత్పత్తి వృద్ధిరేటు ప్రపంచ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు.

ఐఆర్‌ఎస్‌పై నాలుగే ఫిర్యాదులు

గత పదేళ్లలో ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ (ఐఆర్‌ఎస్) పనితీరులో జరిగిన అక్రమాలు, అవకతవకలు, ఆలస్యాలకు సంబంధించి నాలుగు ఫిర్యాదులు మాత్రమే అందినట్లు కేంద్ర పోర్టులు, షిప్పింగ్, వాటర్‌వేస్ శాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్.. వైఎస్సార్‌సీపీ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్రశ్నకు సమాధానమిచ్చారు.

రాజ్యసభ

ప్రైవేటు సంస్థలపై పెరుగుతున్న సైబర్ దాడులు

రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ ఎస్.నిరంజన్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు

సాక్షి, న్యూఢిల్లీ: భారత్‌లో ప్రైవేటు కంపెనీలను లక్ష్యంగా చేసుకుని సైబర్ దాడులు, డేటా దొంగతనాలు గణనీయంగా పెరుగుతున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎంపీ ఎస్.నిరంజన్‌రెడ్డి ప్రశ్నకు మంత్రి బదులిస్తూ.. 2020–24 మధ్య దేశవ్యాప్తంగా ప్రైవేటు సంస్థలపై 5.77 లక్షల సైబర్ దాడులు జరిగినట్లు తెలిపారు.

చాట్ జీపీటీ, ఏఐ వాడితే రహస్య సమాచారం లీక్

ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చాట్ జీపీటీ, ఏఐ వంటి టూల్స్ వాడటంవల్ల రహస్య సమాచారం లీకయ్యే ప్రమాదం ఉందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ నిరంజన్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. రహస్య, సున్నిత సమాచారం దేశం బయటకు చెప్పడం, సురక్షితం కాని ప్లాట్‌ఫామ్‌లలో షేర్ చేయడం నిషేధమని తెలిపారు.

భారత్-బ్రిటన్ వాణిజ్య ఒప్పందం

ఇటీవల జరిగిన భారత్–బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పంద సమావేశం (సీఈటీఏ)లో క్రాస్–బోర్డర్ డేటా ప్రవాహాలు, డేటా లోకలైజేషన్ నియమాలను పునఃసమీక్షించే అవకాశాలపై ఒప్పందం జరిగినట్లు వైఎస్సార్‌సీపీ ఎంపీ అయోధ్యరామిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద జవాబిచ్చారు.

ప్రైవేటీకరణ ప్రతిపాదనలు లేవు

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఎన్‌ఐఎల్)లోని 32 డివిజన్లనను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు, ప్రైవేటు భాగస్వామ్యం కోసం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఈవోఐ) ఆహ్వానించినట్లు వస్తున్న వార్తలు నిజంకాదని కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ గొల్ల బాబురావు ప్రశ్నకు ఆయన జవాబిస్తూ.. ప్రైవేటీకరణకు ప్రతిపాదన లేవీ లేవని చెప్పారు.

రైతులకు సహాయం

2022–23 నుంచి 2024–25 మధ్య ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టపోయిన రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) ద్వారా దాదాపు రూ.609 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు కేంద్ర వ్యవసాయ, సంక్షేమశాఖ సహాయమంత్రి రామ్‌నాథ్ ఠాకూర్.. వైఎస్సార్‌సీపీ ఎంపీ పరిమళ్ నత్వానీ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కేంద్రం ఏకపక్ష పోకడల ఫలితమిది

ఇండిగో సంక్షోభంపై రాహుల్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: విమానయాన సంస్థ 'ఇండిగో'లో తలె త్తిన గందరగోళ పరిస్థితులపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఏకపక్ష పోకడల వల్లే ఈ సంక్షోభం ఏర్పడిందన్నారు. 'ప్రతి రంగంలోనూ ఆరోగ్య కర మైన పోటీ ఉండాలే తప్ప, మ్యాచ్– ఫిక్సింగ్ ఏకపక్ష పోకడలు తగవు. విమానాల ఆలస్యం, సర్వీసుల రద్దు తదితరాలతో సామాన్య భారతీయులు ఇందుకు మూల్యం చెల్లిస్తున్నారు'అని శుక్రవారం ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. దీంతోపాటు ఆయన గతేడాది వార్తా పత్రికకు రాసిన కథనాన్ని షేర్ చేశారు. ఈస్టిండియా కంపెనీ 150 క్రితమే మూతపడినా అది మరో రూపం లో తిరిగి అవతరించిందంటూ అందులో ఆయన పేర్కొ న్నారు. కాంగ్రెస్ పవన్ ఖేరా కూడా ఇండిగో సమ స్యకు ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. 'ఇద్ద రు వ్యక్తులు పార్టీని నడుపుతున్నారు. ఇద్దరే ప్రభు త్వాన్నీ నిర్వహిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులే వ్యాపా రాలను శాసిస్తున్నారు. ఇప్పుడు జరుగుతు న్నదంతా ఇదే'అని ఆయన ఎక్స్‌లో వ్యాఖ్యానించారు.

అమెరికాలో వర్క్ పర్మిట్ గడువు ఇకపై ఏడాదిన్నరే!

వాషింగ్టన్: అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం కొన్ని దేశాల నుంచి వచ్చే వలసదారుల వర్క్ పర్మిట్ గడువును బాగా కుదించింది. ఇప్పటి వరకు ఐదేళ్లు గా ఉన్న ఈ సమయాన్ని ఇప్పుడు ఏడాది న్నరకు తగ్గించింది. దీంతో, వలసదారులు వర్క్ పర్మిట్ రెన్యువల్స్ కోసం మళ్లీ కష్టాలు పడాల్సి ఉంటుంది. శరణార్థులు, ఆశ్రయం మంజూరైన వలసదారులు, డిపోర్టేషన్ ఆదేశాలు పక్కనబెట్టిన వారిపై ఈ నూతన నిబంధన ప్రభావం పడనుంది. హెచ్–1బీ వీసాదారులపై ఇది ఎలాంటి ప్రభావం చూపదు.

పాక్ తొలి సీడీఎఫ్‌గా అసిమ్ మునీర్

ఇస్లామాబాద్: దేశ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సీడీఎఫ్)గా ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ నియమి తులయ్యారని శుక్రవారం పాకిస్తాన్ రక్షణ శాఖ ప్రకటించింది. ఈయన పదవీ కాలం ఐదేళ్లని పేర్కొం ది. 1970ల తర్వాత దేశ మిలటరీ కమాండ్ పునర్వ్యవస్థీకరణలో చేపట్టిన మార్పుగా దీనిని పేర్కొంటున్నారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిఫా రసు మేరకు అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ గురు వారం మునీర్ నియామకంపై ఆమో దముద్ర వేశా రు. గత నెలలో సీడీఎఫ్ పేరుతో కొత్త పోస్టును సృ ష్టిస్తూ చేసిన రాజ్యాంగ సవరణకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. ప్రస్తుతమున్న జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ(సీజేసీఎస్‌సీ) చైర్మన్ స్థానంలో ఇకపై సీడీఎఫ్ ఉంటారు. యు ద్ధాలు, సంక్షోభాల్లో ప్రభావవంతంగా పనిచేసేలా త్రివిధ సైనిక దళాలను ఏకీకృత కమాండ్ కిందికి తీసుకురావడమే దీని వెనుక ఉద్దేశమని ప్రభుత్వం చెబుతోంది.

ఇండిగో తెచ్చిన సంక్షోభం

గుత్తాధిపత్యాన్ని అడ్డం పెట్టుకుని వ్యవహారం

నిబంధనలు పాటించడం ఇష్టంలేక.. రద్దుల పర్వం

- శుక్రవారం ఒక్కరోజే వెయ్యికిపైగా విమానాలు రద్దు
- గడిచిన రెండ్రోజుల్లో మరో వెయ్యి విమానాలు కేన్సిల్
- దిగివచ్చిన డీజీసీఏ... తాత్కాలికంగా మినహాయింపులు
- 'ఇండిగో'లో పైలట్ల డ్యూటీ నిబంధనలు ప్రస్తుతానికి పక్కకు
- శనివారం నుంచి పరిస్థితి మారవచ్చన్న ఇండిగో సీఈఓ
- నిబంధనలను లైట్ తీసుకున్నామని, క్షమించాలని సందేశం
- దేశవ్యాప్తంగా మెట్రోల్లో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం
- డిమాండ్ పెరగటంతో వేరే సంస్థల టిక్కెట్ల ధరలు ఆకాశంలోకి
- పరిస్థితి మామూలుగా అవటానికి రెండుమూడు వారాలు

ముంబై: ప్రయాణికుల ఇక్కట్లు

దేశీ పౌరవిమానయాన రంగంలో 66 శాతం వాటాతో దాదాపు గుత్తాధిపత్యం చెలాయిస్తున్న ఇండిగో సంస్థ... తమ జోలికెవరూ రాకూడదన్న రీతిలో వ్యవహరించిన తీరు వల్ల శుక్రవారం వెయ్యికి పైగా విమానాలు రద్దయ్యాయి. ఈ సంఖ్య మరింత ఎక్కువ ఉండవచ్చు కానీ.. నిర్దిష్టంగా ఎం తన్నది సంస్థ వెల్లడించలేదు. బుధ, గురు వారా ల్లోనూ వెయ్యికి పైగా విమానాలు రద్దు కావటంతో దేశవ్యాప్తంగా ప్రయాణికుల పరిస్థితి అగమ్య గోచ రంగా తయారైంది. పైలట్ల డ్యూటీ, విశ్రాంతికి సం బంధించి పౌరవిమానయాన సంస్థ (డీజీసీఏ) ఇచ్చిన మార్గదర్శకాలను పాటించడం ఇష్టంలేక... విమానాలు రద్దుచేసి ప్రయాణికుల్ని ఇబ్బందులు పెట్టడం ద్వారా డీజీసీఏను దిగివచ్చేలా చేయాలన్న ఇండిగో వ్యూహం నెరవేరినట్లే అనుకోవాలి. వేల విమానాలు రద్దవుతుండటంతో చివరకు డీజీసీఏ దిగివచ్చింది. నిబంధనలను తాత్కాలికంగా సడలి స్తామని, విమానాలు పూర్తిస్థాయిలో తిరిగేలా చేయాలని ఇండిగోను అభ్యర్థించింది. ఇండిగో దీనికి ఒప్పుకుంటూనే... తాము మార్గదర్శకాలను లైట్ తీసుకున్నామని, అందుకే ఈ పరిస్థితి వచ్చింద ని, డీజీసీఏ సడలింపులిచ్చింది కనక త్వరలో పరిస్థితి చక్కబడుతుందని అధికారికంగా ప్రకటిం చింది. ఏ రంగంలోనైనా ఒకటిరెండు సంస్థలే గుత్తాధిపత్యం చెలాయిస్తే ఏమవుతుందన్నది ఇం డిగో ఉదంతం మరోసారి నిరూపించినట్లయింది.

పైలట్ల విశ్రాంతి, డ్యూటీకి సంబంధించి...

పైలట్లు విరామంలేకుండా విమానాలను వేల కిలోమీటర్ల దూరాలు నడుపుతున్నారని, దీనివల్ల వారి ఆరోగ్యంతో పాటు ప్రయాణికులు సైతం రిస్కులో పడుతున్నారని భావించి డీజీసీఏ కొన్ని నిబంధనలు తీసుకొచ్చింది. వీటిని 2024 జనవ రిలోనే విడుదల చేసింది. మొత్తం 22 నిబంధనల్లో 15 నిబంధనలు ఈ ఏడాది జూలై నుంచి అమల్లోకి రాగా... పైలట్ల విశ్రాంతి, డ్యూటీకి సంబంధించిన మిగతా 7 నిబంధనలు ఈ నవంబరు 1 నుంచి అమల్లోకి వచ్చాయి. వారానికి 12 గంటలుగా ఉన్న పైలట్ల విశ్రాంతి సమయాన్ని 48 గంటలకు పెంచ డం, రాత్రి వేళ ఏ పైలట్ కూడా రెండుకు మించి ఎక్కువ ల్యాండింగ్‌లు చేయకూడదని విధించిన నిబంధనలను పాటించటం వల్ల మరింతమంది సిబ్బంది కావాల్సి వస్తారని ఇండిగో భావించింది. అందుకే ఈ నిబంధనల్ని అడ్డం పెట్టుకుని నవంబ రులో ఏకంగా 1,200పైగా విమానాలను రద్దు చేసింది. చాలా విమానాలు ఆలస్యమయ్యాయి కూడా. అయితే దేశవ్యాప్తంగా ఇండిగో నెలకు 60వేలకు పైగా సర్వీసులను నడిపిస్తోంది. కాబట్టి 1,200 రద్దుతో పెద్ద తేడా రాలేదు. కానీ ఈ నెల 3న ఒకేరోజు 500కు పైగా విమానాలు రద్దు కావ టం... 4న అది కొనసాగ టం...5న తీవ్రమవటం తో సంక్షోభం ఒక్కసా రిగా బద్దలయింది. అయ్యప్పభక్తుల శబరి మల యాత్ర మొదలు శీతాకాల పర్యటనలకు వెళ్లే సందర్శకులు, అత్యవసర పనుల నిమిత్తం విమానప్రయాణాలను ఎంచుకునే లక్షలాది మంది జనం తాము ఎక్కే విమానం అసలు బయల్దేరుతుం దో లేదో... రద్దయితే రిఫండ్ ఎప్పుడొస్తుందో తెలీక తీవ్ర అసహనానికి గురయ్యారు. ఇదే అదునుగా ఇతర కంపెనీలు అత్యధిక ధరల మోత మోగించ డంతో ప్రయాణికులు గగ్గోలు పెట్టారు. దీంతో రం గంలోకి దిగిన కేంద్రం ఇండిగోకు ఈ నిబంధనల నుంచి తాత్కాలికంగా మినహాయింపునిచ్చింది.

10 రోజుల్లో పరిస్థితి అదుపులోకి!

నిబంధనావళిని సడలించటంతో ఎక్కువ మంది పైలట్లు అందుబాటులోకి వచ్చి విమానాల రద్దుకు తెరపడుతుందని, మరో 10 రోజుల్లో అంతా సర్దుకుంటుందని, డిసెంబర్ 10–15 తేదీకల్లా సాధారణ స్థాయిలో విమానాల రాకపోకలు ఉం టాయని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ శుక్రవారం ప్రకటించారు. నిబంధనలను తక్కువగా అంచ నావేశాం. క్షమించమని కూడా కోరారాయన. శని వారం నుంచి పరిస్థితిలో మార్పురావొచ్చునన్నారు.

ప్రధాన ఎయిర్‌పోర్టులలో అంతా గందరగోళం

శుక్రవారం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి షెడ్యూల్ చేసిన మొత్తం 235 దేశీ సర్వీసులను ఇండిగో రద్దుచేసిం ది. దేశంలోని ప్రధాన విమానాశ్రయాలకు అప్పటికే వచ్చిన ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. కొన్ని ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో కౌంటర్ల వద్ద సిబ్బం ది కనిపించలేదు. ఇచ్చేసిన లగేజీలను వెనక్కి తెచ్చుకోవడం, మరో కంపెనీ విమానాన్ని బుక్ చేసుకోవడం, గత విమాన టికెట్ రిఫండ్ కోసం ప్రయత్నించడం ఇలా పలు రకాల బాధలు పడుతు న్నారు. డిమాండ్ పెరగటంతో పోటీ సంస్థలు ధరలు పెంచేశాయి. ప్రధాన రూట్లలో ఒక్కో టికెట్ ధర ఏకంగా రూ.లక్ష దాటేసిందని సోషల్ మీడియా హోరెత్తింది. ధరలు అమాంతం పెరగ కుండా చర్యలు చేపట్టాలని కేంద్రం, డీజీసీఏ చేసిన సూచనలను విమానయాన సంస్థలు పట్టిం చుకోలేదు. ఎయిర్‌పోర్టుల్లో తాము పడుతున్న అవ స్థలను పలువురు సోషల్ మీడియాలో షేర్ చేస్తుండ టంతో నెటిజర్లు ఇండిగో తీరుపై మండిపడటం కని పించింది.

బెంగళూరు: లగేజి తిప్పలు

తప్పు ఇండిగోదే: ఆర్.శివరామన్

డైరెక్టర్లు, ఇండిపెండెంట్ డైరెక్టర్లతో ఇండిగోలో చాలా పెద్ద వ్యవస్థ ఉందని, వారిలో ఎవ్వరూ కూడా ఈ పరిస్థితిని ఊహించకపోవటం, దానిగు రించి ముందుగా చర్చించకపోవటం అత్యంత దారుణమని మాజీ డీజీసీఏ ఆర్.శివరామన్ చెప్పారు. వారు తక్షణం రాజీనామా చేయాల్సి ఉం దన్నారు. రెండేళ్ల కిందటనే నిబంధనలు వెలువరిం చినా... దాన్ని పాటించాల్సిన డెడ్‌లైన్ దగ్గర పడుతు న్నా... అందుకు తగ్గ చర్యలను తీసుకోవటం ఇం డిగో బాధ్యతారాహిత్యం తప్ప వేరేమీ కాదని ఆయన స్పష్టంచేశారు. ఇప్పటిదాకా దీన్ని గమనిం చకపోవటం, ఎప్పటికప్పుడు సమీక్షించకపోవటం డీజీసీఏ తరఫున తప్పిదాలేనని అంగీకరించా రాయన.

- సాక్షి, నేషనల్ డెస్క్

కీలక నిబంధనల సడలింపు

ఇండిగోలోని ఏ320 రకం విమానాలకు సంబంధించిన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను డీజీసీఏ శుక్రవారం సడలించిం ది. ముఖ్యంగా అధిక విశ్రాంతి వెసులుబాటుతో విధుల నుంచి విరామం తీసుకున్న పైలట్లను వెంటనే విధులకు హాజరయ్యేలా డీజీసీఏ తన నిబంధనలకు సడలింపునిచ్చిం ది. అంటే వారపు విరామంలో భాగంగా పైలట్లు సమర్పిం చే సెలవు అభ్యర్థనలను తిరస్కరిస్తారు. దీంతో ఎక్కువ మంది పైలట్లు అందుబాటులోకి వస్తారు. గతంలో వారా నికి రెండు రోజులే నైట్ డ్యూటీలు వేసేవారు. ఇప్పుడు గరిష్టంగా ఆరు సార్లు నైట్‌డ్యూటీలు చేయొచ్చు. పైలట్లు అందుబాటులోకి వచ్చి రాత్రిపూట సైతం విమానాల రాక పోకలు పెరుగుతాయి. దీంతో విమానాల క్యాన్సిలేషన్ రేటు తగ్గుతుంది. వెనువెంటనే రెండురోజులు నైట్‌డ్యూటీలు చేయకూడదనే నిబంధననూ సడలించారు. ''విమానాల రాకపోకలు కొనసాగేలా నిబంధనలను సడలించాం. అం తేగానీ భద్రతానిబంధనల్లో ఎలాంటి సడలింపు లేదు. సరిపడా పైలట్లను నియమించుకోవాలని ఇండిగోకు సూచించాం'' అని కేంద్ర పౌరవిమానయాన శాఖ ఒక ప్రక టనలో పేర్కొంది.

నిజాలు నిగ్గుతేల్చేందుకు విచారణ షురూ..

మొత్తం ఉదంతంలో నిజానిజాలను నిగ్గుతేల్చేందుకు జాయింట్ డైరెక్టర్ జనరల్ సంజయ్ బ్రాహ్మణి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్లు కపిల్ మాంగ్లిక్, రాంపాల్‌లతో డీజీసీఏ ప్యానెల్‌ను ఏర్పాటుచేసింది. సమస్యకు కారణాలను అన్వేషించి, కారకులెవరో నిగ్గుతేల్చి 15 రోజుల్లోపు డీజీసీఏకు ఈ ప్యానెల్ నివేదిక సమర్పించుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలనూ ప్యానెల్ సూచించనుంది. అయితే నవంబర్ నుంచే సరిపడా పైలట్లను అందుబాటులో ఉంచుకోకపోవ డం, నిర్వహణ, షెడ్యూలింగ్, ప్రణాళికా లోపాలు సైతం సమస్యను పెనువిపత్తుగా మార్చేశాయని ప్యానెల్ ప్రాథమిక స్థాయిలో అభిప్రాయపడినట్లు తెలుస్తోం ది. శీతాకాల సెలవులు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో పెరిగిన రద్దీకి తగ్గట్లు పైలట్లు అందుబాటులో చూడాలని పైలట్ల సంఘాలకు సైతం డీజీసీఏ విజ్ఞప్తిచేసింది. మరోవైపు అధిక విమానాల రద్దుతో నడిచిన ఆ కొద్దీ విమానాలూ ఆలస్యంగా రాకపో కలు సాగిస్తుండటంతో వాటి సమయపాలనా రేటు (ఓటీపీ) గురు వారం దారుణంగా 8.5 శాతానికి పడిపోయింది. మరోవైపు ఆకాశా ఎయిర్ 63 శాతం, ఎయిర్‌ఇండియా 61 శాతం, ఎయిర్‌ఇం డియా ఎక్స్‌ప్రెస్ 58.6 శాతం, స్పైస్‌జెట్ 56.4, అలయన్స్ ఎయిర్ 56 శాతం ఓటీపీ సాధించడం గమనార్హం.

డీజీసీఏ ఫెయిల్యూర్ కూడా...

వాస్తవానికి నిబంధనలు విడుదల చేసిన డీజీసీఏ... దాన్ని పాటించడానికి తగ్గ ఏర్పాట్లు ఎయిర్‌లైన్స్ సంస్థలు చేసుకుంటు న్నాయో లేదో ఎప్పటికప్పుడు సమీక్షించాలి. కానీ డీజీసీఏ అలాం టివేమీ చేయలేదు. చివరకు రెండునెలల కిందట ఆలిండియా పైలట్ల సంఘం నేరుగా డీజీసీఏను కలిసి... ఇండిగోలో ఎలాంటి ఏర్పాట్లూ చేయటం లేదని, నిబంధనలు గనక కఠినంగా అమ ల్లోకి తెస్తే సంక్షోభం రావచ్చని తెలియజేస్తూ వినతిపత్రం కూడా ఇచ్చింది. ఈ విషయాన్ని ఆ సంఘం అధ్యక్షుడు శామ్ థామస్ స్వయంగా చెప్పారు. కానీ డీజీసీఏ దీన్ని లైట్ తీసుకుంది. నిబం ధనలు అమల్లోకి వస్తే అంతా సర్దుకుంటుందని భావించింది. దీన్ని గమనించిన ఇండిగో... నవంబరు నుంచి కొత్త నిబంధనలు పాటిస్తూ తన పైలట్లకు విశ్రాంతినివ్వటం ఆరంభించింది. కానీ వాళ్ల స్థానంలో వేరొకరిని డ్యూటీలో పంపలేదు. ఎందుకంటే అం తమంది పైలట్లు లేరు. దీంతో కొన్ని విమానాలు ఆలస్యంగా నడ పటం... కొన్నిటిని రద్దు చేయటం ఆరంభించింది. చివరికి గడి చిన మూడురోజుల్లో ఈ రద్దుల పర్వం పతాక స్థాయికి చేరింది. ఇండిగో ఉద్దేశపూర్వకంగానే ఇలా చేసిందని, దానిపై క్రిమినల్ కేసులు పెట్టాలని శామ్ థామస్ వ్యాఖ్యానించటం ఈ సందర్భం గా గమనార్హం.

బలీయ బంధమే ధ్యేయం

23వ ఇండియా-రష్యా సదస్సులో కీలక అంశాలపై చర్చ

- ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం
- ముఖ్యమైన రంగాల్లో సహకారం పెంపొందించుకోవాలని తీర్మానం
- ఉమ్మడి ప్రకటన విడుదల చేసిన మోదీ, పుతిన్

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో 23వ ఇండియా–రష్యా సదస్సులో శుక్రవారం కీలక అంశాలపై చర్చించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోపాటు ఇరుదేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. భారత్, రష్యా మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలో పేతం చేసుకోవాలని మోదీ, పుతిన్ నిర్ణయానికొ చ్చారు. రెండు దేశాల నడుమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించి ఈ ఏడాది అక్టోబర్ నాటికి 25 ఏళ్లు పూర్తికావడం విశే షం. సదస్సు అనంతరం మోదీ, పుతిన్ ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. భారత్, రష్యా సంబంధా లకు పరస్పర విశ్వాసం, జాతీయ ప్రయోజనాల పట్ల పరస్పర గౌరవమే పునాది అని ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతి, స్థిరత్వానికి రెండు దేశాల భాగ స్వామ్యం దోహదపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయాలు, కొన్ని ప్రాంతాల్లో ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల బంధా నికి మరింత ప్రాధాన్యం పెరిగిందని పేర్కొన్నారు. రష్యాలోని యెకటెరిన్‌బర్గ్, కజన్ నగరాల్లో భారత కాన్సులేట్లు ప్రారంభం కావడాన్ని మోదీ, పుతిన్ స్వాగతించారు.

ఉమ్మడి ప్రకటనలోని ముఖ్యాంశాలివీ..

- ద్వైపాక్షిక వాణిజ్యాన్ని సమతుల్యంగా, సుస్థిరమైన రీతిలో పెంపొందించుకోవాలి. భారత్ నుంచి రష్యాకు ఎగుమతులు భారీగా పెం చాలి. పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేసు కోవాలి. కొత్తగా సాంకేతికత, పెట్టుబడుల భాగ స్వామ్యాన్ని నెలకొల్పాలి. ఆధునిక రంగాల్లో కలిసి పని చేయడానికి నూతన అవకాశాలను అన్వేషించాలి. 2030 నాటికి ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలి.
- భారత్, రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇం ధన రంగమే మూలస్తంభం. అందుకే ఈ రంగం లో సహకారాన్ని విస్తరింపజేసుకోవాలి. ఇంధన రంగంలో పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. కొత్త పెట్టుబ డులను ప్రోత్సహించాలి.
- రెండు దేశాల నడుమ స్థిరమైన, ప్రభావవంత మైన రవాణా కారిడార్ల నిర్మాణానికి సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. సరుకు రవాణా వ్యవస్థను, ఇరుదేశాల అనుసంధానాన్ని మెరుగు పర్చాలి. మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని ఇం కా పెంచాలి.
- రష్యన్ ఫెడరేషన్‌లోని దూర ప్రాచ్యం, ఆర్కిటిక్ జోన్లలో వాణిజ్యం, పెట్టుబడుల సహకారాన్ని పెంచుకోవాలి. ఆర్కిటిక్ ప్రాంతానికి సంబంధిం చి తరచుగా ద్వైపాక్షిక సంప్రదింపులు జరపాలి. ఆర్కిటిక్ కౌన్సిల్‌లో పరిశీలక దేశం హోదా పాత్ర పోషించడానికి భారత్ సంసిద్ధత.
- అణు ఇంధన రంగంలో సహకారం బలోపేతం కావాలి. న్యూక్లియర్ ఎనర్జీని శాంతియుత ప్రయోజనాల కోసమే వాడుకోవాలి. రెండు దేశాలు అందుకు మద్దతివ్వాలి. అణు విద్యుత్ ప్లాంట్ల స్థాపనకు సహకరించుకోవాలి. అలాగే అంతరిక్ష రంగంలోనూ సహకారం బలపడాలి. మానవ సహిత అంతరిక్ష కార్యక్రమాలు, శాటి లైట్ నావిగేషన్, ప్లానెటరీ ప్రయోగాల్లో పరిజ్ఞా నాన్ని పంచుకోవాలి. రాకెట్ ఇంజన్ల అభివృద్ధి, ఉత్పత్తిలో పరస్పరం ప్రయోజనం పొందేలా కలిసి పనిచేయాలి.
- సైనిక, సైనిక సాంకేతిక సహకారాన్ని కూడా పెం పొందించుకోవాలి. సైనిక సామగ్రి విడిభాగా లను భారత్‌లో తయారు చేయాలి. ఇందుకు రష్యా సహకరిస్తుంది. రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడానికి రష్యా తోడ్పాటు లభిస్తుంది. భారత సైనిక దళాల అవసరాలు తీర్చేలా ఉమ్మడి వెంచర్లు ఏర్పాటు చేయాలి. మిత్రదేశాలకు భారత్ నుంచి సైనిక సామగ్రి, ఆయుధాలను ఎగుమతి చేయాలి.
- శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత దృఢంగా మార్చుకోవాలి. ఇరుదేశాల ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు కలిసి పనిచే సేలా ప్రోత్సహించాలి. అరుదైన ఖనిజాల అన్వేషణ, వెలికితీత, శుద్ధి, రీసైక్లింగ్‌కు ఉమ్మడి కృషి అవసరం. సైన్స్, టెక్నాలజీ, నూతన ఆవి ష్కరణల్లో ఉమ్మడి పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. డిజిటల్ టెక్నాలజీలో సహకారాన్ని అభి వృద్ధి చేసుకోవాలి. ఇరుదేశాల విద్యాసంస్థలు, శాస్త్రీయ సంస్థల మధ్య భాగస్వామ్యం బలపడాలి.
- భారత్, రష్యా స్నేహ సంబంధాలకు సంస్కృ తుల అనుసంధానం, ప్రజల అనుసంధానం అత్యంత కీలకం. మరింత లోతైన సంబంధాల కోసం రెండు దేశాల్లో సాంస్కృతిక వేడుకలు, పుస్తక ప్రదర్శనలు, పండుగలు, కళాత్మక పోటీలు నిర్వహించాలి. ఇందులో ప్రజలను భాగస్వాములను చేయాలి. ఒక దేశం సంస్కృతి సంప్రదాయాల గురించి మరో దేశంలోని ప్రజలు తెలుసుకోవాలి. దీంతో వారి మధ్య అను బంధం మరింత పెరుగుతుంది. సినీ పరిశ్రమ విషయంలోనూ సహకారాన్ని ముందుకు తీసుకె ళ్లాలి. ఉమ్మడి ఫిలిం ప్రొడక్షన్‌ను అభివృద్ధి చేయా లి. అలాగే పర్యటనలను ప్రోత్సహించాలి. ఇం దుకోసం వీసా నిబంధనలు సరళతరం చేయాలి. రెండు దేశాలు ఈ–వీసా విధానం తీసుకురావా లి. అలాగే భారత్, రష్యాలకు చెందిన యూని వర్సిటీలు, విద్యా సంస్థల మధ్య భాగస్వామ్యం బలోపేతమయ్యేలా చర్యలు చేపట్టాలి.
- ఐక్యరాజ్యసమితిలో కీలక అంశాలపై ఉన్నత స్థాయి రాజకీయ దౌత్యం, సహకారాన్ని మరిం త పెంపొందించుకోవాలి. యూఎన్ చార్టర్‌ను గౌరవించాలి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండ లిలో సమగ్ర సంస్కరణలు చేపట్టేలా ఉమ్మడిగా కృషి చేయాలి. అంతర్జాతీయ శాంతి, భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా మండలిని ప్రభావవంతంగా తీర్చిదిద్దాలి. భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలి. ఇందుకు రష్యా సహకరిస్తుంది. జీ20 కూటమిలోనూ భారత్, రష్యా కలిసి పని చేయాలి. అంతేకాకుండా 'బ్రిక్స్'లో సహకా రాన్ని బలోపేతం చేసుకోవాలి. అణు సరఫరా దారుల గ్రూప్‌లో భారత్‌కు సభ్యత్వం కల్పించ డానికి రష్యా సహకారం అందజేస్తుంది.
- ఉగ్రవాదం పెను ముప్పుగా మారింది. ఇదొక ఉమ్మడి సవాలు. ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాటం చేయాల్సిందే. తీవ్రవాదం, సంస్థా గత నేరాలు, మనీ లాండరింగ్, ఉగ్రవాద కార్య కలాపాలకు ఆర్థిక వనరులు సమకూర్చే ముఠాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా తదితర అంశాలపై పోరాటం కొనసాగించాలి. ఉగ్రవాదం ఎక్కడ ఏ రూపంలో ఉన్నా సరే అం తం చేయాలి. ఇందుకోసం ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థల్లో తీర్మానం చేసేలా ఒత్తిడి పెంచాలి.

భగవద్గీత ప్రతిని పుతిన్‌కు కానుకగా ఇస్తున్న ప్రధాని మోదీ

రష్యా మంత్రితో ఒప్పంద పత్రాలను మార్పిడి చేసుకుంటున్న జైశంకర్

మరింతగా 'అణు' సహకారం

న్యూఢిల్లీ: చిన్న మాడ్యులార్ రియాక్టర్లు, తేలియాడే అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అంశాల్లో మరిం తగా సహకరించుకోవాలని రష్యా, భారత్ శుక్రవారం నిర్ణయించాయి. శుద్ధ ఇంధన వినియోగాన్ని భారీగా పెంచుకునే లక్ష్యసాధనలో భాగంగా పౌర అవసరాల కోసం అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టించాలని ఇరుదేశాలు సం కల్పించాయి. రష్యా ప్రభుత్వరంగ అణు విద్యుత్ సంస్థ అయిన రోస్తోమ్ సహకారంతో తమిళనా డులోని కూడంకుళంలో నిర్మించిన అణువిద్యుత్‌కేం ద్రంలో ఉత్పత్తి సామర్థ్యం తదితరాలపై ఇరు దేశాధినేతలు శుక్రవారం సమీక్ష జరిపారు. చిన్న మాడ్యులార్ రియాక్టర్ల నిర్మాణంలోనూ భారత్‌కు సహకరించాలని రష్యా నిర్ణయించుకుంది. భారత్ లో మరో ప్రాంతంలో కొత్త అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుపైనా పుతిన్, మోదీ చర్చించారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చెప్పారు.

ధ్రువప్రాంత నావికుల కోసం శిక్షణ

న్యూఢిల్లీ: అత్యంత అననుకూల వాతావరణ పరిస్థితులుండే ధ్రువ ప్రాంత సముద్రజలాల్లో సం చరించే నౌకలను నడిపే సత్తా ఉండే నిపుణులైన నావికులను తయారుచేసేలా, వారికి శిక్షణనిచ్చేం దుకు భారత్, రష్యా ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

అసోం తేయాకు, కశ్మీరీ కుంకుమ పువ్వు

పుతిన్‌కు మోదీ కానుకలు

రష్యన్ భగవద్గీత కూడా

న్యూఢిల్లీ: అసోంకు చెందిన ప్రఖ్యాత బ్లాక్ టీ పొడి, ప్రపంచ ప్రసిద్ధ కశ్మీరీ కుంకుమ పువ్వు, వాటితో పాటు రష్యన్ భాషలోకి అనువదించిన భగవద్గీత. భారత పర్య టన ముగించుకుని తిరిగి వెళ్లే వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అందజేసిన ప్రత్యేక కాను కల్లో ఇవి కొన్ని మాత్రమే! మహారాష్ట్ర హస్త కళాకారులు పూర్తిగా చేత్తో తయారు చేసిన వెండి గుర్రం, ముర్షీదాబాద్‌కు చెం దిన ప్రఖ్యాత వెండి టీ కప్పుల సెట్, ఆగ్రాకు చెందిన మార్బుల్ చెస్ బోర్డ్ కూడా పుతిన్‌కు అందిన విశేష కానుకల జాబితాలో చోటుచేసుకున్నాయి. వీటిలో అసోం బ్లాక్ టీ పొడికి దేశదేశాల్లో విశేష మైన ఆదరణ ఉంది. దానికి 2007లోనే జియో ట్యాగ్ కూడా లభించింది. ఈ టీతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నట్టు చెబుతారు.

మురుకులు, ములక్కాయ చారుతో మొదలై..

పుతిన్‌కు పసందైన వంటకాలతో రాష్ట్రపతి విందు

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల ప్రజలు అత్యంత ఇష్టం గా లాగించే ములక్కాయ చారును పుతిన్ రుచిచూ శారు. పుతిన్‌కు గౌరవార్థం రాష్ట్రపతి ముర్ము శుక్ర వారం రాత్రి రాష్ట్రపతిభవన్‌లో ఇచ్చిన విందులో పలు భారతీయ వంటకాలను ఆయనకు వడ్డిం చారు. సూప్‌ల కేటగిరీలో మెనూ కార్డులో మొట్టమొదట ములక్కాయ చారు పేరును చేర్చారు. ఆకలిని పెంచే అపిటైజర్ల జాబితాలో కశ్మీరీ స్టైల్‌లో వాల్‌నట్‌లను కలిపిన గుచ్చీ డూన్ చెటిన్, మినప వడలను, కూరగాయలతో నింపిన జోల్ మోమో లును పుతిన్‌కు వడ్డించారు. ఇక మెయిన్ కోర్స్‌లో జాఫ్రానీ పనీర్, పాలకూర మెంతికూర పచ్చిబఠా నీల కూరలతోపాటు పెరుగు, మసాలా దట్టించిన తందూరీ భార్వాన్ ఆలూ, చిన్న వంకాయలతో చేసిన ఆఛారీ బైగన్‌లనూ పుతిన్‌కు వడ్డించారు. టమాట, ఉల్లిగడ్డ కలబోతగా వండిన కందిపప్పు కూర సైతం వడ్డించారు. గోంగూర పచ్చడి, మామిడి పచ్చళ్లను సైతం పుతిన్ రుచిచూశారు. డ్రై ఫ్రూట్స్ వేసిన సాఫ్రాన్ పులావ్‌ను పుతిన్ రుచిచూ శారు. లచ్చా పరంఠా, మగజ్ నాన్, సతనాజ్ రోటీ, మిస్సీ రోటీ, బిస్కటీ రోటీలను ప్రత్యేకంగా వడ్డిం చారు. బాదం హల్వా, కేసర్ పిస్తా కుల్ఫీలనూ విడిగా అందించారు. తొలుత అగ్రనేతలతో పిచ్చా పాటీగా మాట్లాడేటప్పుడు తెలుగు ప్రజలు ఇష్టంగా తినే మురుకులతోపాటు బెంగాలీ గురు సందేశ్ మిఠాయిని పుతిన్‌కు ఇచ్చారు. దానిమ్మ, బత్తాయి, క్యారెట్ జ్యూస్‌లను సిద్ధంగా ఉంచారు. బీట్‌రూట్, ఖామన్ ఖాక్డీ, కామ్రాక్ బూందీ రైతా కలిపిన షర్కా ర్‌కండీ పాపడీ చాట్, అరటి చిప్స్‌ను అందించారు. సమీపంలో భారతీయ, రష్యన్ వాద్య పరికరాలతో సంగీత విభావరి నిర్వహించారు. సరోద్, సారంగి, తబ్లాలతో రాష్ట్రపతిభవన్ నేవీ వాద్య బృందం అద్భుత ప్రదర్శన ఇచ్చింది.

పుతిన్‌ను పొగిడిన ముర్ము

భారత్–రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యానికి పాతికేళ్లు పూర్తవుతున్న వేళ పుతిన్ భారత్‌లో పర్య టించడం సంతోషదాయకమని రాష్ట్రపతి ముర్ము అన్నారు. విందు సందర్భంగా ముర్ము కొద్దిసేపు మాట్లాడారు. ''శాంతి, సుస్థిరత, సామాజిక, ఆర్థిక, సాంకేతిక పురోగతే లక్ష్యంగా ఇరుదేశాల భాగస్వామ్యం ముందుకు సాగుతోంది. ఇరుదేశాల బహుముఖ భాగస్వామ్య వాణిజ్యం, ఆర్థిక, రక్షణ, పౌర అణు సహకారం, అంతరిక్షం, శాస్త్రసాం కేతిక, విద్య, సాంస్కృతి సంబంధాల్లో మరింత ఫల వంతమవుతోంది''అని ముర్ము అన్నారు.

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన విందులో ప్రధాని మోదీ, పుతిన్‌ల సంభాషణ. చిత్రంలో నిర్మలా సీతారామన్

రష్యాకు బయల్దేరిన పుతిన్

రాష్ట్రపతిభవన్‌లో విందు తర్వాత పుతిన్ తన రెండ్రో జుల భారత పర్యటనను ముగించుకుని రష్యాకు బయల్దేరి వెళ్లారు. రాష్ట్రపతిభవన్ నుంచి నేరుగా ఢిల్లీ లోని పాలం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని సొంత విమానం లో రష్యాకు పయనమయ్యారు. మంత్రి ఎస్.జైశంకర్ పుతిన్‌కు ఎయిర్‌పోర్ట్‌లో వీడ్కోలు పలికారు.

సాక్షి గుంటూరు

శనివారం । 6 । డిసెంబర్ । 2025

ఆలయ అభివృద్ధికి విరాళం

దుగ్గిరాల: కంఠంరాజు కొండూరులోని మహాకాళీ అమ్మవారి ఆలయానికి శుక్రవారం గుంటూరుకు చెందిన చెన్నంశెట్టి వెంకటేశ్వర్లు, నవరత్నకుమారి దంపతులు రూ.1,02,555 విరాళం అందించారు.



పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 2000 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. దిగువకు 400 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 42.1600 టీఎంసీలు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 578.90 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 48,668 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

న్యూస్‌రీల్

ఇద్దరు డాక్టర్లు, పదిమంది సిబ్బంది సస్పెన్షన్

విధుల్లో చేరిన వైద్యులు, సిబ్బంది

నాదెండ్ల: విధుల్లో అలసత్వం వహించిన వైద్యులు, సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది. పల్నాడు జిల్లా గణపవరం పీహెచ్‌సీని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్ సందర్శించిన విషయం విదితమే. ఆ సమయంలో ఆసుపత్రికి తాళాలు వేసి ఉండటం గమనించి విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె పద్మావతి, డీఎంహెచ్‌వో రవికి సమాచారమిచ్చారు. గురువారం డాక్టర్లు కవితా అనసూయ, ప్రసాద్‌నాయక్, ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఈ అంజమ్మ, ఎస్‌ఎ హనుమంత్‌నాయక్, స్టాఫ్‌నర్సులు అరుణ, విజయ, మస్తాన్‌బి, ఎల్‌టీ అరుణకుమారి, సూపర్‌వైజర్లు రహిమాన్‌బాషా, జానకీదేవి, ఎఫ్‌ఎన్‌వో పుట్లమ్మలను సస్పెండ్ చేశారు. వీరి స్థానంలో చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లుగా పనిచేస్తున్న షేక్ సుమయా, హరిహరన్‌తోపాటూ ఎనిమిది మంది సిబ్బందిని నియమించారు. శుక్రవారం వీరు పీహెచ్‌సీలో వైద్య సేవలందించారు.

ఎన్జీ రంగా వర్సిటీలో ప్రపంచ మృత్తికా దినోత్సవం

గుంటూరురూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఆర్. శారదజయలక్ష్మిదేవి మాట్లాడుతూ ప్రతి ఏటా డిసెంబర్ 5న నేల ప్రాముఖ్యతను గుర్తుచుకోవటానికి ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. విస్తరణ సంచాలకుడు డాక్టర్ జి.శివన్నారాయణ మృత్తికా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మృత్తికాశాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి.శైలజ ఈ ఏడాది ఆరోగ్య పట్టణాల కోసం ఆరోగ్యమైన నేలలు అనే అంశంపై అవగాహన కల్పించారు. పీజీ స్టడీస్ డీన్ డాక్టర్ ఏవీ రమణ మాట్లాడుతూ నేల లోపల కోటాను కోట్ల మేలు చేసే సూక్ష్మజీవులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంవీ రమణ, డాక్టర్ బీవీఎస్ ప్రసాద్, డాక్టర్ డి.సంతపకుమార్, డీన్ డాక్టర్ పి.సాంబశివరావు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి గుంటూరు కృష్ణ నగర్‌కు చెందిన మట్ట శ్రీనివాస్, జయలక్ష్మి, పద్మావతి ఆలయ ఈవో శీనానాయక్‌ను కలిసి నిత్యాన్నదానానికి రూ.1,01,116 విరాళాన్ని అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు అమ్మ వారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఈఓ శీనునాయక్ తెలిపారు.

జనసేన కార్పొరేటర్‌కు పరాభవం

పీటీఎం వేదికపైకి ఆహ్వానించకుండా సమావేశాన్ని నిర్వహించిన టీడీపీ నాయకులు



గుంటూరు ఎడ్యుకేషన్: మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సందర్భంగా జనసేన కార్పొరేటర్‌కు పరాభవం ఎదురైంది. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 56వ డివిజన్‌లో నెహ్రూనగర్ 7వ లైనులో నగరపాలకసంస్థ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పీటీఎంకు స్థానిక జనసేన కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గను వేదికపైకి ఆహ్వానించలేదు. 55, 56 డివిజన్లకు చెందిన టీడీపీ, జనసేన నాయకులు అతిథులుగా పాల్గొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన కార్పొరేటర్ కనకదుర్గను పాఠశాల హెచ్‌ఎం తన వంతు బాధ్యతగా వేదికపైకి పిలిచేందుకు ప్రయత్నించినప్పటికీ, టీడీపీ, జనసేన నాయకులు పట్టించుకోకుండా హేళనగా చూశారు. దీంతో ఆమె తీవ్ర మనస్తాపం చెందారు. సమావేశాన్ని టీడీపీ మహిళా నాయకురాలు గుడిపల్లి వాణీ నిర్వహించారు. ఈ సంఘటనతో టీడీపీ, జనసేనల మధ్య విభేదాలు బయటపడ్డాయి.

రాజకీయ సభల్లా

పేరెంట్స్, టీచర్స్ మీటింగ్స్

చంద్రబాబు ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహించిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పీటీఎం)లు రాజకీయ సభలుగా మారాయి. ప్రజాప్రతినిధులతోపాటు టీడీపీ నాయకులు వేదికలు ఎక్కి హల్‌చల్ చేశారు. విద్యారంగం, విద్యార్థుల ప్రగతి గురించి చర్చించకుండా చంద్రబాబు, లోకేష్‌లను పొగడ్తలతో ముంచెత్తారు. దీంతో తమను ఎందుకు ఆహ్వానించారో తెలియక తల్లిదండ్రులు తలలు పట్టుకున్నారు. చివరకు రాజకీయ ఉపన్యాసాలు చెప్పి మమ అనిపించారు.

- ప్రేక్షక పాత్రకు పరిమితమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు
- చంద్రబాబు సర్కార్ భజన మినహా ఒనగూరిన ప్రయోజనం శూన్యం
- విద్యార్థులతో అబద్ధాలు చెప్పించిన అధికారులు
- విద్యారంగం, విద్యార్థుల ప్రగతి చర్చించకుండానే ముగింపు
- ఎందుకు ఆహ్వానించారో అర్థంకాక అయోమయంలో తల్లిదండ్రులు

వేదికలపై ప్రజాప్రతినిధులతోపాటు టీడీపీ నాయకుల హడావుడి

సభలో మాట్లాడుతున్న గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, వేదికపై టీడీపీ నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు నగరంలోని ఎస్‌కేబీఎం నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పీటీఎం 3.0 మధ్యాహ్నం 11.30 గంటల వరకు ప్రారంభం కాలేదు. గుంటూరు నగరంలోనే అత్యధిక సంఖ్యలో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో పీటీఎం పేరుతో తల్లిదండ్రులను ఆహ్వానించిన ఉపాధ్యాయులు, అధికారులు తరగతి గదుల్లో సమావేశాన్ని నిర్వహించడం బదులు పాఠశాల ప్రాంగణంలో వేదిక ఏర్పాటు చేసి బహిరంగ సభలా నిర్వహించారు. ఉదయం 9.30 గంటల నుంచి పాఠశాలకు రావడం ప్రారంభించిన తల్లిదండ్రులు ఎమ్మెల్యే గల్లా మాధవి వచ్చే వరకు వేచి ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యేతోపాటు టీడీపీ నాయకులతో నిండిపోయిన సభావేదికపై విద్యార్థుల ప్రగతి, పాఠశాలలో మౌలిక వసతులు, తల్లిదండ్రులతో విద్యార్థులకు సంబంధించిన అకడమిక్ ప్రగతిపై చర్చించడం బదులు సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్‌పై పొగడ్తలు, ప్రశంసలతో సమావేశం ఆద్యంతం కొనసాగింది. దీంతో పీటీఎంకు హాజరైన తల్లిదండ్రులు తెల్లమొఖాలు వేశారు. అసలు తమను ఆహ్వానించిన ఉద్దేశమేమిటో, అక్కడ జరుగుతున్నదేమిటో అర్థంకాక అయోమయానికి గురయ్యారు. పీటీఎంలో తరగతుల వారీగా పరస్పరం సమావేశమై చర్చించాల్సిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బహిరంగ సభలా నిర్వహించిన పీటీఎంలో ప్రేక్షకపాత్రకు పరిమితమయ్యారు.

చంద్రబాబు సర్కార్ భజన

చంద్రబాబు సర్కారు భజన మినహా సమావేశాల్లో మరో విషయం ప్రస్తావనకు రాలేదు. చంద్రబాబు సర్కారు వచ్చిన తరువాతే ప్రభుత్వ పాఠశాలలు ఆధునికీకరణకు నోచుకున్నాయని, తల్లికి వందనం రాకముందు తాము గతంలో ఎన్నడూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందుకోలేదన్నట్లుగా విద్యార్థులతో వేదికపై అబద్ధాలు పలికించారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నాలుగేళ్లపాటు ప్రతి విద్యార్థి తల్లికి జగనన్న అమ్మఒడి ద్వారా ఆర్థిక సాయం అందించిన విషయాన్ని ఎక్కడా ప్రస్తావించకుండా అధికారులు, ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నాడు–నేడు ద్వారా పాఠశాలల ఆధునికీకరణ, వసతులు కల్పించిన విషయమై ఎక్కడా ప్రస్తావన లేకుండా చేశారు. బహిరంగ సభలా పీటీఎం జరుగుతుండగా, విద్యార్థులు పాఠశాల మైదానంలో ఆటల్లో మునిగితేలారు. పీటీఎంకు హాజరైన తల్లిదండ్రులు చెట్ల కింద కూర్చుని ప్రసంగాలు వినేందుకు పరిమితమయ్యారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన పీటీఎంలో ఎమ్మెల్యే గల్లా మాధవితోపాటు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, స్థానిక టీడీపీ నాయకులు, టీడీపీ మాజీ కార్పొరేటర్లు వేదికపై పాల్గొని, మాట్లాడారు. వైసీపీకి చెందిన స్థానిక కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డిని కార్యక్రమానికి ఆహ్వానించలేదు. అదే విధంగా తూర్పు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఎండీ నసీర్ అహ్మద్, తెనాలిలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఈ విధంగా ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతోపాటు టీడీపీ నాయకులు వేదికలు ఎక్కారు. మెగా పీటీఎం 3.0 పేరుతో అట్టహాసంగా ఏర్పాటు చేసిన సమావేశాలు ఈ విధంగా రాజకీ సభలుగా మారిపోయి, ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయాయి.

కుర్చీలు మోసుకెళుతున్న విద్యార్థులు

వంటపాత్రలు తీసుకెళుతున్న విద్యార్థి

విద్యార్థిని గిల్లుతున్న టీచర్

తల్లిదండ్రులు హాజరుకాక వెలవెలబోతున్న ప్రాంగణం

గుంటూరు వైద్య కళాశాలలో ఫార్మకాలజీ జాతీయ సదస్సు

పర్యావరణహితంగా పరిశోధనలు జరగాలి

గుంటూరు మెడికల్: గుంటూరు మెడికల్ కాలేజీ ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. రెండు రోజుల పాటు ఫార్మాకాలజీ జాతీయ సదస్సు జరగనుంది. గుంటూరు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరచారి, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యశశ్వి రమణ సంయుక్తంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఫార్మకాలజీ సొసైటీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ మీనా కుమారి పాల్గొన్నారు. నెక్స్ట్ జెన్ ఫార్మా అనే థీమ్‌తో రెండు రోజులపాటు జరగనున్న ఈ జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో తెలుగు రాష్ట్రాలు, దక్షిణ భారతదేశం నలుమూలల నుంచి ఫార్మకాలజీ ప్రొఫెసర్లు, అసోసియేట్ – అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్యులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారీ మాట్లాడుతూ గుంటూరు మెడికల్ కాలేజీ వేదికగా జాతీయ స్థాయి సదస్సు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వక్తలు పర్యావరణానికి అనుకూలంగా జరిగే ఫార్మకాలజీ ట్రయల్స్‌ను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. దీర్ఘకాలిక రోగాలకై కొత్త ఔషధాల అభివృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహాయంతో మరిన్ని పరిశోధనలు జరగాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో సమావేశానికి ఫార్మకాలజీ విభాగాధిపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సాల్మాన్‌రాజు, దక్షిణ భారతదేశం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలతో పాటు వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్) డాక్టర్ శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ (అకాడెమిక్) డాక్టర్ మాధవి పాల్గొని పరిశోధన ఉపన్యాసాలు అందించారు.

పేదల ప్రాణాలు తీస్తున్న పెద్దాసుపత్రి

ఓ 50 ఏళ్ల వ్యక్తి మధుమేహంతో బాధపడుతూ కాలికి రక్తనాళాల సమస్య ఏర్పడి నవంబరు 12న గుంటూరు జీజీహెచ్‌లో చేరాడు. జనరల్ సర్జరీ వైద్యులు ఆపరేషన్ చేసి 16వ తేదీన కాలు తొలగించారు. అనంతరం ఆక్సిజన్ పెట్టేందుకు మాస్కులు బయటకు కొనుక్కోవాలని రాసి ఇవ్వడంతో తాము తెచ్చామని అయితే, ఆక్సిజన్ మాస్కులు పెట్టేందుకు వైద్యులు అందుబాటులో లేక రోగి మృతి చెందాడని బంధువులు ఆరోపించారు. ఈ ఘటనపై మృతుడి బంధువులు ఫిర్యాదు చేశారు. అయినా ఆసుపత్రి అధికారులు ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

తాజాగా గుంటూరు నల్లచెరువుకు చెందిన దారం రాంబాబు (55) జ్వరం, దగ్గు, ఆయాసంతో జీజీహెచ్ ఎమర్జెన్సీ మెడిసిన్ వార్డులో ఈనెల 2న చేరాడు. వైద్యులు తొలుత పరీక్షలు చేసి ఛాతి, సాంక్రమిత వ్యాధుల ఆసుపత్రి(గోరంట్ల జ్వరాల ఆసుపత్రి)కి వెళ్లాలని సిఫార్సు చేశారు. బంధువులు అతడిని జ్వరాల ఆసుపత్రికి తీసుకెళ్లి మళ్లీ మెరుగైనా చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. రాంబాబు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఈనెల 3వ తేదీ రాత్రి మృతి చెందాడు. వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తన భర్త చనిపోయాడని మృతుడి భార్య ఈశ్వరమ్మ జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ యశశ్వి రమణకు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. తెల్లవార్లు ఆసుపత్రిలోనే భర్త మృతదేహాన్ని ఉంచి, సూపరింటెండెంట్ వచ్చి తనతో మాట్లాడి తనకు జరిగిన అన్యాయాన్ని నేరుగా వివరించే వరకు ఆమె ఆసుపత్రిలోనే ఉంది. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిని చూపించి వీరి నిర్లక్ష్యం వల్లే తన భర్త చనిపోయాడని నేరుగా ఫిర్యాదు చేసింది. ఇలా రోగుల బంధువులు నేరుగా ఫిర్యాదు చేస్తున్నా నిరుపేదల ప్రాణాలను కాపాడడంలో జీజీహెచ్ అధికార యంత్రాంగం విఫలమైందని ఈ రెండు సంఘటనలు చెబుతున్నాయి.

- రెండు వారాల వ్యవధిలో రెండు ప్రాణాలను బలిగొన్న నిర్లక్ష్యం
- బాధితులు ఫిర్యాదు చేసే వరకు చలించని ఆసుపత్రి అధికారులు
- రాత్రి వేళల్లో వైద్యం అందక అల్లాడుతున్న రోగులు
- మారు వేషాల్లో తనిఖీలు చేసినా, హెల్త్ సెక్రటరీలు తనిఖీలు చేసినా తీరు మార్చుకోని సిబ్బంది

జీజీహెచ్‌లో తనిఖీ చేస్తున్న హెల్త్ సెక్రటరీ సౌరబ్‌గౌర్ (ఫైల్)

గుంటూరు మెడికల్ : గుంటూరు జీజీహెచ్‌లో వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం రెండు నిండు ప్రాణాలను బలిగొంది. రెండు వారాల వ్యవధిలో ఇద్దరు రోగులు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆసుపత్రి అధికారులకు బాధితులు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదు. రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు సైతం ఆసుపత్రిలో తనిఖీలు చేసినా వైద్యులు, వైద్య సిబ్బంది తీరులో మార్పు రాలేదు.

ఎమర్జెన్సీ మెడిసిన్‌లో..

అత్యవసర చికిత్స కోసం వచ్చేవారంతా ఎమర్జెన్సీ మెడిసిన్ డిపార్టుమెంట్‌లోనే చేరుతున్నారు. ఇక్కడ వైద్యులు ఎవరూ రాత్రి వేళ అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అధికారికంగా నియమించిన ఆర్‌ఎంఓలు తమకు రాత్రి వేళ డ్యూటీలు పట్టవంటూ క్యాజువాలిటి మెడికల్ ఆఫీసర్లుగా ఉద్యోగాల్లో చేరిన వారిని తమ విధులు చేయాలని ఆదేశిస్తున్నారు.

ముఖ్య కార్యదర్శి తనిఖీలు చేసినా ...

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సౌరబ్‌గౌర్ నవంబరు 29న జీజీహెచ్‌లో మూడు గంటలకు పైగా ఆకస్మిక తనిఖీలు చేశారు. సీనియర్ వైద్యులు విధుల్లో ఉండకుండా వైద్య విద్యార్థులు, జూనియర్ విద్యార్థుల ద్వారానే ఎక్కువ శాతం ఓపీ సేవలు జరుగుతున్న విషయాన్ని గుర్తించి తప్పనిసరిగా ప్రతి వైద్యుడి డేటా తనకు అందించాలని ఆదేశించారు. అయినప్పటికీ ఆసుపత్రిలో సీనియర్ వైద్యులు ఓపీ వేళల్లో అందుబాటులో ఉండటం లేదు. ముఖ్యంగా వైద్య విభాగాధిపతులు కొంత మంది ఓపీ విధులకు హాజరుకాకుండా డుమ్మా కొడుతున్నారు.

మారు వేషం తప్ప చర్యలు ఏవి?

ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరు పర్యవేక్షించేందుకు సూపరింటెండెంట్ డాక్టర్ యశశ్వి రమణ రెండు పర్యాయాలు మారు వేషాలలో ఆసుపత్రిలో తనిఖీలు చేసినా వైద్యులు, వైద్య సిబ్బంది తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. తనిఖీల్లో ఆసుపత్రిలో అంతా బాగుందని సూపరింటెండెంట్ మీడియాకు వెల్లడించడంతో వైద్యులు, వైద్య సిబ్బందిలో ఏమాత్రం భయం లేకుండాపోయింది.

రాత్రి వేళ వైద్యం .. దైవాధీనం

రాత్రి వేళ విధుల్లో ఉండాల్సిన వైద్యులు ఎక్కడ ఉంటున్నారో ఎవరికి తెలియదు. వైద్యులు, వైద్య సిబ్బంది ఎలా పనిచేస్తున్నారని రాత్రి వేళ పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుండిపోతున్నారు. రాత్రి వేళ పేద రోగులకు సత్వర వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా వైద్య అధికారులను నియమించింది. ఇక రాత్రి వేళ తనిఖీలు చేశారా, లేదా అని పర్యవేక్షణ చేయాల్సిన సూపరింటెండెంట్ సైతం పట్టించుకోకపోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రాత్రి వేళ ఆర్‌ఎంఓలు అందుబాటులో ఉండి చికిత్స అందేలా చూడాలి. రెగ్యులర్ ఆర్‌ఎంఓలు ఎవరో, అసిస్టెంట్ ఆర్‌ఎంఓలు ఎవరో అర్థం కాని ప్రశ్నగా మారింది. ఆర్‌ఎంఓ క్యాడర్‌లో ఉన్న వైద్యులు ఒకరిపై ఒకరు నెపం వేస్తూ రోగుల ప్రాణాలను గాలిలో దీపాల్లా వదిలేస్తున్నారు.

పరిశోధన రంగంలో తెనాలి తేజం

మధుమేహ బాధితుల్లో గాయం మాన్పుకు సంబంధించి కొత్త వైద్య పరిష్కారం కనుగొన్నారు తెనాలికి చెందిన యువ శాస్త్రవేత్త భోగాది శుభశ్రీ. తన పరిశోధనకు ఇటీవల మైసూరులోని ప్రతిష్టాత్మక జేఎస్‌ఎస్ ఉన్నతవిద్య, పరిశోధన అకాడమీ16వ స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ స్వీకరించారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లోని ఓ ఫార్మాస్యూటికల్ సంస్థలో ఫార్ములేషన్ శాస్త్రవేత్తగా పరిశ్రమ–పరిశోధన రంగాల్లో నిమగ్నమై ఉన్నారు.

వినూత్న పరిశోధనకు పీహెచ్‌డీ స్వీకరిస్తున్న డాక్టర్ శుభశ్రీ

- మధుమేహ గాయాలకు వేగవంతమైన పరిష్కారం
- యువశాస్త్రవేత్త శుభశ్రీ పరిశోధనకు దక్కిన పీహెచ్‌డీ

డాక్టర్ భోగాది శుభశ్రీ

తెనాలి: భోగాది శుభశ్రీ స్వస్థలం గుంటూరు జిల్లా తెనాలి రూరల్ మండలం పెదరావూరు. తండ్రి శ్రీనివాసరావు బిల్డర్. తల్లి సీత గృహిణి. భర్త శివ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో సెక్షన్ ఆఫీసర్‌గా ఉన్నారు. తెనాలిలోని సరస్వతి విద్యానికేతన్‌లో పదవ తరగతి వరకు చదివిన శుభశ్రీ, వివేక జూనియర్ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసింది. విజయవాడలోని విజయా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ ఫర్ విమెన్‌లో బీఫార్మశీ చేశారు. తర్వాత తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఫార్మా స్యూటిక్స్‌లో ఎం.ఫార్మసీ చేసి బంగారు పతకాన్ని సాధించటం ఆమెకు కీలక మలుపు.

- ఎం.ఫార్మశీలో బంగారు పతకం శుభశ్రీని పరిశోధనకు పురిగొల్పింది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత డీఎస్‌టీ–ఇన్‌స్పైర్ ఫెలోషిప్‌కు దరఖాస్తు చేశారు. బంగారు పతక గ్రహీతలు, యూనివర్శిటీలో ప్రథమ ర్యాంకు సాధించిన ప్రతిభావంతులు, శాస్త్రీయ పరిశోధనల్లో నూతన ఆలోచనలు చూపగలిగిన అభ్యర్థులకు మాత్రమే ఈ ఫెలోషిప్ లభిస్తుంది. శుభశ్రీ ప్రతిపాదించిన పరిశోధన అంశానికి ఫెలోషిప్ మంజూరైంది. ఆమె పరిశోధన భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ద్వారా కూడా గుర్తింపును పొంది, ఆమోదానికి నోచుకుంది.
- జేఎస్‌ఎస్ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ, ఊటీ, జేఎస్‌ఎస్ ఉన్నత విద్య, పరిశోధన అకాడమీ (జేఎస్‌ఎస్‌ఏహెచ్‌ఈఆర్), మైసూరులో కేవలం మూడేళ్లలోనే తన పరిశోధనను పూర్తిచేశారు. ఊటీ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కర్రి వీవీఎస్ నారాయణరెడ్డి గైడ్‌గా, ప్రిన్సిపాల్ డాక్టర్ ధనబాల్ పళనిస్వామి సూచనలతో ఈ పరిశోధన చేశారు. మధుమేహ బాధితుల గాయాల్లో హైపోక్సియా కారణంగా హెచ్‌ఐఎఫ్–1ఎ లోపం, రక్తనాళాల పునర్నిర్మాణ సమస్యలు, గాయాలు నెమ్మదిగా మానడం వంటి సమస్యలను లక్ష్యంగా పెట్టుకుని, సిల్క్ కోటెడ్ పీసీఎల్–సీయూఓ నానోఫైబర్స్ ద్వారా వేగవంతమైన గాయమాలిన్యాన్ని సాధించే కొత్త వైద్య పరిష్కారాన్ని ప్రతిపాదించారు.
- తన పరిశోధనతో శుభశ్రీ రూపొందించిన సిల్క్ కోటెడ్ నానో ఫైబ్రస్‌తో మధుమేహ గాయాలకు ఒక్కసారి డ్రెస్సింగ్ చేస్తే 14–16 రోజులపాటు నిరంతరం ఔషధాన్ని విడుదల చేస్తుంది. రోగులు రెండురోజులకోసారి వెళ్లి, డ్రెస్సింగ్ చేయించాల్సిన ఆవశ్యకత ఉండదు. ఇది కేవలం ఔషధం విడుదల చేసే డ్రెస్సింగ్ మాత్రమే కాకుండా రక్తనాళాల అభివృద్ధిని ప్రోత్సహించడం, గాయం మాన్పును వేగవంతం చేసే ప్రత్యేక శక్తిని కూడా కలిగి ఉంటుందని శుభశ్రీ నిరూపించారు.
- మధుమేహ రోగుల కాళ్లకు, చేతులకు గాయమైతే మానదు, అవయవం తీసివేయాల్సిందే, ఖరీదైన చికిత్స తప్పదు...వంటి అపోహలను తన పరిశోధనతో శాస్త్రీయంగా పూర్తిగా ఖండించారు. ఈ వినూత్న గాయాల డ్రెస్సింగ్ చికిత్సలో కొత్త దారి చూపుతుందని స్పష్టంచేశారు.
- ఈ పరిశోధన థీసిస్‌ను 2024 డిసెంబరులో సిద్ధం చేసి, గత ఏప్రిల్‌లో వైవా పూర్తిచేసి, నవంబరు 9న జేఎస్‌ఎస్ అకాడమీ 16వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కర్ణాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్, హెచ్‌హెచ్ మహాస్వామి(చాన్సలర్), సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శివరాజ్ వి.పాటిల్ వంటి ప్రముఖుల సమక్షంలో పీహెచ్‌డీ పట్టా స్వీకరించారు. అంతేకాకుండా ఆమె పరిశోధన పత్రాలు ఇప్పటికి 10 అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఒక పేటెంట్ లభించింది. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల ధ్రువపత్రాలను అందుకున్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన దాసరి వీరయ్యని పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

పోలీస్ సిబ్బంది అర్జీల స్వీకరణ

నగరంపాలెం: స్థానిక నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ సిబ్బంది సర్వీస్, బదిలీలు తదితర సమస్యలకు సంబంధించిన అర్జీలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగుపరిచేందుకు అనుకూలమైన వాతావరణం అవసరమన్నారు. అర్జీలకు సంబంధించిన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆయా సెక్షన్ అధికారులను సూచించారు.

11న స్థానిక సంస్థల్లో ఖాళీల భర్తీకి ఉప ఎన్నికలు

గుంటూరువెస్ట్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ మండల పరిషత్‌లలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేసేందుకు ఈనెల 11న ఉప ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. మాచవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవితోపాటు, ఫిరంగిపురం మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్, వేమూరు మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకునేందుకు ఉపఎన్నికలు నిర్వహించనున్నారు. ఆయా ఎన్నికల నిర్వాహక అధికారులను నియమించారు.

ముస్లింల హృదయాల్లో నిలిచిన వైఎస్సార్

- వక్ఫ్ ఆస్తులను దోచుకునే యత్నంలో టీడీపీ ప్రభుత్వం
- ఎన్నటికైనా మైనార్టీల పక్షపాతి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే
- వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఖాదర్ బాషా, అంబటి రాంబాబు, నూరిఫాతిమా, హఫీజ్ ఖాన్ తదితరులు

పట్నంబజారు: ముస్లింల హృదయాల్లో నిలిచిన నేత వైఎస్సార్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా సీఎం చంద్రబాబు చిన్నచూపు చూస్తున్నారని ధ్వజమెత్తారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా ముస్లిం మైనార్టీ విభాగం నేతల సమావేశం జరిగింది. సమావేశానికి మైనార్టీ విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షుడు పఠాన్ సైదా ఖాన్ అధ్యక్షత వహించారు. ముందుగా మోజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ అబ్దుల్లా ఖాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, పార్టీ నేతలు పాల్గొన్నారు. అనంతరం ఉమ్మద్ పోర్టల్‌కు సంబంధించి కేంద్రం గడువు పొడిగించాలని, వక్ఫ్ రిజిస్ట్రేషన్ సంబంధించి కేంద్రం అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అంటే మైనార్టీల పార్టీ అని నేరుగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి చెప్పారని స్పష్టం చేశారు. మోజన్, ఇమామ్‌లకు సంబంధించి వైఎస్సార్‌సీపీ ఆందోళన చేపడితేనే గౌరవ వేతనాలు జారీ చేసిన పరిస్థితి ఉందన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత వై.ఎస్.జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం మైనార్టీలకు అండగా నిలిచి, వారి సంక్షేమం కోసం రూ. 23 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత వై.ఎస్.జగన్‌కు దక్కుతుందన్నారు.

ముస్లింలకు అండగా మహానేత

చరిత్రలో ముస్లిం మైనార్టీల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి నిలిచిపోయారని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు కొనియాడారు. ముస్లింలకు తొలి నుంచి వైఎస్సార్ కుటుంబం అన్ని విధాలా అండగా ఉందన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబులు మైనార్టీల పేదరికాన్ని గుర్తించలేదని, వారి ఇబ్బందులు గుర్తించి సాయం చేసిన గొప్ప మనస్సు వైఎస్సార్‌దని కీర్తించారు. టీడీపీకి భయం పట్టుకుందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా వై.ఎస్.జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. అక్రమ కేసులకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు భయపడరన్నారు. విజయవాడ సమీపంలో ఏర్పాటు చేస్తానన్న హజ్ హౌస్ ఏర్పాటు చేశారా.. అని ప్రశ్నించారు. రాజధాని రైతులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్నారని తెలిపారు. 2014 అధికారంలోకి వచ్చిన తరువాత కనీసం మైనార్టీ మంత్రి కూడా లేని కేబినెట్ నిర్వహించిన దుర్మార్గుడు చంద్రబాబు అని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కలిసి రాష్ట్రాన్ని మోసం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులను తన అనుచరులకు దోచి పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, మైనార్టీ విభాగం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హఫీజ్ ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ తొలి నుంచి మైనార్టీల పక్షపాతి పార్టీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా చెప్పారు. జగనన్న మైనార్టీల అభివృద్ధి దిశగా రాష్ట్రంలో తొలిసారి తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు గులాం రసూల్, హబీబుల్లా, పఠాన్ అబ్దుల్లా ఖాన్, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు పి.ఎస్.ఖాన్, ఉమ్మడి జిల్లా మైనార్టీ విభాగం నేతలు ఇమామ్ హుస్సేన్, ఖాశీంబేగ్, అప్సర్, జానీబాషా, ఫెరోజ్‌ఖాన్, దుబాయిబాబు, గోల్డ్‌బాబు, మస్తాన్‌వలి, షర్ఫుద్దీన్, పలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురికి పదవులు



పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లాకు సంబంధించి పలువురిని పలు పదవుల్లో నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

వివరాలు ఇవీ...

వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన షేక్ పొన్నూరు కరీముల్లా, రాష్ట్ర యువజన విభాగం సహాయ కార్యదర్శిగా మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ఉడారపు గోపీనాథ్, గ్రీవెన్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా తాడికొండ నియోజకవర్గానికి చెందిన పుట్టి సుబ్బారావు, ప్రచార విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన యర్రం హనిమిరెడ్డి, వలంటీర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన రాచకొండ ముత్యాలరాజు నియమితులయ్యారు. గుంటూరు జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షులుగా గుంటూరు నగరానికి చెందిన సిరిబోయిన అవినాష్, ఉప్పల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కొండా రవి, వైఎస్సార్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా తెనాలి నియోజకవర్గానికి చెందిన వేమూరి కిషోర్, వైఎస్సార్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన చాగంటి విష్ణువర్ధన్‌రెడ్డి, మంగళగిరికి చెందిన కొప్పుల తిరుమలేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తెనాలికి చెందిన అమర్తలూరి ఆనంద్, వలంటీర్స్ విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలిగా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన తోటకూర స్వర్ణలత, పబ్లిసిటీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా తెనాలికి చెందిన బొంతు నరేంద్రరెడ్డి, ప్రచార విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళగిరికి చెందిన డోకిపర్తి శ్రీనివాసరావు, కార్యదర్శులుగా తెనాలికి చెందిన మాదినేని శ్రీనివాసరెడ్డి, షేక్ సలీం, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా తెనాలికి చెందిన మండ్రు రాజు, కార్యదర్శులుగా తెనాలికి చెందిన కుక్కల ముక్తేశ్వరరావు, బచ్చు రాఘవరావు, యువజన విభాగం జిలాల ప్రధాన కార్యదర్శిగా తెనాలికి చెందిన బడుగు కోటయ్య, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శులుగా మంగళగిరికి చెందిన షేక్ హిజార్ సుభాని, పశ్చిమ నియోజకవర్గానికి చెందిన షేక్ షరీపుద్దీన్, కార్యదర్శిగా షేక్ ఉమర్ వలి, ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శులుగా మంగళగిరికి చెందిన ఎన్.శామ్యూల్, ప్రత్తిపాడుకు చెందిన మన్నవ మహేంద్రబాబు, పశ్చిమ నియోజకవర్గానికి చెందిన నేలటూరి సుందరరావు, కార్యదర్శులుగా ప్రత్తిపాడుకు చెందిన మెరిగల మోహన్‌రావు, పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బక్కా మనోజ్‌కుమార్ నియమితులయ్యారు.

ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా...

ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ప్రత్తిపాడుకు చెందిన దాసరి నాగరాజు, బొక్కా శివయ్య, పశ్చిమ నియోజకవర్గానికి చెందిన చెరుకూరి బాలస్వామి, జిల్లా దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శిగా తూర్పు నియోజకవర్గానికి చెందిన సయ్యద్ యూసఫ్, జిల్లా గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శిగా తెనాలికి చెందిన కనపర్తి అనిల్, కార్యదర్శులుగా కాళిదాసు వెంకటేశ్వరరావు, షేక్ అజ్మల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రెడ్డి శ్రీనివాసరావు, జిల్లా బూత్ కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా పరుసు రాజ్‌కుమార్, కార్యదర్శిగా మొవ్వా కాశిరెడ్డి, జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా మాగులూరి పవన్‌దీప్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా షేక్ జాకీర్ హుస్సేన్, మహిళ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తెనాలికి చెందిన షేక్ జకీర, కార్యదర్శిగా షేక్ నాగూర్‌బీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎం.ఇందిరప్రియదర్శిని, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నలుకుర్తి ఉదయ్‌కాంత్, కార్యదర్శులుగా పాటిబండ్ల హోసన్న, మండిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మంచాల సుకుమార్ నియమితులయ్యారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో..

అదేవిధంగా గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నగర ఎస్సీ విభాగం కార్యదర్శిగా రావెల విజయవర్ధన్, పశ్చిమ నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షుడిగా ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, 24వ డివిజన్ అధ్యక్షుడిగా మొహమ్మద్ యూనస్ పాషా, 31వ డివిజన్ అధ్యక్షుడిగా తోట వెంకటేష్ బాబు, 43వ డివిజన్ అధ్యక్షుడిగా మారం రెడ్డి భాస్కర్‌రెడ్డి, 35వ డివిజన్ అధ్యక్షుడిగా తాడికొండ లీలావెంకట వీరాంజనేయులును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

11 నుంచి స్వయం ఉపాధి కోర్సులలో ఉచిత శిక్షణ

కొరిటెపాడు(గుంటూరు): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుంచి బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్, 22వ తేదీ నుంచి టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ టి.సందీప్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి చదివి ఉండాలని, వయస్సు 19 – 50 సంవత్సరాలలోపు ఉండాలని సూచించారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనంతోపాటు హాస్టల్ వసతి కూడా కల్పిస్తామని వెల్లడించారు. తెల్ల రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, 10వ తరగతి చదివినట్లు జిరాక్స్ కాపీలతో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 'యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, ఓల్డ్ బ్యాంక్ వీధి, కొత్తపేట' చిరునామాలోగానీ... 0863-2336912, 97006 87696, 81253 97953, 99499 30155, 97034 05066 ఫోన్ నంబర్లలోగానీ సంప్రదించాలని తెలియజేశారు.

ఏఎన్‌యూలో ఫీజులు పెంపు

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో వివిధ సర్టిఫికెట్లకు విద్యార్థులు చెల్లించే ఫీజులను పెంచుతూ శుక్రవారం సీఈ ఆలపాటి శివప్రసాదరావు ఉత్తర్వులు జారీ చేశారు. పెంచిన ఫీజులు గురువారం నుంచి అమల్లోకి వస్తాయన్నారు. ఒరిజినల్ డిగ్రీ ఫీజు 2025లో ఉత్తీర్ణత సాధించిన వారికి సాధారణ ఫీజు రూ.1200, తత్కాల్ ఫీజు రూ.4450 గా నిర్ణయించారు. అలాగే డూప్లికేట్ మార్కుల మెమో ఒక్కోదానికి నిన్నటి వరకూ రూ.470 ఉండగా రూ. 520కి పెంచారు.

ఉత్తమ వైద్య సేవలతో ప్రజాభిమానాన్ని పొందాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి
- కిమ్స్ ఫెర్టిలిటీ ఐవీఎఫ్ సెంటర్ ప్రారంభం

ప్రారంభోత్సవంలో విజయలక్ష్మి, వెంకటరమణ, వైద్యులు, వైద్య సిబ్బంది

గుంటూరు మెడికల్: ప్రజలకు, రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించి అభిమానాన్ని పొందాలని గుంటూరు డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు కొత్తపేట యడవల్లి వారి వీధిలో కిమ్స్ ఫెర్టిలిటీ అండ్ ఐవీఎఫ్ సెంటర్‌ను డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ పి.వెంకటరమణ, డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొర్రా విజయలక్ష్మి మాట్లాడుతూ ఆధునిక జీవన శైలి వల్ల సంతాన సమస్యలు ఎక్కువగా ఉంటున్నట్లు వెల్లడించారు. ఆధునిక చికిత్సలతో వారి కలలు నెరవేర్చుకోవచ్చని తెలిపారు. చికిత్స కోసం వచ్చే ప్రతి జంటకు శాస్త్రీయ పరిష్కారాలతో ఆధునిక చికిత్సలతో భరోసా కల్పించాలన్నారు. తల్లిదండ్రులు కావాలనుకునే ప్రతి జంటకు కిమ్స్ ఐవీఎఫ్ సెంటర్ భరోసా ఇచ్చేలా చికిత్సలు అందించాలని కోరారు. జిల్లాలో తొలి ఎంసీహెచ్ సూపర్ స్పెషలిస్టులతో తమ కేంద్రంలో సంతానం లేని వారికి చికిత్స అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉన్నారని కిమ్స్ యాజమాన్యం తెలిపింది. ఇన్‌హౌస్ ఎంబ్రియాలజిస్ట్ అందుబాటులో ఉన్నారని, ప్రపంచ స్థాయి ఐవీఎఫ్ లేబరేటరీ, పరికరాలు ఉన్నాయన్నారు. ఐవీఎఫ్, ఇక్సి, ఐయూఐ, డోనర్, ప్రోగ్రామ్స్, ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్, యండ్రాలజీ సేవలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. హైరిస్క్ ఇన్‌ఫెర్టిలిటీ కేసులకు ఆధునిక పరిష్కార మార్గాలు జన్యు విశ్లేషణ, జనటిక్ ఎవల్యూషన్ సౌకర్యం ఉందన్నారు. కిమ్స్ శిఖర హాస్పటల్, కిమ్స్ సన్‌షైన్ హాస్పటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకర్ జాదవ్, కిమ్స్ శిఖర హాస్పటల్ యూనిట్ హెడ్ డాక్టర్ ఎన్.వి.హరికుమార్, సీనియర్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, రీప్రొడక్టివ్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నాగప్రత్యూష, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ శిరీష గురిజాల, ఎంబ్రియాలజిస్ట్ ఎల్.ఎం.ఉదయ్, జూనియర్ ఎంబ్రియాలజిస్ట్ నసీర్ అహ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతే లక్ష్యంగా పని చేయాలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

విద్యార్థినుల ప్రగతిపై ఆరా తీస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థుల ప్రగతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం నగరంపాలెంలోని స్టాల్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మమేకమై వారి బాగోగుల గురించి వాకబు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1,049 పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లో పీటీఎం 3.0 నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సంపూర్ణ ప్రగతి నివేదికలో విద్యార్థుల్లోని సమగ్ర నైపుణ్యాలు, భావోద్వేగాలు నమోదుతో పాటు పరీక్షల ద్వారా అభ్యాసన స్థితి అసెస్మెంట్ చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ప్రసూన, ఎంఈవోలు ఎస్ఎంఎం అబ్దుల్ ఖుద్దూస్, నాగేంద్రమ్మ, హెచ్ఎం ఆనంద కుమారి, తహసీల్దార్ మహబూబ్ సుభానీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాజిక స్పృహతోనే వెట్టిచాకిరి నిర్మూలన ...

సామాజిక స్పృహ తోనే వెట్టిచాకిరి వంటి వ్యవస్థలను నిర్మూలన చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వెట్టిచాకిరి నిరోధక చట్టం 1976 నిఘా, అమలు కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశమందిరంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సభ్యులు అంకిత భావంతో పనిచేసి వెట్టిచాకిరి వంటి వ్యవస్థ లేకుండా చూడాలని అన్నారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఏ.గాయత్రి దేవి, డీఈఓ సి.వి. రేణుక, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, సభ్యులు గండి కోటేశ్వర రావు, ఈమని చంద్ర శేఖర్, బెల్లంకొండ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

యూనిట్లు త్వరగా ప్రారంభించాలి..

వివిధ పథకాలు కింద మంజూరైన యూనిట్లు త్వరగా ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లా పారిశ్రామిక,ఎగుమతుల ప్రోత్సాహక మండలి (డి.ఐ.ఇ.పి.సి) సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశమందిరంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు చేసుకున్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి మాట్లాడుతూ గత నెల రోజుల వ్యవధిలో 1047 దరఖాస్తులు అందగా 969 దరఖాస్తులకు మంజూరు చేసామన్నారు. సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం, పర్యాటక శాఖ అధికారి రమ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మంత్రి నాదెండ్ల మనోహర్



మాట్లాడుతున్న మంత్రి మనోహర్

తెనాలి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మండలంలోని అంగలకుదురు జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం)లో ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్రగ్స్‌కు, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలో విద్యార్థినుల కోసం 20 బయో టాయిలెట్లను నిర్మించేందుకు నెస్లె కంపెనీ ముందుకు వచ్చిందని చెప్పారు. తెనాలిలోని పారిశ్రామికవేత్తలు బడుల ప్రగతికి సహకరించాలని కోరారు. గుంటూరు, బాపట్ల, నెల్లూరు ప్రాంతాల్లో బీపీటీ బియ్యాన్ని సేకరించి మధ్యాహ్న భోజనానికి పాఠశాలలు, వసతి గృహాలకు అందిస్తున్నట్టు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 1,049 పాఠశాలలు సహా జూనియర్ కళాశాలల్లో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్, క్రీడల్లోనూ శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల చదువుకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులను ఆకట్టుకోవడానికి ఉపాధ్యాయులు విభిన్న బోధనా పద్ధతులు వినియోగించాలని సూచించారు. చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికి తీయడం అవసరమన్నారు. డీఈవో సీవీ రేణుక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. అనూరాధ, పలువురు విద్యార్థులు, తలిదండ్రులు మాట్లాడారు. గ్రామ సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, డీవైఈవో శాంతకుమారి, ఎంఈవోలు మేకల లక్ష్మీనారాయణ, వి.జయంతిబాబు, తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, ఎంపీడీవో ఎ.దీప్తి, ఇతర అధికారులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో రూ.38.68 లక్షలతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్, లైబ్రరీ నూతన భవనాన్ని మంత్రి, అధికారులు ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

పోస్టర్ పోటీలో డాక్టర్ స్నేహకు ప్రథమ బహుమతి

గుంటూరు మెడికల్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ నిర్వహించిన పోస్టర్ పోటీ ఫలితాల్లో గుంటూరు మెడికల్ కాలేజ్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ స్నేహ మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం డాక్టర్ స్నేహను మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరచారి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సీతారామ, వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్) డాక్టర్ శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ (అకాడమిక్) డాక్టర్ మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఈ ఏడాదిలో నిర్వహించిన ఫార్మసీ మొదటి సెమిస్టర్ రీవాల్యుయేషన్, ఫార్మసీ రెండోవ సంవత్సర రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు శుక్రవారం పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి శివప్రసాద్ రావు తెలిపారు. పరీక్ష ఫలితాలు ఏఎన్‌యూ వెబ్‌సైట్ లో పొందుపరిచామన్నారు. సెకెండ్ ఇయర్ రీవాల్యుయేషన్‌కు ఈ నెల 16 తేదీ లోగా రూ. 2190 చెల్లించాలన్నారు. దీనితో పాటు బీఏఎల్ఎల్‌బీ ఐదేళ్ల ఆనర్స్ మొదటి సంవత్సరం రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు.

చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష

గుంటూరు లీగల్: గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో బైకు దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధించారు. మల్లంకి కిషోర్ తన వాహనాన్ని బస్టాండ్‌లో పార్క్ చేయగా చోరీ అయినట్లు జూలైలో ఫిర్యాదు చేశారు. ఓల్డ్ గుంటూరు పోలీసులు షేక్ ఆశీర్ (28)ను అరెస్ట్ చేసి, దొంగిలించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు ఆరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ గౌస్ విచారణ తర్వాత నిందితుడికి ఏడాది కారాగార శిక్ష విధించారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి



సమియా (ఫైల్)

తాడేపల్లి రూరల్: ద్విచక్ర వాహనంపై వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురై ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన ఎస్‌కే సమియా (18) ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతోంది. ఉదయం బస్సులో వర్సిటీకి వచ్చింది. పరీక్షల అనంతరం తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కకుండా తన స్నేహితుడైన లయోలా కాలేజీలో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న మచిలీపట్నానికి చెందిన విన్సెంట్ ద్విచక్ర వాహనంపై విజయవాడకు బయలుదేరింది. ఈ క్రమంలో కృష్ణా జిల్లా నుంచి గుంటూరు జిల్లాకు దారితప్పి వచ్చిన హార్వెస్టర్ లారీ టోల్‌గేటు నుంచి వెనక్కి వస్తోంది. దీని పక్క నుంచి ద్విచక్రవాహనం వెళుతుండగా లారీ తగిలింది. విన్సెంట్ ఎడమవైపు, సమియా కుడివైపు పడిపోయారు. సమియాపై లారీ వెనుక టైరు ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమియా మృతదేహం వద్ద విన్సెంట్ విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. తాడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికలను అపహరించిన ఇద్దరిపై కేసు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వారం క్రితం ఇద్దరు మైనర్‌లు అపహరణకు గురైన కేసులో పోలీసులు శుక్రవారం యువకుడు, మైనర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఎంటీఎంసీ పరిధిలోని ఓ కాలనీలో నివాసం ఉంటున్న అక్కాచెల్లెళ్లకు మైనర్ అయిన ఆటోడ్రైవర్, హోటల్‌లో సర్వర్‌గా పని చేసే గోరాడ సింహాద్రి ఫేస్‌బుక్‌లో పరిచయం అయ్యారు. బాలికలు వారితో వెళ్లిపోయారు. బాలికలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని తండ్రి ఫిర్యాదు చేశారు. దర్యాప్తు అనంతరం వారిని వేరు వేరు ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్నారు. బాలికల వాంగ్మూలం మేరకు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ఇద్దరు నిందితులను కోర్టుకు హాజరు పర్చనున్నట్లు పోలీసులు తెలిపారు.

8, 9 తేదీల్లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్



బ్రోచర్ విడుదల చేస్తున్న కోయి సుబ్బారావు, అరుణ, శేఖర్, డాక్టర్ పి. బాబు

గుంటూరు ఎడ్యుకేషన్: కేంద్ర ప్రభుత్వం ఈ నెల 8, 9 తేదీల్లో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2025 కార్యక్రమానికి గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా నిలువనున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు పేర్కొన్నారు. గుంటూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్రోచర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు నోడల్ సెంటర్లలో కిట్స్ కళాశాల ఒకటిగా ఉందని వివరించారు. గ్రాండ్ ఫినాలేలో భాగంగా కిట్స్ కళాశాలకు 21 రాష్ట్రాల నుంచి విద్యార్థి బృందాలు రానున్నాయని చెప్పారు. 8వ తేదీ ఉదయం 8 నుంచి 9వ తేదీ సాయంత్రం 8 గంటల వరకు నిర్విరామంగా హ్యాకథాన్ జరగనుందన్నారు. అత్యుత్తమమైన ఒక్కో గ్రూప్‌నకు రూ.1.50 లక్షల నగదు బహుమతిని కేంద్రం అందజేస్తుందని చెప్పారు. సమావేశంలో కిట్స్ కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. బాబు, హ్యాకథాన్ కో–ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ అరుణ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOUSE FOR SALE

■ తెనాలి దగ్గర అంగలకుదురులో 80అ॥ రోడ్డు, 2వ బిట్, 113 చ॥గ॥ ఇల్లు 25లక్షలు మాత్రమే ప్లాన్ అప్రూవల్, లోన్ సౌకర్యం. సంప్ర॥ 97046 99997

FLAT FOR SALE

■ Lakshmi Apartments, 860sft, Ground Floor,Flat No.7, Commercial Purpose Flat for Sale, Opp Nuha Hospital, Old Bank Road, Kothapet, Guntur,AP. Ph:7662898989.

PLOT FOR SALE

■ గుంటూరు సిటీకి ఆనుకొని ఉన్న పేరేచర్ల NRI IT కాలేజీ ప్రక్కన, orrకి మధ్యలో AP CRDA ప్లాట్స్ కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ..ఫ్రీ. సంప్ర॥ 7729075959, 9959127008

SERVICES

ASTROLOGY

■ తమిళనాడు వైదీశ్వరన్ కోయిల్ శ్రీ అగస్త్య నాడి జ్యోతిష్యాలయం మీ చేతి బొటనవేలు ముద్రతో మీ భవిష్యత్తు పూర్తిగా చెప్పబడును. అన్ని సమస్యలకు పరిష్కారం చెప్పబడును. GNT. 8978215913

BUSINESS OFFER

■ వ్యాపార భాగస్వాములు కావాలి. తక్షణం వ్యాపార భాగస్వాములు వెతుకుతున్నాము. సంప్రదించండి: RSJ Inspection Service Ltd. సెల్ : 85859 24917.

■ గుంటూరు జీటీ రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంచైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 76709 89630

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌చార్జ్‌గా, క్లాస్ ఇన్‌చార్జ్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22సంవత్సరాల నుండి 45సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8978480429

■ గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పటల్లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. 10వ తరగతి పాస్, జీతం: 15,000 వరకు + బోనస్. సంప్ర॥ 9440870099

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో సేల్స్ మేనేజర్స్, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్, అడ్వైజర్స్ కావలెను. ఆన్‌రోల్ 30k శాలరీ ఇన్సెంటివ్+ కమీషన్ P/T స్త్రీ/పు 9949839400, 9032592584

■ ఉద్యోగ అవకాశం డిగ్రీ పూర్తిచేసిన వారికి ఫీల్డ్ వర్క్ (Field Work) కోసం వయస్సు: 30 సంవత్సరాల లోపు వారు సంప్ర॥ +91 8800629648. RSJ Inspection Service Ltd

■ కృష్ణసాయి క్లాత్ శారీస్ నందు పని చేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్స్‌గా స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 4/1 అశోక్‌నగర్, గుంటూరు. 98855 13844

■ తెనాలిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ICU స్టాఫ్, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్ కావలెను. సంప్రదించండి. ఫోన్: 7702762108, 9666354489

■ Wanted Qualified Primary Teachers, Helpers & Receptionist English fluency is must. ✆ Montessori E.M. School, Gnt. 81214 00100

■ శ్రీవసుధ డెవలపర్స్ గుంటూరులో పని చేయుటకు మేనేజర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, డ్రైవర్స్, అకౌంటెంట్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 77319 51999

■ గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి, లాం, గుజ్జనగుండ్ల, ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్, & గుంటూరు ఆఫీసులో DTP ఆపరేటర్ కావలెను. సం॥ 9866618811, 9866618877

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, 10th పాస్ 50సం॥ పై వయస్సు వారు కావలెను. 9889909698

■ ప్రముఖ MNC కంపెనీకి VRS రిటైర్డ్, ప్రయివేట్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, లెక్చరర్స్, టీచర్స్, మార్కెటింగ్, గృహిణులు, ఆడిటర్స్ కావలెను.వ:35–65 yrs. ✆ 70134 81406

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
గుంటూరు
7075167663
7075167541

హెచ్చరిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

అంబేడ్కర్ వర్ధంతి నేడు

మంగళగిరి టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని శనివారం నిర్వహించనున్నట్లు మంగళగిరి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు మంగళగిరి బస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రారంభమవుతుందని.. అనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కార్యక్రమం జరుగనున్నదని.. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు విచ్చేయనున్నారని.. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంపై అవగాహన

మేడికొండూరు: మేడికొండూరు సమీపంలోని ఎన్నారై ఇంజినీరింగ్ కళాశాలకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ 'క్యూ డిజైర్' అధినేత శ్రీహరి బండి విచ్చేసి విద్యార్థులకు భవిష్యత్తు సాఫ్ట్‌వేర్ రంగంపై అవగాహన కల్పించారు. చదువులో మార్కులతో పాటు భావవ్యక్తీకరణ, బృందంతో పనిలో మమేకమై కలుపుకొనిపోయే మనస్తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఆశ వంటి గుణాలను ప్రతి విద్యార్థి కలిగి ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉంటారని తెలియజేశారు. ప్రముఖ వైద్యులు కల్యాణ, కళాశాల ఎకడమిక్ డీన్ కోట శ్రీనివాసు, కళాశాల ప్రిన్సిపల్ డి.సంజయ్ పాల్గొని శ్రీహరిని సత్కరించారు. కార్యక్రమం పట్ల కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.శిల్‌కోబాబు, సీతారామయ్య హర్షం వ్యక్తం చేశారు.

అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలి

దుగ్గిరాల: సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఈమని అప్పారావు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈనెల 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో సీఐటీయూ అఖిల భారత మహాసభలు జరుగనున్నట్లు వివరించారు.

మొక్కుబడిగా 'మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు'

- ఆసక్తి చూపని తల్లిదండ్రులు
- పలు పాఠశాలల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తల హడావుడి

ట్యాప్‌లు లేని తాగునీరు అందించే కొళాయిలు

ఆర్‌ఓ ప్లాంట్ పనిచేయకపోవడంతో ట్యాంక్‌లోని నీరు తాగుతున్న విద్యార్థులు

మంగళగిరి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మెగా పేరెంట్స్–టీచర్స్ సమావేశాలు' మంగళగిరి నియోజకవర్గంలో మొక్కుబడిగా జరిగాయి. జిల్లాస్థాయి అధికారులు మొదలుకొని టీచర్ల వరకూ వారం రోజులుగా ఈ కార్యక్రమంపై పెద్ద ఎత్తున కసరత్తు చేసినా విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ఆశించిన స్థాయిలో హాజరు కాలేదు. మంగళగిరి పట్టణ పరిధిలోని పలు పాఠశాలల్లో ఉదయం 11 గంటలు దాటినా స్థానిక టీడీపీ నాయకుల కోసం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పలు పాఠశాలల్లో అయితే విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఏర్పాటు చేసిన కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. విద్యార్థుల అభివృద్ధి, పురోగతిపై చర్చ కంటే కార్యక్రమం నిర్వహణ చాలా.. ఫొటోలు, వీడియోలు అప్‌లోడ్ చేశామా.. అన్న చందంగా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ప్రచారం కోసం తప్ప విద్యార్థులకు ఏ మాత్రం ఉపయోగం లేదంటూ పలు పాఠశాలల్లో తల్లిదండ్రులు పెదవి విరిచారు.

పాఠశాలల్లో సమస్యల తిష్ఠ..

మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. చాలా వరకు పాఠశాలల్లో తాగునీరు లేక ఇంటి వద్ద నుంచే విద్యార్థులు మంచినీటి సీసాలు తెచ్చుకునే సందర్భాలు లేకపోలేదు. జీఆర్ స్కూల్‌లో తాగునీరు అందించే కొళాయిలు ట్యాప్‌లు ఊడిపోయి దర్శనమిచ్చాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాడు–నేడు కింద చాలా పాఠశాలల్లో ఆర్‌ఓ ప్లాంట్లు నెలకొల్పారు. చంద్రబాబు సర్కార్ ఏర్పడిన తరువాత ఆర్‌ఓ ప్లాంట్లపై పర్యవేక్షణ లేక పోవడంతో మరమ్మతులకు గురయ్యాయి. రత్నాల చెరువు వద్ద గల బీఏఆర్ పాఠశాల ట్యాంక్‌లలో మురుగు నిలువడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఇదే పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ఉన్న మొదటి అంతస్తు నుంచి కిందికి నీరు కారడంతో విద్యారథులు అసౌకర్యానికి గురయ్యారు. కాగా ఈ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం చాలీచాలని నిధులు కేటాయించడంతో అవి సరిపోక తమ జేబుల్లో నుంచి డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తోందని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాపోయారు. మెగా పేరెంట్స్–టీచర్స్ సమావేశంలో వేదికపై టీడీపీ నాయకుల ఆర్భాటాలే కనబడ్డాయి. వేదిక మొత్తం స్థానిక పార్టీ నాయకులే కూర్చుని ఉండడంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది.

రాజధానిని ఆకుపచ్చ నగరంగా తీర్చిదిద్దుతున్నాం

ఏడీసీ గ్రీనరీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్, ఎండీ లక్ష్మీపార్థసారధి

తాడికొండ: రాజధాని అమరావతిని ఆకుపచ్చని నగరంగా తీర్చుదిద్దుతున్నామని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి డి.లక్ష్మీపార్థసారధి అన్నారు. రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రాంగణంలో ఫల, పుష్ప ప్రదర్శనలో అమరావతి నగరంలో ఏడీసీ చేపడుతున్న వివిధ గ్రీన్ ప్రాజెక్టులను సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం ఈ ప్రదర్శనలో భాగంగా ఏడీసీ స్టాల్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆకుపచ్చ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా రాజధానిలో 30 శాతం అధిక ఆక్సిజన్ అందించే చెట్లతో సుందరీకరిస్తున్నామని.. నిష్ణాతులైన అధికారులను నియమించి రహదారులు, పార్కులను ఆకర్షణీయమైన చెట్లతో బ్యూటిఫికేషన్ చేస్తున్నామన్నారు. ప్రదర్శనలో ఏడీసీ ఉద్యానవన విభాగం ఉప సంచాలకులు బి.శ్రీనివాసులు, జి.ఆండాళ్, సహాయ సంచాలకులు డి.నవీన్ కుమార్, కె.స్వాతి, హార్టికల్చ్ ఆఫీసర్ ఎ.కిషోర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్‌బాబు తెలిపారు. నగర పరిధిలోని టిప్పర్ల బజార్, మన్నెం బజార్, మార్కండేయ కాలనీ, కుబేర రైస్‌మిల్, కూరగాయల మార్కెట్ రోడ్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

తాడేపల్లి రూరల్: విద్యుత్ సరఫరా శనివారం నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డి.ఇ. సురేష్‌బాబు తెలియజేశారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నులకపేట 31/11 కేవీ వద్ద నుంచి అన్న క్యాంటీన్, చైతన్య తపోవనం, ఇండస్ట్రియల్ కాలనీ, నులకపేట, శివదుర్గాపురం, బాబు జగ్జీవన్‌రావు కాలనీ, ఇస్లాంపేట, ప్రకాష్‌నగర్ శ్మశాన వాటిక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు, అమీనాబాద్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ దుర్గాప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోవాలి

మంగళగిరి టౌన్: రౌడీషీటర్లు తమ పద్ధతిని మార్చుకోకపోతే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ రవికుమార్ హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన హత్యానేరాలకు రౌడీషీటర్ల పాత్ర ఎక్కువగా ఉన్న నేపథ్యంలో శుక్రవారం మంగళగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ లేదా బెయిల్ రద్దువంటి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. రాత్రి సమయాల్లోనూ రౌడీషీటర్లు నివసించే ప్రాంతాల్లో నిఘా ఉంచుతామన్నారు. అనంతరం మంగళగిరి ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వీరాస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా వింగ్ కమిటీ

మంగళగిరి టౌన్: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి టౌన్ సోషల్ మీడియా వింగ్ కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మంగళగిరి టౌన్ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడిగా నందిగాం ఆకాష్, వైస్ ప్రెసిడెంట్‌లుగా వడ్డే వినయ్, బిత్రా శ్వేత, జనరల్ సెక్రటరీలుగా గుమ్మసాని వెంకట గోపికృష్ణ, నాగరాజు, సెక్రటరీలుగా కర్ణ మహేష్, దర్శినం జాన్, దంతు గోపి, సూరేపల్లి సంతోష్‌లు నియమితులయ్యారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

ఫిరంగిపురం: ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో మహిళకు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని నుదురుపాడు రైల్వేస్టేషన్ రోడ్డులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసరావుపేట నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న మహిళ నుదురుపాడు రైల్వేస్టేషన్ రోడ్డు సమీపంలో సంక్రాంతి రోడ్డు వైపునకు వెళుతుంది. ఈ క్రమంలో ఆ మార్గంలో వస్తున్న కారు మహిళను ఢీకొంది. ఈ సంఘటనలో మహిళకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

భారీ వాహనం ఢీకొని విరిగిన గడ్డర్

ఘటనా స్థలంలో విరిగిన గడ్డర్, ఢీకొన్న లారీపై రోడ్డు రోలర్

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని సీతానగరం ఎన్‌టీఆర్ కరకట్ట రైల్వే బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. శుక్రవారం రాత్రి కూడా రోడ్డు రద్దీగా ఉన్న సమయంలో ఒక లారీపై రోడ్డు రోలర్‌ను తీసుకువెళ్తున్నారు. ఎన్‌టీఆర్ కరకట్ట వద్ద రైల్వేబ్రిడ్జి సమీపంలోకి రాగానే లారీపై ఉన్న రోడ్డు రోలర్ గడ్డర్‌కు గట్టిగా తగలడంతో గడ్డర్ ఊడి కింద పడింది. ఇదే సమయంలో ఉండవల్లి సెంటర్ నుంచి వస్తున్న ద్విచక్రవాహనంపై గడ్డర్ ముక్కలు పడడంతో ఆ ద్విచక్రవాహనం వెనుక భాగంలో స్వల్పంగా దెబ్బతింది. అదే ప్రయాణికుడిపై పడితే తీవ్ర ప్రమాదం జరిగి ఉండేదని తోటి ప్రయాణికులు వాపోయారు. ఇక్కడ తరచూ జరుగుతున్న ప్రమాదాలపై ఎంటీఎంసీ అధికారులు, రైల్వే శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రమాదాలను నివారించాలని పలువురు వాహన చోదకులు కోరుతున్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

ఆర్ఎసిపిసి మంగళగిరి బ్రాంచి, మొదటి అంతస్థు, సిఎ-5, సియఫ్‌సి ఏరియా, హోండా షోరూం వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503

స్వాధీనత ప్రకటన (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 క్రింద భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (2002 సంకు నెం.3) యొక్క 3 తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో తెలిపిన మొత్తమును మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను & హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయటమైనది. ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టం లోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 ప్రకారం రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తులను ది:29-11-2025 న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఏవేని లావాదేవీలైన వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు భారతీయ స్టేట్ బ్యాంక్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి. సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి వున్న కాల వ్యవధిని వినియోగించవడమునకై శ్రద్ధ వహించవలెను.

ఋణగ్రహీతలు, బకాయి, డిమాండ్ నోటీసు & స్వాధీనత నోటీసు తేదీలు మరియు ఆస్థుల వివరాలు

1
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి బయ్యారపు కవిత, భర్త: నాగరాజు, డి నెం.2-54-1, ఐనవోలు, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం.40609117206
బకాయి మొత్తం: ది.04.08.2025 నాటికి రూ.4,93,161/- (అక్షరాల నాలుగులక్షల తొంభైమూడువేల నూటఅరవైఒక్క రూపాయలు మాత్రమే) మరియు ది.04-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-సి6, ఫ్లాట్ నెం.యస్‌యఫ్-6, రెండవ అంతస్తు, విస్తీర్ణం 430 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 704 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 22 చ॥గ॥లు శ్రీమతి బయ్యారపు కవిత, భర్త: నాగరాజు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.604/2022, తేది:06-08-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: బ్లాక్ నెం.ఎ2, దక్షిణం: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు,, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: బ్లాక్ నెం.సి5.
రెండవ అంతస్థులోని ఫ్లాట్ నెం. యస్‌యఫ్-6 నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ యస్‌యఫ్-5, దక్షిణం: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-7, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-3.

2
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి విరుదురాజు శ్రావణి, భర్త: పెద్ద అంజమ రాజు, డి నెం.4-105, మందడం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం.40607846865
బకాయి మొత్తం: ది.04.08.2025 నాటికి రూ.4,02,869/- (అక్షరాల నాలుగులక్షల రెండువేల ఎనిమిదివందల అరవైతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు ది.04-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-బి3, ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-1, మొదటి అంతస్తు, విస్తీర్ణం 360 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 608 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి విరుదురాజు శ్రావణి, భర్త: పెద్ద అంజమ రాజు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.1262/2022, తేది:27-10-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: బ్లాక్ నెం.ఎ2, దక్షిణం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: బ్లాక్ నెం.సి6.
రెండవ అంతస్థులోని ఫ్లాట్ నెం. యస్‌యఫ్ 6 నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-5, దక్షిణం: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-7, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-3.

3
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి మేడా శివమ్మ, భర్త: యం. వెంకటేశ్వర్లు, హెచ్ నెం.3-39/2, శాఖమూరు మందడం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం.40645245430
బకాయి మొత్తం: ది.21.08.2025 నాటికి రూ.4,14,000/- (అక్షరాల నాలుగులక్షల పద్నాలుగువేలు రూపాయలు మాత్రమే) మరియు ది.21-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-బి3, ఫ్లాట్ నెం.జియఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 608 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి మేడా శివమ్మ, భర్త: యం. వెంకటేశ్వర్లు, గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.573/2022, తేది:26-08-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: బ్లాక్ నెం.బి4, పడమర: బ్లాక్ నెం.బి2.
గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. జియఫ్-1 నకు హద్దులు: ఉత్తరం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.జియఫ్-2, తూర్పు: బ్లాక్ నెం.బి4, పడమర: ఫ్లాట్ నెం.జియఫ్-8.

4
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి నంబూరి పార్వతి, భర్త: శ్రీను, డి నెం.1-404/ఎ, వెంకటపాలెం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం.40605094734
బకాయి మొత్తం: ది.04.08.2025 నాటికి రూ.4,17,690/- (అక్షరాల నాలుగులక్షల పదిహేడువేల ఆరువందల తొంభై రూపాయలు మాత్రమే) మరియు ది.04-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-బి4, ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-3, మొదటి అంతస్తు, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 608 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి నంబూరి పార్వతి, భర్త: శ్రీను గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.659/2022, తేది:27-08-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: బ్లాక్ నెం.బి5, పడమర: బ్లాక్ నెం.బి3.
మొదటి అంతస్థు లోని ఫ్లాట్ నెం. యఫ్ యఫ్-3 నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-2, దక్షిణం: ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-4, తూర్పు: బ్లాక్ నెం.బి5, పడమర: ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-6.

5
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి మేడిద విజయలక్ష్మీ, భర్త: కిషోర్, డి నెం.8-36/10, తాళ్ళాయపాలెం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం. 40608749189
బకాయి మొత్తం: ది.04.08.2025 నాటికి రూ.4,50,844/- (అక్షరాల నాలుగులక్షల యాభైవేల ఎనిమిదివందల నలభైనాలుగు రూపాయలు మాత్రమే) మరియు ది.04-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-సి11, ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-2, మొదటి అంతస్తు, విస్తీర్ణం 430 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 704 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 22 చ॥గ॥లు శ్రీమతి మేడిద విజయలక్ష్మీ, భర్త: కిషోర్ గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.786/2022, తేది:03-09-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: 17 మీటర్లు వెడల్పుగల రోడ్డు, తూర్పు: బ్లాక్ నెం.సి12, పడమర: ఖాళీ స్థలం.
మొదటి అంతస్థు లోని ఫ్లాట్ నెం. యఫ్ యఫ్-2 నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-3, దక్షిణం: ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-1, తూర్పు: ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-7, పడమర: ఓపెన్ టు స్కై

6
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పులి కోటేశ్వరి, భర్త: బరన్ బాబు, డి నెం.1-259ఎ, వెంకటపాలెం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం. 40805295785
బకాయి మొత్తం: ది.21.08.2025 నాటికి రూ.4,76,145/- (అక్షరాల నాలుగులక్షల డెబ్బైఆరువేల నూట నలభైఐదు రూపాయలు మాత్రమే) మరియు ది.21-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-సి10, ఫ్లాట్ నెం.టియఫ్-6, మూడవ అంతస్తు, విస్తీర్ణం 430 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 704 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 22 చ॥గ॥లు శ్రీమతి పులి కోటేశ్వరి, భర్త: బరన్ బాబు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.1670/2022, తేది:06-12-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: 17 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: బ్లాక్ నెం.సి9, తూర్పు: బ్లాక్ నెం.ఎ2, పడమర: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు.
మూడవ అంతస్థు లోని ఫ్లాట్ నెం. టియఫ్-6 నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.టియఫ్-7, దక్షిణం: ఫ్లాట్ నెం.టియఫ్-5, తూర్పు: ఫ్లాట్ నెం.టియఫ్-3, పడమర: ఓపెన్ టు స్కై

7
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి మందపాటి రూప్సీరాణి, భర్త: చిన్న కోటేశ్వరరావు, డి నెం.1-180ఎ-11, వెంకటపాలెం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం. 40594462539
బకాయి మొత్తం: ది.21.08.2025 నాటికి రూ.4,91,310/- (అక్షరాల నాలుగులక్షల తొంభైఒక్కవెయ్యి మూడువందల పది రూపాయలు మాత్రమే) మరియు ది.21-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-సి12, ఫ్లాట్ నెం.టియఫ్-5, మూడవ అంతస్తు, విస్తీర్ణం 430 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 704 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 22 చ॥గ॥లు శ్రీమతి మందపాటి రూప్సీరాణి, భర్త: చిన్న కోటేశ్వరరావు, గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.708/2022, తేది:02-09-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: 17 మీటర్ల వెడల్పుగల రోడ్డు, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: బ్లాక్ నెం.సి11.
మూడవ అంతస్థు లోని ఫ్లాట్ నెం. టియఫ్-5 నకు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.టియఫ్-6, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.టియఫ్-4.

8
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీ కోగంటిపాలెం శ్రీనివాసరావు, తండ్రి: హనుమంతరావు, డి నెం.2-101, మందడం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 305. అకౌంట్ నెం. 40608745946
బకాయి మొత్తం: ది.04.08.2025 నాటికి రూ.4,14,545/- (అక్షరాల నాలుగులక్షల పద్నాలుగువేల ఐదువందల నలభైఐదు రూపాయలు మాత్రమే) మరియు ది.04-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-బి3, ఫ్లాట్ నెం.జియఫ్-8, గ్రౌండ్ ఫ్లోర్, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 608 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీ కోగంటిపాలెం శ్రీనివాసరావు, తండ్రి: హనుమంతరావు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.662/2022, తేది:27-08-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: బ్లాక్ నెం.బి4, పడమర: బ్లాక్ నెం.బి2.
గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. జియఫ్-8 నకు హద్దులు: ఉత్తరం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.జియఫ్-7, తూర్పు: ఫ్లాట్ నెం.జియఫ్-1, పడమర: బ్లాక్ నెం.బి2.

9
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి వరకాల జయలక్ష్మీ, భర్త: శివనాగ కోటేశ్వరరావు, డి నెం.11-389సి, వరహాలపేట, పాత మంగళగిరి, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం. 40594462539
బకాయి మొత్తం: ది.04.08.2025 నాటికి రూ.3,43,215/- (అక్షరాల మూడులక్షల నలభైమూడువేల రెండువందల పదిహేను రూపాయలు మాత్రమే) మరియు ది.04-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్, మంగళగిరి ఏరియా, తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, సర్వే నెంబర్లు: 39/4 (పాత సర్వే నెం.39/3), మొత్తం విస్తీర్ణం ఎ॥ 14.70 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, రాజీవ్ గృహకల్ప కాలని, సర్వే నెంబర్లు: 39/4 (పాత సర్వే నెం.39/3) లోని బ్లాక్ నెం-బి23, ఫ్లాట్ నెం.4, మూడవ అంతస్థు, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 319.61 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి వరకాల జయలక్ష్మీ, భర్త: శివనాగ కోటేశ్వరరావు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.8628/2022, తేది:23-07-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: బ్లాక్ నెం.బి33, దక్షిణం: 12 మీటర్ల వెడల్పుగల రోడ్డు, తూర్పు: బ్లాక్ నెం.బి24., పడమర: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు. మూడవ అంతస్థు లోని ఫ్లాట్ నెం.4 నకు హద్దులు: ఉత్తరం: బ్లాక్ నెం.బి33, దక్షిణం: ఫ్లాట్ నెం.టియఫ్-3, తూర్పు: ఫ్లాట్ నెం.టియఫ్-5, పడమర: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు.

10
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి వద్దూరి గీతా పార్వతి, భర్త: శేఖర్, డి నెం.1-141, ఐనవోలు, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం. 40607197727
బకాయి మొత్తం: ది.04.08.2025 నాటికి రూ.4,05,385/- (అక్షరాల నాలుగులక్షల ఐదువేల మూడువందల ఎనభైఐదు రూపాయలు మాత్రమే) మరియు ది.04-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-బి2, ఫ్లాట్ నెం.యస్‌యఫ్-8, రెండవ అంతస్తు, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 608 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి వద్దూరి గీతా పార్వతి, భర్త: శేఖర్ గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.607/2022, తేది:26-08-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: బ్లాక్ నెం.బి3, పడమర: బ్లాక్ నెం.బి1.
రెండవ అంతస్థులోని ఫ్లాట్ నెం. యస్‌యఫ్-8 నకు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-7, తూర్పు: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-1, పడమర: బ్లాక్ నెం.బి1.

11
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి అన్నూరి అరుణ, భర్త: ఎ అమర్‌నాథ్, హెచ్ నెం.1-97ఎ, అమరావతి, వెంకటపాలెం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం. 40802887446
బకాయి మొత్తం: ది.21.08.2025 నాటికి రూ.4,26,716/- (అక్షరాల నాలుగులక్షల ఇరవైఆరువేల ఏడువందల పదహారు రూపాయలు మాత్రమే) మరియు ది.21-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. మందడం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, మందడం ఏరియా, సర్వే నెంబర్లు: 190, 192, 193 & 196 లోని మొత్తం విస్తీర్ణం ఎ॥ 3.75 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, మందడం, పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 190, 192, 193 & 196 లోని బ్లాక్ నెం-బి1, ఫ్లాట్ నెం.టియఫ్-3, మూడవ అంతస్థు, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 608 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి అన్నూరి అరుణ, భర్త: ఎ అమర్‌నాథ్ గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.1454/2022, తేది:06-09-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు.
మూడవ అంతస్థు లోని టియఫ్-3 నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.టియఫ్-2, దక్షిణం: ఫ్లాట్ నెం.టియఫ్-4, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.టియఫ్-6.

12
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి గుడిపల్లి ఆదిలక్ష్మీ, భర్త: జి సుబ్బారావు, డి నెం.5-80, మందడం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం.40680976748
బకాయి మొత్తం: ది.21.08.2025 నాటికి రూ.4,28,129/- (అక్షరాల నాలుగులక్షల ఇరవైఎనిమిదివేల నూట ఇరవైతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు ది.21-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-బి4, ఫ్లాట్ నెం.జియఫ్-4, గ్రౌండ్ ఫ్లోర్, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 608 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి గుడిపల్లి ఆదిలక్ష్మీ, భర్త: జి సుబ్బారావు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.779/2022, తేది:05-09-2022.
బ్లాక్ హద్దులు: ఉత్తరం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: బ్లాక్ నెం.బి5, పడమర: బ్లాక్ నెం.బి3.
గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. జియఫ్-4 నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.జియఫ్-3, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: బ్లాక్ నెం.బి5, పడమర: ఫ్లాట్ నెం.జియఫ్-5.

13
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి సతరాజుపల్లి మాధవి లత, భర్త: యం శ్రీనివాసరావు, హెచ్ నెం.13-4-48, కాలని, నేలపాడు, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం.40802909889
బకాయి మొత్తం: ది.21.08.2025 నాటికి రూ.3,75,628/- (అక్షరాల మూడులక్షల డెబ్బైఐదువేల ఆరువందల ఇరవైఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు ది.21-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. అనంతవరం సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, ఐనవోలు ఏరియా, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు), మొత్తం విస్తీర్ణం ఎ॥ 5.138 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, ఐనవోలు పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 131/3 (పార్టు), 131/5 (పార్టు), 131/6ఎ (పార్టు), 132/1 (పార్టు), 132/3ఎ (పార్టు), 132/4ఎ (పార్టు) లోని బ్లాక్ నెం-బి1, ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-1, మొదటి అంతస్తు, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 704 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి సతరాజుపల్లి మాధవి లత, భర్త: యం శ్రీనివాసరావు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.1339/2022, తేది:29-11-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: 9 మీటర్లు వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: బ్లాక్ నెం.బి2, పడమర: బ్లాక్ నెం.ఎ1.
మొదటి అంతస్థులోని ఫ్లాట్ నెం. యఫ్‌యఫ్ 1 నకు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-2, తూర్పు: బ్లాక్ నెం-బి2, పడమర: ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్-8.

14
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి పఠాన్ సుభాన్ బి, భర్త: పఠాన్ హుస్సేన్ ఖాన్, డి నెం.8-193, ఇంద్రాలనారి వీధి, 16వ వార్డు, మంగళగిరి, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం.40590763016
బకాయి మొత్తం: ది.04.08.2025 నాటికి రూ.3,42,573/- (అక్షరాల మూడులక్షల నలభైరెండువేల ఐదువందల డెబ్బైమూడు రూపాయలు మాత్రమే) మరియు ది.04-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్, మంగళగిరి ఏరియా, తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప ఏరియా, సర్వే నెంబర్లు: 39/4 (పాత సర్వే నెం.39/3), మొత్తం విస్తీర్ణం ఎ॥ 14.70 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, రాజీవ్ గృహకల్ప కాలని, సర్వే నెంబర్లు: 39/4 (పాత సర్వే నెం.39/3) లోని బ్లాక్ నెం-బి32, ఫ్లాట్ నెం.1, గ్రౌండ్ ఫ్లోర్, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 319.61 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి పఠాన్ సుభాన్ బి, భర్త: పఠాన్ హుస్సేన్ ఖాన్ గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.8357/2022, తేది:20-07-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: బ్లాక్ నెం.బి22, తూర్పు: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు, పడమర: బ్లాక్ నెం.బి31. గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం.జియఫ్-1 నకు హద్దులు: ఉత్తరం: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.జియఫ్-2, తూర్పు: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.జియఫ్-8.

15
ఋణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి జమ్మలమూడి నాగమణి, భర్త: కోటేశ్వరరావు, డి నెం.3-317, యన్‌టిఆర్ కాలని, నవులూరు, మంగళగిరి, గుంటూరు జిల్లా-522 503. అకౌంట్ నెం.40594699251
బకాయి మొత్తం: ది.21.08.2025 నాటికి రూ.4,28,792/- (అక్షరాల నాలుగులక్షల ఇరవైఎనిమిదివేల ఏడువందల తొంభైరెండు రూపాయలు మాత్రమే) మరియు ది.21-08-2025 నుండి వడ్డీ, ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025 — స్వాధీనత తేది: 29.11.2025
స్థిరాస్తి వివరము: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్. మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నిడమర్రు ఏరియా, సర్వే నెంబర్లు: 217 & 218 లోని మొత్తం విస్తీర్ణం ఎ॥ 3.95 సెంట్ల భూమి. షెడ్యూల్-బి: అమరావతి, నిడమర్రు, పియంఎవై (యు)-వైయస్ఆర్ జగనన్న నగర్, సర్వే నెంబర్లు: 217 & 218 లోని బ్లాక్ నెం-బి5, ఫ్లాట్ నెం.యస్‌యఫ్-6, రెండవ అంతస్తు, విస్తీర్ణం 365 చ॥అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకొని) తో పాటు మొత్తం విస్తీర్ణం 608 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 19 చ॥గ॥లు శ్రీమతి జమ్మలమూడి నాగమణి, భర్త: కోటేశ్వరరావు గారికి చెందిన రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.10360/2022, తేది:18-08-2022. బ్లాక్ హద్దులు: ఉత్తరం: బ్లాక్ నెం.ఎ4, దక్షిణం: 9 మీటర్ల వెడల్పుగల రోడ్డు, తూర్పు: పార్కింగ్ స్థలం, పడమర: బ్లాక్ నెం.బి4. రెండవ అంతస్తు లోని ఫ్లాట్ నెం.యస్‌యఫ్-6 నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-5, దక్షిణం: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-7, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.యస్‌యఫ్-3.

ప్రదేశం: మంగళగిరి, తేది:29-11-2025 — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అప్పన్న సన్నిధిలో గౌతమ్ గంభీర్

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. విశాఖలో శనివారం దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడో వన్డే మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకోవాలని స్వామిని వేడుకున్నారు. ఆయన పేరిట అంతరాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో హారతులు అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రంలను ఏఈవో తిరుమలేశ్వరరావు అందజేశారు.

వైఎస్సార్‌సీపీలో నియామకాలు

సాక్షి, అమరావతి : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పుత్తా శివశంకర్, పల్నాడు జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన యనమల నాగార్జున యాదవ్‌లు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నియమితులయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన దాసరి వీరయ్య పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పన్నీటి కేశయ్యను పార్టీ రజక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన లోగిడి జయన్నను ఇదే విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

అభిమానులతో ఏసీఏ ఆటలు

వన్డే క్రికెట్ టికెట్ల అమ్మకాల్లో ఏసీఏ దొంగాట | డిస్ట్రిక్ట్ యాప్‌లో విక్రయిస్తున్నామంటూ ప్రచారం

- అరగంటపాటు ఆన్‌లైన్‌లో వేచిచూసినా నిరాశే
- 'ఇతర ఫ్యాన్స్' బుకింగ్ చేస్తున్నారంటూ సమాచారం
- గడువు ముగిసేవరకు ఇదేవరస
- టికెట్లు దొరక్క క్రికెట్ అభిమానుల ఆవేదన
- దొంగచాటుగా విక్రయిస్తున్నారనే విమర్శలు



డిస్ట్రిక్ట్ యాప్‌లో కనబడుతున్న టికెట్ల పరిస్థితి ఇదీ...

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: క్రికెట్ అభిమానులతో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆటలాడుతోంది. ఆన్‌లైన్‌లో టికెట్లను విక్రయిస్తున్నామని చెబుతున్న ఏసీఏ.. చివరకు బుకింగ్‌కు వెళ్లేసరికి మొండిచేయి చూపుతోంది. గంటలకొద్దీ వేచిచూసిన అభిమానులకు నిరాశే ఎదురవుతోంది. డిస్ట్రిక్ట్ యాప్‌లో క్రికెట్ బుకింగ్ ప్రారంభమవుతుందన్న సమయానికి అరగంట ముందు నుంచే ఆన్‌లైన్‌లో వేచిచూస్తున్న అభిమానులకు మొదట్లో మీముందు ఇంకా 30 వేలమంది ఉన్నారంటూ సమాచారం వస్తోంది. మరో అరగంటకుపైగా వేచిచూసిన తర్వాత... సరిగ్గా టికెట్లు సెలెక్ట్ చేసుకుని బుకింగ్ చేసే సమయానికి.. 'హోల్డ్ రైట్.. టికెట్లను హోల్డ్‌లో ఉంచాం. ఇతర ఫ్యాన్స్ వారి బుకింగ్‌ను పూర్తిచేస్తున్నారు. అప్పటివరకు ఆగండి..' అంటూ సమాచారం వస్తోంది. బుకింగ్ కోసం కేటాయించిన 10 నిమిషాలు పూర్తయ్యేవరకు ఈ సమాచారమే కనిపిస్తోంది. చివరకు సమయం అయిపోవడంతో టికెట్లు బుకింగ్ కాకుండానే ఫ్యాన్స్ నిరాశకు గురికావాల్సి వస్తోంది. అయితే 'ఇతర ఫ్యాన్స్' ఎవరు అనేది ఇప్పుడు అసలైన ప్రశ్న. ఇతర ఫ్యాన్స్ పేరిట టికెట్లను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరకు విక్రయించుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఆన్‌లైన్ పేరుతో ఆటలు

వాస్తవానికి భారత్–దక్షిణాఫ్రికా సిరీస్‌లో విశాఖ వేదికగా జరగనున్న మూడో వన్డే కీలకంగా మారింది. ఇప్పటికే రెండుజట్లు చెరో మ్యాచ్ గెలవడంతో సిరీస్ గెలిచేందుకు విశాఖ వన్డే ఫలితమే కీలకంగా మారింది. దీంతో ఈ వన్డేను వీక్షించేందుకు క్రికెట్ అభిమానులు మరింత ఉత్సాహం చూపిస్తున్నారు. అంతేకాకుండా రోహిత్, కోహ్లి (రో–కో) ఈ మ్యాచ్‌లో ఆడుతుండటంతో అభిమానుల నుంచి టికెట్ల కోసం భారీగా డిమాండ్ ఉంది. అదేవిధంగా విశాఖ స్టేడియంలో భారత్‌కు మంచి ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పటివరకు ఈ స్టేడియంలో భారత్ 10 మ్యాచ్‌లు ఆడగా... 7 మ్యాచ్‌ల్లో గెలిచింది. 2 మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఒక మ్యాచ్ డ్రాగా ముగించింది. ఇదే స్టేడియంలో రోహిత్‌కు, కోహ్లికి వ్యక్తిగతంగా మంచి రికార్డులున్నాయి. ఈ నేపథ్యంలో సిరీస్ ఫలితం తేల్చే ఈ మ్యాచ్‌పై సహజంగానే క్రికెట్ అభిమానులకు ఆసక్తి ఎక్కువగా ఉంది. సరిగ్గా ఇదే అభిమానాన్ని ఏసీఏ సొమ్ముచేసుకుంటోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే వివిధ స్టాండ్ల టికెట్ ధరలను పెంచి ఆన్‌లైన్‌లో విక్రయిస్తోంది. దీనికితోడు ఏసీఏలోని కొందరు వ్యక్తులు ఆన్‌లైన్ ధరలకు టికెట్లను కొనుగోలు చేసి బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆన్‌లైన్‌లో సరిగ్గా టికెట్లను బుక్ చేసుకునే సమయానికి 'ఇతర ఫ్యాన్స్' పేరిట తరలివెళుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య

కృష్ణమూర్తి(ఫైల్)

ధర్మవరం అర్బన్: శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రామ్‌నగర్‌లో శుక్రవారం అప్పులు తీర్చలేక, చేనేత మగ్గాల్లో గిట్టుబాటు ధర రాక నేతన్న ఆత్మహత్య చేసుకున్నాడు. టూ టౌన్ సీఐ రెడ్డెప్ప తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన చేనేత కార్మికుడు నీలూరి కృష్ణమూర్తి (60) భార్య నాగలక్ష్మితో కలిసి చేనేత మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా.. వారికి వివాహాలు చేశాడు. ఎనిమిదేళ్ల క్రితం కూతుళ్ల వివాహాలు, కుటుంబ పోషణ కోసం రూ.10 లక్షల వరకు అప్పులు చేశాడు. ఆ అప్పు తీర్చలేక రోజూ మధన పడుతుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం భార్య నాగలక్ష్మి స్నానానికి వెళ్లిన సమయంలో ఇంట్లోని మగ్గం తాడుతో కృష్ణమూర్తి ఉరి వేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో టూ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ సీఐ రెడ్డెప్ప తెలిపారు.

అరటి రైతు మృతదేహానికి హడావుడిగా పోస్టుమార్టం

- అరటి రైతు బలవన్మరణంతో ఉలిక్కిపడ్డ చంద్రబాబు ప్రభుత్వం
- మృతదేహానికి ఉదయం 6 గంటలకే పోస్టుమార్టం పూర్తి
- మృతదేహాన్ని చూసేందుకు కుటుంబ సభ్యులకూ అనుమతివ్వని వైనం

అనంతపురం/ సాక్షి, అమరావతి: అరటి దిగుబడి గణనీయంగా వచ్చినప్పటికీ, ధరలు లేక పంట అమ్ముకోలేని దీనస్థితిలో బలవన్మరణానికి పాల్పడిన అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన చిల్లా నాగలింగమయ్య (46) అంశంలో చంద్రబాబు ప్రభుత్వ వైఖరిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం .. ఆత్మహత్య చేసుకున్న అరటి రైతు మృతదేహాన్ని చూసేందుకు వేలాది మంది వస్తారని నిఘా వర్గాల ద్వారా సమాచారం అందడంతో ఆత్మరక్షణ చర్యలు చేపట్టింది. దీంతో అధికారులు అనుకున్నదే తడవుగా.. రైతు మృతదేహానికి అనంతపురం సర్వజన ఆస్పత్రిలో శుక్రవారం ఉదయం ఆరు గంటల్లోపే పోస్టుమార్టం నిర్వహించి.. ఏడు గంటలకల్లా ఎల్లుట్లకు మృతదేహాన్ని పంపేందుకు ఏర్పాటు పూర్తి చేశారు. వాస్తవానికి శుక్రవారం ఉదయం 10 గంటలకు మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో రైతులందరూ అరటి రైతు మృతదేహాన్ని సందర్శించాలని భావించారు. వేలాది మంది రైతులు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు వస్తే.. ప్రభుత్వ వ్యతిరేకత బయటపడుతుందని భావించిన సర్కారు అధికారులతో డ్రామా నడిపింది. దీంతో అధికారులు హడావుడిగా అరటి రైతు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి పంపించేశారు. రైతు మృతదేహానికి హడావుడిగా పోస్టుమార్టం చేశారని తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆసుపత్రి వద్దకు వచ్చారు. మృతదేహానికి నివాళి అర్పించేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. 'రైతుల్లో వ్యతిరేకత ఉందని చంద్రబాబు ప్రభుత్వం ఉలిక్కి పడుతోంది. తక్షణం అరటికి మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాలి''' అని సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. నాగలింగమయ్య కుటుంబానికి అండగా ఉంటామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

మహిళ శరీరంలో సర్జికల్ బ్లేడ్

ఆపరేషన్ సమయంలో బ్లేడ్ లోపల పెట్టి కుట్లేసిన వైద్యులు

నరసరావుపేట ఏరియా ఆస్పత్రిలో దారుణం

చంద్రబాబు పాలనలో రోజురోజుకు దిగజారుతున్న ప్రభుత్వాస్పత్రులు

మహిళ శరీరం నుంచి తొలగించిన సర్జికల్ బ్లేడ్, వైద్యుడితో వాదనకు దిగిన బాధితురాలి బంధువులు

నరసరావుపేట టౌన్: సీఎం చంద్రబాబు పాలనలో ప్రభుత్వాస్పత్రులు నానాటికీ అధ్వానంగా మారుతున్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేదల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోంది. ఇటీవల కాకినాడ తుని ఏరియా ఆస్పత్రిలో యువకుడి కాలికి శస్త్రచికిత్స చేసి సర్జికల్ బ్లేడ్ శరీరం లోపలే వదిలేసిన ఘటన మరువకముందే... పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఓ మహిళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి సర్జికల్ బ్లేడ్‌ను ఆమె శరీరంలోనే వదిలేసిన ఉదంతం శుక్రవారం వెలుగులోకి రావడం సంచలనం సృష్టించింది. నరసరావుపేట పట్టణంలోని బాలయ్యనగర్‌కు చెందిన రమాదేవికి ఈ నెల 26వ తేదీన ఏరియా ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. అప్పటి నుంచి తీవ్రంగా నొప్పి వస్తోందని రమాదేవి మళ్లీ వైద్యులను సంప్రదించింది. వైద్యులు పరీక్షలు చేయకుండానే ఆపరేషన్ తర్వాత నొప్పి సహజమని చెప్పి పంపారు. అయితే, రమాదేవి నొప్పితో అల్లాడుతుండటంతో బంధువులు స్కానింగ్ చేయించారు. తొడ భాగంలో సర్జికల్ బ్లేడ్ ఉందని స్కానింగ్ రిపోర్టులో బయటపడింది. వెంటనే నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లగా, ఆపరేషన్ చేసి ఆ బ్లేడ్ తొలగించారు. ఏరియా ఆస్పత్రి వైద్యులు నిర్లక్ష్యంగా ఆపరేషన్ సమయంలో సర్జికల్ బ్లేడ్ శరీరంలో వదిలేశారని రమాదేవి బంధువులు శుక్రవారం ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. ఆపరేషన్ చేసేందుకు వైద్యులు, సిబ్బంది రూ.2,500 లంచం కూడా తీసుకున్నారని రమాదేవి చెప్పారు.

తిరుమలలో డ్రోన్ కెమెరా కలకలం

డ్రోన్ ఎగురవేస్తున్న శుభం ఖండేల్ వాల్

తిరుమల: తిరుమలలో శుక్రవారం డ్రోన్ కెమెరా కలకలం రేపింది. టీటీడీ మూడంచెల భద్రతను దాటుకుని ఓ భక్తుడు కెమెరాతో వచ్చాడు. వివరాల్లోకెళ్తే.. జైపూర్‌కు చెందిన శుభం ఖండేల్వాల్ అలియాస్ సర్వలక్షణ్ దాస్, ఒంగోలుకు చెందిన భాను సుందర్ అలియాస్ అర్జున్ బంద్ దాస్ అమెరికాకు చెందిన ప్రవాస భారతీయులు. వీరు శ్రీవారి దర్శనార్థం శుక్రవారం తిరుమలకు చేరుకున్నారు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రత తనిఖీలను దాటుకుని తిరుమలకు డ్రోన్ కెమెరాను తీసుకొచ్చారు. శుభం ఖండేల్ వాల్ స్థానిక శిలా తోరణం వద్ద డ్రోన్ ఎగురవేసి చిత్రీకరించడం ప్రారంభించాడు. దీనిని గుర్తించిన భక్తులు.. టీటీడీ భద్రతాధికారులకు సమాచారం అందించగా, వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. డ్రోన్‌లో చిత్రీకరించిన వీడియోలను పరిశీలించి వారిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.
"ape-Procurement Tender Notice"
Tenders are invited from APEPDCL for supply of Solar Smart Meters for APEPDCL, APCPDCL & APSPDCL through ape-Procurement. For further details please visit www.apeprocurement.gov.in.
Phone No.: 0891-2582302, 303
Email: cgm_pmm@apeasternpower.com Advt-123
Sd/-
Chief General Manager /P&MM

అసాధారణ పత్రం
పార్ట్-II- సెక్షన్ 3-సబ్-సెక్షన్ (ii)
రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
PUB/1544
ప్రకటన
సికింద్రాబాద్, 26 నవంబర్ 2025
S.O.5471(E).- రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 2లో క్లాజ్ (7A) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ, అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి వర్తింపుతో సదరు పట్టికలోని కాలమ్ (3)లో తెలిపిన రాష్ట్రంలో ఎగ్జిక్యూషన్, మెయింటెనెన్స్, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు, పట్టికలోని కాలమ్ (2)లో తెలిపిన విధంగా ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుకు సంబంధించి సమర్థ ప్రాధికారి విధులను నిర్వర్తించడానికి దిగువ పట్టికలోని కాలమ్ (5)లో తెలిపిన అధికారికి కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా అధికారం ఇస్తోంది.
పట్టిక

క్ర. సం.	ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు	రాష్ట్రం	జిల్లా	సమర్థ ప్రాధికారి
(1)	(2)	(3)	(4)	(5)
1.	విజయవాడ-ఒంగోల్ సెక్షన్‌లో 3000 MT లోడింగ్ టార్గెట్‌ను నెరవేర్చేందుకు 1x25kV నుండి 2x25KVకి ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్ యొక్క అప్‌గ్రేడేషన్ పని-తెనాలి టిఎస్ఎస్ నిర్మాణం.	ఆంధ్రప్రదేశ్	గుంటూరు	సబ్ కలెక్టర్, తెనాలి

[F. No. .Con.182/SRP/TSS/Tenali]
A1958 కె. సూర్యనారాయణ, చీఫ్ ఇంజినీర్/Con-III

బహిరంగ ప్రకటన
కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (KVS) మరియు నవోదయ విద్యాలయ సమితి (NVS)లో వివిధ బోధన మరియు బోధనేతర ఉద్యోగాల కోసం నియామకం
కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (KVS) మరియు నవోదయ విద్యాలయ సమితి (NVS)లో వివిధ బోధన మరియు బోధనేతర ఉద్యోగాలలో నియామకం కోసం నియామక ప్రకటన 01/2025 కు రిఫరెన్స్‌గా, అసిస్టెంట్ కమిషనర్, ప్రిన్సిపాల్, PGT (హిందీ, ఇంగ్లీష్, కామర్స్), TGT (హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ సైన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ / ఫిజికల్ & హెల్త్ ఎడ్యుకేషన్) మరియు జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం అర్హతలు ఏకకాలంలో ఇరు శాఖలలో ఈ ఉద్యోగం (ఉద్యోగాలు) కోసం ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు చేసేందుకు దరఖాస్తుదార్లకు వీలు కల్పించేందుకు KVS మరియు NVS చే ఒకే విధంగా చేయబడినవి. KVSలో కాని లేదా NVSలో కాని ఈ ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు చేయగల దరఖాస్తుదార్లకు KVS లేదా NVS (సందర్భాన్ని బట్టి) కోసం ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు చేసేందుకు ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్‌లో ఒక అవకాశం ఇవ్వబడుతుంది. అభ్యర్థులు వివరాల కోసం CBSE, KVS & NVS వెబ్‌సైట్లపై నవరణ-2ను చూడవచ్చును.
ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు చేసేందుకు ఆఖరి తేది 11 డిసెంబర్ 2025 (రా.11.59) వరకు పొడిగించబడింది. తదుపరి అప్‌డేట్స్ కోసం CBSE, KVS & NVS వెబ్‌సైట్లు దర్శించవలసిందిగా అభ్యర్థులకు సూచించడమైనది.
డైరెక్టర్ (CTET), CBSE
CBC 21107/12/0010/2526

వడ్డీ డబ్బుల కోసం దళిత మహిళను కట్టేసి కొట్టారు

గొంతు పిసికి.. చెవి కమ్మలు లాక్కున్న వైనం

ఒంగోలులో రెచ్చిపోయిన అక్కాచెల్లెళ్లు

ఒంగోలు టౌన్: చంద్రబాబు సర్కారు పాలనలో రాష్ట్రంలో వడ్డీ వ్యాపారులు చెలరేగిపోతున్నారు. అవసరమైనవారికి ఎక్కువ వడ్డీకి డబ్బులిచ్చి.. వసూళ్ల కోసం హింసిస్తున్నారు. ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులో అప్పు తీసుకున్న మహిళపై దాడిచేసి స్తంభానికి కట్టేసి కొట్టారు. సంచలనం కలిగించిన ఈ ఘటనకు సంబంధించి బాధిత మహిళ, పోలీసుల కథనం ప్రకారం.. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వితంతు దళిత మహిళ దార్ల మాధురి ఒంగోలు నెహ్రూనగర్‌లో నివసిస్తోంది. ఇళ్లల్లో పాచిపనులు చేసుకుంటూ ముగ్గురు పిల్లలను పోషించుకుంటోంది. కుటుంబ అవసరాల కోసం మాధురి.. నెహ్రూనగర్లో వడ్డీ వ్యాపారం చేస్తున్న సురేఖ వద్ద రూ.100కు 10 రూపాయల వడ్డీ ప్రకారం రూ.20 వేలు అప్పు తీసుకొంది. మూడునెలల పాటు నెలనెలా రూ.2 వేల వంతున వడ్డీ చెల్లించింది. బుధవారం రాత్రి సురేఖ, ఆమె సోదరి శాంతి కలిసి మాధురి ఇంటికి వచ్చారు. వడ్డీ డబ్బులు చెల్లించమని ఒత్తిడి చేశారు. దౌర్జన్యంగా మంచం మీద పడేసి గొంతుపిసికారు. చెవి కమ్మలను బలవంతంగా లాక్కున్నారు. మాకు ఒంగోలు పోలీసులు, రౌడీలు తెలుసు.. నీ అంతు చూస్తాం.. అంటూ బెదిరించారు. మాధురి ఇంటిలోని సామాన్లన్నిటినీ చెల్లాచెదురు చేశారు. జుట్టుపట్టుకొని బయటకు లాక్కెళ్లి ఇనుప స్తంభానికి కట్టేసి కొట్టారు. కాలనీవాసులు కొందరు సురేఖను, శాంతిని అడ్డుకున్నారు. దీంతో మాధురి చేత ఖాళీ ప్రామిసరీ నోట్లమీద సంతకాలు తీసుకుని వెళ్లిపోయారు.

మద్యం మత్తులో వీఆర్‌ఏ వీరంగం

కత్తులు, గొడ్డలితో వీధుల వెంట హల్‌చల్

గొడ్డలి, కత్తులతో వీఆర్‌ఏ బ్రహ్మయ్య

మార్టూరు: బాపట్ల జిల్లా మార్టూరు మండలం ద్రోణాదులలో మద్యం మత్తులో ఉన్న ఓ వీఆర్‌ఏ గొడ్డలి, కత్తులతో వీరంగం సృష్టించాడు. ద్రోణాదులకు చెందిన వీఆర్‌ఏ బ్రహ్మయ్యకు అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ సుభానితో గురువారం రాత్రి స్థానిక వైన్ షాపు వద్ద చిన్న ఘర్షణ జరిగింది. అది మనసులో పెట్టుకున్న బ్రహ్మయ్య శుక్రవారం పూటుగా మద్యం తాగి ఒక గొడ్డలి, రెండు కత్తులు తీసుకుని బైకుపై సుభాని అంతు తేలుస్తానంటూ వాళ్ల ఇంటికి వెళ్లి అతని గురించి ఆరా తీశాడు. సుభాని ఇంట్లో లేకపోవడంతో బ్రహ్మయ్య వైన్స్ షాప్ ఎదురుగా ఉన్న బీఆర్ రెస్టారెంట్ వద్ద సుభానితో ఘర్షణ పడ్డాడు. గమనించిన స్థానికులు ఇద్దరికీ సర్ది చెప్పి పంపారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం గమనార్హం. ఈ ఘటనతో భయాందోళనలకు గురైన సుభాని తన కుటుంబ సభ్యులతో కలిసి మార్టూరు పోలీస్‌స్టేషన్‌లో బ్రహ్మయ్యపై ఫిర్యాదు చేశాడు. ఇదిలా ఉండగా ఆరు నెలల క్రితం ఇదే ప్రాంతంలో మద్యం మత్తులో ఈ తరహా ఘటన జరిగిందని స్థానికులు చెబుతున్నారు. విచ్చలవిడిగా పెరిగిపోతున్న బెల్టు షాపులపై పోలీసుల ఉదాసీన వైఖరితో తరచూ ఇలాంటి గొడవలు జరుగుతున్నాయని, వీటిపట్ల అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిరంతర అధ్యయనంతో నైపుణ్యం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ లక్ష్మణరావు

జస్టిస్ లక్ష్మణరావును సన్మానిస్తున్న సిద్ధార్థ యాజమాన్యం

పెనమలూరు: న్యాయశాస్త్రం చదువుతున్న విద్యార్థులు వృత్తిలో రాణించాలంటే నిరంతర అధ్యయనంతో నైపుణ్యం సాధించగలుగుతారని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావు అన్నారు. కృష్ణా జిల్లా కానూరు వెలగపూడి సిద్ధార్థ దుర్గాంబ న్యాయ కళాశాలలో శుక్రవారం మూడు రోజుల పాటు జరగనున్న జస్టిస్ చల్లా మాలకొండయ్య మెమోరియల్ జాతీయ స్థాయి సిద్ధార్థ 4వ నేషనల్ లీగల్ ఫెస్ట్–2025ను ప్రారంభించి, ప్రసంగించారు. న్యాయవాదులు దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్యార్థులకు నైపుణ్యం ప్రదర్శించటానికి మూట్ కోర్టులు మంచి అవకాశమన్నారు. న్యాయ వృత్తి చేపట్టిన తరవాత ఈ అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. రానున్న రోజుల్లో సిద్ధార్థ న్యాయ కళాశాలలో జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మూట్ కోర్టులు నిర్వహించాలని కోరారు.

కార్మిక రాజ్య బీమా సంస్థ
(కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
कर्मचारी राज्य बीमा निगम
(श्रम एवं रोजगार मंत्रालय, भारत सरकार)
Employees' State Insurance Corporation
(Ministry of Labour & Employment, Govt. of India)
ప్రాంతీయ కార్యాలయం/क्षेत्रीय कार्यालय /Regional Office
ఈ ఎస్ ఐ రోడ్డు, గుణదల, విజయవాడ – 520 004
ईएसआइ रोड, गुणदला, विजयवाड़ा–520 004
ESI Road, Gunadala, Vijayawada-520 004
Telephone: 0866-2453498
e-mail : rd-andhrapradesh@esic.gov.in
యజమానులు మరియు ఉద్యోగుల నమోదును ప్రోత్సహించే పథకం (SPREE 2025)
ESIC స్ప్రీ పథకాన్ని పొందేందుకు చివరి అవకాశం
చివరి తేదీ:31st December, 2025
ఆలస్యం లేకుండా నమోదు చేసుకోండి
ఆంధ్రప్రదేశ్ లోని అందరు యజమానులకు తక్షణ గమనిక:
యజమానులు మరియు ఉద్యోగుల నమోదును ప్రోత్సహించడానికి SPREE పథకం-2025 ఇప్పటికే అమలులో ఉందని మరియు త్వరలో ముగియబోతుందని కార్మిక రాజ్య బీమా సంస్థ (ESIC) అన్ని కవర్ చేయబడిన మరియు కవర్ చేయదగిన యజమానులకు అత్యవసరంగా తెలియజేయడమైనది.
తక్షణ నమోదు ఎందుకు ముఖ్యమైనది
• 31.12.2025 తర్వాత ఈ ఉపశమనం అందుబాటులో ఉండదు
• యజమాని ప్రకటించిన తేదీ నుండి రిజిస్ట్రేషన్ చెల్లుతుంది
• మునుపటి కాలాలకు తనిఖీలు ఉండవు
• ఇబ్బంది లేని స్వీయ నమోదు
• ఉద్యోగులకు సమగ్ర సామాజిక భద్రతా ప్రయోజనాలు
ఎవరు నమోదు చేసుకోవచ్చు
• ESI చట్టం కింద ఇంకా నమోదు కాని 10 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉన్న యజమానులు
• ESI చట్టం కింద అర్హత కలిగిన ఉద్యోగులందరినీ నమోదు చేసుకోని యజమానులు
ఎలా నమోదు చేసుకోవాలి
యజమానులు తమ యూనిట్ మరియు ఉద్యోగులను ESIC పోర్టల్ www.esic.gov.in, శ్రమ్ సువిధ పోర్టల్: https://registration.shramsuvidha.gov.in/, MCA పోర్టల్: www.mca.gov.in లలో నమోదు చేసుకోవచ్చు
దయచేసి ఇప్పుడే చర్య తీసుకోండి - గడువు వరకు వేచి ఉండకండి

కిలో గుండుమల్లెలు రూ.1,000!

పలమనేరు: మల్లెపూలకు ఇప్పుడు అన్ సీజన్ కావడంతో గుండుమల్లెలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. చిత్తూరు జిల్లా పలమనేరులో శుక్రవారం కిలో గుండు మల్లెలు రూ.1000 ధర పలికాయి. స్థానికంగా మల్లెలు లేకపోవడంతో ఇక్కడి వ్యాపారులు కర్ణాటక నుంచి గుండు మల్లెలను తెచ్చి అమ్మకాలు చేస్తున్నారు. ఎంతో సువాసన కలిగిన ఈ మల్లెలపై ఆశలు పెట్టుకున్న మహిళలు వంద గ్రాములు వంద చెల్లించి కొనుక్కోవాల్సి వచ్చింది.

ఆదివాసీలు అన్ని రంగాల్లో ఎదగాలి

ఉద్భవ్-2025 ముగింపు సభలో మంత్రులు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు

సాక్షి, అమరావతి: ఆదివాసీలు అన్ని రంగాల్లో ఎదగాలని రాష్ట్ర మంత్రులు పిలుపునిచ్చారు. ఉద్భవ్-2025 జాతీయ కళా ఉత్సవాల ముగింపు కార్యక్రమం గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ వర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాల వీరాంజనేయస్వామి, కందుల దుర్గేష్ మాట్లాడారు. గిరిజన బిడ్డలు చదువుతో పాటు సమగ్ర వ్యక్తిత్వ నిర్మాణానికి బాటలు వేయాలన్నారు. యోగాలో 108 సార్లు సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ సాధించింది ఆదివాసీలేనని గుర్తు చేశారు. అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి పొందేలా కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ మూడు రోజుల ఉత్సవాల్లో 34 ఈవెంట్లు నిర్వహిస్తే 300 మంది ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్(ఈఎంఆర్ఎస్) విద్యార్థులు విజేతలుగా నిలిచినట్టు ఏపీ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్ సభలో ప్రకటించారు.

వైద్య విద్యార్థుల ఆశలను వమ్ము చేసిన కూటమి ప్రభుత్వం

డాక్టర్ అలా వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న డాక్టర్ అలా వెంకటేశ్వర్లు

గుంటూరు మెడికల్: గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఐదు వైద్య కళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ కేటాయించిన 60 పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లను ప్రతిభ ఆధారంగా కాకుండా టీడీపీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ అలా వెంకటేశ్వర్లు విమర్శించారు. శుక్రవారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు చేశారు. సమావేశంలో డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్కో పీజీ సీటును ఏడాదికి రూ.9 లక్షల నుంచి రూ.29 లక్షలకు స్వయానా ప్రభుత్వమే అమ్మకానికి పెట్టడం ప్రతిభ గల పేద వైద్య విద్యార్థుల ఆశలను వమ్ము చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన 107, 108 జీవోలను నాడు వ్యతిరేకించిన చంద్రబాబు నాయుడు, లోకేశ్, పవన్ కళ్యాణ్ నేడు 107, 108 జీవోలను రద్దు చేయలేదని విమర్శించారు. అంతేకాకుండా గతంలోనే ప్రారంభమైన ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేటాయించిన పీజీ సీట్లను అమ్మకానికి పెట్టడం దారుణమని ధ్వజమెత్తారు. వైద్య విద్యార్థులను నయవంచన చేశారని విమర్శించారు. ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేటాయించిన 60 పీజీ సీట్లలో సగం సీట్లు ఆలిండియా కోటాకు పోగా, మిగిలిన 30 సీట్లలో 15 సీట్లను పేమెంట్ సీట్లుగా మార్చడం వలన రాష్ట్ర విద్యార్థులకు కేవలం 15 సీట్లు మాత్రమే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పీపీపీ విధానంలో ప్రైవేట్ యాజమాన్యాలకు ఇప్పటికే ఒక్కొక్క కళాశాలకు 50 ఎకరాలకుపైగా భూములు, నిర్మాణంలో ఉన్న భవనాలు, అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని, రాబోవు రెండేళ్లపాటు వైద్యులు, ఇతర సిబ్బంది జీతభత్యాలను చెల్లించడానికి అంగీకరిస్తూ 847 జీవోను విడుదల చేయడం ద్వారా ప్రజల సంపదను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడమేనని విమర్శించారు. ఒకవైపు పది కళాశాలల నిర్మాణానికి అవసరమైన రూ.5వేల కోట్లు సమకూర్చలేమని పేర్కొంటూ మరోవైపు రెండు సంవత్సరాల పాటు వైద్య సిబ్బందికి జీత భత్యాలను ప్రభుత్వమే చెల్లిస్తామనడం వాళ్ల రెండు నాలుకల ధోరణికి నిదర్శనమన్నారు.

21న విజయవాడలో రాష్ట్ర సదస్సు: ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్‌లు కొరివి వినయ్ కుమార్, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలను, విద్యార్థి యువజన సంఘాలను, సామాజిక, పౌర సంఘాలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. వారితో ఈనెల 21న విజయవాడ రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. సదస్సులో భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందిస్తామని, ప్రజలను జాగృతులను చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి 590 జీవో రద్దు అయ్యేంత వరకు ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి పాల్గొని మాట్లాడారు.

క్లుప్తంగా...

సీఆర్‌డీఏకు ముగ్గురు డిప్యూటీ కలెక్టర్లు

సాక్షి, అమరావతి: రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(సీఆర్‌డీఏ)కు ముగ్గురు డిప్యూటీ కలెక్టర్లను కేటాయిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో కె.లలిత, కె.రాజగోపాలరావు, రాధిక తిరువీదుల ఉన్నారు. సీఆర్‌డీఏ కమిషనర్‌కు రిపోర్టు చేయాలని వారికి సూచించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం వీరికి సీఆర్‌డీఏ కమిషనర్ విధులు కేటాయించనున్నారు.

మార్చి 2 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

సాక్షి, అమరావతి: ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చిలో నిర్వహించనున్నట్టు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం డైరెక్టర్ నరసింహారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 2 నుంచి 13వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటలకు ఇంటర్ పరీక్షలు, 14 నుంచి 18వ తేదీ వరకు ప్రాక్టికల్స్ ఉంటాయని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి 28వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఆయా పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్ నుంచి పొందొచ్చని సూచించారు.

మెగా పీటీఎంకు 74 లక్షల మంది హాజరు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించిన 'మెగా పీటీఎం 3.0' విజయవంతమైందని సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాల–తల్లిదండ్రుల బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి మైలురాయిగా నిలిచిన ఈ సభలు రాష్ట్ర వ్యాప్తంగా 45,074 పాఠశాలలు, 475 జూనియర్ కళాశాలల్లో జరిగాయన్నారు. ఇందులో మంత్రులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు 74 లక్షల మంది పాల్గొన్నారని వివరించారు.

జనవరిలో డిపార్ట్‌మెంటల్ టెస్ట్

సాక్షి, అమరావతి: వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వారికి నవంబర్ సెషన్ డిపార్ట్‌మెంటల్ టెస్ట్ జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఏపీపీఎస్సీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను వీక్షించాలంది.

అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా త్రివిక్రమ రావు

సాక్షి, అమరావతి: ప్రభుత్వం 'మండలి వెంకట కృష్ణారావు' అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా పి.త్రివిక్రమ రావును నియమించింది. పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెండేళ్ల వరకు ఈయన అధ్యక్షుడిగా కొనసాగుతారని ప్రకటించింది. అధికార భాషా వ్యవహారాలు చూసే అదనపు/సంయుక్త/ ఉప కార్యదర్శి హోదాలో ఉన్న అధికారి ఈ సంఘానికి కార్యదర్శిగా వ్యవహరిస్తారని వివరించింది. రాష్ట్ర అధికారిక కార్యక్రమాల్లో తెలుగు భాషను ప్రోత్సహించడానికి సంఘం చర్యలు చేపడుతుందని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జీఆర్టీ జ్యువెల్లర్స్ 'డైమండ్ ఫెస్టివల్'

సాక్షి, హైదరాబాద్: జీఆర్టీ జ్యువెల్లర్స్ 'ది డాజ్లింగ్ డైమండ్ ఫెస్టివల్'ను ఘనంగా ఆవిష్కరించింది. కస్టమర్లకు డైమండ్, అన్‌కట్ డైమండ్ విలువపై 25 శాతం వరకు ఆకర్షణీయమైన తగ్గింపును, ప్లాటినం ఆభరణాల మేకింగ్ చార్జీలపై 30 శాతం తగ్గింపును పొందవచ్చని తెలిపింది. అలాగే జీఆర్టీ జ్యువెల్లర్స్ ప్రతి డైమండ్ ఆభరణానికి జీఆర్టీ డైమండ్ ఇన్సూరెన్స్ మద్దతు ఇవ్వనున్నట్టు వెల్లడించింది. ప్రతి ఆభరణంలో నాణ్యమైన వజ్రాలు, కచ్చితమైన బరువు ఆధారిత ధర, జీవితకాల నిర్వహణ, స్పష్టమైన ధర, క్యారెట్ హామీ, హెచ్‌యూఐడీ మార్క్, హామీతో కూడిన తిరిగి కొనుగోలు సౌకర్యం ఉంటాయని తెలిపింది.

అబద్ధపు అభివృద్ధిలా.. అబద్ధపు ప్రమోషన్

వైఎస్సార్‌సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి

సాక్షి, అమరావతి: డీఎల్‌డీఓని డీడీవోగా పేరు మార్చడమే కూటమి నేతలు గొప్పగా చెప్పుకుంటున్నారని, 25 ఏళ్లుగా పదోన్నతులకు నోచుకోని ఎంపీడీవోలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో డీఎల్‌డీవోగా పదోన్నతి కల్పించడమే నిజమైన గొప్ప అని వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. డీఎల్‌డీవోను డీడీవోగా పేరు మార్చి ప్రజలను మభ్యపెట్టేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. పేరు మార్చి ప్రమోషన్ అన్నట్టు ఉద్యోగులను మోసం చేయడం సరికాదని, పేరు మార్చినంత మాత్రాన వారికి వేతనం పెరగదని, బాధ్యతలు మారవని, కేడర్ మారదని స్పష్టం చేశారు.

స్టార్ట్.. యాక్షన్.. కట్!

- సినిమా షూటింగ్‌ను తలపించిన మెగా పీటీఎం
- పక్కా స్కిట్‌తో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ షో
- ముందుగా ఎంపిక చేసిన వారికే మాట్లాడే అవకాశం

భామిని ఆదర్శ పాఠశాలలో పిల్లలతో కలిసి కూర్చున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్

సాక్షి, పార్వతీపురం మన్యం: పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేశ్‌లు పాల్గొన్న మెగా పేరెంట్–టీచర్ సమావేశం అచ్చం సినిమా షూటింగ్‌ను తలపించింది. దర్శకుడు మైక్ పట్టుకుని క్లైట్ ప్లీజ్.. స్టాండ్ బై.. యాక్షన్.. కట్.. అన్నట్లు ఆద్యంతం పక్కా స్కిట్‌గా నడిచింది. ముఖ్యమంత్రి ఈ పాఠశాలకు వస్తున్నారని తెలియడంతో ప్రత్యేకంగా సెట్ వేశారు. పిల్లలతో ముందుగా అనుకున్న ప్రకారం కొన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఓ వర్గం మీడియాను మాత్రమే లోపలికి అనుమతించారు. ఏం మాట్లాడాలి.. ఎలా వ్యవహరించాలి.. అన్న దానిపై కొందరిని ముందుగానే ఎంపిక చేసి, రిహార్సల్ చేయించి మాట్లాడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయన్నారు. భామిని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల నాలెడ్జ్ అద్భుతంగా ఉందని.. త్వరలో వాళ్ల నుంచి తాను నేర్చుకునే రోజు వస్తుందని చెప్పారు. ప్రస్తుత విద్యా విధానం బాగుందన్నారు. గతంలో చాలా యాప్‌లు ఉండేవని.. ఇప్పుడు అలాంటి ఇబ్బందులన్నింటినీ తొలగించామని తెలిపారు. స్టూడెంట్స్ ఇన్నో వేటర్స్ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ నిర్వహించాలని భావిస్తున్నామన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు చేస్తున్న 'ముస్తాబు' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ పాటించాలని చెప్పారు. తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాల్వ ఏర్పాటు చేస్తామని, వంశధార–పోలవరంను అనుసంధానించి ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి లేకుండా చూస్తామన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ లీప్ యాప్ గురించి ఎవరికీ తెలియదని చెప్పారు. కాగా, స్కూల్ కమిటీ చైర్మన్ రవి కుమార్ వైఎస్సార్‌సీపీకి చెందిన వారని వేదికపై స్థానం కల్పించలేదు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.65 లక్షలతో నాడు–నేడు కింద సమకూర్చిన వసతుల ఆనవాళ్లు కనిపించకుండా అలంకరణ చేయడం చూసి విద్యార్థులు, తల్లిదండ్రులు విస్తుపోయారు.

విద్యా రంగాన్ని దిగజార్చి.. మళ్లీ పీటీఎంలా?

సాక్షి, అమరావతి: సాధారణంగా సినిమా షూటింగ్‌లు, ప్రీ రిలీజ్ ఈవెంట్లు, ఆడియో ఫంక్షన్లకు సెట్టింగ్‌లు వేయడం చూస్తాం.. కానీ పిల్లలు చదువుకునే పాఠశాలలోనే ఏకంగా సెట్టింగ్ వేసి చంద్రబాబు సరికొత్త చరిత్ర సృష్టించారు. అక్కడ పీటీఎం నిర్వహించిన ఏకైక ముఖ్యమంత్రిగా గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత 19 నెలలుగా సర్వం భ్రష్టు పట్టించి విద్యా సంస్కరణలను చంద్రబాబు నీరుగార్చారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి ఈవెంట్లు నిర్వహిస్తుండటం పట్ల తల్లిదండ్రులు, విద్యావేత్తలు విస్తుపోతున్నారు. అసలు చంద్రబాబుకు విద్యా వ్యవస్థ పట్ల చిత్తశుద్ధి ఎక్కడుంది? ఆయన రాగానే స్కూళ్లలో నాడు – నేడు నిలిపివేశారు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో, నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు ఒక్క ఆలోచన కూడా చేయలేదు. ఆయన ఒక్కటీ చేయకపోగా.. మాజీ సీఎం వైఎస్ జగన్ పాఠశాలల్లో నాడు – నేడు ద్వారా సరికొత్త చరిత్రకు శ్రీకారం చుడితే దాన్ని కొనసాగించకుండా నిలిపివేశారు. విద్యా సంస్కరణలన్నింటినీ ఆపివేశారు. గోరుముద్దను ఘోరంగా మార్చేశారు. టోఫెల్ లేదు.. ఇంగ్లిష్ మీడియం రద్దు.. ట్యాబ్‌లు కనుమరుగు.. 3వ తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్‌కు మంగళం.. సీబీఎస్ఈ రద్దు.. హైస్కూల్ ప్లస్‌లు రద్దు.. ఆయాలకూ జీతాలు ఇవ్వడం లేదు.. కనీసం పిల్లలకు తాగునీటిని కూడా సమకూర్చడం లేదు.. ఫిల్టర్లు కూడా మార్చలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.. రాష్ట్రంలో 29 మంది పిల్లలు చనిపోయిన దుస్థితికి విద్యా రంగాన్ని దిగజార్చి.. మళ్లీ పీటీఎంల పేరుతో ఈవెంట్ల నిర్వహణ ఏమిటని తల్లిదండ్రులు, విద్యావేత్తలు చంద్రబాబు సర్కారుపై మండిపడుతున్నారు. తొలి ఏడాది పూర్తిగా తల్లికి వందనం ఎగ్గొట్టడమే కాకుండా రెండో ఏడాది అరకొరగా ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తే, చంద్రబాబు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్ని చోట్లా పీటీఎం సమావేశాల్లో చర్చించుకున్నారు.

విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెరిగేలా బోధించాలి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

చిలకలూరిపేట/యడ్లపాడు: విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెరిగేలా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పరిశీలించారు. స్కూల్ లైబ్రరీని పరిశీలించి విద్యార్థులకు అందుబాటులో ఉంచిన పుస్తకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలు, హ్యాండీక్రాఫ్ట్స్, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ అవసరమని, చదువు విషయంలో గురువులు ఒక దెబ్బ వేస్తే దాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. శారదా హైస్కూల్ గ్రంథాలయంలో తగినన్ని పుస్తకాలు లేనందున తాను వాటిని అందజేస్తానని, అలాగే పాఠశాలకు 25 కంప్యూటర్లు ఇస్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు. కాగా, యడ్లపాడు మండలం ఉన్నవకు చెందిన పత్తి రైతులు పెద్ద సంఖ్యలో బోయపాలెం వద్ద 16వ నంబర్ జాతీయ రహదారి పైకి చేరుకుని తమ ఆవేదనను వివరించడానికి వెళ్లగా వారికి నిరాశే ఎదురైంది. కారులోంచే పవన్ కళ్యాణ్ అభివాదం చేసి ఆగకుండా వెళ్లిపోయారు.

వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్‌లో కేంద్రం వెసులుబాటు

రిజిస్ట్రేషన్ పూర్తి కాని వారికి 3 నెలలు జరిమానా నుండి మినహాయింపు



సాక్షి, అమరావతి: ఉమీద్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కేంద్రం భారీ ఊరటనిచ్చింది. రిజిస్ట్రేషన్ చేయని వారిపై వచ్చే మూడు నెలలు ఎటువంటి జరిమానాలు, కఠిన చర్యలు ఉండబోవని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు హామీ ఇచ్చారు. గడువు సడలింపు తర్వాత కూడా ప్రక్రియ పూర్తి చేయలేని పరిస్థితిలో ముతవల్లీలు వక్ఫ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాలని మంత్రి సూచించారు. రిజిస్ట్రేషన్‌కు డిసెంబర్ 5తో ముగుస్తున్న 6 నెలల గడువు పొడిగింపునకు ఆదేశాలు ఇవ్వలేమని సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసిన విషయాన్ని మంత్రి ప్రస్తావిస్తూ, అయితే నమోదులో ఏదైనా సమస్యలు ఉంటే వక్ఫ్ ట్రిబ్యునల్‌కు మరొక ఆరు నెలల వరకు గడువు ఇవ్వడానికి అధికారం ఉందని చెప్పారు. ఇప్పటివరకు ఉమీద్ పోర్టల్‌లో ఒక లక్ష 51 వేలకు పైగా వక్ఫ్ ఆస్తులు నమోదయ్యాయని మంత్రి వెల్లడించారు. దేశంలో దాదాపు 9 లక్షల ఎకరాలకుపైగా వక్ఫ్ ఆస్తులు ఉన్న సంగతి గమనార్హం. అయితే సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాని పరిస్థితి నెలకొంది.

రాష్ట్రంలో పరిస్థితి ఇదీ...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 4,748 వక్ఫ్ ఆస్తులు (రిజిస్టర్డ్ ప్రోపర్టీలు), పదివేలకు పైగా అన్ రిజిస్టర్డ్ ఆస్తులు ఉన్నాయి. ఇప్పటికే వక్ఫ్ సంస్థల ముతవల్లీలు, నిర్వాహకుల (మేకర్) స్థాయిలో దాదాపుగా అన్ని రిజిస్టర్ ఆస్తులు అప్‌లోడ్ చేసినట్టు చెబుతున్నారు. వాటికి చెకర్ (వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్) పరిశీలన తర్వాత అప్రూవర్ (వక్ఫ్‌బోర్డు సీఈఓ) ఆమోదం తెలపాల్సి ఉంది. సర్వర్ డౌన్ సమస్యతో ఈ ప్రక్రియ పెండింగ్‌లో పడిపోయింది. ఇప్పుడు కేంద్రం ఇచ్చిన మూడు నెలల గడువులో ఈ ప్రక్రియ అంతా 'ఎటువంటి జరిమానాలు లేకుండా' పూర్తయ్యే వెసులుబాటు ఉంటుందని వక్ఫ్ అధికారులు చెబుతున్నారు. అటు తర్వాత మిగిలిన పదివేలకుపైగా అన్ రిజిస్టర్డ్ వక్ఫ్ ఆస్తులు క్రమంగా ఆన్‌లైన్ చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

టీడీపీ సభల్లా పేరెంట్-టీచర్స్ సమావేశాలు

- రాష్ట్ర వ్యాప్తంగా దారి తప్పిన వైనం
- నేతల కోసం ప్రధానోపాధ్యాయుల పడిగాపులు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై పొగడ్తలకే సమయం సరి
- విద్యా సంబంధ అంశాలపై చర్చకు దక్కని చోటు
- చాలా చోట్ల మధ్యాహ్న భోజనంపై ఫిర్యాదులు

కడపలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో పీటీఎంకి హాజరైన టీడీపీ కార్యకర్తలు

సాక్షి, అమరావతి/ సాక్షి నెట్‌వర్క్: పాఠశాలలు, విద్యార్థులు, విద్యా సమస్యల పరిష్కారం కోసం జరగాల్సిన మెగా పేరెంట్–టీచర్స్ సమావేశాలు టీడీపీ సభల్లా మారాయి. రాజకీయ ప్రసంగాలకు, ముఖ్యమంత్రి, ఆయన తనయుడు మంత్రి లోకేశ్‌పై పొగడ్తలకు పరిమితమయ్యాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు తొలి ప్రాధాన్యంతో పాటు మాట్లాడే అవకాశమివ్వాల్సిన చోట రాజకీయ నాయకులే అంతా ముందుండి నడిపించారు. మెగా పీటీఎం పేరుతో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని భామిని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో చేపట్టిన మనబడి నాడు–నేడు పనుల్లో భాగంగా అందించిన డబుల్ డెస్క్ బెంచీలకు 'లీప్' స్టిక్కర్లు అతికించారు. వాటిపైనే కూర్చుని సీఎం విద్యార్థులతో మాట్లాడారు. అన్ని చోట్లా కేవలం రాజకీయ ప్రసంగాలు, లోకేశ్‌ను మార్కెట్ చేయడమే ప్రధానంగా సమావేశాలే సాగాయి. గుంటూరు పట్టణంలో జరిగిన పీటీఎంలో వేదిక పైనా, కిందా టీడీపీ నాయకులే ఆక్రమించారు. విద్యార్థుల తల్లిదండ్రులు నిలబడాల్సి వచ్చింది. గుంటూరు ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల పీటీఎంలో పిల్లలు అల్లరి చేస్తున్నారని బూటుకాళ్లతో తన్నిన గణితశాస్త్ర ఉపాధ్యాయుడు ఎంపీ సుబ్బారావును డీఈవో సస్పెండ్ చేశారు. కడపలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో తల్లిదండ్రుల కోసం వేసిన కుర్చీల్లో టీడీపీ నేతలు కూర్చున్నారు.

పాఠశాలకు తాళం వేసిన తల్లిదండ్రులు

వైఎస్సార్ కడప జిల్లా కాశినాయనమండలంలోని నాయునిపల్లి ఎంపీపీ పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగమునెమ్మ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం తాళాలు వేసి నిరసన తెలిపారు. ఒకే ఉపాధ్యాయిని ఉండటంతో విద్య బోధన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో చాలా చోట్ల తల్లిదండ్రులు రాకపోవడంతో టీడీపీ నేతలు బలవంతంగా పిలిపించారు. తిరుపతి జిల్లాలోని ప్రధాన పట్టణాల్లోని ప్రభుత్వ పాఠశాలలు టీడీపీ కార్యాలయాలుగా మారిపోయాయి. తల్లిదండ్రుల కంటే టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలే పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చాలా చోట్ల 30 శాతం మంది తల్లిదండ్రులు కూడా పాల్గొనలేదు. పల్నాడు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోనూ ఇదే రీతిలో సమావేశాలు కొనసాగాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం లగిసపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో టీడీపీ రాక ఆలస్యం కావడంతో హిందుపురం టీడీపీ ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ నటించిన అఖండ సినిమాను ప్రదర్శించారు.

భోజనం బాగోలేదంటూ ఆగ్రహం

కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి ప్రభుత్వ పాఠశాలలో, అనకాపల్లి జిల్లా మునగపాక మండలం వాడ్రాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం బాగోలేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం బాగుండటం లేదని, దీంతో పిల్లలు ఇళ్లకు వచ్చేస్తున్నారని చెప్పారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయతీ గింజర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా మార్చక పోవడాన్ని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు మెగా పేరెంట్–టీచర్స్ సమావేశాన్ని బహిష్కరించారు. పాఠశాల గేటు మూసివేసి బయటే ఉండిపోయారు.

'తల్లికి వందనం' ఎక్కడయ్యా?

నా నలుగురు ఆడ పిల్లల్లో ఒక్కరికీ రాలేదు

పీటీఎంలో ఎమ్మెల్యే పంతం నానాజీకి ఓ తల్లి కష్టాలు ఏకరువు

కరప: నీకు రూ.15 వేలు.. నీకు రూ.15 వేలు.. నీకు రూ.15 వేలు.. అంటూ పిల్లలు ఎంత మంది ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేసి ఒక్కొక్కరికి రూ.15 వేల వంతున ఇస్తామన్న చంద్రబాబు ఎన్నికల హామీ నెరవేరలేదంటూ ఓ తల్లి మెగా పేరెంట్–టీచర్స్ మీటింగ్ (పీటీఎం)లో ఏకరువు పెట్టింది. కాకినాడ జిల్లా కరపలోని నక్కా సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పీటీఎం సమావేశానికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరప నక్కావారి ఎస్సీ వీధికి చెందిన కుడిపూడి శాంతి మాట్లాడుతూ.. తనకు ఒకే కాన్పులో నలుగురు ఆడపిల్లలు పుట్టారని, వారు ప్రస్తుతం కరప హైస్కూలులో 8వ తరగతి చదువుతున్నారని, తల్లికి వందనం పథకంలో వారికి రూ.60 వేలు రావాల్సి ఉండగా, ఒక్కరికి కూడా రాలేదన్నారు. ఎవరిని అడిగినా సమాధానం చెప్పడం లేదని వాపోయారు. దీనిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నానాజీ చెప్పుకొచ్చారు.

పోలవరం ప్రాజెక్టును నాశనం చేసిన చంద్రబాబు

వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు

సాక్షి, అమరావతి: కమీషన్ల కోసం కక్కుర్తి పడి సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టు వ్యయం, ఎత్తు తగ్గిస్తున్నా కూటమి ప్రభుత్వం నోరు మెదపకపోవడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీనిపై పార్లమెంటులో ప్రకటన చేసినా తేలుకుట్టిన దొంగల్లా మౌనంగా ఉన్న చంద్రబాబు, కేంద్రమంత్రులు గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారా? అని నిలదీశారు. చంద్రబాబు పాలనలో అమరావతిది అంతులేని కథ అయితే.. పోలవరంది ముగింపు లేని కథ అని తేల్చి చెప్పారు. పోలవరాన్ని ఏటీఎంలాగా వాడుకున్న చంద్రబాబు.. కాఫర్ డ్యాం కట్టకుండానే డయాఫ్రమ్ వాల్ కడితే.. వైఎస్ జగన్ హయాంలో స్పిల్ వే, కాపర్ డ్యామ్ పూర్తిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు పనులు 2013 –14 ధరలకే చేస్తామని చంద్రబాబు ఒప్పుకుంటే మా ప్రభుత్వం వచ్చాక వైఎస్ జగన్ 2017–18 ధరల ప్రకారం సవరించిన అంచనా వ్యయం రూ.55,656.87 కోట్లుగా కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) 2019లో ఆమోదింపజేశామని వివరించారు. తాజాగా అంచనా వ్యయాన్ని, ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తున్నా నోరు మెదపకుండా కూటమి నేతలు.. పోలవరాన్ని నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. తాజాగా 41.5 మీటర్లకు మాత్రమే పోలవరాన్ని కేంద్రం పరిమితం చేసిందని, అలా అయితే పోలవరం బ్యారేజీకే పరిమితం కానున్నది. ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని కూడా రూ.30వేల కోట్లకే పరిమితం అయినా కూటమి ప్రభుత్వం నోరు మెదపటం లేదని అంబటి విమర్శించారు. చంద్రబాబు ప్రాజెక్టును నట్టేట ముంచారని కూటమి ప్రభుత్వంపై అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

ఇప్పటికీ చంద్రబాబుకి ఏటీఎంగానే పోలవరం

పోలవరం కలను సాకారం చేసిన మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి. అమరావతి, పోలవరం రెండు సమస్యలకూ ప్రధాన కారణం చంద్రబాబు అసమర్థత, అనాలోచిత నిర్ణయాలే. విభజన చట్టం ప్రకారం కేంద్రం నిర్మించి ఇవ్వాల్సిన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు కమీషన్ల కోసం ఆశపడి తన చేతుల్లోకి తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేశారు. 2014–19 మధ్య పోలవరాన్ని ఏటీఎంలా వాడుకున్న చంద్రబాబు ఇప్పుడూ అదే పనిచేస్తున్నారు.

అంచనా వ్యయం రూ.55,656.87 కోట్లకు పెంచి ఆమోదింపజేశాం...

''పోలవరం ప్రాజెక్టు పనులు 2013–14 ధరలకే చేస్తామని చంద్రబాబు ఒప్పుకుంటే మా ప్రభుత్వం వచ్చాక 2017–18 ధరల ప్రకారం సవరించిన అంచనా వ్యయం రూ.55,656.87 కోట్లుగా కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) 2019లో ఆమోదింపజేశాం. 2013–14 ధరల ప్రకారం పోలవరం అంచనా వ్యయం రూ.20,396 కోట్లయితే 2017–18 ధరల ప్రకారం నిర్వాసితుల పునరావాసం, భూసేకరణకే రూ.33 వేల కోట్లు అవసరం. ఈ నేపథ్యంలో పాత ధరలతో ప్రాజెక్టును పూర్తి చేయడం అసాధ్యమని, తాజా ధరల మేరకు నిధులిచ్చి పోలవరం పూర్తి చేసేందుకు సహకరించాలని ప్రధాని మోదీని నాడు వైఎస్ జగన్ పలు దఫాలు కోరారు. దీనిపై ఎట్టకేలకు సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ ఆ మేరకు నిధులు విడుదల చేయాలని కేంద్ర జల్ శక్తి శాఖను ఆదేశించారు. తొలిదశ పూర్తికి రూ.12,157.53 కోట్లు విడుదల చేయాలని సూచిస్తూ 2024 మార్చి 6న కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ కేంద్ర కేబినెట్‌కు ప్రతిపాదనలు పంపారు. అయితే అప్పటికే బీజేపీతో టీడీపీకి పొత్తు కుదరడంతో చంద్రబాబు తెరచాటున బీజేపీ పెద్దలతో మంత్రాంగం నడిపారు. దీంతో ఆ ఫైలును కేంద్ర కేబినెట్ పక్కన పెట్టింది. లేదంటే మార్చి ఆఖరులోనే రూ.12,157.53 కోట్లు పోలవరానికి విడుదలయ్యేవి.'' అని అంబటి పేర్కొన్నారు.

41.15 మీటర్లకు పరిమితం చేస్తే బ్యారేజే..

''పోలవరంలో 41.15 మీ. ఎత్తుకే నీటినిల్వను పరిమితం చేస్తే 115.4 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేయవచ్చు. దీనివల్ల కుడి, ఎడమ కాలువల కింద 7.20 లక్షల ఎకరాలకు నీళ్లందించడం సాధ్యం కాదు. గోదావరి వరదల సమయంలో మాత్రమే 1.98 లక్షల ఎకరాలకే నీటిని అందించే అవకాశం ఉంటుంది. అదే 45.72 మీటర్ల ఎత్తులో అయితే 194.6 టీఎంసీలను నిల్వచేస్తే పోలవరం ఆయకట్టు 7.20 లక్షల ఎకరాలతోపాటు కృష్ణా డెల్టాలో 13.8 లక్షలు, గోదావరి డెల్టాలో 10.13 లక్షల ఎకరాలను స్థిరీకరించడంతోపాటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి 63.8 టీఎంసీలను సరఫరా చేయవచ్చు. లోక్‌సభలో పోలవరం సవరించిన అంచనా వ్యయం రూ.30,436 కోట్లేనని కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ రాతపూర్వకంగా తేల్చిచెప్పినా టీడీపీ ఎంపీలు ఒక్క మాటా మాట్లాడలేదు.'' అని అంబటి విమర్శించారు.

చంద్రబాబుదంతా.. 'సెట్టింగే'!

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పేరుతో సీఎం షో

- నాడు–నేడులో సమూలంగా మార్చిన స్కూల్లోనే కార్యక్రమం
- మాజీ మంత్రి వైఎస్సార్‌సీపీ నేత సీదిరి అప్పలరాజు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ''మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) పేరుతో షో చేస్తున్న సీఎం చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లా భామిని పాఠశాలలో పిల్లలతో మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ సీఎంగా ఉండగా నాడు–నేడులో రూపురేఖలు సమూలంగా మార్చిన స్కూల్లోనే చంద్రబాబు ఈ కార్యక్రమం నిర్వహించారు. అచ్చం సినిమా షూటింగ్‌లా, స్కూల్‌లో క్లాస్‌రూం సెట్ వేశారు. అక్కడి బెంచీలు, ఫర్నీచర్, డిజిటల్ బోర్డు సహా అన్నీ నాడు–నేడులో ఇచ్చినవే'' అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. వైఎస్ జగన్ బాగు చేసిన స్కూల్‌లో కూర్చుని... పిల్లల ముందు గత ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు, పిచ్చి విమర్శలు చేశారని, ఇంతకంటే హేయం మరొకటి ఉండదని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ''పీపీపీ పేరుతో ప్రైవేటుపరం చేస్తున్న మెడికల్ కాలేజీల్లో సిబ్బందికి రెండేళ్ల పాటు బాబు సర్కారే జీతాలు చెల్లించనుంది. గవర్నమెంట్ భూమి, గవర్నమెంట్ బిల్డింగ్‌లు, గవర్నమెంట్ స్టాఫ్, గవర్నమెంట్ జీతాలు... ఓనరేమో ప్రైవేట్ వాళ్లు. లాభాలు ప్రైవేట్‌వాళ్లకు, భారమేమో ప్రభుత్వానికా?'' అని సీదిరి నిలదీశారు. పీపీపీలో కట్టే మెడికల్ కాలేజీల సిబ్బందికి ప్రభుత్వం జీతాలు చెల్లిస్తే స్కామ్ ఎలా అవుతుందని మంత్రి సత్యకుమార్ చెప్పడం విడ్డూరమని ఆక్షేపించారు.

అసలు ఎవరిది విధ్వంసం?

''నాడు–నేడులో ప్రభుత్వ స్కూళ్లలో సమూల మార్పులు చేయడం విధ్వంసమా? వైద్య విద్యను మరింత చేరువ చేసేలా ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టి, 7 కాలేజీల నిర్మాణం పూర్తి చేసి, 5 కాలేజీల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చేయడం, 10 కాలేజీల నిర్మాణం కొనసాగించడం విధ్వంసమా? లేక నిర్మాణంలో ఉన్న కాలేజీలను పూర్తి చేయకుండా, ఇప్పటికే నడుస్తున్నవాటిని పీపీపీ పేరుతో ప్రైవేటుపరం చేయడం విధ్వంసమా? ఏది విధ్వంసం?'' అని సీదిరి నిలదీశారు. ''రెండేళ్లు కోవిడ్ మహమ్మారి ఉన్నా, ఏ సంక్షేమ పథకాన్ని, అభివృద్ధి కార్యక్రమాన్ని ఆపకుండా డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.4 లక్షల కోట్లకు పైగా మొత్తంతో ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పు కేవలం రూ.3.30 లక్షల కోట్లు మాత్రమే. గత ప్రభుత్వం అమలు చేసిన అన్ని పథకాలకు మంగళం పాడి, ఏ అభివృద్ధి కార్యక్రమం చేయకుండా 18 నెలల్లో బాబు సర్కారు చేసిన అప్పు ఏకంగా రూ.2.66 లక్షల కోట్లు. ఎవరిది విధ్వంసం బాబూ?'' అని ప్రశ్నించారు. కొత్త మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్లను ఎన్ఆర్ఐ కోటా పేరుతో ఒక్కొటి రూ.29 లక్షలకు అమ్మకానికి పెట్టేందుకు జీవో ఇవ్వడం విధ్వంసం కాదా? అని అన్నారు. విద్యా రంగంలో వైఎస్ జగన్ విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, విద్యాకానుక, ఇంగ్లిష్ మీడియం, టోఫెల్ శిక్షణ, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు, నాడు–నేడు మనబడిలో 12 రకాల మార్పులు, విదేశీ విద్యా దీవెన, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఇలా అనేక పథకాలు అందించారని సీదిరి గుర్తు చేశారు. ఇప్పుడు వీటిలో ఏ ఒక్కటీ బాబు సర్కారు అమలు చేయడం లేదన్నారు.

● కేరెంటింగ్

హగ్స్ & క్వశ్చన్స్

పిల్లలను జాగ్రత్తగా సంరక్షించుకోవడం, వారికి మంచి బుద్ధులు అలవడేలా చూసుకోవడం తల్లిదండ్రులందరి బాధ్యత. అయితే ప్రతి ప్రతిరోజు రాత్రి పిల్లల్ని, తల్లిదండ్రులు దగ్గర కూర్చోబెట్టుకొని కొన్ని ప్రశ్నలు అడగడం వల్ల వారి ఆలోచనా విధానం, వ్యక్తిత్వ వికాసంపై మంచి ప్రభావం పడుతుందని మానసిక నిపుణులు అంటున్నారు. ఇంతకీ తల్లిదండ్రులు పిల్లల్ని అడగాల్సిన ఆ ప్రశ్నలేంటో చూద్దామా..

తల్లిదండ్రులకు పిల్లలంటే అపారమైన ప్రేమ ఉంటుంది. ఎప్పుడూ వారిని ముద్దు చేస్తూనే ఉంటారు. అయితే పేరెంట్స్ ప్రేమగా పిల్లలకు రోజూ ఒక ముద్దు పెట్టడం, హగ్ ఇవ్వడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం.

తల్లిదండ్రులందరికీ పిల్లలంటే ప్రేమే. అయితే కొందరు తల్లిదండ్రులు ఆ ప్రేమను సరిగా వ్యక్తం చేయ (లే)రు. అది చాలా తప్పు. పిల్లలకు తమ ప్రేమను వ్యక్తపరచడం కూడా అవసరం. రోజూ పిల్లలకు ఒక హగ్ ఇవ్వడం, ముద్దు పెట్టడం చిన్న విషయంలా కనిపించినా, పిల్లల మనసులో అది అపారమైన భద్రత, సాంత్వన, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది.

హగ్ ఇవ్వడం వల్ల ఏమవుతుంది?

రోజూ హగ్ ఇవ్వడం వల్ల పిల్లల మెదడులో ''ఆక్సిటోసిన్'' అనే హ్యాపీ హార్మోన్ విడుదల అవుతుంది. ఇది పిల్లలలో ఒత్తిడిని తగ్గిస్తుంది. భయాన్ని తొలగిస్తుంది. కోపాన్ని నియంత్రిస్తుంది. మనుషుల మధ్య ప్రేమను, అనుబంధాన్ని పెంచడంలో ఈ హార్మోన్ ముఖ్యపాత్ర పోషిస్తుంది. అందుకే హగ్ చేసుకున్న తర్వాత పిల్లలు వెంటనే స్మైల్ ఇస్తారు. ప్రశాంతంగా మారతారు.

ముద్దు పెట్టడం వల్ల..?

పిల్లలకు ముద్దు పెట్టినప్పుడు వారి హార్ట్ బీట్ మారుతుంది. శ్వాస నెమ్మదిస్తుంది, మనసులో ప్రేమ పూరిత వాతావరణం ఏర్పడుతుంది. ముఖ్యంగా స్కూలుకు వెళ్లే పిల్లలు ఉదయం ఇంటి నుంచి బయలుదేరే సమయంలో ఒక ముద్దు పెట్టి.. హగ్ ఇవ్వడం వల్ల రోజంతా వారి మనసు ప్రశాంతంగా ఉంటుంది. పేరెంట్స్ చూపించే ప్రేమ వారికి గుర్తుకు వస్తుంది. దానివల్ల ఒంటరితనం దూరమవుతుంది.

శక్తినిచ్చే హగ్

పిల్లలు తప్పులు చేసినప్పటికీ.. వారు బాధపడుతున్నప్పుడు, ఏడుస్తున్నప్పుడు దగ్గరకు తీసుకుని హగ్ ఇవ్వడం వల్ల వారికి ఎనలేని శక్తి లభిస్తుంది. ''నేను నీతోనే ఉన్నాను, భయపడాల్సిన అవసరం లేదు'' అనే భావన వారిలో కలుగుతుంది. దానివల్ల పిల్లలు తప్పును ఒప్పుకోవడానికి, నేర్చుకోవడానికి, మళ్లీ ప్రయత్నించడానికి సిద్ధంగా ఉంటారు.

బంధం బలపడుతుంది

రోజూ ఇలా పేరెంట్స్ ప్రేమని పొందిన పిల్లలు భవిష్యత్తులో మంచి వ్యక్తులవుతారు. క్రమశిక్షణతో ఉంటారు. ఇతరులను అర్థం చేసుకునే గుణాన్ని కలిగి ఉంటారని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు రోజూ పిల్లలను ఇలా ప్రేమతో దగ్గర చేసుకోవడం తల్లిదండ్రులకూ మంచిదే. మనసులో ఉన్న ఒత్తిడి తగ్గిపోతుంది. రోజంతా పని చేసిన అలసట సడలిపోయి మనసు తేలికవుతుంది. తల్లిదండ్రులకూ, పిల్లలకూ మధ్య బంధాన్ని మరింత బలపరుస్తుంది.

తల్లిదండ్రులు వేసే ఈ ప్రశ్నలు పిల్లల భవిష్యత్తును నిర్దేశించేంత శక్తిని కలిగి ఉంటాయని, ఇవి పిల్లల్లో ఆత్మపరిశీలన, ఆసక్తి, బాధ్యతాభావం, ధైర్యం, సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యం వంటి ముఖ్యమైన విలువలను పెంచుతాయంటున్నారు నిపుణులు.

ఈ రోజు కొత్తగా ఏం నేర్చుకున్నావు?

పిల్లలను ప్రతి రోజూ పడుకునే ముందు 'ఈ రోజు కొత్తగా ఏం నేర్చుకున్నావు?'' అని అడగాలి. దానివల్ల వారిపై సానుకూల ప్రభావం పడుతుంది. అంతేకాదు, పిల్లల్లో ఆసక్తిని పెంచి, పరిశీలన శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధి చేస్తుంది. ఈ ఒక్క ప్రశ్నతో వారు రోజు మొత్తం నేర్చుకున్న విషయాలను గుర్తుచేసుకుంటారు. ఫలితంగా వారి జ్ఞాపకశక్తి బలపడుతుంది. తాము నేర్చుకున్న విషయాన్ని అంచనా వేసే అలవాటు ఏర్పడుతుంది. అంతేకాదు, తల్లిదండ్రులు తాము నేర్చుకున్న విషయాల పట్ల ఆసక్తి చూపుతున్నారని పిల్లలు భావిస్తారు. దానివల్ల పిల్లలు, పేరెంట్స్ మధ్య ప్రేమ, అనుబంధం పెరుగుతుంది. అంతేకాదు రోజూ ఏదో ఒక్క విషయం కొత్తగా నేర్చుకోవాలి అనే ప్రేరణ పిల్లల్లో కలుగుతుంది. ఇలా నిరంతరం అడగటం వల్ల పిల్లల్లో సజనాత్మకత, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం క్రమంగా పెరుగుతాయి.

ఈ రోజు నీకు ఏదైనా కష్టంగా అనిపించిందా?

పిల్లలను ప్రతిరోజు ''ఈ రోజు నీకు ఏ విషయం కష్టంగా అనిపించింది?'' అని అడుగుతుండాలి. ఎందుకంటే తల్లిదండ్రులు తమ కష్టాలను వినడానికి సిద్ధంగా ఉన్నారని పిల్లలు తెలుసుకోవడం వల్ల వారిలో భద్రతాభావం, నమ్మకం పెరుగుతుంది. అనుబంధం బలపడుతుంది. దాని ద్వారా వారిలో ఆత్మపరిశీలన, నిజాయతీ, భావాలను వ్యక్తపరిచే ధైర్యం పెరుగుతుంది. అంతేకాదు, పిల్లలు తమకు కష్టమైన విషయాలను ఎప్పటికప్పుడు తమ తల్లిదండ్రులకు చెప్పుకోవడం వల్ల వారి మానసిక భారం తగ్గి భావోద్వేగాలలో స్థిరత్వం పెరుగుతుంది. అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఈ ప్రశ్న ద్వారా పిల్లలకు కష్టాలు సహజమని.. వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని అర్థమవుతుంది.

రేపు ఏం నేర్చుకోవాలనుకుంటున్నావు?

పిల్లలను రోజూ ''రేపు నువ్వు ఏం నేర్చుకోవాలనుకుంటున్నావు? నీకు ఏం తెలుసుకోవాలని ఆసక్తి ఉంది?''అని అడగడం వల్ల వారిలో భవిష్యత్ పట్ల సానుకూల దృష్టి, నేర్చుకోవాలనే ఉత్సాహం పెరుగుతుంది. అంతేకాదు, ఈ ప్రశ్న పిల్లలను ఆలోచించేలా చేసి, వారి రోజును వారే స్వయంగా ప్లాన్ చేసుకునేలా చేస్తుంది. రేపు నేర్చుకోవాలనుకునే విషయాన్ని గుర్తించడం వల్ల వారికి చదువుపై ఆసక్తి పెరుగుతుంది. తల్లిదండ్రులకు కూడా పిల్లల ఆసక్తులను అర్థం చేసుకునే అవకాశం వస్తుంది. దానివల్ల పిల్లల అభిరుచులకు అనుగుణంగా మద్దతు, మార్గదర్శకత్వం అందించవచ్చు.

తల్లిదండ్రులు రోజూ పిల్లలు స్కూలు నుంచి రాగానే వారి కోసం కాస్త సమయం కేటాయించి.. వారిని ప్రేమగా పక్కన కూర్చోబెట్టుకొని ఈ మూడు ప్రశ్నలు అడగడం ద్వారా వారిలో ఆత్మపరిశీలన, ఆసక్తి, ధైర్యం, సమస్య పరిష్కార నైపుణ్యం, స్వతంత్ర ఆలోచన వంటి ముఖ్యమైన లక్షణాలు అభివృద్ధి చెందుతాయి. పేరెంట్స్ చేసే ఈ చిన్న ప్రయత్నం వల్ల వారు చదువులోనే కాక, జీవితంలోనూ విజయవంతం కావడానికి అవకాశం ఉంటుంది.

లైఫ్@360

బెడ్‌షీట్స్ మార్చి ఎంత కాలమైంది?

ప్రతి రోజూ రాత్రంతా చర్మానికి నేరుగా తగులుతూ, చెమట, నూనెలు, మన నుంచి వేరయిన డెడ్‌సెల్స్ అన్నీ బెడ్‌షీట్స్ మీదే కదా పడేది! వీటిని సరిగ్గా పట్టించుకోకపోతే, అవి మొటిమలు, అలర్జీలు, అశాంతికరమైన నిద్రకు కారణం అవుతాయి. అందువల్ల మీ బెడ్‌షీట్స్‌ని క్రమం తప్పకుండా మార్చడం అవసరం!

ఏమేం పేరుకుపోతాయంటే..?

ప్రతి రాత్రి, చర్మం లక్షలాది చనిపోయిన కణాలను వదిలివేస్తుంది. వీటితో పాటు సహజ నూనెలు, చెమట కూడా ఉంటాయి. మీరు రాసుకునే లోషన్లు లేదా కాస్మెటిక్ అవశేషాలు కూడా ఈ మిశ్రమానికి తోడవుతాయి. డస్ట్ మైట్స్ అనే సూక్ష్మ కీటకాలు ఈ చిన్న పొలుసులను తినడానికి ఇష్టపడతాయి. ఇవన్నీ మీరు గంటల తరబడి విశ్రాంతి తీసుకునే మీ మంచంపై పేరుకుపోతాయి!

ఇవి కొంతమందిలో తుమ్ములు, కళ్ల దురద పెట్టడం, చివరకు ఆస్తమాను కూడా ప్రేరేపించగలవు. అందుకే, శుభ్రమైన బెడ్‌షీట్స్ అనేవి సౌకర్యానికే కాక, మీ ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమైనవి.

ఎప్పుడు మార్చాలి?

చాలా మందికి, ప్రతి ఒకటి నుంచి రెండు వారాలకు ఒకసారి బెడ్‌షీట్స్ మార్చడం సరిపోతుంది. ఫ్రెష్‌గా ఉండే బెడ్‌షీట్స్ మీ నిద్ర మరింత గాఢంగా ఉండటానికి సహాయపడతాయి. ఇది మీ మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుంది.

వారానికోసారి...

మీకు వీపు, ఛాతీ లేదా ముఖంపై మొటిమల సమస్య ఉంటే, వారానికోసారి బెడ్‌షీట్స్‌ని మార్చడం ముఖ్యం. దిండు కవర్లను ఇంకా తరచుగా ఉతకాల్సి ఉంటుంది! చర్మంపై నూనెలు, బ్యాక్టీరియా ఒత్తిడికి గురైనప్పుడు రంధ్రాలను అడ్డుకుని, మొటిమలను మరింత తీవ్రతరం చేస్తాయి. బెడ్‌షీట్స్‌పై పేరుకునే డస్ట్‌మైట్స్ వల్ల దగ్గు, దురదలు వస్తాయి. అందువల్ల అలర్జీలు లేదా ఆస్తమా ఉన్నవారు కూడా వారానికోసారి ఉతకడం ద్వారా డస్ట్ మైట్స్, అలర్జీ కారకాలను తగ్గించుకోవచ్చు.

బెడ్‌షీట్స్ పరిశుభ్రతకు ఏం చేయాలి?

క్రిములు, డస్ట్ మైట్స్‌ను నిర్మూలించడానికి బెడ్ షీట్స్‌ను 60 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద వేడినీటిలో ఉతకాలి. దిండు కవర్లను వారానికి రెండు సార్లు మార్చండి. అంతేకాదు, బూజు రాకుండా పరుపులు పూర్తిగా పొడిగా ఉండేలా చూసుకోండి.

మీరు అనారోగ్యంగా ఉన్నప్పుడు, వాతావరణం వేడిగా, తేమగా ఉన్నప్పుడు లేదా మీ మంచంపై మీతోపాటు మీ పెంపుడు జంతువులు లేదా పిల్లలు కూడా పడుకునేటప్పుడు బెడ్‌షీట్స్ వీలైనంత తరచుగా ఉతకడం అవసరమని గుర్తించండి.

టేస్టీ... మష్రూమ్ టోస్ట్!

రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా ఇటీవలే తన భార్య పరిణీతి చోప్రాతో కలిసి 'కర్లీ టేల్స్' వారి 'తేరే గల్లీ మే' ఎపిసోడ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ప్రోగ్రామ్ హోస్ట్ కామియా జానీకి రాఘవ్ చద్దా.. పరిణీతి చేసిన స్పెషల్ 'మష్రూమ్ టోస్ట్' వంటకాన్ని రుచి చూపించారు. మొదట ఆ వంటకం ఎలా చేస్తారో ఊహించడానికి ప్రయత్నించిన ఆప్ నాయకుడు, చివరకు కచ్చితమైన రెసిపీ కోసం పరిణీతికి ఫోన్ చేసి కనుక్కున్నారు.

మష్రూమ్ టోస్ట్ రెసిపీ వివరాలు

ఫోన్ కాల్‌లో పరిణీతి, ఈ మష్రూమ్ టోస్ట్ రెసిపీ 'చాలా సులభం' అని చెబుతూనే ఎలా చేయాలో వివరించారు.

తయారీ విధానం: ముందుగా ఒక పాన్‌లో వెన్న వేసి, ఆ తర్వాత ఒకటి లేదా ఒకటిన్నర చెంచాల మైదా కలపాలి. తర్వాత పాలు పోసి, అది చిక్కబడి క్రీమ్‌లాంటి తెల్లటి సాస్ అయ్యే వరకు బాగా కలుపుతూ ఉండాలి. మరొక పాన్‌లో వెన్న వేసి, అందులో మష్రూమ్స్, ఉప్పు, మిరియాలు, వెల్లుల్లి, చిల్లీ ఫ్లేక్స్, ఇతర పదార్థాలు వేసి బాగా వేయించాలి. ఆ వేయించిన మష్రూమ్స్‌ను ముందుగా తయారుచేసిన వైట్ సాస్‌లో కలపాలి. చివరిగా, వంటకానికి మరింత రుచి, రిచ్‌నెస్ రావడానికి, తురుముకున్న పర్మేసన్ లేదా చెడ్డార్ చీజ్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని వేడిచేసి, టోస్ట్ చేసిన బ్రెడ్ స్లైస్‌లపై లేయర్‌గా వేసి సర్వ్ చేయాలి. దీనిని చికెన్, చేపలు లేదా పన్నీర్‌తో కూడా తినొచ్చని పరిణీతి తెలిపారు.

సాక్షి సినిమా

రామ్‌గోపాల్ వర్మ షో మ్యాన్

రామ్‌గోపాల్ వర్మ డైరెక్షన్ మార్చారు. దర్శకుడిగా తెరవెనకకు పరిమితమైన వర్మ ఇప్పుడు తెరపైకి హీరోగా రానున్నారు. ఆయన హీరోగా 'షో మ్యాన్' టైటిల్‌తో ఓ చిత్రం రూపొందుతోంది. 'మ్యాడ్ మాన్‌స్టర్' అన్నది ట్యాగ్ లైన్. ఈ చిత్రంలో సుమన్ విలన్‌గా నటిస్తున్నారు. నూతన్‌ని దర్శకునిగా పరిచయం చేస్తూ ఓ కార్పొరేట్ సంస్థతో కలిసి భీమవరం టాకీస్‌పై ప్రొడక్షన్ 120గా తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో వర్మతో 'ఐస్‌క్రీమ్-1, ఐస్‌క్రీమ్-2' చిత్రాలను రామసత్యనారాయణ నిర్మించిన సంగతి తెలిసిందే. ఇక గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే 'షో మ్యాన్' ట్రైలర్‌ను సంక్రాంతికి రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

థ్రిల్లర్ రెడీ

● శంబాల పోస్టర్

ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్ జోడీగా నటించిన చిత్రం 'శంబాల'. 'ఏ మిస్టిక్ వరల్డ్' అనేది ఉపశీర్షిక. యుగంధర్ ముని దర్శకత్వంలో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. ఈ నెల 25న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా నైజాం విడుదల హక్కులను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ సొంతం చేసుకుంది. ''ఆది నటించిన మరో వైవిధ్యభరితమైన థ్రిల్లర్ మూవీ 'శంబాల'. ఈ చిత్రం నైజాం హక్కులను భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకుంది మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్'' అని చిత్రయూనిట్ తెలిపింది.

అమాయకత్వం.. ప్రేమ

● ఏగన్, శ్రీదేవి

ఏగన్ హీరోగా, 'కోర్ట్' మూవీ ఫేమ్ శ్రీదేవి అపల్ల, ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం 'హైకు'. యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. అరుళనందు, మాథ్యూ అరుళనందు నిర్మిస్తున్నారు. అరుళనందు పుట్టినరోజు సందర్భంగా 'హైకు' మూవీ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ''రొమాంటిక్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'హైకు'. యువతీ యువకుల్లోని అమాయకత్వంతో కూడిన ప్రేమ, విద్యార్థుల జీవితంలోని ఆశలు, వారు కనే కలల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా యువరాజ్ తెరకెక్కిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ హృదయాన్ని హత్తుకునేలా సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతోంది'' అని చిత్రబృందం పేర్కొంది.

లండన్‌లో రాజ్... సిమ్రాన్

● కాంస్య విగ్రహాలతో కాజోల్, షారుక్

సినిమా ప్రేమికులందరూ అమితంగా ఇష్టపడిన ప్రేమ కావ్యం 'దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే'. ఈ సినిమాలో రాజ్ (షారుక్ ఖాన్), సిమ్రాన్ (కాజోల్)ల ప్రేమకథ ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరించిందో తెలిసిందే. తాజాగా లండన్‌లోని లీసెస్టర్ స్క్వేర్‌లో రాజ్, సిమ్రాన్‌ల కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయడం విశేషం. లండన్ లీసెస్టర్ స్క్వేర్‌లో విగ్రహ రూపంలో ఆవిష్కరింపబడ్డ తొలి ఇండియన్ సినిమా 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే' కావడం ఓ అరుదైన గౌరవం. షారుక్ ఖాన్, కాజోల్ జోడీగా ఆదిత్యా చోప్రా దర్శకత్వం వహించిన చిత్రం 'దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే'. యశ్ చోప్రా నిర్మించిన ఈ సినిమా 1995 అక్టోబరు 20న విడుదలైంది. అత్యధిక రోజులు ప్రదర్శితమైన సినిమాగా అరుదైన ఘనతను సాధించిన చిత్రం కూడా ఇదే. తెలుగులో 'ప్రేమించి పెళ్లాడుతా' పేరుతో రిలీజై, ఇక్కడా భారీ వసూళ్లతో బాక్సాఫీస్‌ని షేక్ చేసింది. ఈ సినిమా విడుదలై 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ మూవీలో షారుక్-కాజోల్‌ల సిగ్నేచర్ పోజుతో కూడిన కాంస్య విగ్రహాలను రూపొందించారు. లండన్‌లోని లీసెస్టర్ స్క్వేర్‌లో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాలను షారుక్, కాజోల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి యశ్ రాజ్ ఫిల్మ్స్ సీఈఓ అక్షయ్ విదానీ, హార్ట్ ఆఫ్ లండన్ బిజినెస్ అలయన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాస్ మోర్గన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా షారుక్ ఖాన్ మాట్లాడుతూ- ''ఈ సినిమాని స్వచ్ఛమైన మనసుతో ఎంతగానో ప్రేమించి తీశాం. ఈ చిత్రం రిలీజైనప్పటి నుంచి ఇప్పటివరకు నేను, కాజోల్ ప్రేక్షకుల నుంచి ప్రేమను పొందుతూనే ఉన్నాం'' అని తెలిపారు. కాజోల్ మాట్లాడుతూ- ''లండన్‌లో విగ్రహం ఆవిష్కరించిన దృశ్యాన్ని చూసినప్పుడు... ఆ చారిత్రాత్మక అనుభూతిని మళ్లీ పొందినట్లుగా అనిపించింది'' అని పేర్కొన్నారు.

ఈషా చూసి భయపడతారు

- శ్రీనివాస్ మన్నె



''ఈషా'లో హారర్‌తో పాటు చావు, పుట్టుక, దైవత్వం, సృష్టి చేసే పనులు... ఇలా అన్ని అంశాలు ఉంటాయి. ఈ చిత్రంలో కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉంటుంది. చాలా షాకింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి... అందుకే ఈ సినిమా చూసి భయపడతారు. హార్ట్ వీక్‌గా ఉన్నవాళ్లు ఈ సినిమా చూడకూడదు'' అని డైరెక్టర్ శ్రీనివాస్ మన్నె తెలిపారు. అఖిల్ రాజ్, త్రిగుణ్ హీరోలుగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'ఈషా'. కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వర రావు నిర్మించిన ఈ సినిమాని వంశీ నందిపాటి, బన్నీ వాసు ఈ నెల 12న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్రదర్శకుడు శ్రీనివాస్ మన్నె మాట్లాడుతూ- ''జెనీలియాతో నేను తీసిన 'కథ' చిత్రానికి నాకు మంచి ప్రశంసలు లభించాయి. ఈ సినిమా తర్వాత నా వ్యక్తిగత కారణాల వల్ల దర్శకత్వానికి గ్యాప్ వచ్చింది. ఈ గ్యాప్‌లో చాలా కథలు సిద్ధం చేసుకున్నాను. దామోదర్ ప్రసాద్‌గారు ఇచ్చిన సపోర్ట్‌తో 'ఈషా' చేశాను. కథ బలంగా ఉంటే సాంకేతిక అంశాలు అటూ ఇటూ ఉన్నా సినిమా సక్సెస్ అవుతుంది. ఫ్రెండ్‌షిప్, హ్యూమన్ ఎమోషన్స్, ఫిలాసఫీ, మూఢ నమ్మకాలు, ఆత్మలు.. ఇలా అన్నింటినీ ఈ సినిమాలో చర్చించాం. చిన్నపిల్లలు కొరియన్ హారర్ ఫిల్మ్స్ చూస్తున్నారు. అలాంటి వాళ్లకు మా సినిమా ఎంతో నచ్చుతుంది'' అని చెప్పారు.

కొన్ని సన్నివేశాలకు భలే నవ్వొచ్చింది

- సురేష్‌బాబు

● శ్రీ నందు, సురేష్‌బాబు, యామిని

''సైక్ సిద్ధార్థ' సినిమాని వైవిధ్యమైన అంశాలతో తీశారు. హై ఎనర్జీతో ఇంతకుముందు చేయని విధంగా అద్భుతంగా చేశారు. కొన్ని సన్నివేశాలు చూస్తున్నప్పుడు నాకు భలే నవ్వొచ్చింది. నందు, వరుణ్‌లను చూస్తున్నప్పుడు ఈ సినిమా కోసం వారు ఎంత కష్టపడ్డారో తెలిసింది. 'పెళ్లి చూపులు, కేరాఫ్ కంచరపాలెం' వంటి సినిమాల తర్వాత అంత స్పెషల్ ఎఫర్ట్ పెట్టిన సినిమా 'సైక్ సిద్ధార్థ' అనిపించింది. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలి'' అని సురేష్‌బాబు కోరారు. శ్రీ నందు, యామినీ భాస్కర్ జోడీగా వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్‌పై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న రిలీజ్ అవుతోంది. స్మరణ్ సాయి సంగీతం అందించిన ఈ సినిమా నుంచి 'ధుమ్ ఠకుమ్..' అంటూ సాగే సాంగ్ లాంచ్ ఈవెంట్‌కి సురేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ నందు మాట్లాడుతూ- ''సురేష్‌బాబుగారు ఇచ్చిన సూచనలు మా చిత్రానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ సినిమా తర్వాత కూడా ఆయనతో ప్రయాణం సాగుతుందని ఆశిస్తున్నాను'' అని చెప్పారు. ''నందు, నేను, వరుణ్ కలిసి ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు మూడేళ్లుగా ప్రయాణం చేస్తున్నాం. ఈ చిత్రంలో కూల్ మ్యూజిక్ ఉంటుంది'' అని మ్యూజిక్ డైరెక్టర్ స్మరణ్ సాయి పేర్కొన్నారు.

స్పెషల్ సాంగ్‌కి సై

● కేథరిన్

సందీప్ కిషన్‌తో కలిసి ఓ హై ఎనర్జిటిక్ సాంగ్‌కి డ్యాన్స్ చేశారు కేథరిన్ థ్రెసా. ప్రముఖ తమిళ హీరో విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకత్వంలో సందీప్ కిషన్ హీరోగా 'సిగ్మా' టైటిల్‌తో సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్‌కి కేథరిన్ సై అన్నారు. సందీప్, కేథరిన్ పాల్గొనగా ఇటీవల ఈ పాటను చిత్రీకరించారు. ''తమన్ స్వరపరచిన ఈ పవర్‌ఫుల్ ట్రాక్ వీనుల విందుగా ఉంటుంది. అలాగే భారీ సెట్‌లో కలర్‌ఫుల్‌గా చిత్రీకరించాం. ఈ పాటలో సందీప్ కిషన్, కేథరిన్ థ్రెసా హై ఎనర్జీ స్క్రీన్‌ను ఉర్రూతలూగించేలా ఉంటుంది. ఈ యాక్షన్ అడ్వెంచరస్ కామెడీ మూవీలో సందీప్ కిషన్ ఇప్పటివరకూ చేయని ఓ యాక్షన్ రోల్ చేస్తున్నారు'' అని చిత్ర బృందం పేర్కొంది. ఫరియా అబ్దుల్లా, రాజు సుందరం తదితరులు నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ తుది దశకు చేరుకుంది. తమిళ, తెలుగు భాషల్లో ఏకకాలంలో ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. 2026 వేసవిలో ఈ చిత్రం విడుదల కానుంది.

ఓటీటీ | ఇది చూడొచ్చు

మొగుడూ పెళ్ళాం... ఎవరు గొప్ప?

ఓటీటీలో ఇది చూడొచ్చు అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో తమిళ చిత్రం ఆన్ పావమ్ పొల్లాదదు ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.

ప్రపంచంలో బలమైన బంధం ఏదైనా ఉంది అంటే అది వైవాహిక బంధమే. కానీ ఈ బంధం కూడా ఒక్కోసారి బంధమేనా అని అనిపిస్తుంది ఓ తమిళ దర్శకునికి. ఆయనే కలైరాసన్ తంగవేల్. అందుకేనేమో తనకొచ్చిన ఆలోచనను ముందుగా పెన్ను రూపంలో పెట్టి, ఆ పై సినిమా రూపంలో తీసుకు వచ్చారు. ఆ సినిమానే 'ఆన్ పావమ్ పొల్లాదదు'. 'మగవాడి పాపం మహా చెడ్డది' అనేది ఈ టైటిల్ అర్థం. హాట్ స్టార్ వేదికగా వచ్చిన ఈ సినిమా మాతృక తమిళం అయినా తెలుగులోనూ లభ్యమవుతోంది. కాబోయే వధూవరులు తప్పక చూసి, నేర్చుకోవాల్సిన సినిమా ఇది. ఈ సినిమా చూసి పెళ్ళి చేసుకున్న వాళ్ళ కాపురం మాత్రం మినిమమ్ గ్యారంటీ అని చెప్పొచ్చు. అంతలా ఈ సినిమాలో ఏముందో ఓసారి చూద్దాం. చెన్నైకి చెందిన శివ అనే సాఫ్ట్‌వేర్ అబ్బాయికి శక్తి అనే అమ్మాయితో పెద్దలు పెళ్ళి నిశ్చయిస్తారు. ఆ పెళ్ళిని వధూవరులు ప్రేమగా చేసుకుంటారు. అందుకే అరేంజ్డ్ లవ్ మ్యారేజ్ అని కథానాయకుడితో కూడా చెప్పిస్తారు. కొత్త జంట ఇద్దరికిద్దరూ పూర్తిగా తెలియనంతవరకూ హ్యాపీగా మూడు సీన్లు గడుపుతారు. ఆ తర్వాతే మొదలవుతుంది అసలు సిసలైన కాపురం. శివ సంప్రదాయ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి. తన తల్లిని చూస్తూ పెరిగిన విధానంలోనే తన భార్య కట్టూ బొట్టూ వ్యవహారాన్ని ఊహించుకుంటాడు. ఇవతల శక్తి ఏమో పూర్తిగా ఇండిపెండెంట్ వ్యక్తిత్వం. ప్రతి దాన్నీ ఇట్స్ మై ఛాయిస్ అనే రేంజిలో చూసే కమాండింగ్ పర్సనాలిటీ. ఇక మెల్లమెల్లగా ఇద్దరి మధ్య నేను గొప్పా, నువ్వు గొప్పా అనే డిబేట్ ప్రారంభమై సమాధానం దొరక్క పరిష్కారం కోసం కోర్టు మెట్లెక్కుతారు. మరి... వారి సమస్యకి కోర్టు సమాధానం చెప్పిందా? లేక వాళ్ళకి వాళ్ళే తెలుసుకున్నారా? అన్నది మాత్రం సినిమాలోనే చూడాలి. ఈ సినిమా ఆద్యంతం నిజజీవిత పాత్రలను ప్రతిబింబిస్తూ ఆకట్టుకుంటుంది. రియో రాజ్, మాళవికా మనోజ్ లీడ్ రోల్స్‌లో విశేషంగా అలరించారు. మస్ట్ వాచ్ ఫర్ ది వీకెండ్.



– హరికృష్ణ ఇంటూరు

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	447	85,712
నిఫ్టీ ▲	153	26,186

విదేశీ సూచీలు		
నాస్‌డాక్	23,541	▲ 34
డోజోన్స్	47,927	▲ 76
ఎఫ్‌టీఎస్‌ఈ100	9,668	▼ 43
డాక్స్	24,020	▲ 138
షాంఘై	3,903	▲ 27
నికాయ్	50,492	▲ 536

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ.లలో			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.44	90.46
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	118.40	121.38
€	యూరో	ఎస్‌బీఐ	103.40	106.18
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.28	58.69
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	58.33	60.63
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.16	70.88
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.11	24.61
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.61	24.87
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.85	13.67

ఎకానమీకి వడ్డీ రేట్ల తగ్గింపు జోష్

అంచనాలను మించిన ఆర్థిక పురోగతికి దన్నుగా రిజర్వ్ బ్యాంక్ తాజాగా వడ్డీ రేట్లకు కీలకమైన రెపోను తగ్గించింది. ఆరు నెలల తదుపరి పావు శాతం కోత పెట్టడంతో రెపో రేటు 5.25 శాతానికి దిగివచ్చింది. యూఎస్ టారిఫ్‌ల సవాళ్ల నేపథ్యంలో ఎకానమీకి జోష్‌నిస్తూ బ్యాంకింగ్ వ్యవస్థలో రూ. లక్ష కోట్ల లిక్విడిటీకి సైతం తెరతీసింది. వివరాలు చూద్దాం..

- కీలక రేటులో 0.25 శాతం కోత
- 5.25 శాతానికి దిగివచ్చిన రెపో
- రూ. లక్ష కోట్ల లిక్విడిటీ దన్ను
- ఆర్‌బీఐ తాజా పాలసీ సమీక్షలో నిర్ణయాలు

ముంబై: ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన మూడు రోజులపాటు సమావేశమైన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ(ఎంపీసీ) వడ్డీ రేట్ల తగ్గింపునకు ఏకగ్రీవంగా మొగ్గు చూపింది. ఫలితంగా రెపో రేటులో 0.25 శాతం కోత పడింది. దీంతో వడ్డీ రేట్లకు కీలకమైన రెపో తాజాగా 5.25 శాతానికి క్షీణించింది. ఫలితంగా గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు మరింత దిగివచ్చేందుకు దారి ఏర్పడింది. అంతే కాకుండా ఇటీవల కొద్ది నెలలుగా యూఎస్ వాణిజ్య టారిఫ్‌లతో సవాళ్లు ఎదుర్కొంటున్న ఆర్థిక వ్యవస్థకు దన్నునిస్తూ బ్యాంకింగ్ వ్యవస్థలో రూ. లక్ష కోట్ల లిక్విడిటీకి సైతం ఎంపీసీ వెసులుబాటు కల్పించింది. తాజా పరపతి సమీక్షలో తటస్థ విధానాలు అవలంబించడం ద్వారా భవిష్యత్‌లోనూ రేట్ల కోతకు వీలున్నట్లు సంకేతాలిచ్చింది. ఈ ఏడాది ఇప్పటివరకూ ఆర్‌బీఐ నాలుగుసార్లు కోత విధించడం ద్వారా రెపో రేటును 5.25 శాతానికి చేర్చింది. అంటే 2025 ఫిబ్రవరి నుంచి 1.25 శాతంమేర దిగివచ్చింది.

ప్రభుత్వ ప్రోత్సాహానికితోడుగా..

ఇప్పటికే యూఎస్ టారిఫ్‌లతో దేశీ ఎగుమతులు నీరసించగా.. వాణిజ్య లోటు పెరిగింది. మరోపక్క డాలరుతో మారకంలో రూపాయి సరికొత్త కనిష్టానికి పడిపోయింది. ఫలితంగా ఆర్థిక వ్యవస్థకు ఎదురవుతున్న సవాళ్లకు చెక్ పెట్టే బాటలో మరింత లిక్విడిటీ ద్వారా రుణాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆర్‌బీఐ సంకల్పించింది. తద్వారా సమర్థవంత ఆర్థిక పురోగతికి అండగా నిలిచే నిర్ణయాలను ప్రకటించింది. ఇప్పటికే మరోవైపు కేంద్ర ప్రభుత్వం సైతం జీఎస్‌టీ రేట్లలో సంస్కరణలు, కార్మిక చట్టాలు, ఫైనాన్షియల్ రంగ నిబంధనల సరళీకరణ ద్వారా జీడీపీకి జోష్‌నిచ్చే చర్యలను చేపట్టింది. వెరసి ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ఆర్‌బీఐ నిర్ణయాలు జత కలవనున్నాయి.

ప్రస్తుత రేట్లు	(%)లో
రెపో	5.25
సీఆర్ఆర్	3
ఎస్‌డీఎఫ్	5
ఎంఎస్ఎఫ్	5.5
బ్యాంక్ రేటు	5.5

రూ. లక్ష కోట్లు ఇలా

ఓపెన్ మార్కెట్లో ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేయడం ద్వారా దేశ బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ. లక్ష కోట్లను విడుదల చేయనున్నట్లు ఆర్‌బీఐ తాజా పాలసీలో పేర్కొంది. రెండు దశలలో అంటే ఈ నెల 11న రూ. 50,000 కోట్లు, 18న మరో రూ. 50,000 కోట్లు విలువైన ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. ఇందుకు దన్నుగా ఈ నెల 16కల్లా 5 బిలియన్ డాలర్ల విలువైన మూడేళ్ల డాలర్-రూపీ కొనుగోళ్లు-అమ్మకాల స్వాప్‌ను చేపట్టనుంది. సీజనల్‌గా బ్యాంకింగ్ వ్యవస్థ ఎదుర్కొంటున్న లిక్విడిటీ సమస్యలకు ఈ చర్యలు పరిష్కారం చూపనున్నట్లు ఆర్‌బీఐ తెలియజేసింది.

బ్యాలన్స్‌చేస్తూ

ఓవైపు దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ట వృద్ధిని సాధిస్తోంది. మరోపక్క అక్టోబర్ నుంచి ద్రవ్యోల్బణం భారీగా క్షీణిస్తోంది. దీంతో లక్ష్యానికంటే దిగువకు ధరలు జారుతున్నాయి. వెరసి వృద్ధి- ధరల సమతౌల్యానికి చర్యలు తీసుకుంటున్నాం. వృద్ధి పరిస్థితులను కొనసాగించేందుకు వీలుగా పాలసీ నిర్ణ యాలతో మద్దతిస్తున్నాం. బయటినుంచి సవాళ్లు ఎదు రవుతున్న నేపథ్యంలోనూ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తావించదగ్గ స్థాయిలో నిలకడను చూపుతూ వృద్ధి పథంలో ప్రయాణిస్తోంది. ధరలు వెనకడుగు వేయడంతో వృద్ధికి వీలైన చర్యలు తీసుకునేందుకు వీలు చిక్కుతోంది.

- సంజయ్ మల్హోత్రా
ఆర్‌బీఐ గవర్నర్

లక్ష్యాలివీ

ఈ ఏడాదికి ద్రవ్యోల్బణ లక్ష్యాన్ని ఆర్‌బీఐ తాజాగా 2.6% నుంచి 2 శాతానికి కుదించింది. మరోపక్క జీడీపీ వృద్ధిపై గత అంచనా 6.8 శాతాన్ని 7.3 శాతానికి మెరుగుపరచింది.

అరుదుగా

ఈ ఆర్థిక సంవత్సరం(2025–26) తొలి అర్ధ భాగంలో ద్రవ్యోల్బణం 2.2 శాతానికి పరిమితంకావడం.. దేశ జీడీపీ 8 శాతం పుంజుకోవడం ఆర్థిక వ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నట్లు మల్హోత్రా పేర్కొన్నారు. ఇలా అరుదుగా జరుగుతుందని తెలియజేశారు.

ఈఎంఐలు తగ్గనున్నాయ్

ఈ ఏడాది ఇప్పటివరకూ ఆర్‌బీఐ నాలుగుసార్లు కీలక వడ్డీ రేటును తగ్గించింది. దీంతో రెపో రేటు 1.25 శాతంమేర దిగివచ్చింది. ఇప్పటికే 1 శాతంవరకూ రెపో తగ్గడంతో ప్రధానంగా గృహ రుణ వినియోగదారులకు భారీగా కలసిరానుంది. ప్రామాణిక రుణ వడ్డీ రేటు(ఈబీఎల్ఆర్) ఆధారిత గృహ రుణాలపై ఈఎంఐ మొత్తం తగ్గనుంది. ఇప్పటికే గృహ రుణ రేట్లు సుమారుగా 9 శాతం నుంచి 7.5 శాతంవరకూ దిగివచ్చాయి. ఇదేస్థాయిలో రేట్లు కొనసాగితే ఉదాహరణకు రూ. 50 లక్షల రుణంపై రూ. 9 లక్షలవరకూ ఆదాకానున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు అంచనా వేశాయి. 20 ఏళ్లకాలానికి 8.5 శాతం వడ్డీ రేటులో రూ. 50 లక్షల గృహ రుణం తీసుకుంటే నెలకు రూ. 43,400 చొప్పున ఈఎంఐ చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నాయి. అయితే తాజా తగ్గింపు పూర్తిగా వర్తిస్తే అంటే 7.25 శాతానికి రుణ రేటులో కోతపడితే ఈఎంఐ చెల్లింపులో దాదాపు మరో రూ. 4,000 తగ్గే వీలుంది. ఇలాకాకుండా రూ. 43,400 చొప్పున చెల్లింపులు కొనసాగిస్తే.. 3 ఏళ్లకుపైగా వాయిదాల మొత్తం తగ్గవచ్చని అభిప్రాయపడ్డాయి.

కార్పొరేట్లు సైతం ఖుషీ

రెపో రేటు దిగిరావడంతో వ్యక్తిగత రుణాలతోపాటు.. కార్పొరేట్ రంగానికీ లబ్ధి చేకూరనుంది. ఆర్‌బీఐ నుంచి తీసుకునే రుణాలపై వాణిజ్య బ్యాంకులు చెల్లించే వడ్డీ రేటు రెపో. వెరసి రెపో తగ్గడంతో బ్యాంకులు ఆమేర తమ కస్టమర్లకు వడ్డీ రేట్ల తగ్గింపును బదిలీ చేయవలసి ఉంటుంది. ఇది ఎంసీఎల్ఆర్, బేస్ రేటు తదితరాల ఆధారంగా తీసుకునే వ్యక్తిగత, వాహన, గృహ, బిజినెస్ రుణాలన్నిటికీ వర్తించనుంది. వెరసి రుణాలు మరింత చౌకకానున్నాయి. ఇది రుణాలకు డిమాండ్‌ను పెంచడంతో వినియోగం ఊపందుకునే వీలుంది. ఇది ఇండస్ట్రియల్, ఆటో, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ రంగాల అమ్మకాలలో వృద్ధికి దారి చూపుతుందని, ఫలితంగా ఉపాధి కల్పన సైతం మెరుగుపడే వీలున్నదని ఆర్థికవేత్తలు వివరించారు.

ఆటో రంగ జోరు

వడ్డీ రేటు కోత ఇటీవల ఆటో రంగ వృద్ధికి మరింత ఊతమివ్వనుంది. జీఎస్‌టీ సంస్కరణలతో వడ్డీ రేట్ల తగ్గింపు జత కలవడం ఇందుకు తోడ్పాటునిస్తుంది. అందుబాటులో రుణాలతో వినియోగం బలపడుతుంది.

- శైలేష్ చంద్ర, ఆటో పరిశ్రమల అసోసియేషన్(సియామ్) ప్రెసిడెంట్

కొత్తవాళ్లకు పుష్

గృహ రుణాలపై తగ్గనున్న వడ్డీ రేట్లు మరింతమంది ప్రజలు సొంత ఇళ్లవైపు ఆలోచించేందుకు ప్రోత్సాహాన్నిస్తాయి. ఇంతవరకూ నిర్ణయం తీసుకోని వ్యక్తులు, కుటుంబాలు గృహ కొనుగోలుకి ముందడుగు వేసే వీలుంది.

- రియల్టీ రంగ సమాఖ్యలు క్రెడాయ్, ఎన్ఏఆర్ఈడీసీవో(నరెడ్కో)

రూపాయిపై కల్పించుకోం..

ఫారెక్స్ మార్కెట్లో రూపాయి కదలికలపై ఎలాంటి ధరల శ్రేణినీ లక్ష్యంగా పెట్టబోమని మల్హోత్రా తెలియజేశారు. దేశీ కరెన్సీ దిద్దుబాటును అడ్డుకోబోమని స్పష్టం చేశారు. రూపాయికి సరైనస్థాయిని మార్కెట్టే నిర్ణయిస్తుందని తెలియజేశారు. డాలరుతో మారకంలో రూపాయి 90కు పతనమైన నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

రేట్ల తగ్గింపు బాటలో బ్యాంకులు

న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ పాలసీ రేట్లను తగ్గించడంతో ఆ ప్రయోజనాలను కస్టమర్లకు బదలాయించే పనిలో పడ్డాయి ప్రభుత్వ రంగ బ్యాంకులు. బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ) రెపో ఆధారిత రుణ రేటును 8.15 శాతం నుంచి 7.90 శాతానికి తగ్గించినట్లు ప్రకటించింది. డిసెంబర్ 6 నుంచి ఈ రేటు అమల్లోకి వస్తుందని తెలిపింది. అటు బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తమ రెపో ఆధారిత రుణ రేటు (ఆర్‌బీఎల్ఆర్)ను 8.35 శాతం నుంచి 8.10 శాతానికి తగ్గించినట్లు పేర్కొంది. మరో ప్రభుత్వ రంగ దిగ్గజం ఇండియన్ బ్యాంక్ ఇటీవలే ఏడాది కాలవ్యవధికి సంబంధించిన ఎంసీఎల్ఆర్‌ని (మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత రుణ రేటు) 5 బేసిస్ పాయింట్లు కట్ చేసి 8.80 శాతానికి తగ్గించింది.

మార్కెట్లు ఖుషీ

- సెన్సెక్స్ 447, నిఫ్టీ 153 పాయింట్లు అప్
- లాభాల్లో బ్యాంక్, ఆటో, రియల్టీ స్టాక్స్

ముంబై: రిజర్వ్ బ్యాంక్ కీలక పాలసీ దేశీ స్టాక్ మార్కెట్లను మెప్పించింది. దీంతో కీలక సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 447 పాయింట్లు పెరిగి 85,712 వద్ద ముగిసింది. ఒక దశలో 531 పాయింట్లు ఎగిసి 85,797 పాయింట్ల స్థాయిని కూడా తాకింది. ఇక నిఫ్టీ సైతం 153 పాయింట్లు పెరిగి 26,186 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. వడ్డీ రేట్లతో ప్రభావితమయ్యే బ్యాంకింగ్, ఆటో, రియల్టీ రంగాల సంస్థల షేర్లు లాభపడ్డాయి.

ఫిన్‌ఫ్లుయెన్సర్ సాతేపై సెబీ నిషేధం

నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ మార్కెట్ పెట్టుబడి సలహాల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై ఫిన్‌ఫ్లుయెన్సర్ అవధూత్ సాతే, ఆయన సంస్థపై మార్కెట్స్ నియంత్రణ సంస్థ కొరడా ఝళిపించింది. మార్కెట్ లావాదేవీలు జరపకుండా నిషేధం విధించడంతోపాటు అక్రమంగా ఆర్జించిన రూ. 546 కోట్ల మొత్తాన్ని చెల్లించాలంటూ ఆదేశించింది.

ఇండిగో షేరు నేలచూపులు

నిర్వహణ లోపం కారణంగా వందలాది విమాన సర్వీసుల రద్దుతో వేలాది మంది ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇండిగో షేరు నేలచూపులు చూస్తోంది. గత 4 రోజుల్లో 7% క్షీణించింది. శుక్రవారం బీఎస్ఈలో 1.22% నష్టపోయి రూ.5,371 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 3% బలహీనపడి రూ.5,266 వద్ద కనిష్టాన్ని తాకింది. కంపెనీ మార్కెట్ విలువ నాలుగు ట్రేడింగ్ సెషన్లలో రూ.16,191 కోట్లు తుడిచిపెట్టుకుపోయి రూ.2.07 లక్షల కోట్లకు దిగివచ్చింది.

పసిడి రూ. 1,300 అప్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ సంకేతాలకు అనుగుణంగా దేశీయంగా పసిడి ధరలు పెరిగాయి. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,300 పెరిగి రూ. 1,32,900కి చేరింది. అటు వెండి సైతం కేజీకి రూ. 3,500 పెరిగి రూ. 1,83,500 పలికింది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ధర ఒక దశలో సుమారు 15.10 డాలర్లు పెరిగి 4,223.76 డాలర్లకు చేరింది.

సాక్షి స్పోర్ట్స్

డోపింగ్‌లో పట్టుబడిన సీమా పూనియా... 16 నెలల నిషేధం

భారత స్టార్ డిస్కస్ త్రోయర్ సీమా పూనియా డోపింగ్ పరీక్షలో విఫలమైంది. దాంతో ఆమెపై జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) 16 నెలల నిషేధం విధించింది. ఆసియా క్రీడల చాంపియన్ అయిన సీమా పూనియాపై నవంబర్ 10 నుంచి నిషేధం అమల్లోకి వచ్చింది. 42 ఏళ్ల సీమా పూనియా గతంలోనూ జూనియర్ స్థాయిలో సహా రెండుసార్లు డోపింగ్‌లో పట్టుబడింది. 2014 ఇంచియాన్ ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలుచుకున్న సీమా... 2018 జకార్తా ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించింది. 2022 హాంగ్జూ ఆసియా క్రీడల్లో కాంస్యం నెగ్గిన తర్వాత మరే పోటీల్లోనూ సీమా బరిలోకి దిగలేదు. ఆమె కామన్వెల్త్ క్రీడల్లో 3 రజతాలు, ఒక కాంస్యం కూడా గెలుచుకుంది. డోపింగ్ పరీక్షలో విఫలమై నిషేధానికి గురైనట్లుగా 'నాడా' ప్రకటించిన అథ్లెట్ల జాబితాలో పూజ (డిస్టెన్స్ రన్నర్–నాలుగేళ్లు), మన్‌జీత్ (షాట్‌పుట్–ఆరేళ్లు), నికేశ్ (మిడిల్ డిస్టెన్స్ రన్నర్–నాలుగేళ్లు), కుల్దీప్ (మారథాన్ రన్నర్–నాలుగేళ్లు), ఛవి యాదవ్ (స్టీపుల్‌ఛేజర్–నాలుగేళ్లు) ఉన్నారు.

'షూటౌట్'లో గెలిచి సెమీస్‌లోకి భారత్

చెన్నై: సొంతగడ్డపై భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు తమ సత్తా చాటుకుంది. అండర్–21 ప్రపంచకప్‌లో వరుసగా నాలుగోసారి టీమిండియా సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్లో రోహిత్ సారథ్యంలోని భారత జట్టు 'షూటౌట్'లో 4–3 గోల్స్ తేడాతో బెల్జియం జట్టును ఓడించి సెమీఫైనల్ బెర్త్‌ను దక్కించుకుంది. నిర్ణీత సమయంలో రెండు జట్లు 2–2తో సమంగా నిలిచాయి. భారత్ తరపున కెప్టెన్ రోహిత్ (45వ నిమిషంలో), శార్దానంద్ తివారి (48వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. బెల్జియం జట్టుకు గాస్పర్డ్ కార్నెజ్ (11వ నిమిషంలో), నాథన్ రొగె (59వ నిమిషంలో) ఒక్కో గోల్ అందించారు. విజేతను నిర్ణయించే 'షూటౌట్'లో భారత గోల్‌కీపర్ ప్రిన్స్ దీప్ సింగ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. బెల్జియం జట్టుకు చెందిన రెండు పెనాల్టీ స్ట్రోక్‌లను నిలువరించి భారత్‌ను గెలిపించాడు. 'షూటౌట్'లో భారత్ తొలి మూడు పెనాల్టీ స్ట్రోక్‌లను శార్దానంద్ తివారినే తీసుకొని మూడింటిని గోల్స్‌గా మలిచాడు. మరోవైపు బెల్జియం తరపున తొలి మూడు పెనాల్టీ స్ట్రోక్‌లను హుగో లబుచెరి, గుర్లెయిన్, చార్లెస్ గోల్స్‌గా మలిచారు. భారత్ తరపున నాలుగో పెనాల్టీ స్ట్రోక్‌లో మన్‌మీత్ సింగ్... బెల్జియం తరపున నాథన్ రొగె విఫలమయ్యారు. భారత్ తరపున ఐదో పెనాల్టీ స్ట్రోక్‌ను అంకిత్ పాల్ లక్ష్యానికి చేర్చగా... బెల్జియం ప్లేయర్ నికోలస్ పెనాల్టీ స్ట్రోక్‌ను భారత గోల్‌కీపర్ ప్రిన్స్ దీప్ అడ్డుకోవడంతో టీమిండియా విజయం ఖాయమైంది. ఆదివారం జరిగే సెమీఫైనల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ జర్మనీతో భారత్; అర్జెంటీనాతో స్పెయిన్ తలపడతాయి.

భారత భవితవ్యం ఇతర జట్ల చేతుల్లో!

చివరి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై 4–0తో విజయం



సాంటియాగో: మహిళల జూనియర్ ప్రపంచకప్ హాకీ టోర్నమెంట్‌లో భారత జట్టు నాకౌట్ దశకు అర్హత సాధించే విషయం ఇతర జట్ల చేతుల్లోకి వెళ్లింది. గ్రూప్ 'సి'లో భాగంగా శుక్రవారం జరిగిన చివరిదైన మూడో లీగ్ మ్యాచ్‌లో జ్యోతి సింగ్ నాయకత్వంలోని భారత జట్టు 4–0 గోల్స్ తేడాతో ఐర్లాండ్ జట్టును ఓడించింది. భారత్ తరపున పూర్ణిమ యాదవ్ (42వ, 58వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా... కనిక సివాచ్ (12వ నిమిషంలో), సాక్షి రాణా (57వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు. భారత జట్టుకు ఎనిమిది పెనాల్టీ కార్నర్‌లు లభించగా... ఒక్క దానిని మాత్రమే సద్వినియోగం చేసుకుంది. గ్రూప్ 'సి'లోని మరో మ్యాచ్‌లో జర్మనీ 8–0తో నమీబియాపై విజయం సాధించింది. తద్వారా ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన జర్మనీ 9 పాయింట్లతో గ్రూప్ 'సి' విజేత హోదాలో నేరుగా క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. భారత జట్టు 6 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఆరు గ్రూప్‌ల్లో అగ్రస్థానంలో నిలిచిన జట్లతోపాటు ఓవరాల్‌గా రెండో స్థానంలో నిలిచిన రెండు అత్యుత్తమ జట్లు క్వార్టర్ ఫైనల్ చేరుకుంటాయి. భారత్ ప్రస్తుతం రెండో స్థానంలో ఉండటంతో ఇతర గ్రూప్‌లలోని మ్యాచ్‌ల ఫలితాలపై టీమిండియా క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఆధారపడి ఉంది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సిరీస్ ఎవరి సొంతం!

నేడు వైజాగ్‌లో భారత్, దక్షిణాఫ్రికా చివరి వన్డే

- గెలిచిన జట్టుకు దక్కనున్న సిరీస్
- ఉత్సాహంగా సఫారీలు, ఒత్తిడిలో భారత్

మధ్యాహ్నం గం.1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం

భారత పర్యటనకు వచ్చిన ఏ విదేశీ జట్టయినా ఒకే టూర్‌లోని రెండు ఫార్మాట్ (టెస్టు, వన్డే)లలో మన టీమ్‌పై సిరీస్‌లు గెలుచుకోవడం 1986–87 తర్వాత మళ్లీ జరగలేదు. ఇప్పుడు అలాంటి మరో అవమానకర రికార్డును ప్రస్తుత భారత జట్టు నెలకొల్పే ప్రమాదం ఉంది. సఫారీల చేతుల్లో ఇప్పటికే టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌నకు గురైన టీమిండియా... ఇప్పుడు వన్డేల్లోనూ సిరీస్ కోల్పోకూడదని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఆఖరి పోరుకు రంగం సిద్ధమైంది. గత రెండు మ్యాచ్‌లలో ఫలితాన్ని 'టాస్' శాసించడంతో ఈ సారైనా టాస్ గెలవాలని భారత్ కోరుకుంటోంది. మ్యాచ్ కూడా గెలిచి రాహుల్ బృందం సిరీస్‌ను సాధిస్తుందా అనేది చూడాలి.



సాక్షి, విశాఖపట్నం: భారత్, దక్షిణాఫ్రికా మధ్య తొలి రెండు వన్డేలు హోరాహోరీగా సాగాయి. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లలో ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో గెలిచి ప్రస్తుతం 1–1తో సమంగా ఉన్నాయి. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ–వీడీసీఏ స్టేడియంలో జరిగే మూడో వన్డేలో ఇరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు చేతికి సిరీస్ చిక్కుతుంది. గత రెండు మ్యాచ్‌లలో ప్రదర్శనను బట్టి చూస్తే ఇరు జట్లు సమఉజ్జీలుగా కనిపిస్తున్నాయి. అయితే ఈ పర్యటనలో లభిస్తున్న వరుస విజయాలు దక్షిణాఫ్రికా బృందంలో మరింత ఆత్మ విశ్వాసం పెంచగా... స్వదేశంలో వన్డే సిరీస్‌ను కాపాడుకోవాల్సిన ఒత్తిడిలో భారత్ బరిలోకి దిగుతోంది.

జైస్వాల్‌పై దృష్టి...

తొలి రెండు మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించి కోహ్లి అద్భుత ఫామ్‌లో ఉండటం భారత్‌కు ప్రధాన సానుకూలాంశం. రోహిత్ తొలి మ్యాచ్‌లో చెలరేగగా, రుతురాజ్ గత మ్యాచ్‌లో సెంచరీతో సత్తా చాటాడు. కెప్టెన్ రాహుల్ నిలకడైన ఆటతీరు కనబరుస్తున్నాడు. అయితే ఈ టాప్–5లో జైస్వాల్ ఒక్కడే విఫలమయ్యాడు. చివరి మ్యాచ్‌లోనైనా అతను రాణించాల్సిన అవసరం ఉంది. జడేజా, సుందర్ కూడా చెప్పుకోదగ్గ ప్రభావం చూపలేపోయారు. కుల్దీప్ ఫర్వాలేదనిపించగా, పేసర్లు హర్షిత్, అర్ష్‌దీప్, ప్రసిధ్ భారీగా పరుగులు సమర్పించుకుంటున్నారు. ముఖ్యంగా ప్రసిధ్ గత మ్యాచ్‌లో ఘోరంగా విఫలమైనా... టీమ్‌లో మరో ప్రత్యామ్నాయ పేస్ బౌలర్ అందుబాటులో లేకపోవడంతో అతడినే కొనసాగించక తప్పని పరిస్థితి. బౌలర్ల ప్రదర్శన పేలవంగానే ఉంటుండటంతో భారత్ విజయావకాశాలన్నీ బ్యాటర్ల ప్రదర్శనపైనే ఆధారపడి ఉన్నాయి.

రెండు మార్పులతో...

359 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి రెండో వన్డే గెలవడం సఫారీల పట్టుదలకు నిదర్శనం. చేయాల్సిన రన్‌రేట్ పెరిగిపోతున్నా సరే... ఏ దశలోనూ జట్టు బ్యాటర్లు ఒత్తిడిని దరి చేరనీయలేదు. ప్రతీ ఒక్కరు పోరాడి సమష్టి ప్రదర్శనతో టీమ్‌ను విజయం వరకు తీసుకెళ్లారు. మార్క్‌రమ్ సెంచరీతో ఫామ్‌లోకి రాగా, బవుమా మిడిలార్డర్‌లో మూలస్థంభం. రెండు వన్డేల్లోనూ విఫలమైన డికాక్ తన అనుభవంతో చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడాలని టీమ్ ఆశిస్తోంది. బ్రీట్కే, బ్రెవిస్, యాన్సెన్, బాష్ నిలకడగా ఆడుతుండటం జట్టుకు ప్రధాన బలం. గత మ్యాచ్‌లో కండరాల గాయంతో మధ్యలోనే తప్పుకున్న జోర్జి, బర్గర్ ఈ మ్యాచ్‌కు దూరం కాగా... వారి స్థానాల్లో బార్ట్‌మన్, రికెల్టన్ జట్టులోకి వస్తారు.

టాస్ గెలిచేనా!

సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో మంచు ప్రభావం చాలా కనిపించింది. రాత్రి సమయంలో బౌలింగ్ బాగా కష్టంగా మారిపోతోంది. టాస్ గెలిస్తే మ్యాచ్ గెలిచినట్లే అనే పరిస్థితి వస్తోంది. కాబట్టి టాస్ నెగ్గిన జట్టు ముందుగా ఫీల్డింగ్ ఎంచుకోవడం ఖాయం. అయితే ఈ విషయంలో చాలా కాలంగా భారత్‌ను దురదృష్టం వెంటాడుతోంది. భారత్ వరుసగా గత 20 వన్డేల్లో టాస్ ఓడిపోయింది! 2023 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్ మ్యాచ్ తర్వాత భారత్ మళ్లీ టాస్ గెలవలేదు. ఈ సారైనా రాత మారుతుందా అనేది చూడాలి.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

రాష్ట్రపతి భవన్లోకి రష్యా అధ్యక్షుడు పుతిన్కు స్వాగతం పలుకుతున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

రాష్ట్రపతి భవనం వద్ద త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్



న్యూఢిల్లీలోని రాజ్ఘాట్లో మహాత్మునికి పుష్పాంజలి ఘటిస్తున్న వ్లాదిమిర్ పుతిన్

రాష్ట్రపతి భవన్ వద్ద ప్రభుత్వ లాంఛనాలతో పుతిన్కు స్వాగతం

- గౌరవ వందనం సమర్పించిన త్రివిధ దళాలు
- రాజ్ఘాట్ వద్ద నివాళులర్పించిన రష్యా అధినేత

న్యూఢిల్లీ: రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం భారత్కు చేరుకున్న రష్యా అధినేత పుతిన్కు ఘన స్వాగతం లభించింది. శుక్రవారం రాష్ట్రపతి భవన్ వద్ద ప్రభుత్వం తరఫున లాంఛనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పుతిన్ను స్వాగతించారు. అనంతరం త్రివిధ దళాలు గౌరవ వందనం సమర్పించాయి. ఆ తర్వాత పుతిన్ యమునా నది తీరంలోని రాజ్ఘాట్కు చేరుకొని, మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 23వ రష్యా-ఇండియా సదస్సుకు పుతిన్, మోదీ హాజరయ్యారు. పుతిన్ గురువారం రాత్రి 7 గంటల సమయంలో ఢిల్లీలోని పాలం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టుకు చేరుకున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ స్వయంగా హాజరై ఆయనకు స్వాగతం పలికారు. ఇందుకోసం ప్రొటోకాల్ను సైతం పక్కనపెట్టారు. ఇరువురు నేతలు ఒకే కారులో మోదీ నివాసానికి చేరుకున్నారు. అక్కడ పుతిన్కు మోదీ ప్రైవేట్ విందు ఇచ్చారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్-రష్యా యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్లో పర్యటించడం ఇదే మొదటిసారి.

ఫార్చ్యూనర్ దౌత్యం?

- పుతిన్తో కలిసి అందులోనే వెళ్లిన మోదీ
- కాన్వాయ్లో రేంజ్ రోవర్, బెంజ్
- అయినా అవి పక్కా యూరప్ కార్లు కావడం వల్లే!
- దౌత్యవర్గాల్లో జోరుగా చర్చ

కొద్ది రోజులుగా ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఎట్టకేలకు ముగిసింది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రోటోకాల్ ను పక్కన పెట్టి మరీ స్వయంగా వెళ్లి పుతిన్ ను స్వాగతించడం అందరినీ ఆకర్షించింది. ఆటకు మించి, వారిద్దరూ ఒకే కారులో మోదీ అధికారిక నివాసానికి వెళ్లడం అంతకుమించి ఆకర్షించింది. అయితే, అందుకు మోదీ తన అధికారిక కాన్వాయ్ లోని రేంజ్ రోవర్, మెర్సిడెజ్ బెంజ్ కాకుండా టయోటా ఫార్చ్యూనర్ కారు వాడటం అంతర్జాతీయంగా పెద్ద చర్చకే దారి తీసింది. యూరప్ దేశాలు తయారుచేసే కార్లను కాదని ఆసియాకు చెందిన కారు వాడటం ద్వారా రష్యాను ఆంక్షల వలయంలో బంధించిన యూరప్ దేశాలకు దేశాధినేతలు ఇద్దరూ గట్టి సంకేతాలే ఇచ్చినట్టు చెబుతున్నారు. ప్రధాని కాన్వాయ్ లోని రేంజ్ రోవర్, బెంజ్ కార్లలో మూడో వరుస లేదని, దాంతో అధినేతల సంభాషణను పరస్పరం అనువదించి చెప్పే ట్రాన్స్లేటర్లు కూర్చోవడం సమస్యగా ఉంటుంది గనుకనే వారిని పక్క పెట్టారని పీఎంఓ వర్గాలను ఉటంకిస్తూ వార్తలు వచ్చాయి. కానీ వాస్తవం అది కాదని, పాశ్చాత్య, ముఖ్యంగా యూరప్ దేశాలకు గట్టి సంకేతాలు ఇవ్వడమే అసలు లక్ష్యమని దౌత్య నిపుణులు అంటున్నారు. మోదీ కాన్వాయ్ లోని రేంజ్ రోవర్ కంపెనీ బ్రిటన్ కు, బెంజ్ జర్మనీకి చెందినవి. ఉక్రెయిన్ తో యుద్ధం మొదలు పెట్టినందుకు రష్యాపై రకరకాల ఆంక్షలు విధించిన యూరప్ దేశాల్లో అవే ముందువరుసలో ఉండటం తెలిసిందే. పైగా ఈ విషయంలో రష్యా వైఖరిని ఖండించడం లేదంటూ భారత్ పై పాశ్చాత్య దేశాలు కారాలు మిరియాలు నూరుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మోదీ త కాన్వాయ్ లోని ఆ దేశాల కంపెనీల కార్లను కాదని జపాన్ వంటి ఆసియా దేశానికి చెందిన టయోటా కంపెనీ తయారు చేసే ఫార్చ్యూనర్ కారు ఎంచుకున్నట్టు దౌత్య నిపుణులు అంచనా వేస్తున్నారు. తద్వారా పాశ్చాత్య, ముఖ్యంగా యూరప్ దేశాలకు గట్టి సంకేతాలే ఇచ్చారంటున్నారు. అంతేగాక, అస్తమానం తనను ఆడిపోసుకుంటున్న బ్రిటన్, జర్మనీ తయారీ కార్లో వెళ్లడం పుతిన్ కు కూడా ఇబ్బందికరంగానే ఉండేదని నిపుణులు అంటున్నారు. దీన్ని ముద్దుగా ఫార్చ్యూనర్ దౌత్యం అని కూడా పిలుచుకుంటున్నారు! షెహజాద్ పూనావాలా వంటి బీజేపీ నేతలు కూడా ఈ పరిణామాన్ని ప్రస్తుతిస్తూ సోషల్ మీడియా పోస్టులు పెట్టడం విశేషం.

- సాక్షి నేషనల్ డెస్క్

ఆలయం సొమ్మును ఆ దేవత కోసమే వినియోగించాలి: సుప్రీం

న్యూఢిల్లీ: ఆలయానికి చెందిన సొమ్మును ఆ దేవత కోసం వాడాలే తప్ప, నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకుల కోసం వినియోగించరాదని సుప్రీంకోర్టు రూలింగ్ ఇచ్చింది. తిరునెల్లి టెంపుల్ దేవస్వోమ్కు చెందిన డిపాజిట్లను తిరిగి ఆలయానికి వాపసు చేయాలంటూ కేరళ హైకోర్టు వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ కొన్ని సహకార బ్యాంకులు వేసిన పిటిషన్ను శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చిల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం..'బ్యాంకులను కాపాడుకునేందుకు మీరు ఆలయం సొమ్మును వాడుకోవాలనుకుంటున్నారా? నష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో ఆలయం డబ్బును ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు మళ్లించాలని ఆదేశించడంలో తప్పేముంది?'అని పిటిషనర్లను ప్రశ్నించింది. 'ఆలయం సొమ్ము ఆ దేవతకే చెందుతుంది. అందుకే, ఆ సొత్తును దాచాలి, కాపాడుకోవాలి, ఆలయ ప్రయోజనాల కోసమే వాడాలి. అంతేగానీ, నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకు మనుగడకు ఒక వనరుగా ఆ సొమ్ము మారరాదు'అని ఈ సందర్భంగా సీజేఐ వ్యాఖ్యానించారు. బ్యాంకులు ప్రజల్లో విశ్వసనీయతను పెంచుకోవాలన్న ధర్మాసనం.. ఖాతాదారులను, డిపాజిట్లను ఆకర్షించలేకపోవడం మీ సమస్య'అని పిటిషనర్లనుద్దేశించి ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటిషన్పై విచారణ చేపట్టేందుకు నిరాకరించింది. అయితే, డిపాజిట్ల ఉపసంహరణ గడువు పెంచాలని కేరళ హైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. ఆలయానికి చెందిన ఫిక్స్డ్ డిపాజిట్లను కొన్ని సహకార బ్యాంకులు తిరిగి ఇచ్చేందుకు నిరాకరించిన నేపథ్యంలో తిరునెల్లి ఆలయ బోర్డు కోర్టుకెక్కింది.

స్వామి శ్రద్ధానంద పిటిషన్ కొట్టేసిన సుప్రీం

న్యూఢిల్లీ: భార్యను చంపిన కేసులో యావజ్జీవ కారాగారం అనుభవిస్తున్న స్వామి శ్రద్ధానంద పిటిషన్(84)ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. తనకు విధించిన శిక్షను తగ్గించాలంటూ పెట్టుకున్న పిటిషన్ను శుక్రవారం జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ల ధర్మాసనం విచారించింది. జీవితాంతం ఆయన జైలులో ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. చెప్పుకోవాల్సిన సమస్యలేవైనా ఉంటే కర్నాటక ప్రభుత్వాన్ని ఆశ్రయించాలని సూచిస్తూ ఆయన పిటిషన్ను తిరస్కరించింది. శ్రద్ధానంద అలియాస్, మురళీ మనోహర్ మిశ్రా, ఒకప్పటి మైసూరు సంస్థానం దివాన్ మునిమనవరాలైన షెకెరెహ్ను 1986లో వివాహమాడారు. ఆస్తి కొట్టేయాలనే దుర్బుద్ధితో 1996లో ఆమెను తాముండే ఇంటి వెనుక చంపి పాతిపెట్టారు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. శ్రద్ధానంద దోషిగా తేలడంతో కోర్టు అతడికి యావజ్జీవ కారాగారం విధించింది. అతడు పెట్టుకున్న పిటిషన్లను కోర్టులు పలుమార్లు తిరస్కరించాయి కూడా. క్షమాభిక్ష కోరుతూ పెట్టుకున్న అర్జీ రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉంది.

ఉపా కేసులో వ్యక్తికి సుప్రీం బెయిల్

న్యూఢిల్లీ: నకిలీ కరెన్సీ నోట్లు కలిగి ఉన్న ఆరోపణలపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం(ఉపా)కింద అరెస్టయిన ఓ వ్యక్తికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రెండేళ్లుగా జైలు జీవితం గడుపుతున్నప్పటికీ ఇప్పటి వరకు అసోం పోలీసులు కోర్టులో చార్జిషీటు వేయలేదని అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్దేశిత సమయంలోగా విచారణ మొదలు కాలేదని, అలా కస్టడీలో ఉంచడం అక్రమమని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం స్పష్టం చేసింది. ఉపా-1967 కింద అరెస్ట్ చేసిన వ్యక్తిపై 90 రోజుల్లోగా చార్జిషీటు వేయాలి. కోర్టు అనుమతి ఇస్తే ఈ గడువును 180 రోజుల వరకు పొడిగించే వెసులుబాటు కూడా ఉంది. 'రెండేళ్లు గడిచినా ఎందుకు చార్జిషీటు వేయలేదని పోలీసులను ప్రశ్నించింది. ఇది అక్రమ కస్టడీ అన్నది వాస్తవం. మీరేమైనా గొప్ప వాళ్లనుకుంటున్నారా? అంటూ కడిగిపారేసింది. అయితే, మయన్మార్ వాసి అయిన నిందితుడు తౌకీర్ కాన్స్టాక్ట్ పలు కేసులున్నాయని, నకిలీ నోట్ల కేసులో సహ నిందితులు పరారీలో ఉన్నందున చార్జిషీటు వేయలేకపోయామని పోలీసుల తరఫు లాయర్ ధర్మాసనానికి నివేదించారు. అయితే, ఈ కేసును ప్రత్యేకమైందిగా భావించి నిందితుడికి బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది.

భారత్, చైనాలు మా సన్నిహిత మిత్రులు

పుతిన్ వ్యాఖ్యలను ప్రముఖంగా చూపిన చైనా మీడియా

బీజింగ్: భారత్, చైనాలు తమకు సన్నిహిత మిత్రదేశాలంటూ ఆ రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకునే హక్కు తమకు లేదన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యాఖ్యలను చైనా మీడియా ప్రముఖంగా ప్రచురించింది. పుతిన్ భారత్ పర్యటనను పెద్దగా ప్రాముఖ్యం ఇవ్వని చైనా ఈ విషయాన్ని మాత్రం హైలైట్ చేసుకుంది. రష్యాకు ఇటీవలి కాలంలో బాగా దగ్గరైన చైనా భారత్లో పుతిన్ పర్యటనపై అధికారికంగా ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. 'భారత్, చైనా రెండు కూడా మాకు సన్నిహిత మిత్రులే. ఆ సంబంధాన్ని మేము ఎంతగానో గౌరవిస్తాం. ఈ రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకునే హక్కు మాకుందని నేను భావించడం లేదు'అని పుతిన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. భారత్, చైనా నేతలు తమ మధ్య ఉన్న అత్యంత సున్నితమైనవి సహా అన్ని విభేదాలకు పరిష్కారం కనుగొనేందుకు కట్టుబడి ఉన్నారు. వీటిపై రెండు దేశాల మధ్య ఒప్పందాలు కుదిరేలా ఇద్దరు నేతలు ప్రయత్నిస్తారని నమ్మకం ఉంది. అదే సమయంలో, ఆ సమస్యలు రెండు దేశాలకు సంబంధించినవి అయినందున రష్యాకు కలుగజేసుకునే హక్కు లేదు'అని ఆయన చెప్పిన విషయాన్ని చైనా మీడియా ప్రస్తావించింది. రష్యాతో సన్నిహిత వ్యూహాత్మక భాగస్వామ్య దేశంగా ఉన్న చైనా.. భారత్, రష్యాలు దగ్గరవడంపై మాత్రం అసహనంతో ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. చైనాతో సన్నిహిత సంబంధాలను అభివృద్ధి చేసుకుంటూనే, భారత్తోనూ ఎప్పటిలాగానే మైత్రిని కొనసాగించారు పుతిన్. 2020లో లద్దాఖ్లో ఉద్రిక్తతల సమయంలోనూ ఇదే విధమైన బ్యాలెన్స్ను పుతిన్ కొనసాగించారని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. దీంతోపాటు, రష్యా చమురును భారత్ కొనుగోలు చేయడంపై ట్రంప్ ప్రభుత్వం తెస్తున్న ఒత్తిడులపై పుతిన్ చేసిన వ్యాఖ్యలను కూడా చైనా మీడియా ప్రస్తావించింది. తమ నుంచి అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్న అమెరికాకు, భారత్ చమురు కొనడంపై ఎందుకు అభ్యంతరమని పుతిన్ ప్రశ్నించారని కూడా తెలిపింది. ప్రస్తావించాల్సిన అంశమేమంటే..భారత్లో పర్యటనకు కొద్దిరోజుల ముందే చైనా, రష్యాలు ఆసియా పసిఫిక్తో పాటు పొరుగుదేశాల్లో భద్రతా పరమైన ప్రయోజనాలే లక్ష్యంగా వ్యూహాత్మక చర్చలు జరపడం..!

కేంద్రం అన్ని ప్రొటోకాల్స్ను ఉల్లంఘిస్తోంది

- పుతిన్తో విందుకు రాహుల్, ఖర్గేలను ఆహ్వానించకపోవడంపై కాంగ్రెస్ ధ్వజం
- ఎంపీ శశి థరూర్ను ఆహ్వానించడంపై ఆక్షేపణ

న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రాకను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన విందుకు లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేలను ప్రభుత్వం ఆహ్వానించకపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఆక్షేపించింది. అదే సమయంలో, తమ పార్టీ ఎంపీ శశి థరూర్ను ఆహ్వానించడం, వెళ్తానంటూ ఆయన ప్రకటించడంపైనా స్పందించింది. దీనిపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్, పార్టీ మీడియా ఇన్చార్జి పవన్ ఖేరా మీడియాతో మాట్లాడారు. 'ప్రజాస్వామ్య విధానాలపై ఏమాత్రం విశ్వాసం లేని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని రకాల ప్రొటోకాల్స్ను ఉల్లంఘిస్తోంది' అని ఆరోపించారు. లోక్సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష నేతలను పిలవకపోవడం తమకు ఆశ్చర్యం కలిగించలేదన్నారు. ఇందులో తాము చెప్పదానికేమీ లేదని, దీనిపై ప్రభుత్వాన్నే అడగాలని వారు మీడియాతో వ్యాఖ్యానించారు. విందుకు పార్టీ ఎంపీ శశి థరూర్కు ఆహ్వానం అందడంపై వారు..'ఈ విషయం థరూర్నే అడగండి. తమ పార్టీ నేతలకు ఆహ్వానం ఇవ్వకుండా, తమకు మాత్రమే పిలుపు అందిన సందర్భాల్లో ఎవరికి వారు ప్రశ్నించుకోవాలి. ఇది ప్రభుత్వ ఆట. అలా అందిన ఆహ్వానాన్ని అంగీకరించడం కూడా ప్రశ్నార్థకమే'అని పేర్కొన్నారు. తనకు అందిన పిలుపుపై శశి థరూర్ స్పందిస్తూ.. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ చైర్మన్గా ఆ విందుకు తాను వెళ్తున్నానన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలకు పిలుపు అందకపోవడం తనకు తెలియదని చెప్పారు. ఏదేమైనా తనకు ఆహ్వానం అందింది కాబట్టి, విందుకు హాజరవుతానని చెప్పారు.

'బాబ్రీ' శంకుస్థాపనలో జోక్యం చేసుకోలేం

కలకత్తా హైకోర్టు వ్యాఖ్య

కోల్కతా: టీఎంసీ బహిష్కృత ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్ తలపెట్టిన బాబ్రీ తరహా మసీదు విషయంలో తాము కలుగజేసుకోబోమని కలకత్తా హైకోర్టు స్పష్టం చేసింది. ముర్షిదాబాద్ జిల్లాలోని బెల్డంగాలో బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ 6వ తేదీన బాబ్రీ వంటి మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు హుమాయూన్ కబీర్ ఇటీవల ప్రకటించడం తెల్సిందే. అక్కడ మత ఘర్షణలు చోటుచేసుకునే ప్రమాదమున్నందున శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలువరించాలంటూ దాఖలైన పిల్పై హైకోర్టు విచారణ చేపట్టింది. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా తగినన్ని పోలీసు బలగాలను అక్కడుంచామని రాష్ట్ర ప్రభుత్వం, 19 కంపెనీల సాయుధ పోలీసు బలగాలను అక్కడ మోహరించినట్లు కేంద్రం తెలిపాయి. అవసరమైతే అదనంగా బలగాలను తరలిస్తామని కూడా పేర్కొన్నాయి. దీంతో, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ సారథ్యంలోని డివిజన్ బెంచ్ పై విషయం స్పష్టం చేసింది.

పంజాబ్ రైతుల రైల్ రోకో

పలువురి నిర్బంధం... అనంతరం విడుదల

హోషియార్పూర్/ఫిరోజ్పూర్: పంజాబ్లో రైతులు తమ డిమాండ్ల సాధనకు శుక్రవారం రెండు గంటలపాటు రైల్ రోకో చేపట్టారు. రైళ్ల రాకపోకలను అడ్డగించిన పలువురు రైతులను పోలీసులను అదుపులోకి తీసుకుని, అనంతరం విడుదల చేశారు. నిరసనల కారణంగా పలు రైళ్లు ఆలస్యంగా నడిచాయి. రైళ్ల రద్దు, దారి మళ్లింపు వంటివి మాత్రం లేవని అధికారులు తెలిపారు. కేంద్రం ప్రతిపాదించిన విద్యుత్ సవరణ బిల్లు-2025 రైతు వ్యతిరేకమని, విద్యుత్ వ్యవస్థలను ప్రైవేటీకరణ, కేంద్రీకరణ చేయడమే బిల్లు ఉద్దేశమని రైలు సంఘాలు విమర్శిస్తున్నాయి. పంటల కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)కి చట్టబద్ధత కల్పించాలని కూడా డిమాండ్ చేస్తున్నాయి. వీటిపై శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల మధ్యలో 19 జిల్లాల పరిధిలో 26 చోట్ల రైల్ రోకోలు చేపట్టాలని కిసాన్ మజ్దూర్ మోర్చా(కేఎంఎం) రైతులకు పిలుపునిచ్చింది. దీంతో, కేఎంఎంతోపాటు అనుబంధ సంఘాలకు చెందిన నేతలు, కార్యర్తలు పలు ప్రాంతాల్లో రైలు పట్టాలపై బైఠాయించారు. ప్రతిపాదిత విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఇతర సమస్యలపైనా వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్పూర్ జిల్లాలో రైలు పట్టాలపై ఆందోళనకు దిగిన రైతులు పోలీసులతో తలపడ్డారు. ఫిరోజ్పూర్లో కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ(కేఎంఎస్సీ) శ్రేణులు బస్తి టాంకా వాలీ రైల్వే క్రాసింగ్ వద్ద రైలు పట్టాలను దిగ్బంధించారు. పోలీసులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. కొన్ని చెట్ల కొందరు రైతులను అదుపులోకి తీసుకున్నారు. కొద్దిసేపటి తర్వాత వారిని విడిచిపెట్టారు. రైలు పట్టాలపై బైఠాయించేందుకు జలంధర్ రైల్వే స్టేషన్ వైపు వెళ్తున్న రైతులను పోలీసులు బారికేడ్లతో నిలువరించారు. రైతుల ఆందోళనల కారణంగా పలు ప్రాంతాల్లో రైళ్లు కొద్దిసేపు నిలిచిపోయాయి.

అమృత్సర్ శివారులో రైలు పట్టాలపై బైఠాయించి నిరసన తెలుపుతున్న రైతులు

సీఎం నితీష్కు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' గుర్తింపు

పాట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీష్కుమార్ మరో ఘనత సాధించారు. పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయనను లండన్లోని 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'గుర్తించింది. ఈ విషయాన్ని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా పంచుకున్నారు. 'పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సాధించిన మైలురాయిని లండన్లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించిది. ఈ విషయాన్ని పంచుకోవడం ఆనందంగా, గర్వంగా ఉంది. దేశ ప్రజాస్వామ్యంలో ఇదో అరుదైన ఘనత'అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్లో అభివర్ణించారు. ఆయన అచంచల ప్రజాసేవ, స్థిరమైన పాలన, బిహార్ ప్రజలు ఆయనపై ఉంచిన విశ్వాసానికి ఇది ప్రతిబింబమని ఝా కొనియాడారు.

న్యాయవ్యవస్థలో ఏఐ వినియోగంపై పిల్ కొట్టివేత

న్యూఢిల్లీ: న్యాయవ్యవస్థలో కృత్రిమ మేథ(ఏఐ), మెషీన్ లెర్నింగ్(ఎంఎల్) సాంకేతికతను విచ్చలవిడిగా వినియోగించకుండా నియంత్రణలు విధించాలంటూ దాఖలైన పిల్ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. న్యాయవ్యవస్థలో ఏఐ, ఎంఎల్ వాడకంతో కలిగే దుష్ప్రభావాల గురించి తమకు కూడా తెలుసునని విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చిల ధర్మాసనం వ్యాఖ్యానించింది. గతంలో కోర్టులు వెలువరించని తీర్పులను సైతం ఏఐ టూల్స్ సృష్టిస్తున్నాయని, చివరికి న్యాయ తీర్పులలో భాగంగా మారే ప్రమాదముందని పిటిషనర్ తరఫు లాయర్ అనుపమ్ లాల్ దాస్ తెలపగా.. ఇటువంటి సందర్భాల్లో బార్ అసోసియేషన్తోపాటు న్యాయమూర్తులు సైతం అప్రమత్తంగా ఉండాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తాము ఏఐని అత్యంత జాగరూకతతో ఉపయోగిస్తున్నాట్లు తెలిపింది. ఈ అంశంపై న్యాయపరంగా కాకుండా పరిపాలనా పరమైన కోణంలో తగు సమయంలో ఆదేశాలను జారీ చేస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన సూచనలుంటే తమకు మెయిల్ ద్వారా తెలపాలని సీజేఐ ఆయన్ను కోరారు. ధర్మాసనం అనుమతితో పిటిషన్ను ఉపసంహరించుకుంటున్నట్లు లాయర్ దాస్ తెలిపారు.

సోమాలియా చెత్తను ఇక రానివ్వం: ట్రంప్

న్యూయార్క్: అమెరికాలో పోగుబడిన లక్షలాది మంది సోమాలియా అక్రమవలసదారులపై ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కారు. వాళ్లను చెత్తకుప్పలతో పోల్చారు. గురువారం కేబినెట్ భేటీ సందర్భంగా న్యూయార్క్లో మీడియా సమావేశంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్లు మాట్లాడారు. మిన్నెసోటా రాష్ట్రంలో సోమాలియా మూలాలున్న దాదాపు 2,60,000 మందిని ఉద్దేశిస్తూ ట్రంప్ తీవ్రమైన వ్యాఖ్యలుచేశారు. ''సోమాలియన్లు చెత్తకుప్పల్లా అమెరికాలోకి వచ్చి పడ్డారు. వాళ్లు ఎక్కడి నుంచి వచ్చారో మళ్లీ అక్కడికే పంపేయాలి. ఈ సమస్యకు చెక్ పెట్టాలి. వాళ్లు మన దేశంలో ఉండాలని నేను అస్సలు కోరుకోవట్లేను. రాజకీయకోణంలో చూస్తే మీ నిర్ణయం తప్పు అని కొందరు అనొచ్చేమో. కానీ నేను వాళ్ల మాటలను అస్సలు లెక్కచేయను. సోమాలియా చెత్తకుప్పలను ఇలాగే ఆహ్వానిస్తే అమెరికా దెబ్బతింటుంది. ఇకమీదట సోమాలియా చెత్తను దేశంలోకి రానివ్వను''అని ట్రంప్ అన్నారు.

'వక్ఫ్' నమోదుకు గడువు పెంచబోం

- రిజిస్ట్రేషన్కు ప్రయత్నించి విఫలమైన వాళ్లకు మాత్రం పెనాల్టీ నుంచి మినహాయింపు
- స్పష్టంచేసిన మంత్రి రిజిజు

న్యూఢిల్లీ: వక్ఫ్ ఆస్తులను 'ది యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ ఎంపవర్మెంట్ ఎఫీషియెన్సీ, డెవలప్మెంట్(ఉమీద్)'పోర్టల్లో నమోదు చేసుకోవడానికి గడువును పొడిగించే ఉద్దేశ్యం లేదని కేంద్రం స్పష్టంచేసింది. గడువు శుక్రవారంతో ముగిసిన నేపథ్యంలో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు శుక్రవారం స్పందించారు. ''అన్ని వక్ఫ్ ఆస్తుల జియో ట్యాగింగ్ కోసం ఉద్దేశించిన ఉమీద్ చట్ట సెంట్రల్ పోర్టల్ జూన్ ఆరోతేదీన అందుబాటులోకి వచ్చింది. వక్ఫ్ ఆస్తులుగా ఉమీద్ పోర్టల్లో నమోదు చేయడానికి విధించిన గడువును పొడిగించే ప్రసక్తే లేదు. అయితే ఇప్పటికే రిజిస్ట్రేషన్కు ప్రయత్నించి విఫలమైన సందర్భాల్లో ఆయా ఆస్తులపై వెంటనే చర్యలు చేపట్టడం లాంటివి ఉండవు. ఆయా ఆస్తులకు పెనాల్టీ నుంచి మూడు నెలలపాటు మినహాయింపు కూడా ఇస్తున్నాం. వక్ఫ్ ఆస్తులకు కస్టోడియన్లుగా వ్యవహరిస్తున్న ముతావలీలు పోర్టల్లో ఆస్తుల నమోదును విజయవంతంగా పూర్తిచేయడం సాధ్యంకాని పక్షంలో సంబంధిత వక్ఫ్ ట్రిబ్యూనల్లను ఆశ్రయించవచ్చు''అని రిజిజు అన్నారు. ''వక్ఫ్ సవరణ చట్టం తెచ్చాక ఉమీద్ పోర్టల్ తీసుకొచ్చి ఆస్తుల నమోదుకు ఆరు నెలల గడువు విధించాం. డిసెంబర్ 5న ఆ గడువు ముగిసింది. ఇంకా లక్షలాది ఆస్తుల నమోదు పూర్తికాలేదని తెలుస్తోంది. ఎంతో మంది ఎంపీలు, సామాజిక నేతలు 9,00,000కుపైగా ఆస్తుల నమోదు సాధ్యపడలేదని మా దృష్టికి తీసుకొచ్చారు. గడువు పెంచాలని డిమాండ్చేస్తున్నారు ఇప్పటికైతే 1.5 లక్షల ఆస్తుల నమోదు పూర్తయింది. కర్ణాటక, పంజాబ్, జమ్మూకశ్మీర్ వంటి చోట్ల గణనీయస్థాయిలో ఆస్తుల నమోదు పూర్తయింది. గడువును ఏ రకంగానూ పెంచకూడదని గతంలోనే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది''అని రిజిజు అన్నారు.

పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్

- ఇందులో రాష్ట్రాలకు వాటా ఇస్తాం
- లోక్సభలో ఆర్థిక మంత్రి నిర్మల ప్రకటన
- హెల్త్ అండ్ నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లుకు సభామోదం

న్యూఢిల్లీ: ప్రతిపాదిత హెల్త్ అండ్ నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లులో పాన్ మసాలా తయారీ యూనిట్లపై పన్ను విధిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్సభలో ప్రకటించారు. ఈ పన్ను ఆదాయాన్ని రాష్ట్రాలతో పంచుకుంటామని, ఆరోగ్య పథకాల కోసం వెచ్చిస్తామని తెలిపారు. హెల్త్ అండ్ నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు-2025పై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రత్యేక ప్రయోజనాల కోసం సెస్ విధించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 270 వీలు కల్పిస్తోందని చెప్పారు. అనంతరం బిల్లును లోక్సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. పాన్ మసాలా, అలాంటి ఉత్పత్తులను తయారు చేసేందుకు వినియోగించే యంత్రాలు, వాటి సామర్థ్యం ఆధారంగా విధించే సెస్ ద్వారా వచ్చే ఆదాయాన్ని జాతీయ భద్రత, ప్రజారోగ్యం కోసం వినియోగించుకునేందుకు ఈ బిల్లులో ఏర్పాటుంది. గతంలోనూ ఇలా సెస్లను వివిధ వనరులపై ప్రభుత్వాలు విధించాయన్నారు. 1974 నుంచి క్రూడాయిల్పై సెస్, 2001 నుంచి నేషనల్ కెలామిటీ కంటింజెంట్ డ్యూటీ, 2000 నుంచి రోడ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సెస్ పేరుతో పన్ను వసూలు చేస్తున్న చరిత్ర ఉందన్నారు. పాన్ మసాలా చౌకగా మారడానికి, అదే సమయంలో ఆదాయాన్ని కోల్పోయేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని ఆమె తెలిపారు. వినియోగం ఆధారంగా పాన్ మసాలాపై గరిష్టంగా 40 శాతం మేర జీఎస్టీ ఉంటుందని చెప్పారు. అయితే, జీఎస్టీ ఆదాయంపై ఈ సెస్ ఎటువంటి ప్రభావం చూపదని ఆమె స్పష్టం చేశారు.

పని గంటల తర్వాత ఫోన్..

ఉద్యోగులకు కాల్ కట్ చేసే హక్కు

లోక్సభలో ప్రైవేట్ బిల్లు

న్యూఢిల్లీ: పని వేళలు పూర్తయ్యాక ఆఫీసు నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఈమెయిళ్లను స్వీకరించడంపై ఉద్యోగులకు హక్కు కల్పించేందుకు ఉద్దేశించిన ప్రైవేట్ సభ్యుల బిల్లు లోక్సభలో శుక్రవారం ప్రవేశపెట్టారు. ప్రభుత్వం చట్టం చేయాల్సిన అవసరముందని భావించే అంశాలపై లోక్సభ, రాజ్యసభ సభ్యులు ప్రైవేటుగా బిల్లులను ప్రవేశపెట్టవచ్చు. ప్రభుత్వం సమాధానం ఇచ్చిన తర్వాత సాధారణంగా ఈ ప్రతిపాదిత బిల్లులను ఉపసంహరించుకుంటారు. ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే శుక్రవారం లోక్సభలో ఈ మేరకు 'రైట్ టు డిస్కనెక్ట్ బిల్లు-2025'ను ప్రవేశపెట్టారు. ప్రతి ఉద్యోగి పని వేళల తర్వాత, సెలవు దినాల్లో వచ్చే విధి నిర్వహణ సంబంధిత ఫోన్ కాల్స్, ఈమెయిల్స్ను డిస్కనెక్ట్ చేసేందుకు హక్కు ఉండాలి. ఇందుకోసం ఉద్యోగుల సంక్షేమ సంస్థను ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించారు. తమిళనాడును నీట్ ప్రవేశ పరీక్ష నుంచి మినహాయించాలని కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్, దేశంలో మరణ శిక్షను రద్దు చేయాలంటూ డీఎంపీ ఎంపీ కనిమొళి, జర్నలిస్టులకు భద్రత కల్పించాలని విశాల్దాదా ప్రకాశ్ బాపు పాటిల్(స్వతంత్ర) ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెట్టారు.

యూకేలో అరెస్టు చేసిన డెలివరీ రైడర్లలో ముగ్గురు భారతీయులు

లండన్: యూకేలో డెలివరీ సంస్థలకోసం చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న వారిలో భారతీయులు కూడా ఉన్నారని, వారిని దేశం నుంచి బహిష్కరించడానికి అదుపులోకి తీసుకున్నామని యూకే ప్రభుత్వం తెలిపింది. యూకేలో అక్రమంగా పని చేస్తున్న వారిని పట్టుకునేందుకు ఇమ్మిగ్రేషన్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు గత నెలలో ఏడు రోజులపాటు ఆపరేషన్ ఈక్వలైజ్ నిర్వహించాయి. బ్రిటన్ అంతటా గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో డెలివరీ రైడర్ల పత్రాలు తనిఖీ చేసింది. చట్టవిరుద్ధంగా పనిచేస్తున్నట్లు గుర్తించిన 171 మందిని అక్కడికక్కడే అరెస్టు చేసింది. వారిని సొంత దేశాలకు తరలించేందుకు అందుపులోకి తీసుకుంది. వారిలో ముగ్గురు భారతీయులున్నారని హోం శాఖ ఆఫీస్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇద్దరినీ భారత్కు పంపడానికి ఉంచగా, మరొకరిని ఇమ్మిగ్రేషన్ బెయిల్పై ఉంచామని పేర్కొంది. బ్రిటన్లో అక్రమ వలసలను అరికట్టడానికి హోం శాఖ చేపట్టిన సంస్కరణల్లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

'డోంట్ జడ్జ్ ఏ బుక్ బై ఇట్స్ కవర్'

న్యూఢిల్లీ: ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్ రాసిన 'మదర్ మేరీ కమ్స్ టు మీ'పుస్తకాన్ని నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఈ పుస్తకాన్ని నిషేధించాలంటూ దాఖలైన పిల్ను కేరళ హైకోర్టు ఇప్పటికే కొట్టేసింది. దీనిని వ్యతిరేకిస్తూ రాజసింహన్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. ఈ అప్పీలును చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చిల ధర్మాసనం విచారించింది. 'ఆమె ఒక ప్రముఖ రచయిత్రి. కవర్ పేజీ ఫొటోలో మాత్రమే ఆమె పొగ తాగుతూ కనిపించింది. పుస్తకంలో ఎక్కడా అమె పొగ తాగడాన్ని ప్రోత్సహించలేదు. పుస్తకంలో ఒక హెచ్చరిక కూడా ఉంది. ఆమె ప్రచారం కోసం ఇలాంటి పని చేశారని కోర్టు నమ్మడం లేదు. పుస్తకం, ప్రచురణకర్త, రచయితకు సిగరెట్లు మొదలైన ప్రకటనలతో సంబంధం లేదు. మీరు రచయిత అభిప్రాయాలతో విభేదించవచ్చు. కానీ పుస్తకాన్ని నిషేధించాలని కోరడం సరికాదు'అని చీఫ్ జస్టిస్ వాఖ్యానించారు.

అనర్హతపై అంతిమ అధికారం ఎవరిది?

ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వివిధ స్థాయిల్లో ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. రాజకీయ పార్టీల ద్వారానే ఎన్నికల ప్రక్రియ, ప్రాతినిధ్యం, ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమవుతుంది. అయితే ఒక రాజకీయ పార్టీ తరఫున ఎన్నికైన సభ్యులు అధికారం కోసం తరచుగా మరో పార్టీలోకి మారుతున్నారు. విలువలకు తిలోదకాలిచ్చి అవకాశ వాదంతో పార్టీలను ఫిరాయించడం వల్ల రాజకీయ అస్థిరత్వం ఏర్పడటంతో పాటు ప్రజాభిప్రాయానికి భంగం వాటిల్లుతోంది. నానాటికీ జటిలమవుతున్న ఈ సమస్యను అరికట్టడానికి నిబంధనలను కఠినతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
పాలిటీ

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం

పార్టీ ఫిరాయింపులను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర స్థాయుల్లో అనేక ప్రయత్నాలు జరిగాయి. తొలిసారిగా పశ్చిమబెంగాల్ రాష్ట్రం 1979లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించింది. 1985లో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నపుడు 52వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రంలో మొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రూపొందించారు. దీనికి సంబంధించి రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ను చేర్చారు. దీన్నే 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అంటారు. రాజ్యాంగంలోని 102 (2), 191 (2) ప్రకరణలు పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభ్యుల అనర్హతకు సంబంధించినవి. ప్రకరణ 101, 102(2), 190, 191(2) పార్లమెంటు, రాష్ట్ర శాసన సభల్లో ఖాళీలు, అనర్హతకు సంబంధించిన వివరాలను తెలియజేస్తాయి. 2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా 10వ షెడ్యూల్‌లోని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి మరికొన్ని సవరణలు చేశారు.

అనర్హత– కారణాలు:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభ్యులు కింది సందర్భాల్లో అనర్హతకు గురవుతారు.

1. ఒక పార్టీ తరఫున టికెట్ పొంది ఎంపికైన శాసనసభ్యుడు ఆ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసినప్పుడు.
2. పార్టీ జారీ చేసిన విప్‌కు వ్యతిరేకంగా సభ్యులు గైర్హాజరైనా, అదేవిధంగా పార్టీ విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేసినా సభ్యత్వాన్ని కోల్పోతారు.
3. స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికైన శాసనసభ్యులు ఏదైనా పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దవుతుంది.
4. పార్లమెంటు/ రాష్ట్ర శాసన సభలకు నామినేటైన సభ్యులు ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దవుతుంది. నామినేటెడ్ సభ్యులు.. నామినేటైన రోజు నుంచి ఆరు నెలల్లోపు ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దు కాదు.

మినహాయింపులు:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం పైన పేర్కొన్న అనర్హతలు కొన్ని సందర్భాల్లో వర్తించవు. **అవి:**

ఎ) ఒక రాజకీయ పార్టీ మొత్తం శాసనసభ్యుల్లో 2/3వ వంతు మంది మరో రాజకీయ పార్టీలో చేరినా లేదా స్వతంత్రంగా వేరొక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకున్నా.. వారికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని అనర్హతలు వర్తించవు.

బి) లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్, రాష్ట్ర విధానసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, విధాన పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు తమ పదవికి రాజీనామా చేసినా లేదా పదవీకాలం ముగిసిన తర్వాత వేరొక రాజకీయ పార్టీలోకి చేరినా వారి శాసన సభ్యత్వం రద్దు కాదు.

సభ్యత్వాన్ని రద్దుచేసే అధికారం:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్ట ప్రాతిపదికన శాసన సభ్యుల సభ్యత్వాన్ని రద్దుచేసే అధికారం సభాధ్యక్షులకు ఉంటుంది. సంబంధిత పార్టీ అధ్యక్షుడి ఫిర్యాదు మేరకు సభాధ్యక్షులు సభ్యత్వాన్ని రద్దు చేస్తారు. సభాధ్యక్షులదే తుది నిర్ణయం.ఈ నిర్ణయాన్ని ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించరాదు. కానీ 1993లో కిహోటో హోలాహన్ Vs జాచీల్హు కేసులో సుప్రీంకోర్టు ఈ సెక్షన్‌ను కొట్టివేసింది. సభాధ్యక్షులదే తుది నిర్ణయం కాదనీ, అది న్యాయసమీక్షకు లోబడి ఉంటుందని సుప్రీంకోర్టు నిర్ణయమే తుది నిర్ణయం అని తీర్పు చెప్పింది.

ప్రయోజనాలు:

- రాజకీయ సుస్థిరత సాధించవచ్చు.
- అవకాశవాద, అధికారపూరిత రాజకీయాలను అరికట్టవచ్చు.
- రాజకీయ పార్టీల్లో అవినీతి, అనైతిక ప్రవర్తనలను నిరోధించవచ్చు.
- రాజకీయ పార్టీల గురించి రాజ్యాంగంలో మొదటిసారిగా ఈ చట్టం ద్వారానే ప్రస్తావించారు.

91వ రాజ్యాంగ సవరణ

2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో మంత్రిమండలితో పాటు సభ్యుల అనర్హతలకు సంబంధించి కొన్ని మార్పులు చేశారు.

- కేంద్రంలో ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రిమండలి సంఖ్య లోక్‌సభలోని మొత్తం సభ్యుల్లో 15 శాతానికి మించరాదు.
- రాష్ట్రాలకు కూడా ఇదే విధానం వర్తిస్తుంది. అయితే రాష్ట్రాల విషయంలో మంత్రి మండలి సంఖ్య 12కు తగ్గకూడదు.
- పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హులుగా ప్రకటించిన పార్లమెంటు లేదా శాసనసభ్యులు మంత్రులుగా నియమించడానికి అనర్హులు.
- పార్టీ ఫిరాయింపు చట్టం కింద అనర్హుడిగా ప్రకటించిన పార్లమెంటు/ రాష్ట్ర శాసన సభ్యులు ఆదాయ, లాభదాయక పదవుల్లో నియమించడానికి అనర్హులు.
- పదో షెడ్యూల్‌లో పార్టీ ఫిరాయింపు అనర్హతలకు మినహాయింపుగా పేర్కొన్న చీలిక (Split) అనే పదాన్ని తొలగించారు. ఈ సవరణ కంటే ముందు ఒక రాజకీయ పార్టీలో 1/3 వంతు సభ్యులు చీలిక ద్వారా బయటకి వచ్చి స్వతంత్రంగా ఉంటే వారి సభ్యత్వం రద్దయ్యేది కాదు. ప్రస్తుతం ఈ మినహాయింపును తొలగించారు..

పార్టీ ఫిరాయింపుల చట్టం - సుప్రీంకోర్టు తీర్పులు

కిహోటో హోలాహన్ Vs జాచీల్హు కేసు (1993): సభ్యుల అనర్హతకు సంబంధించి సుప్రీం కోర్టుదే అంతిమ నిర్ణయం. పార్టీ ఫిరాయింపుల అనర్హత విషయంలో సభాధ్యక్షులు ఇచ్చిన రూలింగ్‌ను సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చు. కాబట్టి వారి నిర్ణయం సుప్రీంకోర్టు న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని స్పష్టీకరించారు. సభాధ్యక్షులు తీర్పులు కోర్టు తరహాలో (ట్రైబ్యునల్స్) ఉంటాయి. అందువల్ల వారి నిర్ణయాన్ని న్యాయస్థానంలో ప్రశ్నించడం రాజ్యాంగ బద్ధమేనని పేర్కొంది.

జి. విశ్వనాథన్ Vs తమిళనాడు స్పీకర్ (1996): ఒక శాసనసభ్యుడిని ఒక పార్టీ నుంచి బహిష్కరించిన తర్వాత వేరొక రాజకీయ పార్టీలో చేరితే అతడు పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్లుగా భావించవచ్చు. కాబట్టి అతడి సభ్యత్వాన్ని రద్దు చేయవచ్చు.

రాజేంద్రసింగ్ Vs స్వామి ప్రసాద్ కేస్ (2007): సభాధ్యక్షుల నిర్ణయాన్ని న్యాయస్థానాలు ఏయే పరిస్థితుల్లో సమీక్షించవచ్చు అనే అంశానికి సంబంధించి సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ముఖ్యంగా ఫిర్యాదుపై సభాధ్యక్షులు తగిన నిర్ణయాన్ని తీసుకోనప్పుడు, ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా పార్టీ విలీనాలను అంగీకరించినప్పుడు, పదో షెడ్యూల్‌లో నిర్ణయించిన పద్ధతి ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫలమైన సందర్భాల్లో న్యాయస్థానంలో వారి చర్యలను ప్రశ్నించ వచ్చని పేర్కొంది.

మాదిరి ప్రశ్నలు

1. **మొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టాన్ని 1979లో ఏ రాష్ట్రం రూపొందించింది?**
   ఎ) పశ్చిమ బెంగాల్ బి) ఆంధ్రప్రదేశ్
   సి) జమ్మూ–కశ్మీర్ డి) కేరళ
2. **ఫ్లోర్ క్రాసింగ్ అంటే?**
   ఎ) రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారడం
   బి) శాసనసభలో అధికార పక్షానికి మద్దతు తెలపడం
   సి) రాజకీయ లబ్ధి కోసం అధికార పార్టీలోకి మారడం
   డి) పైవేవీ కావు
3. **పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హతపై అంతిమ అధికారం ఎవరిది?**
   ఎ) సభాధ్యక్షులు బి) రాష్ట్రపతి
   సి) సుప్రీంకోర్టు
   డి) కేంద్ర ఎన్నికల సంఘం
4. **కిందివాటిలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?**
   ఎ) 52వ సవరణ బి) 91వ సవరణ
   సి) పై రెండూ డి) పైవేవీ కాదు
5. **పార్టీని మారాలనే ఉద్దేశంతో గుర్తింపదగిన ప్రయత్నాలు చేస్తే అవి పార్టీ ఫిరాయింపుల కిందకి వస్తాయని, అలాంటి వారిని అనర్హులుగా ప్రకటించవచ్చని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?**
   ఎ) తమిళనాడు శాసనసభ
   బి) కర్ణాటక శాసనసభ
   సి) ఆంధ్రప్రదేశ్ శాసనసభ
   డి) కేరళ శాసన సభ
6. **పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని లోపం?**
   ఎ) చీలిక, కలయిక అనే పదాలకు సరైన నిర్వచనం లేదు
   బి) సభాధ్యక్షులు నిర్ణీత సమయంలోనే తమ తీర్పును వెలువరించాల్సిన పరిమితి లేదు
   సి) పై రెండూ సరైనవి
   డి) పై రెండూ సరికావు
7. **కిందివాటిలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని ప్రయోజనాన్ని గుర్తించండి.**
   ఎ) రాజకీయ సుస్థిరత
   బి) అవకాశవాద రాజకీయాలను అరికట్టడం
   సి) సభ్యుల అనైతిక ప్రవర్తనను నిరోధించడం
   డి) పైవన్నీ
8. **కిందివాటిలో సరైన జత ఏది?**
   ఎ) అవిశ్వాస, విశ్వాస తీర్మాన సమయంలోనే పార్టీ విప్ జారీ చేయాలి – దినేష్ గోస్వామి కమిటీ నివేదిక
   బి) ఎన్నికల ముందు ఏర్పడే రాజకీయ కూటములను కూడా రాజకీయ పార్టీలుగానే పరిగణించాలి – లా కమిషన్ నివేదిక
   సి) ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా ఓటు వేసినప్పుడే దాన్ని చెల్లని ఓటుగా పరిగణించాలి – రాజ్యాంగ సమీక్షా కమిషన్
   డి) పైవన్నీ

సమాధానాలు

1) సి; 2) సి; 3) సి; 4) సి;
5) బి; 6) సి; 7) డి; 8) డి.

మూత్రపిండాల అధ్యయనాన్ని ఏమంటారు?

జీవుల దేహంలోని మలిన పదార్థాలను బయటికి పంపడాన్నే విసర్జన అంటారు. మానవుడిలో ఒక జత మూత్ర పిండాలు ఉంటాయి. వీటి అధ్యయనాన్ని నెఫ్రాలజీ అంటారు. ఒక వ్యక్తి రోజుకు సుమారు 1 నుంచి1.5 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు. మానవశరీరంలో అవయవ మార్పిడి చేసిన మొదటి అవయవం 'మూత్రపిండం'. కృత్రిమ అవయవాల అధ్యయనాన్ని బయోనిక్స్ అంటారు.

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
బయాలజీ

విసర్జన వ్యవస్థ

శరీరంలో జీవక్రియల ఫలితంగా ఏర్పడిన నీరు, కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధ వ్యర్థ పదార్థాలను దేహం నుంచి బయటకు పంపడాన్ని విసర్జన అంటారు. విసర్జన క్రియను అధ్యయనం చేసే శాస్త్రం యూరాలజీ. మానవుడిలో ఒక జత మూత్రపిండాలు విసర్జన క్రియను నిర్వర్తిస్తాయి. మూత్ర పిండాలు విసర్జనతో పాటు రక్తం, కణజాలాల ద్రవాభిసరణ పీడనం, అయాన్లను సమతుల్యం చేస్తాయి.

విసర్జన పద్ధతులు - జీవుల రకాలు

అమ్మోనోటెలిక్ జీవులు: అమ్మోనియాను విసర్జించే జీవులను అమ్మోనోటెలిక్ జీవులు అంటారు. దీని విష స్వభావం అధికంగా ఉంటుంది. **ఉదా:** అమీబా, హైడ్రా, అస్థి చేపలు, డిప్నాయ్ చేపలు, రొయ్యలు, పీతలు, నత్త, ఆల్చిప్ప, చిరుకప్ప, సముద్ర క్షీరదాలు (డాల్ఫిన్స్, తిమింగలం)

యూరికోటెలిక్ జీవులు: యూరికామ్లాన్ని విసర్జిస్తాయి. విషస్వభావం చాలా తక్కువ. నీటికొరత ఉండే ఎడారి జీవుల్లో ఈ విధానం కనిపిస్తుంది. **ఉదా:** కీటకాలు (ఆర్థోపొడ) సరీసృపాలు (బల్లి, పాము, తొండ, మొసలి, తాబేలు), పక్షులు. కప్ప సుప్తావస్థ దశలో యూరికామ్లాన్ని విసర్జిస్తుంది.

యూరియోటెలిక్ జీవులు: యూరియాను విసర్జిస్తాయి. **ఉదా:** మంచినీటి చేపలు, వాన పాము, ఉభయచరాలు (ఫ్రాడకప్ప), క్షీరదాలు (మానవుడు). మొదటిసారి కృత్రిమంగా తయారు చేసిన జీవ సమ్మేళనం 'యూరియా'. దీని రసాయన నామం 'కార్బమైడ్'

మానవ విసర్జన వ్యవస్థ

మానవుడి విసర్జన వ్యవస్థలో జత మూత్రపిండాలు, జత మూత్ర నాళాలు, మూత్రాశయం, ప్రసేకం ఉంటాయి. పక్షుల్లో మూత్రాశయం ఉండదు. విసర్జక వ్యవస్థ ప్రాథమిక కర్తవ్యం రక్తం, శరీర ద్రవాల అయాన్ల సమతాస్థితిని కాపాడటం. ద్వితీయ కర్తవ్యం నత్రజని సంబంధ వ్యర్థ పదార్థాల విసర్జన.

మూత్ర పిండాలు (కిడ్నీలు)

- మూత్ర పిండాల అధ్యయనాన్ని నెఫ్రాలజీ అంటారు.
- మూత్ర పిండాలు చిక్కుడు గింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటాయి.
- కాలేయం వల్ల ఎడమ మూత్ర పిండం కంటే కుడి మూత్రపిండం కొద్దిగా దిగువన అమరి ఉంటుంది.
- మూత్ర పిండాలు 120 నుంచి 170 గ్రాముల బరువుంటాయి. ఇవి వెన్నెముకకు ఇరువైపులా, పృష్ఠ శరీర కుడ్యాన్ని అంటిపెట్టుకొని ఉంటాయి.
- మూత్ర పిండాలకు హృదయం నుంచి వృక్క ధమని రక్తాన్ని సరఫరా చేస్తుంది.
- మూత్ర పిండాల నుంచి హృదయానికి రక్తాన్ని తీసుకుపోయే సిరను వృక్కసిర అంటారు.
- నిలువుకోతలో మూత్ర పిండం వెలుపలి భాగాన్ని వల్కలం (కోర్టెక్స్), లోపలి భాగాన్ని దవ్వ అంటారు.
- మూత్రపిండం పుటాకార అంచులో ఉండే నొక్కును నాభి అంటారు.
- నాభి ద్వారా వృక్కసిర, మూత్రనాళాలు బయటకు వస్తాయి.
- మూత్ర పిండాల నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణాలు మూత్రనాళికలు (నెఫ్రాన్లు)

మూత్రనాళికలు (నెఫ్రాన్లు)

ఒక్కో మూత్ర పిండంలో 12 లక్షల (1.2 మిలియన్లు) నెఫ్రాన్లు ఉంటాయి. ప్రతి నెఫ్రాన్ (మూత్ర నాళిక)లో రెండు భాగాలుంటాయి. అవి.

ఎ) భౌమన్స్ గుళిక
బి) నాళికా భాగం.

భౌమన్స్ గుళిక: ఇది ఒక గిన్నెవంటి భాగం. వృక్క ధమని మూత్రపిండంలోకి ప్రవేశించి అనేక ధమనికలుగా విభజన చెందుతుంది. భౌమన్ గుళికలోకి ఒక అభివాహి ధమనిక ప్రవేశించి అనేక రక్త కేశనాళికలుగా చీలి, రక్త కేశనాళికాగుచ్ఛాన్ని ఏర్పరుస్తుంది. దీనిలోని సూక్ష్మ రంధ్రాల ద్వారా రక్తంలోని నీరు, మలినాలు భౌమన్స్ గుళికలోకి చేరుతాయి. ఈ వడబోతను సూక్ష్మగాలనం (ఆల్ట్రాఫిల్టరేషన్) అంటారు. భౌమన్స్ గుళికలో రక్తంలోని మలినాలు ఫిల్టరై ప్రాథమిక మూత్రం ఏర్పడుతుంది. దీనిలో గ్లూకోజ్, కొన్ని క్లోరైడ్లు, విటమిన్లు ఉంటాయి.

నాళికాభాగం: ఇది భౌమన్స్ గుళిక వెనకభాగం. దీనిలో మూడు ఉప భాగాలు ఉన్నాయి.

ఎ) **సమీప సంవళిత నాళం:** ఇది ముడతలు పడి ఉంటుంది. దీనిలో 60 శాతం నీరు పునఃశోషణం చెందుతుంది.
బి) **హెన్లీ శిఖ్యం:** ఇది తలపిన్ను / సి ఆకారంలో ఉంటుంది. ఇందులో 20 శాతం నీరు పునఃశోషణం చెందుతుంది
సి) **దూరాగ్రసంవళిత నాళం:** దీనిద్వారా 15 శాతం నీరు పునః శోషణం అవుతుంది.

- రక్తం వడపోతలో రెండు మూత్ర పిండాల్లో నిమిషానికి 125 మి.లీ, రోజుకు 180 లీటర్లు మూత్రం ఏర్పడుతుంది. ఇందులో 178.5 లీటర్ల మూత్రం పునఃశోషణం చెందుతుంది. రోజుకు 1.5 లీటర్ల మూత్రం విసర్జితమవుతుంది.

3. **మూత్రాశయం**

- మూత్రనాళాల నుంచి మూత్రం మూత్రాశయంలోకి చేరి అక్కడ నిల్వ ఉంటుంది. మూత్రాశయం నుంచి ప్రసేకం ద్వారా మూత్ర విసర్జన జరుగుతుంది. పెద్దవారిలో మూత్రవిసర్జన నియంత్రిత చర్య కాని చిన్న పిల్లల్లో అనియంత్రిత చర్య.

మూత్రం (యూరిన్) లక్షణాలు

ఒక వ్యక్తి రోజుకు సుమారు 1 నుంచి 1.5 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు. మూత్రంలో 96 శాతం నీరు, 2 శాతం యూరియా, 2 శాతం అకర్బన పదార్థాలుంటాయి.మానవుడు మూత్రం ద్వారా రోజుకు సుమారు 25 నుంచి 30గ్రాముల యూరియా విసర్జిస్తాడు.

యూరోక్రోమ్ అనే వర్ణద్రవ్యం వల్ల మూత్రం లేత పసుపు రంగులో ఉంటుంది. మూత్రం కొద్దిగా ఆమ్ల స్వభావంలో ఉంటుంది. దీని పీహెచ్ '6'. మానవుడి మూత్రంలో 'సి' విటమిన్ ఉంటుంది. మూత్రం శరీరంలో ఎక్కువ కాలం నిల్వ ఉంటే యూరియా 'అమ్మోనియా' అనే విష పదార్థంగా మారుతుంది. అమ్మోనియా వల్ల మూత్రానికి ఘాటైన వాసన వస్తుంది. విసర్జితమైన మూత్రం కొంత సమయానికి వాసన వస్తుంది. మూత్రంలో గ్లూకోజ్, సోడియం ఉండవు. మధుమేహ వ్యాధిగ్రస్తుల మూత్రంలో గ్లూకోజ్ ఉంటుంది.

విసర్జనలో ఇతర అవయవాల పాత్ర

మూత్రపిండాలతో పాటు ఊపిరితిత్తులు, కాలేయం, చర్మం కూడా వ్యర్థ పదార్థాలను విసర్జిస్తాయి.

1. **ఊపిరితిత్తులు:** రోజుకు 18 లీటర్ల కార్బన్ డై ఆక్సైడ్, 300 నుంచి 500 మి.లీ. తేమను బయటకు పంపుతాయి
2. **కాలేయం:** ఇది మానవ శరీరంలో అతిపెద్ద గ్రంథి. ఇది వయసు మళ్లిన ఎర్రరక్త కణాలను విచ్ఛిన్నం చేసి హీమోగ్లోబిన్‌ను బైల్ వర్ణకాలుగా మారుస్తుంది.
3. **చర్మం:** చర్మంలోని స్వేద గ్రంథులు చెమట రూపంలో మలినాలను విసర్జిస్తాయి. మానవుడి స్వేదంలో నీరు, లవణాలు (ఉప్పు/సోడియం క్లోరైడ్), కొవ్వులు, కొద్దిగా యూరియా ఉంటాయి.

కృత్రిమ మూత్ర పిండం:

- మూత్రపిండాలు పనిచేయని వారిలో రక్తంలోని మలినాలను తొలగించడానికి ఉపయోగించే యంత్రమే కృత్రిమ మూత్రపిండం (డయాలైజర్). దీన్ని విలియం కోల్ఫ్ కనుగొన్నారు. దీన్ని ఆవిష్కరించిన రోజు మార్చి 13ను ప్రపంచ కిడ్నీ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. డయాలసిస్ చేయడానికి 2–6 గంటలు పడుతుంది.

మూత్రపిండాల మార్పిడి:

- మూత్రపిండాలు పూర్తిగా పనిచేయని వ్యక్తికి దాత నుంచి సేకరించిన కిడ్నీని అమర్చడాన్నే ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారు.
- మానవ శరీరంలో అవయవ మార్పిడి చేసిన మొదటి అవయవం 'మూత్రపిండం'. కృత్రిమ అవయవాల అధ్యయనాన్ని బయోనిక్స్ అంటారు.

మూత్రపిండాల్లో రాళ్లు: కాల్షియం ఆక్సలేట్ (ఎక్కువ మొత్తం), కాల్షియం ఫాస్ఫేట్, యూరియాతో ఏర్పడిన స్ఫటికాలను కిడ్నీ స్టోన్స్ అంటారు. వీటి వల్ల నెఫ్రాన్లు నశించి మూత్ర విసర్జన సమయంలో నొప్పి వస్తుంది.

మూత్ర పరీక్ష - విశ్లేషణ: మూత్రం క్లినికల్ డయాగ్నసిస్ ద్వారా రోగ నిర్ధారణ చేస్తారు. కొన్ని పరీక్షలు...

1. గ్లైకోస్యూరియా అంటే మూత్రంలో గ్లూకోజ్ ఉండటం (డయాబెటీస్ మిలిటస్ వ్యాధి).
2. కీటోన్యూరియా (మూత్రంలో కీటోన్ దేహాలు ఉంటాయి)
3. హిమటూరియా (మూత్రంలో రక్తం)
4. ఆల్కిప్టాన్యూరియా (నలుపురంగు మూత్ర విసర్జన, ఇది జన్యుసంబంధ వ్యాధి)
5. ఎన్యూరియా (మూత్రపిండాల్లో మూత్రం ఏర్పడకపోవడం)
6. నెఫ్రోసిస్ (హై బీపీ ఉన్న వారి మూత్ర పిండాల్లోని నెఫ్రాన్లు చితికిపోతాయి).
7. ఆల్బ్యున్యూరియా (మూత్రంలో ప్రొటీన్లు ఉంటాయి)
8. వృక్కకాల్క్యులీ (మూత్రపిండంలో రాళ్లు)
9. డయాబెటీస్ ఇన్‌సిపిడస్: అధిక మూత్ర విసర్జన (డై యూరియా).
10. హెచ్.సి.జి. లేదా గ్రావెడిక్స్ టెస్ట్ : హ్యూమన్ క్రానిక్ గోనాడోట్రోపిక్ హార్మోన్. గర్భిణుల మూత్రంలో ఈ హార్మోన్ ఉంటుంది.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. **కింది వాటిలో విసర్జన క్రియతో సంబంధం లేని అవయవం ఏది?**
   1) స్వేద గ్రంథి 2) మూత్రపిండం
   3) ఊపిరితిత్తులు
   4) లాలాజల గ్రంథులు
2. **మొదటిసారి కృత్రిమంగా తయారు చేసిన జీవ సమ్మేళనం?**
   1) మీథేన్ 2) బెంజీన్
   3) గ్లూకోజ్ 4) యూరియా
3. **యూరియా రసాయన నామం?**
   1) క్లోరో ఈథేన్ 2) ఎన్యూరిన్
   3) నైట్రిన్ 4) కార్బమైడ్
4. **ఆరోగ్యవంతమైన వ్యక్తి మూత్రంలో గ్లూకోజ్ శాతం ఎంత?**
   1) 0.1 శాతం 2) 2 శాతం
   3) 95 శాతం 4) 0 శాతం
5. **మూత్రం పసుపు రంగులో ఉండటానికి కారణమైన పదార్థం?**
   1) ఆల్బుమిన్ 2) సల్ఫర్
   3) యూరోక్రోమ్
   4) లెగ్ హీమోగ్లోబిన్
6. **సాధారణంగా మూత్రం ద్వారా విసర్జితమయ్యే పదార్థం ఏది?**
   1) పంచదార 2) గ్లూకోజ్
   3) క్రియాటిన్ 4) ప్రొటీన్
7. **అప్పుడే విసర్జించిన మూత్రానికి ఎలాంటి వాసన ఉండదు. కానీ విసర్జించిన కొద్దిసేపటి తర్వాత మూత్రానికి ఘాటైన వాసన ఎందుకు వస్తుంది?**
   1) యూరియా అమ్మోనియాగా తిరిగి యూరియాగా మారే వలయ చర్యల ద్వారా
   2) బ్యాక్టీరియా ప్రభావంతో యూరియా అమ్మోనియాగా మారడం వల్ల
   3) మూత్రంలోని యూరియా, యూరికామ్లంగా మారడం
   4) యూరియా, యూరికామ్లం, క్రియాటిన్ అమ్మోనియాగా మారడం
8. **మానవుడి మూత్రపిండాల్లో ఏర్పడే రాళ్లలో అధికంగా ఉండే పదార్థం?**
   1) కాల్షియం ఆక్సలేట్
   2) సోడియం ఎసిటేట్
   3) మెగ్నీషియం ఫాస్ఫేట్
   4) పైవన్నీ
9. **చక్కెర వ్యాధిగ్రస్తుడి మూత్ర నమూనాలో ఉండేది?**
   1) లాక్టోజ్ 2) మాల్టోజ్
   3) గ్లూకోజ్ 4) సుక్రోజ్

సమాధానాలు

1) 4 2) 4 3) 4 4) 4 5) 3
6) 3 7) 2 8) 1 9) 3

విసర్జక అవయవాలు - రకాలు

విసర్జక అవయవాలు	జీవులు
1. సంకోచ రిక్తికలు	ప్రొటోజోవా జీవులు (అమీబా, పారమీషియం)
2. జ్వాలా కణాలు (ఫ్లేమ్‌సెల్స్)	ప్లాటి హెల్మింథిస్ జీవులు (బద్దెపురుగు, టేప్ వార్మ్)
3. వృక్కాలు	అనిలెడ (వానపాము, జలగ)
4. మాల్ఫీజియన్ నాళికలు	ఆర్థ్రోపొడ (బొద్దింక, ఈగ)
5. హరిత గ్రంథులు	ఆర్థ్రోపొడ (రొయ్యలు, పీతలు)
6. కోక్సల్ గ్రంథులు	ఆర్థ్రోపొడ (తేలు)
7. కీబర్స్ అవయవం	మొలస్కా (నత్తలు)
8. బొజానస్ అవయవం	మొలస్కా (ఆల్చిప్ప)
9. మూత్రపిండాలు (కిడ్నీ)	చేప, ఉభయ చరాలు, సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు

ప్రధాన ఖరీఫ్ పంట ఏది?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ జాగ్రఫీ

అనాదిగా భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. శ్రామిక శక్తిలో మూడింట రెండువంతులకు వ్యవసాయం, దాని అనుబంధ కార్యక్రమాల వల్లనే జీవనాధారం లభిస్తోంది. అంతేకాకుండా దాదాపు 70 శాతం జనాభా గ్రామాల్లో నివసిస్తూ వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉండటం, భారతదేశ జాతీయ ఆర్థికాభివృద్ధి.. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ఆధారపడి ఉండటం, పెరిగే జనాభాకు ఆహారాన్ని అందించడం, అనేక పరిశ్రమలకు ముడి సరుకులు అందించే దేశంగా ఉండటం, పెద్ద మొత్తాల్లో విదేశీ మారక ద్రవ్యం లభించడం మొదలైన అనేక కారణాల వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయాన్ని 'వెన్నెముక' గా చెప్పొచ్చు.

భారతదేశం - వ్యవసాయం

భారతదేశ వ్యవసాయ ఉత్పత్తులు రుతుపవనాలు తెచ్చే వర్షంపైన ఆధారపడి ఉండటం వల్ల భారతదేశ ఆర్థికస్థితిని రుతుపవనాలతో 'జూద మాడటం'తో అనవచ్చు. భారతదేశ వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అయిన వాటిలో ఎగుమతి అయ్యే ముఖ్యమైన సరుకులు.. టీ, కాఫీ, ఆముదాలు, వేరుశనగ, పండ్లు, సుగంధ ద్రవ్యాలు, పొగాకు, పత్తి, పంచదార, తోళ్లు, నూనెలు, జనపనార మొదలైనవి.

- 1900కి పూర్వం మన దేశ వ్యవసాయం మరీ పురాతన పద్ధతులలో సాగుతూ ఉండేది. 1908లో బిహార్‌లోని 'పూసా' వద్ద ఒక వ్యవసాయ కళాశాల, పరిశోధనా శాలను స్థాపించారు.
- 1937లో బ్రిటీష్ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వ్యవసాయ శాఖల్ని ప్రారంభించింది.
- 1951 తర్వాత భారత వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. అంటే 1951లో మొదటి పంచవర్ష ప్రణాళికను రూపొందించి, అందులో వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాధాన్యతను ఇచ్చారు.
- భారతదేశంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం న్యూఢిల్లీలో ఉంది.
- వ్యవసాయోత్పత్తులను పెంచడానికి భారత ప్రభుత్వం 1963లో 'వ్యవసాయాభివృద్ధి బోర్డు' ఏర్పాటు చేసింది.

ప్రస్తుతం మనదేశంలో విభిన్న ప్రాంతాల్లో వివిధ రకాలైన వ్యవసాయ పద్ధతులున్నాయి. వీటిని ఆరు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి..

1. విస్తాపన వ్యవసాయం
2. తోట వ్యవసాయం
3. సాంద్ర వ్యవసాయం
4. జీవనాధార వ్యవసాయం
5. విస్తృత వ్యవసాయం
6. మిశ్రమ వ్యవసాయం

1. **విస్తాపన వ్యవసాయం:** దీన్ని స్థలమార్పిడి వ్యవసాయం లేదా సంచార వ్యవసాయం అని కూడా అంటారు. ఇది సాధారణంగా కొండ ప్రాంతాల్లోని గిరిజనులు చేసే వ్యవసాయం.

- ఈ వ్యవసాయంలో చెట్లను నరికి, వాటిని కాల్చి వ్యవసాయ భూములుగా మారుస్తారు. కొన్నేళ్ల తర్వాత అంటే భూసారం తగ్గాక ఆ భూమిని వదిలి, మరొక ప్రాంతానికి వెళ్లి అక్కడ మళ్లీ వ్యవసాయం చేస్తారు. ఇది నిరంతరంగా కొనసాగుతుంది. అందుకే దీన్ని 'నరుకు – కాల్చు' వ్యవసాయం లేదా 'పోడు వ్యవసాయం' అని అంటారు.
- ఇటువంటి వ్యవసాయాన్ని మనదేశంలో వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు.

2. **తోట వ్యవసాయం:** దీన్ని వాణిజ్య వ్యవసాయం అని కూడా అంటారు.

- ఈ పద్ధతిని మనదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టారు.
- లాభం లేదా ధనాన్ని సంపాదించడం కోసం 'నగదు పంటల'ను పండిస్తారు.
- ఈ వ్యవసాయానికి ఎక్కువ పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం, భూమి అవసరం.
- గోధుమలు, తేయాకు, కాఫీ, రబ్బరు, బార్లీ, పత్తి, చెరకు, పొగాకు, సుగంధ ద్రవ్యాలు మొదలైన పంటలు వాణిజ్య వ్యవసాయంలో సాగు చేస్తారు.

రాష్ట్రాలు/ప్రదేశం	పోడు/విస్తాపన వ్యవసాయం పేర్లు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ	పోడు వ్యవసాయం
కేరళ	పోనమ్
హిమాలయ	ఖిల్
జార్ఖండ్	కురువా
అసోం, ఈశాన్య రాష్ట్రాలు	జూమ్/ఝూం
మధ్యప్రదేశ్	బేవార్, పెండ
ఒడిశా	ధీటి
రాజస్థాన్	వాత్ర

3. **సాంద్ర వ్యవసాయం:** అధిక జనసాంద్రత ప్రాంతాల్లో ఈ రకమైన వ్యవసాయం చేస్తారు. ఇది అధికంగా వ్యవసాయ శ్రామికులను, అత్యధిక జీవ రసాయనిక ఎరువులను, నీటి పారుదలను ఉపయోగించుకొని అధిక దిగుబడి సాధించే విధానం.

- తక్కువ భూవిస్తీర్ణంలో పురాతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగిస్తారు.
- మనదేశంలో గంగానదీ పరీవాహక ప్రాంతం, కృష్ణా, గోదావరి, మహానది, కావేరి డెల్టా ప్రాంతాలు ఈ రకానికి ఉదాహరణగా చెప్పొచ్చు. దీనిలో సరాసరి దిగుబడి ఎక్కువ మోతాదులో ఉంటుంది.

4. **జీవనాధార వ్యవసాయం:** ఆహార అవసరాల కోసం రైతు కుటుంబం అంతా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి చేసే వ్యవసాయాన్ని జీవనాధార వ్యవసాయం అంటారు.

- దీనిలో ఆహార పంటలు మాత్రమే పండిస్తారు. కాబట్టి దీనిలో లాభం ఉండదు.
- దీంతో ఎక్కువగా ప్రచ్ఛన్న నిరుద్యోగం ఏర్పడుతుంది.

5. **విస్తృత వ్యవసాయం:** ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూమిలో ఎక్కువ పెట్టుబడితో చేసేదాన్ని విస్తృత వ్యవసాయం అంటారు.

- ఈ పద్ధతిలో వ్యవసాయ కూలీలు తక్కువగా ఉంటూ, యంత్రాలను ఎక్కువగా వినియోగిస్తారు.
- ఇందులో సరాసరి దిగుబడి తక్కువ మోతాదులో ఉంటుంది.
- అమెరికా, కెనడా, రష్యా లాంటి దేశాల్లో ఈ పద్ధతి ఎక్కువగా అమల్లో ఉంది.

6. **మిశ్రమ వ్యవసాయం:** వ్యవసాయంతో పాటు పశుపోషణ లేదా కోళ్ల పెంపకం లేదా సెరికల్చర్ లేదా ఎపికల్చర్ వంటి కార్యకలాపాలు చేపడితే దాన్ని మిశ్రమ వ్యవసాయం అంటారు.

భారతదేశంలో పంట కాలాలు

వ్యవసాయ పంటలు రుతువుల మీద, సహజ వనరులైన మృత్తికలు, నీరు, సూర్యరశ్మిపై ఆధారపడి ఉంటాయి. వీటితోపాటు ఉష్ణోగ్రత, ఆర్ద్రత అంశాలు కూడా ప్రధాన మైనవి. ఏ ప్రాంతంలోనైనా రుతువులను బట్టి పంటలు మారుతూ ఉంటాయి.

భారతదేశంలో ప్రధానంగా మూడు రకాల పంటకాలాలు ఉన్నాయి. అవి..

1. ఖరీఫ్ 2. రబీ
3. జయాద్ లేదా జైద్

1. **ఖరీఫ్ (జూన్ నుంచి అక్టోబర్ మధ్య వరకు):**

- నైరుతి రుతుపవనాల రాకతో దాదాపు దేశమంతటా ఖరీఫ్ ప్రారంభమవుతుంది.
- జూన్, జూలైల్లో విత్తనాలు వేసే కాలం ప్రారంభమై సెప్టెంబర్, అక్టోబర్ మధ్య కాలంలో పంటకోతలు ప్రారంభమవుతాయి.
- వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జ, కందులు, పెసలు, మినుములు, పత్తి, జనుము, వేరుశనగ, సోయాబీన్ ముఖ్యమైన ఖరీఫ్ పంటలు.

2. **రబీ (అక్టోబర్ మధ్య నుంచి ఏప్రిల్ వరకు):**

- ఈశాన్య రుతుపవనాల రాకతో దేశంలో రబీ కాలం మొదలవుతుంది.
- ఈ కాలంలోని పంటలు పెరిగేటప్పుడు చల్లని వాతావరణం, కోసేటప్పుడు వెచ్చని వాతావరణం అవసరం.
- రబీ పంటను శీతాకాలంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో విత్తి, ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు పంటలు కోస్తారు.
- పశ్చిమ విక్షోభాల వల్ల శీతాకాలంలో సంభవించే కొద్దిపాటి వర్షపాతం రబీ పంటలకు అత్యంత ఉపయోగకరం.
- దీనిలో ముఖ్యమైన పంటలు గోధుమ, బార్లీ, బఠాణీ, శనగ, ఆవాలు, పప్పుధాన్యాలు మొదలైనవి.

3. **జయాద్/ జైద్ (మే నుంచి జూన్ వరకు):**

- రబీ, ఖరీఫ్ పంట కాలాల మధ్య స్వల్ప వ్యవధిలో ఉన్న పంట రుతువును 'జయాద్' అంటారు.
- నీటిపారుదల సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో పుచ్చకాయలు, కర్బూజ, దోసకాయ, కూరగాయలు, పశువుల మేత వంటి స్వల్ప కాల పంటలు పండిస్తారు.

భారతదేశంలో ముఖ్య పంటలు

భారతదేశంలో పంటలను ముఖ్యంగా నాలుగు విధాలుగా విభజించొచ్చు. అవి..

1. ఆహార పంటలు
2. నగదు లేదా వాణిజ్య పంటలు
3. తోట పంటలు
4. ఉద్యానవన పంటలు

1. **ఆహారపంటలు:** వరి, గోధుమ, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి, పప్పుధాన్యాలు.
2. **నగదు లేదా వాణిజ్య పంటలు:** పత్తి, పొగాకు, జనుము, చెరకు, నూనె గింజలు.
3. **తోట పంటలు:** కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరి, రబ్బరు.
4. **ఉద్యానవన పంటలు:** కూరగాయలు, పండ్లు, పూలు మొదలైనవి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. ప్రధానమైన పంట రుతువులు? (కానిస్టేబుల్ – 2009)
   1) ఖరీఫ్, రబీ 2) ఖరీఫ్, వేసవి
   3) ఖరీఫ్, రబీ, వేసవి
   4) రబీ, వేసవి
2. సాగు చేయడంలో కార్బనిక ఎరువు, సహజ క్రిమినాశనుల మందులను ఉపయోగించే వ్యవసాయం? (కానిస్టేబుల్ – 2009)
   1) జీవనాధార వ్యవసాయం
   2) పోడు వ్యవసాయం
   3) కార్బనిక వ్యవసాయం
   4) మిశ్రమ వ్యవసాయం
3. వ్యవసాయంలో ఖరీఫ్ రుతువు దేన్ని తెలుపుతుంది? (కానిస్టేబుల్ – 2009)
   1) రుతుపవనాల ఆగమనం (జూన్–జూలై)
   2) రుతుపవనాల ఉపసంహరణ (అక్టోబర్– నవంబర్)
   3) వేసవి ఆరంభం (ఏప్రిల్–మే)
   4) పైవేవీ కావు

<u>సమాధానాలు:</u> 1) 3; 2) 3; 3) 1.

మాదిరి ప్రశ్నలు

1. కిందివాటిలో ప్రధాన ఖరీఫ్ పంట?
   1) గోధుమ 2) వేరుశనగ
   3) వరి 4) పొగాకు
2. భారతదేశంలో రబీ కాలంలో ప్రధాన పంట ఏది?
   1) వరి 2) గోధుమ 3) పత్తి 4) సజ్జ
3. 1908లో మనదేశంలో ఎక్కడ వ్యవసాయ కళాశాల, పరిశోధనాశాలను స్థాపించారు?
   1) న్యూఢిల్లీ 2) కటక్
   3) పుణే 4) పూసా
4. కేరళలో పోడు లేదా విస్తాపన వ్యవసాయానికి ఉన్న మరో పేరు?
   1) కురువా 2) పోనమ్
   3) జూమ్ 4) వాత్ర

<u>సమాధానాలు</u>

1) 3; 2) 2; 3) 4; 4) 2.

Understand the Author's Tone..

Competitive exams have provided many aspiring candidates to get jobs in various public and private sectors. Candidates appearing for these exams are from various backgrounds and vernacular mediums. English remained a thing of concern for many as they find it as a stumbling block in getting through the exam. In many competitive exams it is mandatory to go through the English language paper and thus it comes out as a challenge for such candidates who lack in English language skills. Hence, it is essential for these candidates to put extra effort on their preparation to score well and be victorious. The English language part consists of questions pertaining to various sections like, grammatical skills, vocabulary knowledge and comprehension.

BANK EXAMS

GENERAL ENGLISH

COMPREHENSION

The comprehension section demands a good reading and understanding capacity of the candidate. You are expected to go through the paragraph given, understand, analyze and derive meaning out of it. Before attempting any passage, skim it as it's very important to understand the tone of the author. It may be optimistic, pessimist, sarcastic, angry or contemplative. If you are able to understand what author is trying to say then there is high probability that you will mark right answers. The passage usually contains 10 questions related to the passage which include synonyms and antonyms of particular words from the paragraph that needs to be answered. If you find that questions are beyond the understanding you found from the passage, simply skip that question, never try to mark nearest answer. Mark the answer only if you are sure about it. Here are a few tips while attempting this section:

- Skim the passage that is given.
- Read the questions first which helps to have an idea as you will be focused.
- Casual reading is not advisable, stay focused and don't miss any detail while reading.
- Make a note of what you read which might help you while you come back in search of answers.
- If doubt persists re-read the passage to make sure you understand it well before answering.
- Understand the author's tone and answer the questions based on author's opinion rather than your opinion.

A methodical and well planned preparation always gives fruitful results. It is essential to have a basic foundation in English which can be acquired by regular reading habits. Time management is crucial during the test. Use time saving techniques. In order to accomplish this you must become familiarize with the directions prior to taking the exam, and practice all the given exercises from this section.

- Keep in mind that you need not dwell too long on any one question or become concerned that you have answered a previous question incorrectly.
- Answer all questions by applying the techniques; keep track of any question that you may want to return to if you have enough time.
- The most important thing is be confident and remember that you have prepared well. Relax and do the best you can.

Model Questions

Directions (Q. 1-15): Read the following passages carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

PASSAGE 1

"Let us laugh" says, W. Mathews, "it is the cheapest luxury man enjoys. It stirs up the blood, expands the chest, clears away the cobwebs from the brain and gives the whole system a healthy treatment," So is it not nice to laugh a lot? It is said, "Laughter is the best medicine." For those who dislike medicine, sweet or bitter. A good joke that provokes laughter is prescribed. It is nice to have a good laugh but a "guffaw" may sometime lock one's jaws and so it is suggested that those who enjoy a loud guffaw go slow and subside into a gurgle but the best thing is, as done in Hon'ble courts before a Hon'ble Judges, just titter. And be able to enjoy all jokes including ones directed at myself, but never making a laughing stock of myself in the process. Let us remember the wise saying, "He is not laughed at that laughs at himself."

1. It is said that laughter is the best medicine because
   1) It is the cheapest luxury man enjoys
   2) It is available free of cost
   3) It is cheaper whereas medicines in the shops are costly
   4) It is not mentioned
   5) It provides better treatment than costly medicines.
2. The writer says he would never make a laughing stock of himself. It means he should not
   1) let others ridicule him
   2) show disrespect to Judges
   3) laugh, but simply smile at others
   4) let others laugh
   5) laugh at others
3. The writer feels laughter is to be prescribed to those who
   1) are seriously ill
   2) dislike medicines
   3) cannot buy medicines
   4) who are happy
   5) do not need medicines
4. What may sometime lock one's jaws?
   1) Laughter 2) Mirth
   3) Guffaw 4) Gurgle
   5) Titter
5. By quoting a wise saying in the last line the writer
   1) Reiterates the point that laughter is the best medicine for us
   2) Pity on those who laugh
   3) Guides us about what we should do from being laughed at
   4) Cautions us as to how we should conduct ourselves in the Hon'ble Courts
   5) Censures those who cannot laugh at themselves

PASSAGE 2

I once saw a tigress stalking a month old kid. The ground was very open and the kid saw the tigress while she was still some distance away and started bleating, where on the tigress gave up her stalk and walked straight up to it. When the tigress has approached to within a few yards, the kid went **forward** to meet her, and on reaching the tigress **stretched** out its neck and put up its head to smell her. For the duration of a few heart beats the month-old kid and the queen of the forest stood nose to nose, and then the queen turned and walked off in the direction from which she came.

6. 'Stalking' in this context means
   1) Running threateningly
   2) Moving about in circles
   3) Attacking
   4) Targeting a victim
   5) Moving quietly without being seen or heard
7. The tigress walked straight up to the kid because
   1) It makes the kid joyous
   2) Running would frighten the kid
   3) Stalking was useless now
   4) The tigress was patient
   5) She was sure of her victim
8. The kid's behavior indicates that
   1) It was familiar with the sight of tigress
   2) It was attracted by the tigress's smell
   3) It was attracted to the tiger's food
   4) It took the tigress for a playmate
   5) It was not aware of the danger involved
9. The expression 'for the duration of a few heart beats' suggests
   1) The few seconds the tigress and the kid spent smelling each other
   2) The fear of the kid
   3) The excitement of the tigress
   4) The anxiety of the watcher
   5) The anxiety of the author
10. 'Queen' in the passage refers to
    1) The queen who came to see
    2) The lady 3) The kid
    4) The tigress 5) The author
11. The synonym of **forward** is
    1) Rearward 2) Onward
    3) Inward 4) Review
    5) Rejoice
12. The antonym of '**stretched**' is
    1) Expand 2) Prolong
    3) Lengthen 4) Elongate
    5) Contract

PASSAGE 3

India is not a backward country. It is the version of the outside world which is outdated. India is growing every day. It has a population of more than 100 million in the middle class, out of which a segment of 70 million is earning monthly wages more than that the average weekly pay of an Australian worker, which makes India an economic power as great as France.

13. What is meant by segment in the above paragraph
    1) The total population
    2) A large part of the population
    3) Some part of the population
    4) Half of the population
    5) Less than half of the population
14. What is the underlying theme of the paragraph?
    1) India is a great military power
    2) India is a backward country
    3) India is fast developing into a big power
    4) India has poor economy
    5) India can never develop
15. What is the meaning of the line "India is as great as France"?
    1) India is small as compared to France
    2) India is greater than France
    3) India is on the same level as France
    4) India cannot be compared with France
    5) No other country can be compared with India

ANSWERS:

1) 1 2) 1 3) 2 4) 3
5) 3 6) 5 7) 5 8) 5
9) 4 10) 4 11) 1 12) 5
13) 3 14) 3 15) 3.

అనర్హతపై అంతిమ అధికారం ఎవరిది?

ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వివిధ స్థాయిల్లో ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. రాజకీయ పార్టీల ద్వారానే ఎన్నికల ప్రక్రియ, ప్రాతినిధ్యం, ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమవుతుంది. అయితే ఒక రాజకీయ పార్టీ తరఫున ఎన్నికైన సభ్యులు అధికారం కోసం తరచుగా మరో పార్టీలోకి మారుతున్నారు. విలువలకు తిలోదకాలిచ్చి అవకాశ వాదంతో పార్టీలను ఫిరాయించడం వల్ల రాజకీయ అస్థిరత్వం ఏర్పడటంతో పాటు ప్రజాభిప్రాయానికి భంగం వాటిల్లుతోంది. నానాటికీ జటిలమవుతున్న ఈ సమస్యను అరికట్టడానికి నిబంధనలను కఠినతరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం

పార్టీ ఫిరాయింపులను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర స్థాయుల్లో అనేక ప్రయత్నాలు జరిగాయి. తొలిసారిగా పశ్చిమబెంగాల్ రాష్ట్రం 1979లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించింది. 1985లో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నపుడు 52వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రంలో మొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రూపొందించారు. దీనికి సంబంధించి రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ను చేర్చారు. దీన్నే 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అంటారు. రాజ్యాంగంలోని 102 (2), 191 (2) ప్రకరణలు పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభ్యుల అనర్హతకు సంబంధించినవి. ప్రకరణ 101, 102(2), 190, 191(2) పార్లమెంటు, రాష్ట్ర శాసన సభల్లో ఖాళీలు, అనర్హతకు సంబంధించిన వివరాలను తెలియజేస్తాయి. 2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా 10వ షెడ్యూల్‌లోని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి మరికొన్ని సవరణలు చేశారు.

అనర్హత– కారణాలు:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభ్యులు కింది సందర్భాల్లో అనర్హతకు గురవుతారు.

1. ఒక పార్టీ తరఫున టికెట్ పొంది ఎంపికైన శాసనసభ్యుడు ఆ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసినప్పుడు.
2. పార్టీ జారీ చేసిన విప్‌కు వ్యతిరేకంగా సభ్యులు గైర్హాజరైనా, అదేవిధంగా పార్టీ విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేసినా సభ్యత్వాన్ని కోల్పోతారు.
3. స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికైన శాసనసభ్యులు ఏదైనా పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దవుతుంది.
4. పార్లమెంటు/ రాష్ట్ర శాసన సభలకు నామినేటైన సభ్యులు ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దవుతుంది. నామినేటెడ్ సభ్యులు.. నామినేటైన రోజు నుంచి ఆరు నెలల్లోపు ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దు కాదు.

మినహాయింపులు:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం పైన పేర్కొన్న అనర్హతలు కొన్ని సందర్భాల్లో వర్తించవు. **అవి:**

ఎ) ఒక రాజకీయ పార్టీ మొత్తం శాసనసభ్యుల్లో 2/3వ వంతు మంది మరో రాజకీయ పార్టీలో చేరినా లేదా స్వతంత్రంగా వేరొక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకున్నా.. వారికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని అనర్హతలు వర్తించవు.

బి) లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర విధానసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, విధాన పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్లు తమ పదవికి రాజీనామా చేసినా లేదా పదవీకాలం ముగిసిన తర్వాత వేరొక రాజకీయ పార్టీలోకి చేరినా వారి శాసన సభ్యత్వం రద్దు కాదు.

సభ్యత్వాన్ని రద్దుచేసే అధికారం:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్ట ప్రాతిపదికన శాసన సభ్యుల సభ్యత్వాన్ని రద్దుచేసే అధికారం సభాధ్యక్షులకు ఉంటుంది. సంబంధిత పార్టీ అధ్యక్షుడి ఫిర్యాదు మేరకు సభాధ్యక్షులు సభ్యత్వాన్ని రద్దు చేస్తారు. సభాధ్యక్షులదే తుది నిర్ణయం.ఈ నిర్ణయాన్ని ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించరాదు. కానీ 1993లో కిహోటో హోలాహన్ Vs జాచీల్హు కేసులో సుప్రీంకోర్టు ఈ సెక్షన్‌ను కొట్టివేసింది. సభాధ్యక్షులదే తుది నిర్ణయం కాదనీ, అది న్యాయసమీక్షకు లోబడి ఉంటుందని సుప్రీంకోర్టు నిర్ణయమే తుది నిర్ణయం అని తీర్పు చెప్పింది.

ప్రయోజనాలు:

- రాజకీయ సుస్థిరత సాధించవచ్చు.
- అవకాశవాద, అధికారపూరిత రాజకీయాలను అరికట్టవచ్చు.
- రాజకీయ పార్టీల్లో అవినీతి, అనైతిక ప్రవర్తనలను నిరోధించవచ్చు.
- రాజకీయ పార్టీల గురించి రాజ్యాంగంలో మొదటిసారిగా ఈ చట్టం ద్వారానే ప్రస్తావించారు.

91వ రాజ్యాంగ సవరణ

2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో మంత్రిమండలితో పాటు సభ్యుల అనర్హతలకు సంబంధించి కొన్ని మార్పులు చేశారు.

- కేంద్రంలో ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రిమండలి సంఖ్య లోక్‌సభలోని మొత్తం సభ్యుల్లో 15 శాతానికి మించరాదు.
- రాష్ట్రాలకు కూడా ఇదే విధానం వర్తిస్తుంది. అయితే రాష్ట్రాల విషయంలో మంత్రి మండలి సంఖ్య 12కు తగ్గకూడదు.
- పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హులుగా ప్రకటించిన పార్లమెంటు లేదా శాసనసభ్యులు మంత్రులుగా నియమించడానికి అనర్హులు.
- పార్టీ ఫిరాయింపు చట్టం కింద అనర్హుడిగా ప్రకటించిన పార్లమెంటు/ రాష్ట్ర శాసన సభ్యులు ఆదాయ, లాభదాయక పదవుల్లో నియమించడానికి అనర్హులు.
- పదో షెడ్యూల్‌లో పార్టీ ఫిరాయింపు అనర్హతలకు మినహాయింపుగా పేర్కొన్న చీలిక (Split) అనే పదాన్ని తొలగించారు. ఈ సవరణ కంటే ముందు ఒక రాజకీయ పార్టీలో 1/3 వంతు సభ్యులు చీలిక ద్వారా బయటకి వచ్చి స్వతంత్రంగా ఉంటే వారి సభ్యత్వం రద్దయ్యేది కాదు. ప్రస్తుతం ఈ మినహాయింపును తొలగించారు..

పార్టీ ఫిరాయింపుల చట్టం - సుప్రీంకోర్టు తీర్పులు

కిహోటో హోలాహన్ Vs జాచీల్హు కేసు (1993)	సభ్యుల అనర్హతకు సంబంధించి సుప్రీం కోర్టుదే అంతిమ నిర్ణయం. పార్టీ ఫిరాయింపుల అనర్హత విషయంలో సభాధ్యక్షులు ఇచ్చిన రూలింగ్‌ను సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చు. కాబట్టి వారి నిర్ణయం సుప్రీంకోర్టు న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని స్పష్టీకరించారు. సభాధ్యక్షులు తీర్పులు కోర్టు తరహాలో (ట్రైబ్యునల్స్) ఉంటాయి. అందువల్ల వారి నిర్ణయాన్ని న్యాయస్థానంలో ప్రశ్నించడం రాజ్యాంగ బద్ధమేనని పేర్కొంది.
జి. విశ్వనాథన్ Vs తమిళనాడు స్పీకర్ (1996):	ఒక శాసనసభ్యుడుని ఒక పార్టీ నుంచి బహిష్కరించిన తర్వాత వేరొక రాజకీయ పార్టీలో చేరితే అతడు పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదలుకున్నట్లుగా భావించవచ్చు. కాబట్టి అతడి సభ్యత్వాన్ని రద్దు చేయవచ్చు.
రాజేంద్రసింగ్ Vs స్వామి ప్రసాద్ కేస్(2007)	సభాధ్యక్షుల నిర్ణయాన్ని న్యాయస్థానాలు ఏయే పరిస్థితుల్లో సమీక్షించవచ్చు అనే అంశానికి సంబంధించి సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ముఖ్యంగా ఫిర్యాదుపై సభాధ్యక్షులు తగిన నిర్ణయాన్ని తీసుకోనప్పుడు, ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా పార్టీ విలీనాలను అంగీకరించినప్పుడు, పదో షెడ్యూల్‌లో నిర్ణయించిన పద్ధతి ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫలమైన సందర్భాల్లో న్యాయస్థానంలో వారి చర్యలను ప్రశ్నించ వచ్చని పేర్కొంది.

మాదిరి ప్రశ్నలు

1. **మొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టాన్ని 1979లో ఏ రాష్ట్రం రూపొందించింది?**
   ఎ) పశ్చిమ బెంగాల్ బి) ఆంధ్రప్రదేశ్
   సి) జమ్మూ-కశ్మీర్ డి) కేరళ
2. **ఫ్లోర్ క్రాసింగ్ అంటే?**
   ఎ) రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారడం
   బి) శాసనసభలో అధికార పక్షానికి మద్దతు తెలపడం
   సి) రాజకీయ లబ్ధి కోసం అధికార పార్టీలోకి మారడం
   డి) పైవేవీ కావు
3. **పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హతపై అంతిమ అధికారం ఎవరిది?**
   ఎ) సభాధ్యక్షులు బి) రాష్ట్రపతి
   సి) సుప్రీంకోర్టు
   డి) కేంద్ర ఎన్నికల సంఘం
4. **కిందివాటిలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?**
   ఎ) 52వ సవరణ బి) 91వ సవరణ
   సి) పై రెండూ డి) పైవేవీ కాదు
5. **పార్టీని మారాలనే ఉద్దేశంతో గుర్తింపదగిన ప్రయత్నాలు చేస్తే అవి పార్టీ ఫిరాయింపుల కిందకి వస్తాయని, అలాంటి వారిని అనర్హులుగా ప్రకటించవచ్చని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?**
   ఎ) తమిళనాడు శాసనసభ
   బి) కర్ణాటక శాసనసభ
   సి) ఆంధ్రప్రదేశ్ శాసనసభ
   డి) కేరళ శాసన సభ
6. **పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని లోపం?**
   ఎ) చీలిక, కలయిక అనే పదాలకు సరైన నిర్వచనం లేదు
   బి) సభాధ్యక్షులు నిర్ణీత సమయంలోనే తమ తీర్పును వెలువరించాల్సిన పరిమితి లేదు
   సి) పై రెండూ సరైనవి
   డి) పై రెండూ సరికావు
7. **కిందివాటిలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని ప్రయోజనాన్ని గుర్తించండి.**
   ఎ) రాజకీయ సుస్థిరత
   బి) అవకాశవాద రాజకీయాలను అరికట్టడం
   సి) సభ్యుల అనైతిక ప్రవర్తనను నిరోధించడం
   డి) పైవన్నీ
8. **కిందివాటిలో సరైన జత ఏది?**
   ఎ) అవిశ్వాస, విశ్వాస తీర్మాన సమయంలోనే పార్టీ విప్ జారీ చేయాలి – దినేష్ గోస్వామి కమిటీ నివేదిక
   బి) ఎన్నికల ముందు ఏర్పడే రాజకీయ కూటములను కూడా రాజకీయ పార్టీలుగానే పరిగణించాలి – లా కమిషన్ నివేదిక
   సి) ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా ఓటు వేసినప్పుడే దాన్ని చెల్లని ఓటుగా పరిగణించాలి – రాజ్యాంగ సమీక్షా కమిషన్
   డి) పైవన్నీ

సమాధానాలు

1) సి; 2) సి; 3) సి; 4) సి;
5) బి; 6) సి; 7) డి; 8) డి.

మూత్రపిండాల అధ్యయనాన్ని ఏమంటారు?

జీవుల దేహంలోని మలిన పదార్థాలను బయటికి పంపడాన్నే విసర్జన అంటారు. మానవుడిలో ఒక జత మూత్ర పిండాలు ఉంటాయి. వీటి అధ్యయనాన్ని నెఫ్రాలజీ అంటారు. ఒక వ్యక్తి రోజుకు సుమారు 1 నుంచి1.5 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు. మానవశరీరంలో అవయవ మార్పిడి చేసిన మొదటి అవయవం 'మూత్రపిండం'. కృత్రిమ అవయవాల అధ్యయనాన్ని బయోనిక్స్ అంటారు.

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

బయాలజీ

విసర్జన వ్యవస్థ

శరీరంలో జీవక్రియల ఫలితంగా ఏర్పడిన నీరు, కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధ వ్యర్థ పదార్థాలను దేహం నుంచి బయటకు పంపడాన్ని విసర్జన అంటారు. విసర్జన క్రియను అధ్యయనం చేసే శాస్త్రం యూరాలజీ. మానవుడిలో ఒక జత మూత్రపిండాలు విసర్జన క్రియను నిర్వర్తిస్తాయి. మూత్ర పిండాలు విసర్జనతో పాటు రక్తం, కణజాలాల ద్రవాభిసరణ పీడనం, అయాన్లను సమతుల్యం చేస్తాయి.

విసర్జన పద్ధతులు - జీవుల రకాలు

అమ్మోనోటెలిక్ జీవులు: అమ్మోనియాను విసర్జించే జీవులను అమ్మోనోటెలిక్ జీవులు అంటారు. దీని విష స్వభావం అధికంగా ఉంటుంది. **ఉదా:** అమీబా, హైడ్రా, అస్థి చేపలు, డిప్నాయ్ చేపలు, రొయ్యలు, పీతలు, నత్త, ఆల్చిప్ప, చిరుకప్ప, సముద్ర క్షీరదాలు (డాల్ఫిన్స్, తిమింగలం)

యూరికోటెలిక్ జీవులు: యూరికామ్లాన్ని విసర్జిస్తాయి. విషస్వభావం చాలా తక్కువ. నీటికొరత ఉండే ఎడారి జీవుల్లో ఈ విధానం కనిపిస్తుంది. **ఉదా:** కీటకాలు (ఆర్థోపొడ) సరీసృపాలు (బల్లి, పాము, తొండ, మొసలి, తాబేలు), పక్షులు. కప్ప సుప్తావస్థ దశలో యూరికామ్లాన్ని విసర్జిస్తుంది.

యూరియోటెలిక్ జీవులు: యూరియాను విసర్జిస్తాయి. **ఉదా:** మంచినీటి చేపలు, వానపాము, ఉభయచరాలు (ప్రౌఢకప్ప), క్షీరదాలు (మానవుడు). మొదటిసారి కృత్రిమంగా తయారు చేసిన జీవ సమ్మేళనం 'యూరియా'. దీని రసాయన నామం 'కార్బమైడ్

మానవ విసర్జన వ్యవస్థ

మానవుడి విసర్జన వ్యవస్థలో జత మూత్రపిండాలు, జత మూత్ర నాళాలు, మూత్రాశయం, ప్రసేకం ఉంటాయి. పక్షుల్లో మూత్రాశయం ఉండదు. విసర్జక వ్యవస్థ ప్రాథమిక కర్తవ్యం రక్తం, శరీర ద్రవాల అయాన్ల సమతాస్థితిని కాపాడటం. ద్వితీయ కర్తవ్యం నత్రజని సంబంధ వ్యర్థ పదార్థాల విసర్జన.

మూత్ర పిండాలు (కిడ్నీలు)

- మూత్ర పిండాల అధ్యయనాన్ని నెఫ్రాలజీ అంటారు.
- మూత్ర పిండాలు చిక్కుడు గింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటాయి.
- కాలేయం వల్ల ఎడమ మూత్ర పిండం కంటే కుడి మూత్రపిండం కొద్దిగా దిగువన అమరి ఉంటుంది.
- మూత్ర పిండాలు 120 నుంచి 170 గ్రాముల బరువుంటాయి. ఇవి వెన్నెముకకు ఇరువైపులా, పృష్ఠ శరీర కుడ్యాన్ని అంటిపెట్టుకొని ఉంటాయి.
- మూత్ర పిండాలకు హృదయం నుంచి వృక్క ధమని రక్తాన్ని సరఫరా చేస్తుంది.
- మూత్ర పిండాల నుంచి హృదయానికి రక్తాన్ని తీసుకుపోయే సిరను వృక్కసిర అంటారు.
- నిలువుకోతలో మూత్ర పిండం వెలుపలి భాగాన్ని వల్కలం (కార్టెక్స్), లోపలి భాగాన్ని దవ్వ అంటారు.
- మూత్రపిండం పుటాకార అంచులో ఉండే నొక్కును నాభి అంటారు.
- నాభి ద్వారా వృక్కసిర, మూత్రనాళాలు బయటకు వస్తాయి.
- మూత్ర పిండాల నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణాలు మూత్రనాళికలు (నెఫ్రాన్లు)

మూత్రనాళికలు (నెఫ్రాన్లు)

ఒక్కో మూత్ర పిండంలో 12 లక్షల (1.2 మిలియన్లు) నెఫ్రాన్లు ఉంటాయి. ప్రతి నెఫ్రాన్ (మూత్ర నాళిక)లో రెండు భాగాలుంటాయి. అవి.

ఎ) భౌమన్స్ గుళిక

బి) నాళికా భాగం.

భౌమన్స్ గుళిక: ఇది ఒక గిన్నెవంటి భాగం. వృక్క ధమని మూత్రపిండంలోకి ప్రవేశించి అనేక ధమనికలుగా విభజన చెందుతుంది. భౌమన్ గుళికలోకి ఒక అభివాహి ధమనిక ప్రవేశించి అనేక రక్త కేశనాళికలుగా చీలి, రక్త కేశనాళికాగుచ్ఛాన్ని ఏర్పరుస్తుంది. దీనిలోని సూక్ష్మ రంధ్రాల ద్వారా రక్తంలోని నీరు, మలినాలు భౌమన్స్ గుళికలోకి చేరుతాయి. ఈ వడబోతను సూక్ష్మగాలనం (అల్ట్రాఫిల్టరేషన్) అంటారు. భౌమన్స్ గుళికలో రక్తంలోని మలినాలు ఫిల్టరై ప్రాథమిక మూత్రం ఏర్పడుతుంది. దీనిలో గ్లూకోజ్, కొన్ని క్లోరైడ్లు, విటమిన్లు ఉంటాయి.

నాళికాభాగం: ఇది భౌమన్స్ గుళిక వెనకభాగం. దీనిలో మూడు ఉప భాగాలు ఉన్నాయి.

ఎ) సమీప సంవళిత నాళం: ఇది ముడతలు పడి ఉంటుంది. దీనిలో 60 శాతం నీరు పునఃశోషణం చెందుతుంది.

బి) హెన్లీ శిఖ్యం: ఇది తలపిన్ను / సి ఆకారంలో ఉంటుంది. ఇందులో 20 శాతం నీరు పునఃశోషణం చెందుతుంది

సి) దూరాగ్రసంవళిత నాళం: దీనిద్వారా 15 శాతం నీరు పునః శోషణం అవుతుంది.

- రక్తం వడపోతలో రెండు మూత్ర పిండాల్లో నిమిషానికి 125 మి.లీ, రోజుకు 180 లీటర్ల మూత్రం ఏర్పడుతుంది. ఇందులో 178.5 లీటర్ల మూత్రం పునఃశోషణం చెందుతుంది. రోజుకు 1.5 లీటర్ల మూత్రం విసర్జితమవుతుంది.

3. **మూత్రాశయం**

- మూత్రనాళాల నుంచి మూత్రం మూత్రాశయంలోకి చేరి అక్కడ నిల్వ ఉంటుంది. మూత్రాశయం నుంచి ప్రసేకం ద్వారా మూత్ర విసర్జన జరుగుతుంది. పెద్దవారిలో మూత్రవిసర్జన నియంత్రిత చర్య కాని చిన్న పిల్లల్లో అనియంత్రిత చర్య.

మూత్రం (యూరిన్) లక్షణాలు

ఒక వ్యక్తి రోజుకు సుమారు 1 నుంచి 1.5 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు. మూత్రంలో 96 శాతం నీరు, 2 శాతం యూరియా, 2 శాతం అకర్బన పదార్థాలుంటాయి.మానవుడు మూత్రం ద్వారా రోజుకు సుమారు 25 నుంచి 30గ్రాముల యూరియా విసర్జిస్తాడు.

యూరోక్రోమ్ అనే వర్ణద్రవ్యం వల్ల మూత్రం లేత పసుపు రంగులో ఉంటుంది. మూత్రం కొద్దిగా ఆమ్ల స్వభావంలో ఉంటుంది. దీని పీహెచ్ '6'. మానవుడి మూత్రంలో 'సి' విటమిన్ ఉంటుంది. మూత్రం శరీరంలో ఎక్కువ కాలం నిల్వ ఉంటే యూరియా 'అమ్మోనియా' అనే విష పదార్థంగా మారుతుంది. అమ్మోనియా వల్ల మూత్రానికి ఘాటైన వాసన వస్తుంది. విసర్జితమైన మూత్రం కొంత సమయానికి వాసన వస్తుంది. మూత్రంలో గ్లూకోజ్, సోడియం ఉండవు. మధుమేహ వ్యాధిగ్రస్తుల మూత్రంలో గ్లూకోజ్ ఉంటుంది.

విసర్జనలో ఇతర అవయవాల పాత్ర

మూత్రపిండాలతో పాటు ఊపిరితిత్తులు, కాలేయం, చర్మం కూడా వ్యర్థ పదార్థాలను విసర్జిస్తాయి.

1. **ఊపిరితిత్తులు:** రోజుకు 18 లీటర్ల కార్బన్ డై ఆక్సైడ్, 300 నుంచి 500 మి.లీ. తేమను బయటకు పంపుతాయి
2. **కాలేయం:** ఇది మానవ శరీరంలో అతిపెద్ద గ్రంథి. ఇది వయసు మళ్లిన ఎర్రరక్త కణాలను విచ్ఛిన్నం చేసి హీమోగ్లోబిన్‌ను బైల్ వర్ణకాలుగా మారుస్తుంది.
3. **చర్మం:** చర్మంలోని స్వేద గ్రంథులు చెమట రూపంలో మలినాలను విసర్జిస్తాయి. మానవుడి స్వేదంలో నీరు, లవణాలు (ఉప్పు/సోడియం క్లోరైడ్), కొవ్వులు, కొద్దిగా యూరియా ఉంటాయి.

కృత్రిమ మూత్ర పిండం:

- మూత్రపిండాలు పనిచేయని వారిలో రక్తంలోని మలినాలను తొలగించడానికి ఉపయోగించే యంత్రమే కృత్రిమ మూత్రపిండం (డయాలైజర్). దీన్ని విలియం కోల్ఫ్ కనుగొన్నారు. దీన్ని ఆవిష్కరించిన రోజు మార్చి 13ను ప్రపంచ కిడ్నీ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. డయాలసిస్ చేయడానికి 2–6 గంటలు పడుతుంది.

మూత్రపిండాల మార్పిడి:

- మూత్రపిండాలు పూర్తిగా పనిచేయని వ్యక్తికి దాత నుంచి సేకరించిన కిడ్నీని అమర్చడాన్నే ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారు.
- మానవ శరీరంలో అవయవ మార్పిడి చేసిన మొదటి అవయవం 'మూత్రపిండం'. కృత్రిమ అవయవాల అధ్యయనాన్ని బయోనిక్స్ అంటారు.

మూత్రపిండాల్లో రాళ్లు: కాల్షియం ఆక్సలేట్ (ఎక్కువ మొత్తం), కాల్షియం ఫాస్ఫేట్, యూరియాతో ఏర్పడిన స్ఫటికాలను కిడ్నీ స్టోన్స్ అంటారు. వీటి వల్ల నెఫ్రాన్లు నశించి మూత్ర విసర్జన సమయంలో నొప్పి వస్తుంది.

మూత్ర పరీక్ష - విశ్లేషణ: మూత్రం క్లినికల్ డయాగ్నసిస్ ద్వారా రోగ నిర్ధారణ చేస్తారు. కొన్ని పరీక్షలు...

1. గ్లైకోస్యూరియా అంటే మూత్రంలో గ్లూకోజ్ ఉండటం (డయాబెటీస్ మిలిటస్ వ్యాధి).
2. కీటోన్యూరియా (మూత్రంలో కీటోన్ దేహాలు ఉంటాయి)
3. హిమటూరియా (మూత్రంలో రక్తం)
4. అల్కెప్టాన్యూరియా (నలుపురంగు మూత్ర విసర్జన, ఇది జన్యుసంబంధ వ్యాధి)
5. ఎన్యూరియా (మూత్రపిండాల్లో మూత్రం ఏర్పడకపోవడం)
6. నెఫ్రోసిస్ (హై బీపీ ఉన్న వారి మూత్ర పిండాల్లోని నెఫ్రాన్లు చితికిపోతాయి).
7. ఆల్బ్యూన్యూరియా (మూత్రంలో ప్రొటీన్లు ఉంటాయి)
8. వృక్కకాల్క్యులీ (మూత్రపిండంలో రాళ్లు)
9. డయాబెటీస్ ఇన్‌సిఫిడస్: అధిక మూత్ర విసర్జన (డై యూరియా).
10. హెచ్.సి.జి. లేదా గ్రావెడిక్స్ టెస్ట్ : హ్యూమన్ క్రానిక్ గోనాడోట్రోపిక్ హార్మోన్. గర్భిణుల మూత్రంలో ఈ హార్మోన్ ఉంటుంది.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. **కింది వాటిలో విసర్జన క్రియతో సంబంధం లేని అవయవం ఏది?**
   1) స్వేద గ్రంథి 2) మూత్రపిండం
   3) ఊపిరితిత్తులు
   4) లాలాజల గ్రంథులు
2. **మొదటిసారి కృత్రిమంగా తయారు చేసిన జీవ సమ్మేళనం?**
   1) మీథేన్ 2) బెంజీన్
   3) గ్లూకోజ్ 4) యూరియా
3. **యూరియా రసాయన నామం?**
   1) క్లోరో ఈథేన్ 2) ఎన్యూరిన్
   3) నైట్రిన్ 4) కార్బమైడ్
4. **ఆరోగ్యవంతమైన వ్యక్తి మూత్రంలో గ్లూకోజ్ శాతం ఎంత?**
   1) 0.1 శాతం 2) 2 శాతం
   3) 95 శాతం 4) 0 శాతం
5. **మూత్రం పసుపు రంగులో ఉండటానికి కారణమైన పదార్థం?**
   1) ఆల్బుమిన్ 2) సల్ఫర్
   3) యూరోక్రోమ్
   4) లెగ్ హీమోగ్లోబిన్
6. **సాధారణంగా మూత్రం ద్వారా విసర్జితమయ్యే పదార్థం ఏది?**
   1) పంచదార 2) గ్లూకోజ్
   3) క్రియాటిన్ 4) ప్రొటీన్
7. **అప్పుడే విసర్జించిన మూత్రానికి ఎలాంటి వాసన ఉండదు. కానీ విసర్జించిన కొద్దిసేపటి తర్వాత మూత్రానికి ఘాటైన వాసన ఎందుకు వస్తుంది?**
   1) యూరియా అమ్మోనియాగా తిరిగి యూరియాగా మారే వలయ చర్యల ద్వారా
   2) బ్యాక్టీరియా ప్రభావంతో యూరియా అమ్మోనియాగా మారడం వల్ల
   3) మూత్రంలోని యూరియా, యూరికామ్లంగా మారడం
   4) యూరియా, యూరికామ్లం, క్రియాటిన్ అమ్మోనియాగా మారడం
8. **మానవుడి మూత్రపిండాల్లో ఏర్పడే రాళ్లలో అధికంగా ఉండే పదార్థం?**
   1) కాల్షియం ఆక్సలేట్
   2) సోడియం ఎసిటేట్
   3) మెగ్నీషియం ఫాస్ఫేట్
   4) పైవన్నీ
9. **చక్కెర వ్యాధిగ్రస్తుడి మూత్ర నమూనాలో ఉండేది?**
   1) లాక్టోజ్ 2) మాల్టోజ్
   3) గ్లూకోజ్ 4) సుక్రోజ్

సమాధానాలు

1) 4 2) 4 3) 4 4) 4 5) 3
6) 3 7) 2 8) 1 9) 3

విసర్జక అవయవాలు - రకాలు

విసర్జక అవయవాలు	జీవులు
1. సంకోచ రిక్తికలు	ప్రొటోజోవా జీవులు (అమీబా, పారమీషియం)
2. జ్వాలా కణాలు (ఫ్లేమ్‌సెల్స్)	ప్లాటి హెల్మింథిస్ జీవులు (బద్దెపురుగు, టేప్ వార్మ్)
3. వృక్కాలు	అనిలెడ (వానపాము, జలగ)
4. మాల్పీజియన్ నాళికలు	ఆర్థ్రోపొడ (బొద్దింక, ఈగ)
5. హరిత గ్రంథులు	ఆర్థ్రోపొడ (రొయ్యలు, పీతలు)
6. కోక్సల్ గ్రంథులు	ఆర్థ్రోపొడ (తేలు)
7. కీబర్స్ అవయవం	మొలస్కా (నత్తలు)
8. బొజానస్ అవయవం	మొలస్కా (ఆల్చిప్ప)
9. మూత్రపిండాలు (కిడ్నీ)	చేప, ఉభయ చరాలు, సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు

ప్రధాన ఖరీఫ్ పంట ఏది?

అనాదిగా భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. శ్రామిక శక్తిలో మూడింట రెండువంతులకు వ్యవసాయం, దాని అనుబంధ కార్యక్రమాల వల్లనే జీవనాధారం లభిస్తోంది. అంతేకాకుండా దాదాపు 70 శాతం జనాభా గ్రామాల్లో నివసిస్తూ వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉండటం, భారతదేశ జాతీయ ఆర్థికాభివృద్ధి.. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ఆధారపడి ఉండటం, పెరిగే జనాభాకు ఆహారాన్ని అందించడం, అనేక పరిశ్రమలకు ముడి సరుకులు అందించే దేశంగా ఉండటం, పెద్ద మొత్తాల్లో విదేశీ మారక ద్రవ్యం లభించడం మొదలైన అనేక కారణాల వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయాన్ని 'వెన్నెముక' గా చెప్పొచ్చు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ జాగ్రఫీ

భారతదేశం - వ్యవసాయం

భారతదేశ వ్యవసాయ ఉత్పత్తులు రుతుపవనాలు తెచ్చే వర్షంపైన ఆధారపడి ఉండటం వల్ల భారతదేశ ఆర్థికస్థితిని రుతుపవనాలతో 'జూద మాడటం'తో అనవచ్చు. భారతదేశ వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అయిన వాటిలో ఎగుమతి అయ్యే ముఖ్యమైన సరుకులు.. టీ, కాఫీ, ఆముదాలు, వేరుశనగ, పండ్లు, సుగంధ ద్రవ్యాలు, పొగాకు, పత్తి, పంచదార, తోళ్లు, నూనెలు, జనప నార మొదలైనవి.

- 1900కి పూర్వం మన దేశ వ్యవసాయం మరీ పురాతన పద్ధతులలో సాగుతూ ఉండేది. 1908లో బిహార్‌లోని 'పూసా' వద్ద ఒక వ్యవసాయ కళాశాల, పరిశోధనా శాలను స్థాపించారు.
- 1937లో బ్రిటీష్ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వ్యవసాయ శాఖల్ని ప్రారంభించింది.
- 1951 తర్వాత భారత వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. అంటే 1951లో మొదటి పంచవర్ష ప్రణాళికను రూపొందించి, అందులో వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాధాన్యతను ఇచ్చారు.
- భారతదేశంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం న్యూఢిల్లీలో ఉంది.
- వ్యవసాయోత్పత్తులను పెంచడానికి భారత ప్రభుత్వం 1963లో 'వ్యవసాయాభివృద్ధి బోర్డు' ఏర్పాటు చేసింది.

ప్రస్తుతం మనదేశంలో విభిన్న ప్రాంతాల్లో వివిధ రకాలైన వ్యవసాయ పద్ధతులున్నాయి. వీటిని ఆరు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి..

1. విస్తాపన వ్యవసాయం
2. తోట వ్యవసాయం
3. సాంద్ర వ్యవసాయం
4. జీవనాధార వ్యవసాయం
5. విస్తృత వ్యవసాయం
6. మిశ్రమ వ్యవసాయం

1. **విస్తాపన వ్యవసాయం:** దీన్ని స్థలమార్పిడి వ్యవసాయం లేదా సంచార వ్యవసాయం అని కూడా అంటారు. ఇది సాధారణంగా కొండ ప్రాంతాల్లోని గిరిజనులు చేసే వ్యవసాయం.
- ఈ వ్యవసాయంలో చెట్లను నరికి, వాటిని కాల్చి వ్యవసాయ భూములుగా మారు స్తారు. కొన్నేళ్ల తర్వాత అంటే భూసారం తగ్గాక ఆ భూమిని వదిలి, మరొక ప్రాంతానికి వెళ్లి అక్కడ మళ్లీ వ్యవసాయం చేస్తారు. ఇది నిరంతరంగా కొనసాగుతుంది. అందుకే దీన్ని 'నరుకు – కాల్చు' వ్యవసాయం లేదా 'పోడు వ్యవసాయం' అని అంటారు.
- ఇటువంటి వ్యవసాయాన్ని మనదేశంలో వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు.

2. **తోట వ్యవసాయం:** దీన్ని వాణిజ్య వ్యవసాయం అని కూడా అంటారు.
- ఈ పద్ధతిని మనదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టారు.
- లాభం లేదా ధనాన్ని సంపాదించడం కోసం 'నగదు పంటల'ను పండిస్తారు.
- ఈ వ్యవసాయానికి ఎక్కువ పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం, భూమి అవసరం.
- గోధుమలు, తేయాకు, కాఫీ, రబ్బరు, బార్లీ, పత్తి, చెరకు, పొగాకు, సుగంధ ద్రవ్యాలు మొదలైన పంటలు వాణిజ్య వ్యవసాయంలో సాగు చేస్తారు.

రాష్ట్రాలు/ప్రదేశం	పోడు/విస్తాపన వ్యవసాయం పేర్లు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ	పోడు వ్యవసాయం
కేరళ	పోనమ్
హిమాలయ	ఖిల్
జార్ఖండ్	కురువా
అసోం, ఈశాన్య రాష్ట్రాలు	జూమ్/ఝూం
మధ్యప్రదేశ్	బేవార్, పెండ
ఒడిశా	ధీటి
రాజస్థాన్	వాత్ర

3. **సాంద్ర వ్యవసాయం:** అధిక జనసాంద్రత ప్రాంతాల్లో ఈ రకమైన వ్యవసాయం చేస్తారు. ఇది అధికంగా వ్యవసాయ శ్రామికులను, అత్యధిక జీవ రసాయనిక ఎరువులను, నీటి పారుదలను ఉపయోగించుకొని అధిక దిగుబడి సాధించే విధానం.
- తక్కువ భూవిస్తీర్ణంలో పురాతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగిస్తారు.
- మనదేశంలో గంగానదీ పరీవాహక ప్రాంతం, కృష్ణా, గోదావరి, మహానది, కావేరి డెల్టా ప్రాంతాలు ఈ రకానికి ఉదాహరణగా చెప్పొచ్చు. దీనిలో సరాసరి దిగుబడి ఎక్కువ మోతాదులో ఉంటుంది.

4. **జీవనాధార వ్యవసాయం:** ఆహార అవసరాల కోసం రైతు కుటుంబం అంతా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి చేసే వ్యవసాయాన్ని జీవనాధార వ్యవసాయం అంటారు.
- దీనిలో ఆహార పంటలు మాత్రమే పండిస్తారు. కాబట్టి దీనిలో లాభం ఉండదు.
- దీంతో ఎక్కువగా ప్రచ్ఛన్న నిరుద్యోగం ఏర్పడుతుంది.

5. **విస్తృత వ్యవసాయం:** ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూమిలో ఎక్కువ పెట్టుబడితో చేసేదాన్ని విస్తృత వ్యవసాయం అంటారు.
- ఈ పద్ధతిలో వ్యవసాయ కూలీలు తక్కువగా ఉంటూ, యంత్రాలను ఎక్కువగా వినియోగిస్తారు.
- ఇందులో సరాసరి దిగుబడి తక్కువ మోతాదులో ఉంటుంది.
- అమెరికా, కెనడా, రష్యా లాంటి దేశాల్లో ఈ పద్ధతి ఎక్కువగా అమల్లో ఉంది.

6. **మిశ్రమ వ్యవసాయం:** వ్యవసాయంతో పాటు పశుపోషణ లేదా కోళ్ల పెంపకం లేదా సెరికల్చర్ లేదా ఎపికల్చర్ వంటి కార్యకలాపాలు చేపడితే దాన్ని మిశ్రమ వ్యవసాయం అంటారు.

భారతదేశంలో పంట కాలాలు

వ్యవసాయ పంటలు రుతువుల మీద, సహజ వనరులైన మృత్తికలు, నీరు, సూర్యరశ్మిపై ఆధారపడి ఉంటాయి. వీటితోపాటు ఉష్ణోగ్రత, ఆర్ద్రత అంశాలు కూడా ప్రధాన మైనవి. ఏ ప్రాంతంలోనైనా రుతువులను బట్టి పంటలు మారుతూ ఉంటాయి.

భారతదేశంలో ప్రధానంగా మూడు రకాల పంటకాలాలు ఉన్నాయి. అవి..

1. ఖరీఫ్ 2. రబీ
3. జయాద్ లేదా జైద్

1. **ఖరీఫ్ (జూన్ నుంచి అక్టోబర్ మధ్య వరకు):**
- నైరుతి రుతుపవనాల రాకతో దాదాపు దేశమంతటా ఖరీఫ్ ప్రారంభమవుతుంది.
- జూన్, జూలైల్లో విత్తనాలు వేసే కాలం ప్రారంభమై సెప్టెంబర్, అక్టోబర్ మధ్య కాలంలో పంటకోతలు ప్రారంభమవుతాయి.
- వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జ, కందులు, పెసలు, మినుములు, పత్తి, జనుము, వేరుశనగ, సోయాబీన్ ముఖ్యమైన ఖరీఫ్ పంటలు.

2. **రబీ (అక్టోబర్ మధ్య నుంచి ఏప్రిల్ వరకు):**
- ఈశాన్య రుతుపవనాల రాకతో దేశంలో రబీ కాలం మొదలవుతుంది.
- ఈ కాలంలోని పంటలు పెరిగేటప్పుడు చల్లని వాతావరణం, కోసేటప్పుడు వెచ్చని వాతావరణం అవసరం.
- రబీ పంటను శీతాకాలంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో విత్తి, ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు పంటలు కోస్తారు.
- పశ్చిమ విక్షోభాల వల్ల శీతాకాలంలో సంభవించే కొద్దిపాటి వర్షపాతం రబీ పంటలకు అత్యంత ఉపయోగకరం.
- దీనిలో ముఖ్యమైన పంటలు గోధుమ, బార్లీ, బఠాణీ, శనగ, ఆవాలు, పప్పుధాన్యాలు మొదలైనవి.

3. **జయాద్/ జైద్ (మే నుంచి జూన్ వరకు):**
- రబీ, ఖరీఫ్ పంట కాలాల మధ్య స్వల్ప వ్యవధిలో ఉన్న పంట రుతువును 'జయాద్' అంటారు.
- నీటిపారుదల సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో పుచ్చకాయలు, కర్బూజ, దోసకాయ, కూరగాయలు, పశువుల మేత వంటి స్వల్ప కాల పంటలు పండిస్తారు.

భారతదేశంలో ముఖ్య పంటలు

భారతదేశంలో పంటలను ముఖ్యంగా నాలుగు విధాలుగా విభజించొచ్చు. అవి..

1. ఆహార పంటలు
2. నగదు లేదా వాణిజ్య పంటలు
3. తోట పంటలు
4. ఉద్యానవన పంటలు

1. **ఆహారపంటలు:** వరి, గోధుమ, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి, పప్పుధాన్యాలు.
2. **నగదు లేదా వాణిజ్య పంటలు:** పత్తి, పొగాకు, జనుము, చెరకు, నూనె గింజలు.
3. **తోట పంటలు:** కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరి, రబ్బరు.
4. **ఉద్యానవన పంటలు:** కూరగాయలు, పండ్లు, పూలు మొదలైనవి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. ప్రధానమైన పంట రుతువులు? (కానిస్టేబుల్ – 2009)
   1) ఖరీఫ్, రబీ 2) ఖరీఫ్, వేసవి
   3) ఖరీఫ్, రబీ, వేసవి
   4) రబీ, వేసవి
2. సాగు చేయడంలో కార్బనిక ఎరువు, సహజ క్రిమినాశనుల మందులను ఉపయోగించే వ్యవసాయం? (కానిస్టేబుల్ – 2009)
   1) జీవనాధార వ్యవసాయం
   2) పోడు వ్యవసాయం
   3) కార్బనిక వ్యవసాయం
   4) మిశ్రమ వ్యవసాయం
3. వ్యవసాయంలో ఖరీఫ్ రుతువు దేన్ని తెలుపుతుంది? (కానిస్టేబుల్ – 2009)
   1) రుతుపవనాల ఆగమనం (జూన్–జూలై)
   2) రుతుపవనాల ఉపసంహరణ (అక్టోబర్– నవంబర్)
   3) వేసవి ఆరంభం (ఏప్రిల్–మే)
   4) పైవేవీ కావు

సమాధానాలు: 1) 3; 2) 3; 3) 1.

మాదిరి ప్రశ్నలు

1. కిందివాటిలో ప్రధాన ఖరీఫ్ పంట?
   1) గోధుమ 2) వేరుశనగ
   3) వరి 4) పొగాకు
2. భారతదేశంలో రబీ కాలంలో ప్రధాన పంట ఏది?
   1) వరి 2) గోధుమ 3) పత్తి 4) సజ్జ
3. 1908లో మనదేశంలో ఎక్కడ వ్యవసాయ కళాశాల, పరిశోధనాశాలను స్థాపించారు?
   1) న్యూఢిల్లీ 2) కటక్
   3) పుణే 4) పూసా
4. కేరళలో పోడు లేదా విస్తాపన వ్యవసాయానికి ఉన్న మరో పేరు?
   1) కురువా 2) పోనమ్
   3) జూమ్ 4) వాత్ర

సమాధానాలు

1) 3; 2) 2; 3) 4; 4) 2.

Understand the Author's Tone..

Competitive exams have provided many aspiring candidates to get jobs in various public and private sectors. Candidates preparing for these exams are from various backgrounds and vernacular mediums. English remained a thing of concern for many as they find it as a stumbling block in getting through the exam. In many competitive exams it is mandatory to go through the English language paper and thus it comes out as a challenge for such candidates who lack in English language skills. Hence, it is essential for these candidates to put extra effort on their preparation to score well and be victorious. The English language part consists of questions pertaining to various sections like, grammatical skills, vocabulary knowledge and comprehension.

BANK EXAMS

GENERAL ENGLISH

COMPREHENSION

The comprehension section demands a good reading and understanding capacity of the candidate. You are expected to go through the paragraph given, understand, analyze and derive meaning out of it. Before attempting any passage, skim it as it's very important to understand the tone of the author. It may be optimistic, pessimist, sarcastic, angry or contemplative. If you are able to understand what author is trying to say then there is high probability that you will mark right answers. The passage usually contains 10 questions related to the passage which include synonyms and antonyms of particular words from the paragraph that needs to be answered. If you find that questions are beyond the understanding you found from the passage, simply skip that question, never try to mark nearest answer. Mark the answer only if you are sure about it. Here are a few tips while attempting this section:

- Skim the passage that is given.
- Read the questions first which helps to have an idea as you will be focused.
- Casual reading is not advisable, stay focused and don't miss any detail while reading.
- Make a note of what you read which might help you while you come back in search of answers.
- If doubt persists re-read the passage to make sure you understand it well before answering.
- Understand the author's tone and answer the questions based on author's opinion rather than your opinion.

A methodical and well planned preparation always gives fruitful results. It is essential to have a basic foundation in English which can be acquired by regular reading habits. Time management is crucial during the test. Use time saving techniques. In order to accomplish this you must become familiarize with the directions prior to taking the exam, and practice all the given exercises from this section.

- Keep in mind that you need not dwell too long on any one question or become concerned that you have answered a previous question incorrectly.
- Answer all questions by applying the techniques; keep track of any question that you may want to return to if you have enough time.
- The most important thing is be confident and remember that you have prepared well. Relax and do the best you can.

Model Questions

Directions (Q. 1-15): Read the following passages carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

PASSAGE 1

"Let us laugh" says, W. Mathews, "it is the cheapest luxury man enjoys. It stirs up the blood, expands the chest, clears away the cobwebs from the brain and gives the whole system a healthy treatment," So is it not nice to laugh a lot? It is said, "Laughter is the best medicine." For those who dislike medicine, sweet or bitter. A good joke that provokes laughter is prescribed. It is nice to have a good laugh but a "guffaw" may sometime lock one's jaws and so it is suggested that those who enjoy a loud guffaw go slow and subside into a gurgle but the best thing is, as done in Hon'ble courts before a Hon'ble Judges, just titter. And be able to enjoy all jokes including ones directed at myself, but never making a laughing stock of myself in the process. Let us remember the wise saying, "He is not laughed at that laughs at himself."

1. It is said that laughter is the best medicine because
   1) It is the cheapest luxury man enjoys
   2) It is available free of cost
   3) It is cheaper whereas medicines in the shops are costly
   4) It is not mentioned
   5) It provides better treatment than costly medicines.
2. The writer says he would never make a laughing stock of himself. It means he should not
   1) let others ridicule him
   2) show disrespect to Judges
   3) laugh, but simply smile at others
   4) let others laugh
   5) laugh at others
3. The writer feels laughter is to be prescribed to those who
   1) are seriously ill
   2) dislike medicines
   3) cannot buy medicines
   4) who are happy
   5) do not need medicines
4. What may sometime lock one's jaws?
   1) Laughter 2) Mirth
   3) Guffaw 4) Gurgle
   5) Titter
5. By quoting a wise saying in the last line the writer
   1) Reiterates the point that laughter is the best medicine for us
   2) Pity on those who laugh
   3) Guides us about what we should do from being laughed at
   4) Cautions us as to how we should conduct ourselves in the Hon'ble Courts
   5) Censures those who cannot laugh at themselves

PASSAGE 2

I once saw a tigress stalking a month old kid. The ground was very open and the kid saw the tigress while she was still some distance away and started bleating, where on the tigress gave up her stalk and walked straight up to it. When the tigress has approached to within a few yards, the kid went **forward** to meet her, and on reaching the tigress **stretched** out its neck and put up its head to smell her. For the duration of a few heart beats the month-old kid and the queen of the forest stood nose to nose, and then the queen turned and walked off in the direction from which she came.

6. 'Stalking' in this context means
   1) Running threateningly
   2) Moving about in circles
   3) Attacking
   4) Targeting a victim
   5) Moving quietly without being seen or heard
7. The tigress walked straight up to the kid because
   1) It makes the kid joyous
   2) Running would frighten the kid
   3) Stalking was useless now
   4) The tigress was patient
   5) She was sure of her victim
8. The kid's behavior indicates that
   1) It was familiar with the sight of tigress
   2) It was attracted by the tigress's smell
   3) It was attracted to the tiger's food
   4) It took the tigress for a playmate
   5) It was not aware of the danger involved
9. The expression 'for the duration of a few heart beats' suggests
   1) The few seconds the tigress and the kid spent smelling each other
   2) The fear of the kid
   3) The excitement of the tigress
   4) The anxiety of the watcher
   5) The anxiety of the author
10. 'Queen' in the passage refers to
    1) The queen who came to see
    2) The lady 3) The kid
    4) The tigress 5) The author
11. The synonym of **forward** is
    1) Rearward 2) Onward
    3) Inward 4) Review
    5) Rejoice
12. The antonym of '**stretched**' is
    1) Expand 2) Prolong
    3) Lengthen 4) Elongate
    5) Contract

PASSAGE 3

India is not a backward country. It is the version of the outside world which is outdated. India is growing every day. It has a population of more than 100 million in the middle class, out of which a segment of 70 million is earning monthly wages more than that the average weekly pay of an Australian worker, which makes India an economic power as great as France.

13. What is meant by segment in the above paragraph
    1) The total population
    2) A large part of the population
    3) Some part of the population
    4) Half of the population
    5) Less than half of the population
14. What is the underlying theme of the paragraph?
    1) India is a great military power
    2) India is a backward country
    3) India is fast developing into a big power
    4) India has poor economy
    5) India can never develop
15. What is the meaning of the line "India is as great as France"?
    1) India is small as compared to France
    2) India is greater than France
    3) India is on the same level as France
    4) India cannot be compared with France
    5) No other country can be compared with India

ANSWERS:

1) 1 2) 1 3) 2 4) 3
5) 3 6) 5 7) 5 8) 5
9) 4 10) 4 11) 1 12) 5
13) 3 14) 3 15) 3.